RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

17 వ వసంతంలోకి దిగ్విజయంగా

అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను..
తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణపత్రిక" కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 8106910774

కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 326 | ఎడిటర్ : బి. వెంకటేశం | శనివారం, మార్చి , 1, 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-



## హైదరాబాద్‌కు మీనాక్షి నటరాజన్..

### - స్వాగతం పలికిన పీసీసీ చీఫ్

హైదరాబాద్, ఫిబ్రవరి,27, తెలంగాణ పత్రిక :



తెలంగాణ కాంగ్రెస్ పార్టీ నూతన ఇన్‌చార్జ్‌గా నియమితులైన ఏఐసీసీ నాయకురాలు మీనాక్షి నటరాజన్ నేడు హైదరాబాద్ చేరుకున్నారు. రైలులో కాచిగూడకు చేరుకున్న ఆమెకు తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ శాలువా కప్పి స్వాగతం పలికారు. నేడు గాంధీ భవన్‌లో జరగనున్న తెలంగాణ ప్రదేశ్ కమిటీ విస్తృతస్థాయి కార్యవర్గ సమా వేశంలో మీనాక్షితోపాటు ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్య మంత్రి భట్టవిక్రమార్క, ఏఐసీసీ కార్యదర్శులు ముఖ్య అతిథులుగా హాజరు కానున్నారు. అలాగే, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, డీసీసీ అధ్యక్షులు సహా పలువురు పాల్గొననున్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర, జాతీయ రాజకీయాలతోపాటు పార్టీ సంస్థాగత అంశాలపై చర్చించనున్నారు...

# తీవ్ర విషాదం....

## ఎస్ఎల్బీసీ టన్నెల్ లో చిక్కుకున్న ఎనిమిది మంది సజీవసమాధి

- టన్నెల్ లో 3 మీటర్ల లోతు బురదలో మృతదేహాలు
- ఆధునిక పరికరాలు, రాడార్ల సాయంతో మృతదేహాల గుర్తింపు
- మృతుల్లో ఇద్దరు ఇంజినీర్లు, ఆరుగురు కార్మికులు

హైదరాబాద్, ఫిబ్రవరి,27, తెలంగాణ పత్రిక :
ఎస్ఎల్బీసీ టన్నెల్ ప్రమాదంలో చిక్కుకున్న ఎనిమిది మంది ప్రాణాలతో బయటపడతారని అందరూ ఆశించారు. కానీ ఈ ప్రమాదం చివరకు తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. టన్నెల్ లో చిక్కుకున్న ఎనిమిది మంది సజీవ సమాధి అయ్యారు. టన్నెల్ లో 3 మీటర్ల లోతు బురదలో వీరి మృతదేహాలను గుర్తించారు. అత్యాధునిక పరికరాలు, రాడార్ల సాయంతో మృతదేహాలను గుర్తించడం జరిగింది. మృతదేహాల గుర్తింపులో ఐఐటీ మద్రాస్ నిపుణుల బృందం కీలక పాత్ర పోషించింది. మృతి చెందిన వారిలో ఇద్దరు ఇంజినీర్లు కాగా, మిగిలిన ఆరుగురు కార్మికులు. టన్నెల్ లో చిక్కుకున్న అందరూ మరణించారని నిర్ధారణ కావడంతో అక్కడ తీవ్ర విషాదం నెలకొంది. ఏడు రోజుల క్రితం గత శనివారం టన్నెల్‌లో ప్రమాదం చోటుచేసుకుంది.



## మార్చి 6న తెలంగాణ కేబినెట్ సమావేశం..!



హైదరాబాద్, ఫిబ్రవరి,27, తెలంగాణ పత్రిక :
తెలంగాణ కేబినెట్ మార్చి 6న సమావేశం కానుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరగనున్న ఈ కేబినెట్ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించి నిర్ణయాలు తీసుకో నున్నారు. కులగణన ప్రాతిపదికన రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని ప్రభుత్వం భావిస్తున్న తరుణంలో ఈ సమావేశంలో కీలక నిర్ణయం తీసుకోనున్నారు. పార్లమెంట్‌లో 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదంపై మంత్రివర్గంలో చర్చించనున్నట్లు తెలుస్తోంది. సర్వేలో పాల్గొనని వారి కోసం రాష్ట్రంలో నిర్వహించిన రెండో విడత కుల గణనకు సంబంధించిన గణాంకాలపై మంత్రివర్గం చర్చించే అవకాశం ఉంది. మార్చి 3తో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగియనుండటంతో కొత్త రేషన్ కార్డుల పంపిణీపై మంత్రివర్గంలో చర్చించే అవకాశం ఉంది. స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు పలు అంశాలపై కేబినెట్ నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది.

## దేశ రక్షణలోనూ హైదరాబాద్‌ది కీలకపాత్రే

### - రేవంత్ రెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి,27, తెలంగాణ పత్రిక :



దేశాన్ని రక్షించడంలో హైదరాబాద్ అత్యంత క్రియాశీలక పాత్ర పోషిస్తోందని తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గచ్చిబౌలి స్టేడియంలో నేషనల్ సైన్స్ డే ఎగ్జిబిషన్ కేంద్ర మంత్రి రాజేంద్రనాథ్ తో కలసి ఆయన ప్రారంభించారు.. డీఆర్‌డీవో, డిఫెన్స్, ఏరోస్పేస్ ఉత్పత్తులకు చెందిన 200 స్టాల్స్ ప్రదర్శించారు. డిఫెన్స్, ఏరోస్పేస్ రంగంలో భారత సామర్థ్యాలను ప్రదర్శించేలా స్టాల్స్ ఏర్పాటు చేశారు. రెండు రోజుల పాటు నేషనల్ సైన్స్ డే ఎగ్జిబిషన్ జరగనుంది. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ, ఈ దేశ రక్షణ బాధ్యత యువతీ యువకులపై ఉందని చెప్పారు. బీడీఎల్, డీఆర్డీఓ, మిదానీ, హెచ్‌ఏఎల్ వంటి దేశ రక్షణ కోసం రాకెట్లు, మిస్సైల్స్ తయారు చేస్తున్నాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఇందుకు సంబంధించి హైదరాబాద్ నగరం, హైదరాబాద్ చుట్టూ పరిశ్రమలు ఉన్నాయన్నారు. లక్షలాది మంది విద్యార్థులకు దేశభక్తి , దేశాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యతపై వారిలో స్ఫూర్తిని, అవగాహన కల్పించడానికి ఈ ప్రత్యేకమైన ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేసుకున్నామని అన్నారు.

## మంత్రులు చేపకూరతో విందులు చేసుకుంటున్నారు: కేటీఆర్

- విషాదంలోనూ మంత్రులు వినోదాలు చేసుకుంటున్నారని విమర్శ
- హాస్టల్ విద్యార్థులకు అన్నం పెట్టకుండా పస్తులు ఉంచుతున్నారని ఆగ్రహం
- విద్యార్థులను గుళ్లో భోజనం తినమని చెప్పారంటూ ఆగ్రహం

హైదరాబాద్, ఫిబ్రవరి,27, తెలంగాణ పత్రిక :



తెలంగాణ మంత్రులు హెలికాప్టర్‌లో యాత్రలు చేస్తూ, చేపకూరతో విందు చేసుకుంటున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. రాష్ట్రంలో ప్రజాపాలన పరాకాష్ఠ కు చేరుకుందని ఆయన అన్నారు. విషాదంలోనూ మంత్రులు వినోదాలు చేసుకుంటున్నారని ఆరోపించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఆయన ఆరోపణలు చేశారు. మంత్రులు విందులు చేసుకుంటూ, హాస్టల్ విద్యార్థులకు మా త్రం అన్నం పెట్టకుండా పస్తులు ఉంచుతున్నారని ఆరోపించారు. విద్యార్థులకు కనీసం తిండి పెట్టలేని పరిస్థితుల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం ఉందని ఆయన అన్నారు. శివరాత్రి రోజున... అన్నం వండలేదు, గుడిలో తినండంటూ నాగర్ కర్నూలు జిల్లాలోని కొండనాగుల ఎస్టీ బాలుర హాస్టల్ సిబ్బంది విద్యార్థులకు సూచించడం దారుణమని అన్నారు. ఇక్కడి ఎస్టీ హాస్టల్లో శివరాత్రి రోజునాడు 380 మంది విద్యార్థులకు గాను 200 మంది ఉన్నారని, మధ్యాహ్నం భోజనం గుదిబండ శివాలయంలో చేసే అన్నదానంలో, రాత్రి భోజనం వీరంరామాజిపల్లిలోని గంగమ్మ దేవాలయంలో అన్నదానానికి వెళ్లి తినమని సిబ్బంది చెప్పారని అన్నారు.

## ఈశా ఫౌండేషన్‌పై చర్యలు వద్దు: సుప్రీంకోర్టు

- పర్యావరణ అనుమతులు లేకుండా వెల్లియంగిరి ఈశా ఫౌండేషన్‌ను నిర్మించారని ఆరోపణలు
- ఈశా ఫౌండేషన్‌కు నోటీసులు జారీ చేసిన రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డు
- కాలుష్య నియంత్రణ బోర్డు నోటీసులను కొట్టివేసిన హైకోర్టు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి, 28 : అక్రమ నిర్మాణాల అంశానికి సంబంధించి ఈశా ఫౌండేషన్‌పై ఎలాంటి బలవంతపు చర్యలను తీసుకోవద్దని భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ అంశానికి సంబంధించి మద్రాస్ హైకోర్టు జారీ చేసిన ఉత్తర్వుల్లో జోక్యం చేసుకోలేమని స్పష్టం చేసింది. ఈ మేరకు సుప్రీం కోర్టు జడ్జిలు జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఎన్.కోటేశ్వర్ సింగ్‌లతో కూడిన ధర్మాసనం స్పష్టం చేసింది. తమిళనాడులోని వెల్లియంగిరిలో ఈశా ఫౌండేషన్ ఉంది. దీనిని అక్రమంగా, పర్యావరణ అనుమతులను తీసుకోకుండా నిర్మించినట్లు తమిళనాడు రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డు ఆరోపించింది. ఈశా ఫౌండేషన్‌కు నోటీసులు కూడా జారీ చేసింది. ఈ నోటీసులపై ఫౌండేషన్ మద్రాస్ హైకోర్టును ఆశ్రయించింది. కాలుష్య నియంత్రణ బోర్డు నోటీసులను హైకోర్టు కొట్టివేసింది. నిబంధనల ప్రకారమే నిర్మాణం జరిగినట్లు తెలిపింది. ఈ తీర్పును కాలుష్య నియంత్రణ బోర్డు సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. శుక్రవారం నాడు అత్యున్నత న్యాయస్థానం దీనిపై విచారణ జరిపింది.





## హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో కూలిన భవనం

హైదరాబాద్, ఫిబ్రవరి,27, తెలంగాణ పత్రిక:
హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో ఘోర ప్రమాదం జరిగింది. హెచ్‌సీయూలో నిర్మాణంలో ఉన్న అడ్మినిస్ట్రేషన్ భవనం కుప్పకూలింది. కూలిన భవనం శిథిలాల కింద అక్కడే పనిచేస్తున్న పలువురు కూలీలుఉన్నట్లు తెలుస్తోంది. వెంటనే స్పందించిన తోటి కార్మికులు, సిబ్బంది వారిని బయటకు తీశారు. ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు గాయపడిన కార్మికులను ఆస్పత్రికి తరలించారు.

# వృత్తి నైపుణ్య శిక్షణతో ఉపాధి అవకాశాలు

### - జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



కొత్తగూడెం టౌన్ ఫిబ్రవరి 28 ( తెలంగాణ పత్రిక): వృత్తి నైపుణ్య శిక్షణ తో ఉపాధి అవకాశాలు లభిస్తాయని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. శుక్రవారం పాల్వంచలోని నవ ఒకేషనల్ ట్రైనింగ్ సెంటర్లో శిక్షణ పూర్తి చేసుకున్న ఐటిఐ విద్యార్థులకు ధ్రువీకరణ పత్రాలు అందజేయు కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ శిక్షణ కేంద్రంలోని అన్ని తరగతి గదులను పరిశీలించి శిక్షణ తీసుకుంటున్న విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడుతూ శిక్షణ ఎలా ఉంది, ఏ కోర్స్ శిక్షణ తీసుకుంటున్నారు అన్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. శిక్షణ కేంద్రంలో ఎంత మంది విద్యార్థులు శిక్షణ పొందుతున్నారు అని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ వృత్తి విద్యలో శిక్షణ పొందిన విద్యార్థులు పరిశ్రమల స్థాపన ద్వారా పారిశ్రామిక వేత్తలుగా ఎదగొచ్చని ఆయన అన్నారు. పదవ తరగతి తర్వాత ఐదు సంవత్సరాల పాటు విద్యను కొనసాగించేందు కు అవసరమైన ఆర్థిక వనరులు అందరికీ అందుబాటులో ఉండకపోవచ్చు అని, అలాంటి వారికి తక్షణ ఉపాధి కల్పించే వృత్తి విద్యా కోర్సులు ద్వారా విద్యార్థులు తమ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుని, ఉద్యోగ అవకాశాలను పొందవచ్చు. ఇదివారి ఆర్థిక స్వావలంబనకు దోహదపడుతుందన్నారు. ప్రపంచంలో పెరుగుతున్న సరాలకు అనుగుణం గా సాంకేతికసిబ్బంది డిమాండ్ బాగా ఉందని,విద్యార్థులు వృత్తి విద్య కోర్సులు మరియు శిక్షణ పూర్తి చేయడం ద్వారా మంచి ఉపాధి అవకాశాలు పొందవచ్చుఅని కలెక్టర్ తెలిపారు. అనంతరం శిక్షణ పూర్తి అయిన విద్యార్థులకు కలెక్టర్ చేతుల మీదుగా ధ్రువపత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో సిపిఓ సంజీవరావు, నవ ఒకేషనల్ ట్రైనింగ్ సెంటర్ ప్రిన్సిపాల్, శిక్షణ కేంద్ర ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉద్యమ స్ఫూర్తితో మొక్కలు నాటుదాం

### - ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రించడం,కాలుష్యాన్ని తగ్గించడం,
### - ప్రకృతి విధ్వంసాన్ని ఆపడం, పర్యావరణాన్ని పరిరక్షించుకోవడం మన బాధ్యత



తెలంగాణ పత్రిక /రంగారెడ్డి జిల్లా బ్యూరో మహబూబ్ నగర్ కేంద్రంలో నిర్వహించిన ప్రకృతి సమ్మేళనం సభకు తెలంగాణ సామాజిక స్టూడెంట్ ఆర్గనైజేషన్ (టీఎస్ఎస్ఓ)రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు మీసాల లక్ష్మీ నివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సభలో వారు మాట్లాడుతూ, ఉద్యమ స్ఫూర్తితో మొక్కలు నాటాలని, తెలంగాణను పచ్చదనంతో నింపాలన్న సంకల్పంతో గ్రీన్ తెలంగాణ చాలెంజ్ కార్యక్రమంలో అందరూ పాల్గొనాలని కోరారు. ప్రతి ఒక్కరు కనీసం ఐదు మొక్కలు నాటాలని, వాటిని సంరక్షించడం కూడా మన బాధ్యతగా భావించాలని ఆయన హెచ్చరించారు. ఈ సందర్భంగా, ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రించడం, కాలుష్యాన్ని తగ్గించడం, ప్రకృతి విధ్వంసాన్ని ఆపడం పర్యావరణాన్ని పరిరక్షించుకోవడం ద్వారా తెలంగాణను ఆకుపచ్చని రాష్ట్రంగా తీర్చిదిద్దుకోవాలని ఆయన అభిప్రాయపడ్డారు. విద్యార్థులు ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం అవ్వడం ద్వారా సామాజిక బాధ్యతను నిర్వహించాలని కూడా ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో రఘు ముదిరాజ్, సుధాకర్, ఏ సంపత్ కళాశాల ప్రిన్సిపాల్ నవీన్ చంద్ర గౌడ్, టీఎస్ఎస్ఓ కమిటీ సభ్యులు ఇతరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా పర్యావరణ పరిరక్షణ,ఆకుపచ్చని తెలంగాణ నిర్మాణం కోసం సామూహిక ప్రయత్నాలు చేయాలని సందేశం అందించారు.

## మాదిగల అమరవీరుల దినోత్సవం

# ఘనంగా నిర్వహించండి

### ఉమ్మడి జిల్లా ఇన్చార్జ్ ఇస్నేపల్లి అశోక్ మాదిగ పిలుపునిచ్చారు



కొత్తగూడెం ఆర్సి ఫిబ్రవరి 28 (తెలంగాణ పత్రిక ):భద్రాద్రి కొత్తగూడెం కొత్తగూడెం నియోజకవర్గం పరిధిలోని. బస్టాండ్ సెంటర్లోని ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యకలాయంలో. ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న. మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా కమిటీ అత్యవసర సమావేశం ఆఫీసు నందు జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి శ్రీనివాస్ మాదిగ అధ్యక్షతన జరిగినది ఈ సమావేశాన్ని ఉద్దేశించి ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు ఉమ్మడి జిల్లా ఇంచార్జ్ ఇశ్నేపల్లి అశోక్ మాదిగ మాట్లాడుతూ మార్చి 1 న రేపు జరుగుతున్న మాదిగ అమరవీరుల దినోత్సవం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లోని అన్ని మండలాలలో గ్రామాల్లో అమరుల దినోత్సవం ఘనంగా నిర్వహించాలని మార్చి 2న అశ్వరావుపేటలో జరుగు జిల్లా సమీక్ష సమావేశానికి అన్ని మండలాల ఇన్చార్యులు జిల్లా సీనియర్ నాయకులు జిల్లా సీనియర్ నాయకులు తప్పకుండా ఈ సమావేశానికి హాజరుకావాలని మహాజన నేత గౌరవ పద్మశ్రీ మందకృష్ణ మాది గారి ఆదేశాల మేరకు మార్చి 4 నుండి 10 వరకు జరుగు జిల్లా మండల కేంద్రాల ప్రదర్శనలను జయప్రదం చేయాలని అశోక్ మాదిగ ఒక ప్రకటనలో తెలియజేశారు ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ నల్లగట్ల వెంకన్న మాదిగ, ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు దేపంగి రమణయ్య మాదిగ, జిల్లా గౌరవ అధ్యక్షులు కొత్తపల్లి సోమయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ వంగూరి రామ్మూర్తి మాదిగ, జిల్లా సీనియర్ నాయకులు ఇసంపల్లి కృష్ణ మాదిగ, చెంగల గురునాథం మాదిగ, బోయల వెంకటేశ్వర్లు మాదిగ, అలవాల రాజా మాదిగ, గంగపురి శీను మాదిగ, కాకాటి బాబు మాదిగ,మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా ఇన్చార్జ్ దాసరి సారథి మాదిగ,మహాజన మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు మేకలత, ఎం ఎం ఎస్ జిల్లా ఉపాధ్యక్షురాలు సిహెచ్ రజిత మాదిగ,, పుల్లూరి కుమార్ మాదిగ, మిర్యాల వెంకటేశ్వర్లు మాదిగ, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. సామాజిక ఉద్యమ నమస్కారాలతో నల్లగట్ల వెంకన్న మాదిగ MRPS జిల్లా కన్వీనర్ జిల్లా కో కన్వీనర్ వంగూరి రామ్మూర్తి మాదిగ అది అయిపోయింది

# రెడ్ల రేపాక గ్రామంలో ఘనంగా శ్రీ భవాని శంకరా స్వామి కళ్యాణ మహోత్సవం



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం ఫిబ్రవరి 28.యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని రెడ్ల రేపాక గ్రామంలో పుణ్యక్షేత్రమైన శ్రీ భవాని శంకర స్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా గ్రామ పెద్దలు రేపాక ప్రదీప్ రెడ్డి కుటుంబ సభ్యులు మరియు గుర్రం లక్ష్మారెడ్డి కుటుంబ సభ్యులు గుడిచైర్మన్ మరియు కమిటీ సభ్యులు పాల్గొని కళ్యాణ మహోత్సవ వేడుకలు నిర్వహించినారు.మూడు రోజుల నుండి రుద్రాభిషేకం పురుష సూక్త లక్ష్మీ గణపతి హోమము వాస్తు నవగ్రహాల పూజలు మహా పూర్ణ హోమముగ్రామ పెద్దలు పాల్గొని నిర్వహించినారు. చుట్టుపక్కల గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని భగవంతుని ఆశీస్సులు పొందినారు. గ్రామ అభివృద్ధి ప్రదాత రేపాక ప్రదీప్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూప్రతి సంవత్సరము శ్రీ భవాని శంకరా స్వామి కళ్యాణ వేడుకలు ఘనంగా నిర్వహిస్తామని గ్రామ పెద్దలు ప్రజల సహకారం తీసుకుంటున్నామని మాట్లాడినారు,గ్రామం ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఉపాధి కూలీలకు సరైన సౌకర్యాలు కల్పించాలి

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద-దుగ్గొండి మండలంలో ఉపాధి పనుల పరిశీలన



నర్సంపేట ఫిబ్రవరి 28 (తెలంగాణ పత్రిక) జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శుక్రవారంహో దుగ్గొండి మండలం చాపల బండ గ్రామంలో అధికారులతో కలిసి మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను క్షేత్ర స్థాయి లో పరిశీలించారు. ఉపాధి హామీ కూలీలలతో మమేకమై ఏమైనా సమస్యలు ఉన్నాయా అంటూ.. అడిగి తెలుసుకున్నారు. కర్ణాలకుంటలో చేపడుతున్న ఈజీఎస్ పనుల ద్వారా నిర్మిస్తున్నహో ఫిష్ పాండ్ తవ్వకాలహోహో పనులను కలెక్టర్ పరిశీలించారు.కూలీలకు సరైన సౌకర్యాలు కల్పించాలని అర్హులందరికీ ఉపాధి పనులు కల్పించాలని ఆదేశించారు.త్రాగునీటికి ఇబ్బంది ఉందనీ బావులు ఏర్పాటు చేస్తే బాగుంటుందని రైతులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా,ప్రస్తుతం ఉన్న బావులను పూడికతీత పనులు చేయించాలని డిఆర్డిఓ ను, బావులు లేని ప్రాంతంలో త్రాగునీటి బావులను అద్దెకు ఏర్పాటు చేయాలనిఎంపీడీవో ను ఆదేశించారు.ప్రభుత్వం సంక్షేమ పథకాల ప్రజలకు చేరువయ్యే విధంగా చేయాలని, వారికి కావలసిన ఫామ్ ఫ్యాండ్స్ , పాడి పశువుల పెంపకం , చేపల పెంపకం , హార్టికల్చర్లో తోటల పెంపకం వంటి పనులు ఎంచుకొవాలని ప్రభుత్వం రాయితీ కల్పిస్తుందని కలెక్టర్ తెలిపారు.వ్యవసాయ సేద్యానికి భూగర్భ జలాలు అందుబాటులో ఉన్నాయని నేలహో రకాన్ని బట్టి రకరకాల పంటలు వేయాలనిహోకలెక్టర్ సూచించారు.ఉత్సాహం కలిగిన రైతులు వారికి అవగాహన ఉన్నహో పంటలు,పాడి,ఫిష్ ఫ్యాండ్ తదితరహో జీవనోపాధి కైహో ఉపాధి అవకాశాలు ప్రభుత్వం కల్పిస్తుందనిహోఆయా శాఖల సంబంధిత అధికారులతో క్షేత్ర స్థాయి లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్లు అయితే ప్రభుత్వ పథకాలు ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉంటాయని అభిప్రాయం వ్యక్తం చేశారు.అనంతరంహో చాపల బండ తండ లో ఈజీఎస్ పథకం క్రింద నాగపురి రాజేందర్ అనే రైతు ఎకరం భూమిలో వేసిన డ్రాగన్ ఫ్రూట్హో పంటను పరిశీలించి, సాగు విధానాన్ని తెలుసుకొని జిల్లా కలెక్టర్ ప్రశంసించారు. రాబోయే రోజుల్లో వ్యవసాయ రంగంలో మరింతగా ముందుకెళ్లాలని రైతుకు సూచించారు.ఉపాధి పనులలో ఎవరైనా అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పవని కలెక్టర్ అధికారులను హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ కౌశల్యాదేవి, జడ్పి సిఇఓ రాంరెడ్డి, ఎంపీడీవో అరుంధతీ ,ఎంపీఓ శ్రీదర్ గౌడ్,ఏపీఓ శ్రీనివాస్,ఈసీ రాజు, టి.ఏ రాజు,బద్రు,పంచాయతీ కార్యదర్శి రాజమౌళి ఫీల్ అసిస్టెంట్ సుమలత,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## రెడ్ టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్, టీం గరుడ ప్రారంభించిన.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కబడ్డీ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు లేళ్ళ వెంకటరెడ్డి.కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్.

కొత్తగూడెం ఆర్సి ఫిబ్రవరి 28 (తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండల లో 10/03/25 తారీకు న క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించబడుతుంది , దీనికి ముఖ్య అతిథిగా వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, హాజరగును అందుకుగాను కరపత్రాలు, వాల్ పోస్టర్లను ఆవిష్కరించిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కబడ్డీ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు లేళ్ళ వెంకటరెడ్డి , జూలూరుపాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్,ఈ కార్యక్రమంలో ఉద్యమకారుడు వేల్పుల నరసింహారావు, కోదమూరి



కోటేశ్వరావు, భూక్యా అమ్మరు, నవీన్, సుందర్ రావు, యోహాన్, మేనేజ్మెంట్ సభ్యులు–దినేష్–9701448595,షఫీ,శరత్ ,హారీష్, అజయ్, పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో కంపాస్ బాక్స్ మరియు నోట్ పుస్తకాల పంపిణీ




గరిడేపల్లి,ఫిబ్రవరి 28(తెలంగాణ పత్రిక):లయన్స్ క్లబ్ ఆఫ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం గరిడేపల్లి మండలం జడ్పీహెచ్ఎస్ కీతవారిగూడెం పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు ఎం సువర్ణ అధ్యక్షతన పదవ తరగతి చదువుతున్న 24 మంది విద్యార్థులకు కంపాస్ బాక్స్ మరియు నోట్బుు క్లబ్ జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్ రెడ్డి,క్లబ్ అధ్యక్షులు జిలకర రామస్వామి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్ రెడ్డి,క్లబ్ అధ్యక్షులు జిలకర రామస్వామి,ప్రధానోపాధ్యాయురాలు సువర్ణ మాట్లాడుతూ జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగ కీతవారిగూడెం పాఠశాల విద్యార్థులకు నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు పరీక్షల సామాగ్రిని అందించడం అభినందనీయమని మరియు లయన్స్ క్లబ్ వివిధ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కూడా పరీక్షల సామాగ్రిని అందించిందని తెలియజేశారు. లయన్స్ క్లబ్ సేవలో భాగంగా ఇలా ప్రభుత్వ పాఠశాలల పేద విద్యార్థులకు నిరంతరం సేవను అందిస్తుంది అని తెలియజేశారు క్లబ్ జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్ రెడ్డి సహకారం తో ఈ పరీక్ష సామాగ్రిని అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ జిహెచ్ఎం చింతకుంట్ల పూర్ణచంద్ర రెడ్డి,క్లబ్ సభ్యులు చిత్రం విశ్వనాథ్,ఉప్పాల లక్ష్మారెడ్డి,సరికొప్పుల నాగేశ్వరరావు,పాఠశాల ఉపాధ్యాయులు నర్సిరెడ్డి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా జర్నలిస్ట్ కు రు.14వేల ఆర్థిక సహాయం

### - ఐక్యతను చాటుకున్న కాప్రా ప్రెస్ క్లబ్ సభ్యులు,
### ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా అందజేత



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 28( తెలంగాణ పత్రిక) సహచర మహిళా జర్నలిస్ట్ మమత తండ్రి కన్నయ్య ఇస్త్రారి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. తోటి విలేకరులు వారికి తోచిన మేరకు మృతిని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. శుక్రవారం మృతుని కుటుంబ సభ్యులు మమత ను మౌలాలి హౌసింగ్ బోర్డ్ కాలనీ రాజీవ్ నగర్ లో స్థానిక కార్పొరేటర్ ప్రభుదాస్ విలేకరులతో కలసి పరామర్శించి రూ. 14 వేల ఆర్థిక సహాయం అందజేశారు.మృతుని కుటుంబానికి అన్ని వేళలా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జర్నలిస్టులలో ఒక్కరికి కష్టం వచ్చినప్పుడు ప్రతి ఒక్కరు ఐక్యతగా ముందుకు వెళ్లడం ఒకరికొకరు సాయం చేసుకోవడం అభినందనీయమన్నారు.ఆర్థిక సహాయం అందజేతలో కాప్రా ప్రెస్ క్లబ్బులకు సంబందించిన సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో కాప్రా ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు పటేల్ నర్సింహులు యాదవ్,దొమ్మటి కిరణ్ కుమార్, గుమ్మడి రోజరాణి,బెల్దే అశోక్, ఏంపల్లి పద్మారెడ్డి, వెంకట్, రామచంద్రమూర్తి, గంగి కృష్ణ, ముత్యం ముకేశ్ గౌడ్,జి.శ్రీనివాస్ రావు, గుమ్మడి హరిప్రసాద్,నిరంత్ గౌడ్,కిర్తి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 1 న మాదిగ అమరుల

# దినోత్సవాన్ని జయప్రదం చేయండి

### ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా కన్వీనర్. నల్లగట్ల వెంకన్న మాదిగ. పిలుపునిచ్చారు

కొత్తగూడెం ఆర్సి ఫిబ్రవరి 28 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండల కేంద్రంలోని, ముత్యాలంపాడు గ్రామపంచాయతీ పరిధిలోని, ఎమ్మార్పీఎస్ ముఖ్య కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడిన, ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా కన్వీనర్ నల్లగట్ల వెంకన్న మాదిగ మాట్లాడుతూ, ఎస్సీ వర్గీకరణ కోసం తమ ప్రాణాలను లెక్కచేయకుండా మాదిగ జాతి బిడ్డల భవిష్యత్తు కోసం తమ అమూల్యమైన ప్రాణాలను లెక్కచేయకుండా వర్గీకరణ కోసం ప్రాణాలను తీసుకున్న మాదిగ అమరవీరులకు జాతి మొత్తం ఎల్లప్పుడూ వారిని స్మరిస్తూ రుణపడి ఉంటుందని మార్చి 1న మాదిగ అమరవీరుల సంస్మరణ సభలో జిల్లా మండల గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించాలని మహాజన నేత గౌరవ పద్మశ్రీ మంద కృష్ణ మాది గ గారు మార్చి ఒకటిన ఘనంగా నిర్వహించాలని ఆదేశించిన పిలుపులో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో వారి త్యాగాలను మాదిగ జాతి భవిష్యత్తు తరాలకు తెలిసే విధంగా జిల్లాలో అన్ని మండలాల్లో ఘనంగా నిర్వహించాలని మండల ఇన్చార్జిలు దీనిపై శ్రద్ధ వహించాలని వారి త్యాగాలను అందరూ గౌరవించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎమ్మార్పీఎస్



జిల్లా కమిటీ తరపున నాయకత్వానికి ఉద్యమ నమస్కారాలు ఉద్యమ నమస్సులతో మీ నల్లగట్ల వెంకన్న మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ వంగూరి రామ్మూర్తి మాదిగ జిల్లా కో కన్వీనర్ ఎమ్మార్పీఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీల

# అమలును వేగవంతం చేయాలి

### ఎం సిపిఐయు రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబ బాబురావు

నర్సంపేట ఫిబ్రవరి 28 (తెలంగాణ పత్రిక) ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన 6 గ్యారంటీల అమలును వేగవంతం చేయాలని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఏ విధమైన షరతులు లేకుండా అర్హులందరికీ అందేలా ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని ఎం సి పి ఐ యు రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబ బాబురావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా దుగ్గొండి మండల తహసిల్దార్ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి పలు డిమాండ్లతో కూడిన మెమొరండాన్ని సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడిచిన 10 సంవత్సరాల క్రితం పాలించిన టిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పుడు విధానాలను అవలంబించకుండా పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపికను




చేపట్టాలని, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించుటకు సరైన విధానాలతో ముందుకు పోవాలని ఆశించి ప్రజలు అవకాశం ఇచ్చారనే అంశాన్ని మరచిపోరాదని, లేని పక్షంలో ప్రజలను చైతన్యం చేసి ఉద్యమాలను నిర్మిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల సహాయ కార్యదర్శి ఎల్లబోయిన రాజు, సీనియర్ నాయకులు పేర బోయిన చేరాలు, బత్తిని కుమారస్వామి, పకిడె చంద్రావు తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## శ్రామిక జనావళిపై ప్రపంచవ్యాప్తంగా దౌర్జన్యం..!

ప్రస్తుతం మలిదశలో ఉన్న పెట్టుబడిదారీ వ్యవస్థలో శ్రామిక ప్రజానీకం మీద జరుగుతున్న దౌర్జన్యాలు పెట్టుబడిదారీ వ్యవస్థ తొలిదశ నాటి దౌర్జన్యాలను తలపిస్తున్నాయి. ఈ దౌర్జన్యం కేవలం మూడవ ప్రపంచ దేశాల శ్రామికుల మీద మాత్రమే కాక, సంపన్న పశ్చిమ దేశాలలో సైతం సాగుతోంది. ఈ దౌర్జన్యం మూడు స్థాయిలలో–ఆర్థిక, రాజకీయ, సైద్ధాంతిక స్థాయిలలో– ఉంది. ఆర్థికంగా సాగుతున్న దౌర్జన్యం గురించి ఎక్కువగానే చర్చిస్తున్నాం. ద్రవ్యోల్బణం వేగంగా పెరిగిపోవ డం, నిరుద్యోగం చాలా ఎక్కువ స్థాయికి చేరుకోవడం ప్రస్తుతం పెట్టుబడిదారీ వ్యవస్థను బలంగా పీడిస్తున్నాయి. ప్రత్యేకించి అమెరికా లోని బడా పెట్టుబడిదారీ వర్గం ఎవరికి వారుగా తమ లాభాల వాటాలను పెంచుకోడానికి పూనుకోవడంతో మొదలై, తర్వాత యావత్ పెట్టుబడిదారీ ప్రపంచానికీ ఆ ధోరణి విస్తరించినందువలన దాని పర్యవసానంగా ద్రవ్యోల్బణం మొత్తం పెట్టుబడిదారీ ప్రపంచాన్ని ఆవరించింది. ( ఈ క్రమాన్ని నేను మరో వ్యాసంలో తర్వాత వివరి స్తాను) ద్రవ్యోల్బణం కారణంగా నిరుద్యోగం పెరిగింది. ద్రవ్యోల్బణాన్ని అదుపు చేయడానికి పెట్టుబడిదారీ ప్రభుత్వాలు ఉద్యోగాలమీద వేటు వేయడానికి పూనుకున్నాయి. దాని వలన కూడా నిరుద్యోగం మరింత పెరిగిపోతోంది. నిరుద్యోగం పెరిగితే, అప్పుడు పెరిగే ధరలకు అనుగుణంగా తమ వేతనాలను పెంచమని పోరాడేందుకు కార్మికుల వద్ద శక్తి ఉండదని, వేతనాలపై చేయవలసిన ఖర్చు తగ్గిపోతే ద్రవ్యో ల్బణం దానికదే అదుపులోకి వస్తుందన్నదే ప్రభుత్వాల ఆశ. బ్రిటన్ లో పారిశ్రామిక విప్లవంగా అభివర్ణించే తొలిదశలోని పెట్టుబడిదారీ వ్యవస్థలో పేదరికం బాగా పెరిగిపోవడం ఒక ప్రధాన లక్షణంగా ఉందని ఎరిక్ హాబ్స్‌బామ్ వంటి ప్రముఖ చరిత్రకారులు వివరించారు. అదే మాదిరిగా మలిదశలో కూడా శ్రామిక ప్రజానీకపు పేదరికస్థాయి తీవ్రమౌతోంది. 1968 నాటి వేతనాల స్థాయితో పోల్చితే అంతకన్నా 2011లోని అమెరికన్ కార్మికుల వేతనాల స్థాయి తక్కువగా ఉందని జోసెఫ్ స్టిగ్‌లిట్జ్ బలంగా వాదించారు. 2011తో పోల్చితే ద్రవ్యోల్బణం ఇంకా ఎక్కువగా పెరిగిపోయింది. కాబట్టి ప్రస్తుత నిజ వేతనాల స్థాయి 2011 నాటికన్నా ఇంకా దిగజారిపోయిందని చెప్పవచ్చు. 1968తో పోల్చితే ఇప్పుడు అమెరికాలో నిరుద్యోగం ఇంకా ఎక్కువగా ఉంది. అందుచేత అప్పటికన్నా ఇప్పుడు అమెరికన్ కార్మికవర్గం మరింత పేదరికంలోకి దిగజారారని స్పష్టమవుతోంది. ఐతే, అధికారిక గణాంకాలు ఈ వాస్తవాన్ని పరిగణనలోకి తీసుకోవు. నిరుద్యోగం తీవ్రగా పెరుగుతున్న కారణంగా ఉత్పత్తి ప్రక్రియలో కార్మికుల భాగస్వామ్యం తగ్గుతోందన్న వాస్తవాన్ని వారు లెక్కలోకి తీసుకోరు. అమెరికాలో ఉన్న మాదిరిగానే తక్కిన సంపన్న దేశాలలో కూడా శ్రామికవర్గం పరిస్థితి ఉంది. భారతదేశం, ఇతర మూడవ ప్రపంచదేశాలలో ప్రజానీకం పొందుతున్న పౌష్టికాహారస్థాయి పడిపోయిందని స్పష్టమైన ఆధారాలు వెల్లడిస్తున్నాయి. తలసరి ఆహారధాన్యాల వినియోగం తగ్గిపోవడం చూస్తున్నాం. మాంసాహార వినియోగంలో మార్పులు వచ్చినందునే ఇలా కనిపిస్తోందని అధికార వర్గాలు సమర్ధించుకుంటున్నాయి. కాని, కోళ్ళు. పశువుల మేతకు వినియోగించే ఆహార ధాన్యాలను కూడా మానవ వినియోగం కిందనే లెక్క వేసి చూసినా, తలసరి ఆహారధాన్యాల వినియోగం తగ్గిపోయింది. అందుచేత నిస్సందేహంగా శ్రామిక ప్రజానీకపు పేదరిక స్థాయి మరింత దిగజారిపోయిందన్నది స్పష్టమవుతోంది. అంటే, శ్రామిక వర్గం మీద, ప్రత్యేకించి పేద శ్రామిక ప్రజానీకం మీద పెట్టుబడిదారీ వ్యవస్థ సాగించే దౌర్జన్యం మరింత పెరిగిందన్నది నిర్వివాదం. ఈ మాదిరిగా శ్రామిక వర్గం మీద ఆర్థికంగా దౌర్జన్యం నిరాటంకంగా కొనసాగాలంటే ఆ శ్రామిక ప్రజానీకపు రాజకీయ హక్కులను కట్టడి చేయడం తప్పనిసరి. అంటే ఆర్థిక దౌర్జన్యంతోబాటు శ్రామిక వర్గం మీద రాజకీయ దౌర్జన్యం కూడా కొనసాగాలి. ఈ రాజకీయ దౌర్జ్యం నేడు నయా ఫాసిజం రూపాన్ని తీసుకుంది. అందుకే పెట్టుబడిదారీ ప్రపంచం మొత్తంగా నయా ఫాసిజం ముందుకొచ్చింది. అనేక దేశాల్లో ప్రభుత్వాలు ఇప్పుడు నయా ఫాసిస్టు నాయకుల చేతుల్లో ఉన్నాయి. అర్జెంటీనాలో మిలెరు, ఇటలీలో మెలొని, అమెరికాలో ట్రంప్, భారతదేశంలో మోడీ, హంగెరీ లో ఆర్బన్, టర్కీలో ఎర్డొగాన్, ఇజ్రాయి ల్ లో నెతన్యాహు ఇటువంటి నేతలే. ఇంకా పలు దేశాల్లో నయా ఫాసిస్టు నేతలు అధికారం చేజిక్కించుకునేందుకు ఉవ్విళ్ళూరుతున్నారు. జర్మనీలోని ఎఎఫ్‌డి పార్టీ, ఫ్రాన్స్ లో లీ పెన్ ఇటువంటివారిలో ఉన్నారు. ఈ నయా ఫాసిస్టు శక్తులు తమ దాడిని నేరుగా కార్మికులమీద, కార్మిక సంఘాల మీద ఎక్కుపెడుతూ వారి ఉద్యమాలను అణగదొక్కడమే గాక, చట్టపరంగా కార్మికుల హక్కులను కూడా కుదించివేస్తున్నారు. మైనారిటీలుగా ఉండే కొంతమంది నిస్సహాయ సమూహాలపై 'వీళ్ళు మనవాళ్ళు కాదు' అన్న ముద్ర వేస్తూ వారి యెడల మెజారిటీ గా ఉండే కార్మికులలో శత్రుభావాన్ని రెచ్చగొడుతున్నారు. తద్వారా కార్మికుల నడుమ జరగవలసిన చర్చను పక్కదోవ పట్టిస్తున్నారు. దీని వలన శ్రామికవర్గం తమ దైనందిన, భౌతిక జీవితపు వాస్తవ సమస్యలమీద తగిన చర్చ చేయడం సాధ్యపడకుండా పోతోంది. అంతే గాక ఈ శ్రామిక వర్గం మత పరం గానో, వివిధ జాతుల పరంగానో చీలిపోయి, తమపై పెట్టుబడి దారీ వర్గం సాగించే దాడులను ప్రతిఘటించలేని నిస్సహాయ స్థితిలోకి పోతున్నది. ఆర్థిక, రాజకీయ దౌర్జన్యాలతోబాటు ఇప్పుడు సైద్ధాంతిక దౌర్జన్యం కూడా కొట్టవచ్చినట్టు కనిపిస్తోంది. ఎవరో ఒకరో , కొద్దిమందో వ్యక్తులు అప్పుడప్పుడూ చేసే వ్యాఖ్యానాలకే ఈ దాడి పరిమితమై లేదు. ప్రపంచ వ్యాప్తంగా శ్రామికవర్గానికి వ్యతిరేకంగా వ్యాఖ్యానాలు నిరంతరాయంగా వెలువడుతూనేవున్నాయి. శ్రామిక వర్గం మీద సైద్ధాంతిక దౌర్జన్యం పెరుగుతోందనడానికి ఇవి సూచికలు. భారత దేశంలో పెరుగుతున్న పేదరికం నేపథ్యంలో అనేక రాజకీయ పార్టీలు, కూటములు అధికారం కోసం పోటీ పడుతున్నాయి. ఈ వ్యవస్థ పెద్ద స్థాయిలో ఉపాధిని కల్పించడానికి అవకాశం ఇవ్వదు. అందుచేత ప్రజలకు రకరకాల పథకాల పేరుతో సహాయాన్ని అందిస్తా మని ఈ పార్టీలు ముందుకొస్తున్నాయి. ఈ పథకాల ద్వారా ఒనగూడే ప్రయోజనాలు శ్రామికప్రజల పేదరికాన్ని తొలగించడానికి ఏ మాత్రమూ సరిపోవు. ఒకవేళ సరిపోయివుంటే, శ్రామిక ప్రజలలో ఇంతగా పౌష్టికాహార లోపం తలెత్తేది కాదు. కాని, ఈ పథకాలకు పాలకవర్గ నయా ఫాసిస్టులు " ఉచితాలు" అని పేరు పెట్టి వాటిని అమలు చేయడాన్ని తప్పుపడుతున్నారు. ప్రధాని నరేంద్ర మోడీ సైతం ఇదే మాట్లాడుతున్నారు. ఐతే ఎన్నికల అవసరాల రీత్యా ఆ పాలకపార్టీలు కూడా సంక్షేమ పథకాలను చేపట్టక తప్పలేదు. అందుచేత ఇప్పుడు ఈ సంక్షేమ పథకాలమీద సైద్ధాంతిక దాడిని తక్కిన వ్యాపార వర్గాల వారు మొదలుబెట్టారు. కార్మికులు వారానికి 90 గంటలపాటు పని చేయాలని ఈ మధ్య ఒక బడా వ్యాపారవేత్త ప్రకటించారు. 'ఉచితాలు' ప్రజలను సోమరిపోతులుగా చేస్తాయని ఈసడించాడు. ఇప్పుడు ఏకంగా ఒక సుప్రీం కోర్టు న్యాయమూర్తి కూడా ఇదే పాట అందుకున్నారు.

# తెలంగాణ లో రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమే

## జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు



మంగపేట,ఫిబ్రవరి 28(తెలంగాణ పత్రిక) మంగపేట మండలంలో తిమ్మంపేట గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం మండల పార్టీ అధ్యక్షులు కుడుముల లక్ష్మి నారాయణ అధ్యక్షతన ఏర్పాటు చేయగా ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు హాజరై కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను ఇబ్బంది పెడుతున్నారు కాంగ్రెస్ పార్టీ నెరవేర్చని హామీలను ఎండగడుతూ ప్రజలకు దగ్గరగా బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఉండాలని అన్నారు కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు పార్టీలో సముచిత స్థానం లభిస్తుందని తెలిపారు పదేళ్ళ కాలంలో ప్రతి ఇంటికి ఏదో ఒక రూపంలో అభివృద్ధి ఫలాలు సంక్షేమ పథకాలు అందాయని అన్నారు,

మోసపూరిత 420 హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలను మోసం దగా చేస్తుందని అన్నారు వృద్ధులకు,వికలాంగులకు 4వేల రూపాయిలు, 6వేల రూపాయిలు ఇస్తామని చెప్పి మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీ లు ఇందిరమ్మ ఇండ్లు రైతు భరోసా రేషన్ కార్డ్స్ ఏటు పోయే కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలను అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తూ కాలయాపన చేస్తుంది అని అన్నారు వచ్చే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పి బిఆర్అర్ పార్టీ ఆదరించి అధికారంలో తీసుకురావాలని కార్యకర్తలను కోరారు ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ తోట రమేష్ కాకులమర్రి ప్రదీప్ రావు తాటి కృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి రాజు యాదవ్ పాక్స్ వైస్ చైర్మన్ కాడబోయిన నరేందర్ కొమరం ధనలక్ష్మి యూత్ జిల్లా ప్రధాన కార్యదర్శి బడిశా నాగారమేష్ చిట్టీమల్ల సమ్మయ్య చిలకమర్రి రాజేందర్ కోరం సంతోష్ చల్లగురుగుల తిరుపతి మల్లికంటి శంకర్ చిలకమర్రి లక్ష్మయ్య గాదె శ్రీనివాస చారి అయూబ్ బుట్టో దంతానపెల్లి నరేందర్ నాగేష్ పండా శ్రీను ఎగ్గడి అర్జున్ సోషల్ మీడియా వారియర్స్, పూజారి సతీష్, గుడివాడ శ్రీహరి పాల్గొన్నారు.

# శ్రీ కంఠమహేశ్వర స్వామి దేవాలయ నూతన చైర్మన్ గా అనంత కోటయ్య గౌడ్



గరిడేపల్లి,ఫిబ్రవరి 28(తెలంగాణ పత్రిక):శ్రీ కంఠమహేశ్వర స్వామి దేవాలయ నూతన చైర్మన్ గా అనంత కోటయ్య గౌడ్ ఎన్నికయ్యారు. శుక్రవారం రోజున కల్మలచెరువు గౌడ కులస్తుల సమక్షంలో కులస్తుల అభీష్టం మేరకు సరేగౌడ్ గా వడ్డేపల్లి కాటయ్య గౌడ్ తండ్రి రామయ్య గౌడ్ అందరూ కుల సమక్షంలో ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో అనంత కోటయ్య గౌడ్ వెంకటేశ్వర్లు అంజయ్య పాండు కృష్ణయ్య కాటయ్య, సైదులు రవి గొల్ల గాని కృష్ణ గౌడ్ హుస్సేన్ సైదులు రామానందం వాసుదేవ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎల్‌బీసీకి చేరుకున్న సింగరేణి సీఎండీ శ్రీ ఎన్.బలరామ్



మందమర్రి టౌన్ ఫిబ్రవరి 28 (తెలంగాణ పత్రిక) ప్రమాదం జరిగినప్పటి నుంచి సహాయ చర్యల్లో నిమగ్నమైన సింగరేణి రెస్క్యూ సిబ్బంది రెస్క్యూ సిబ్బంది సేవలను ప్రశంసించిన సీఎండీ సహాయ చర్యలకు మరింత తోడ్పాటునిచ్చేందుకు మరో 200 మంది రెస్క్యూ సిబ్బందిని పంపిస్తూ ఆదేశాలు భూగర్భంలో ప్రమాదాల సమయంలో సహాయ చర్యల్లో సుశిక్షితులైన సింగరేణి సిబ్బంది సీఎండీ ఆదేశాల మేరకు ఇప్పటికే ఘటనా స్థలికి చేరిన 100 మందికి పైగా సిబ్బంది, అత్యాధునిక సహాయ సామగ్రి రాష్ట్ర, కేంద్ర సహాయక సిబ్బందితో సమన్వయంతో పనిచేస్తున్న సింగరేణి సిబ్బంది సొరంగంలో చిక్కుకున్న వాళ్లు క్షేమంగా రావాలని ఆకాంక్షించిన సీఎండీ శ్రీ ఎన్.బలరామ్ అవసరమైతే మరింత మంది రెస్క్యూ సిబ్బందిని పంపించేందుకు సంసిద్ధమని వెల్లడి

# జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు



పెబ్బేరు ఫిబ్రవరి 28 ( తెలంగాణ పత్రిక) జాతీయ సైన్స్‌దినోత్సవ వేడుకలు పెబ్బేరు పట్టణంలోని మాస్టర్ మైండ్ హైస్కూల్లో శుక్రవారం రోజు ఘనంగా జరిగాయి. పాఠశాల విద్యా ర్థులు స్వీయ ఆలోచనా ప్రతిభతో విజ్ఞానపరమైన సైన్స్, గణితావిష్కరణలను ప్రదర్శించారు. తరగతుల వారీగా పాఠశాల ఆవరణలో సైన్స్ ఉపాధ్యాయుల పర్యవేక్షణలో చిన్నారులు తయారుచేసిన ప్రాజెక్ట్‌లు ప్రదర్శించారు. జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు ఫుడ్ ఫెస్టివలను పె మాస్టర్ మైండ్స్ హై స్కూల్ ప్రాంగణమునందు వనపర్తి ఆర్డిఓ డి.సుబ్రహ్మణ్యం, ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమంలో న్యూఢిల్లీలోని లోటస్ టెంపుల్ నమూనా ,బ్రెయిన్ పనితీరు, రోబో పనితీరు, హైడ్రాలిక్ మిషన్ ,డ్రిఫ్ట్ ఇరిగేషన్ ,సౌర మండల నమూనా, భౌతిక, రసాయన, జీవ ,సాంఘిక , గణిత శాస్త్ర ప్రయోగశాలలు మరియు తెలుగు, హిందీ ,ఇంగ్లీష్ క్లబ్బుల నిర్వహణ మరియు 100కు పైగా రకరకాల సైన్స్ వర్కింగ్ మోడల్ డెమో మోడల్ ప్రయోగాలను వచ్చినటువంటి విద్యార్థులను వారి తల్లిదండ్రులను,ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఇట్టి కార్యక్రమంలో ఫుడ్ ఫెస్టివల్ లో విద్యార్థిని, విద్యార్థులు ప్రదర్శించినటువంటి రకరకాల వంటకాల రుచులను ఆస్వాదించారు. ఇట్టి కార్యక్రమంలో సరోజినీ హాస్పిటల్ ఎం.డి ఈ. భరత్ కుమార్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గౌని బుచ్చారెడ్డి, పాఠశాల కరస్పాండెంట్ లావణ్య, మరియు డైరెక్టర్ రంగారెడ్డి,పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# వరల్డ్ విజన్ సేవలు అభినందనీయం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 28 (తెలంగాణ పత్రిక) ఎన్నో యేండ్ల నుండి వరల్డ్ విజన్ చేస్తున్న సేవలు అభినందనీయం అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం మౌలాలి హౌసింగ్ బోర్డు డివిజన్ రాజీవ్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో వరల్డ్ విజన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ పేద వారికి అండగా నిలుస్తున్న వరల్డ్ విజన్ చేస్తున్న సేవలు మునుముందు కొనసాగించాలని ఆయన సూచించారు. ఆరోగ్య పరంగా ఎలాంటి ఆపద వచ్చిన తన దృష్టికి తీసుకుని రావాలని ఆయన అన్నారు. తన ట్రస్ట్ ద్వారా అనేక సేవ సామాజిక కార్యక్రమాలు చేపడుతున్నాం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి టిఆర్ఎస్ పార్టీ నాయకులు జంపాల్ రెడ్డి సీసీస్ ప్రతినిధి పద్మ రెడ్డి, శ్యామ్ సన్, ఎన్జీవో శ్యామల దేవి, రన్ అస్,బీవీ కృష్ణ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# టైలర్స్ డే ఫిబ్రవరి 28' ను ఘనంగా నిర్వహించిన శ్రీ సాయిబాబా టైలర్ అసోసియేషన్



పెబ్బేరు ఫిబ్రవరి 28 (తెలంగాణ పత్రిక):పెబ్బేరు మున్సిపల్ పట్టణ, మండల కేంద్రంలో శుక్రవారం'ఫిబ్రవరి 28 టైలర్స్ డే 'సందర్భంగా సాయిబాబా టైలర్ అసోసియేషన్ వారు హీలియం హువే చిత్రపటానికి పూలమాలలు వేసి ఓనర్స్, వర్కర్స్ తో కలిసి ఘనంగా వేడుక చేసుకోవడం జరిగింది. అదేవిధంగా సీనియర్ టైలర్ మాట్లాడుతూ ఈ ఆధునిక యుగంలో కుట్టు మిషన్ లేని జీవితం ఊహించుకోలేనిది, మొదట్లో చేతులతో పట్టుకొని కుట్టేవారు కుట్టు మిషన్ కనిపెట్టిన తర్వాత దర్జీ వాళ్ళ జీవితాలు సుఖమయం అయ్యాయి. మనం ఈరోజు వాడుతున్న కుట్టు మిషన్ రూపకర్తగా హీలియం హువే, అని సీనియర్ ట్రైలర్లు తెలియజేశారు. ఒకప్పుడు టైలర్ వృత్తి కంటే,ఇప్పుడు మరి దారుణంగా మారింది. ఆ రోజుల్లో టైలర్ వృత్తి అంటే ఒక ప్రభుత్వ ఉద్యోగిగా గుర్తింపు ఉండేది. బట్టలు కుట్టాలి అంటే అప్పట్లో గమ్ము క్లాతు, ఉండేది కాదు బొగ్గుల ఇస్త్రీ పెట్టెతో ప్రతిదీ ఇస్త్రీ చేసుకుంటూ కుట్టే వాళ్ళము, ఆ రోజుల్లో సినిమా వాళ్లకు ప్రతి డిజైను చేసి బట్టలు కుట్టే వాడే అసలైన టైలర్, ఇక ఇప్పుడు చూస్తే రెడీమేడ్ బట్టలు ఎక్కువ వాడుతున్నారు. అయినా సరే వాటికి దీటుగా టైలరు బట్టలు కుట్టుతున్నారు. టైలరు వృత్తిలో కొనసాగుతున్న వారి ఆరోగ్యాలు దెబ్బతింటున్నాయి వెన్నెముక, నడుము, కంటి చూపు, మెడలు పలు రకాల అనారోగ్యానికి గురవుతూ వస్తున్నారు షాపులు కిరాయిలు కట్టుకోలేక పిల్లలను చదువుపించుకోలేని పరిస్థితులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారిన టైలరు జీవితాలు మారకపోవడం దురదృష్టకరం కనీసం ఇప్పటికైనా టైలర్ల పై దృష్టి పెట్టి వారికి ఏదోరకంగా సహాయ పడాలని కోరుతున్నాము. పాల్గొన్న సాయిబాబా టైలర్ అసోసియేషన్, అధ్యక్షులు శ్రీమాన్ విజయ్ బాబు, ఉపాధ్యక్షులు స్పందన బాలస్వామి, కోశాధికారి బాంబే రవికుమార్, గౌరవ అధ్యక్షులు శ్రీ సాయి రామచంద్రయ్య గౌడు, సభ్యులు ఉదయ నరసింహ, రిలాక్స్ బాల్రాజ్, శ్రీహరి తిరుమలేష్, శ్రీనివాస్ శ్రీనివాసులు, వైభవ్ విజయ్ కుమార్, ఆర్కే టైలర్స్ రామకృష్ణ సాగర్, సిరి వర్ష రవికుమార్. అదేవిధంగా వర్కర్స్ శివకుమార్, రాజు, విష్ణు, వహాబ్, రవికుమార్, గౌస్, రంగదాస్, రామకృష్ణ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది

# మడక రాజలింగం 11వ రోజుకు హాజరైన



మందమర్రి టౌన్ ఫిబ్రవరి 28 (తెలంగాణ పత్రిక)జాతీయ మాల మహానాడు మందమర్రి పట్టణ అధ్యక్షులు దాసరి రామన్న ఆధ్వర్యంలో మడక రాజలింగం 11వ రోజుకు హాజరై నాజాతీయ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు గజ్జెల్లి లక్ష్మణ్ కార్యదర్శి నాగుల దుర్గయ్య మందమర్రి వర్కింగ్ ప్రెసిడెంట్ కోడం శ్రీనివాస్ అధికార ప్రతినిధి బండ రవి సంకె శంకర్ వార్డు సభ్యులు పాల్గొన్నారు

# జాతీయ సైన్స్ దినోత్సవం









మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ ఫిబ్రవరి 28 (తెలంగాణ పత్రిక):ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉప్పల్లో సైన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవం ఫిబ్రవరి 28, 2025 పురస్కరించుకుని కళాశాలలో వివిధ కార్యక్రమాలు నిర్వహించుకోవడం జరిగింది.

అందులో భాగంగా విద్యార్తులకు క్విజ్, సైన్స్ రంగోలి జిజ్ఞాస ప్రాజెక్టులు వివిధ విభాగాలలో పిల్లలు చేసిన ప్రాజెక్టులను ప్రదర్శింప చేసి అందులో ఉన్నత స్థాయి విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్ ఉత్తీర్ణత సాధించిన వారికి బహుమతులు అందజేశారు. మొదటి, ద్వితీయ తృతీయ బహుమతులు నగదు బహుమతులు వారి భవిష్యత్తుకు బాటలు వేసే పోటీ పరీక్షలకు సంభందించిన పుస్తకాలను కళాశాల ప్రిన్సిపల్ చేతుల మీదుగా విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. విజయ్ కుమార్ వైస్ ప్రిన్సిపాల్ డా. రవి ప్రసాద్ ఈ కార్యక్రమానికి ముఖ్య కన్వీనర్ భౌతిక శాస్త్ర విభాగాధిపతి డా. శ్రీనివాస్ రావు, అకడమిక్ కో ఆర్డినేటర్ గీతా మేడం , కంప్యూటర్ విభాగం డా. యమున మేడం,రాజనీతి శాస్త్ర విభాగం డా. రాజశ్రీ మేడం , డా. తిరుపతయ్య , సత్యనారాయణ , విజయ్ కుమార్ అధ్యాపకులు అందరూ ఈ కార్యక్రమానికి హాజరై కార్యక్రమాన్ని విజయ వంతం చేశారు.

# నేరేడుచర్ల లో ఘనంగా టైలర్స్ డే



నేరేడుచర్ల ( తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి:– 28 నేరేడుచర్ల చౌరస్తాలో టైలర్స్ డే సందర్భంగా నేరేడుచర్ల మండల ఓనర్స్ యూనియన్ అధ్యక్షతన కుట్టు మిషన్ కనిపెట్టిన విలియమ్స్ ఓ కి పూలమాల వేసి జెండా ఆవిష్కరించిన టైలర్స్ ఓనర్స్ యూనియన్ అధ్యక్షుడు సికేరా టైలర్ ఎస్.కె చాంద్ పాషా ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ లేబర్ కార్డు ని వినియోగించుకోవాలని ప్రతి ఒక్క టైలర్ కి ప్రభుత్వం తరఫునుంచి సబ్సిడీ మీద లోన్స్ ఇప్పించగలరని ప్రభుత్వాన్ని కోరుతూ కొంతమంది సీనియర్ టైలర్స్ కి సన్మానం చేసినారు ఈ యొక్క కార్యక్రమంలోపాల్గొన్న టైలర్స్ ఓనర్స్ ఎస్ ఎస్ టైలర్ శ్రీనివాస చారి శ్రీ సాయి టైలర్ పిల్లలమర్రి పుల్లారావు మాక్స్ టైలర్ ఎస్కే లతీఫ్ విమల్ టైలర్ రాజేష్ జె ఎస్ టైలర్ జోసెఫ ఆనంద్ టైలర్ ఆనంద్ సీనియర్స్ టైలర్స్ ఎస్కే బషీర్ ఎస్ కే సైదులు రాపోలు శంకర్ ఎస్కే మైబెల్లి కాల ప్రసాద్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు బత్తిని శ్రీనివాస్ కార్యదర్శి బత్తిని అంజయ్య ఎర్ర మాద సైదులు లక్ష్మయ్య కీర్తి వెంకటేశ్వర్లు ఎస్ కే బాల సైదా చిట్టి ప్రోలు శీను శ్రీనివాసచారి కొండ బాలకృష్ణ నామని రవి రఫీ మీరా రెబ్బ సత్యనారాయణ గంజి వెంకటయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.


నేరేడుచర్ల లో ఘనంగా టైలర్స్ డే

నేరేడుచర్ల ( తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి:– 28 నేరేడుచర్ల చౌరస్తాలో టైలర్స్ డే సందర్భంగా నేరేడుచర్ల మండల ఓనర్స్ యూనియన్ అధ్యక్షతన కుట్టు మిషన్ కనిపెట్టిన విలియమ్స్ ఓ కి పూలమాల వేసి జెండా ఆవిష్కరించిన టైలర్స్ ఓనర్స్ యూనియన్ అధ్యక్షుడు సికేరా టైలర్ ఎస్.కె చాంద్ పాషా ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ లేబర్ కార్డు ని వినియోగించుకోవాలని ప్రతి ఒక్క టైలర్ కి ప్రభుత్వం తరఫునుంచి సబ్సిడీ మీద లోన్స్ ఇప్పించగలరని ప్రభుత్వాన్ని కోరుతూ కొంతమంది సీనియర్ టైలర్స్ కి సన్మానం చేసినారు ఈ యొక్క కార్యక్రమంలోపాల్గొన్న టైలర్స్ ఓనర్స్ ఎస్ ఎస్ టైలర్ శ్రీనివాస చారి శ్రీ సాయి టైలర్ పిల్లలమర్రి పుల్లారావు మాక్స్ టైలర్ ఎస్కే లతీఫ్ విమల్ టైలర్ రాజేష్ జె ఎస్ టైలర్ జోసెఫ ఆనంద్ టైలర్ ఆనంద్ సీనియర్స్ టైలర్స్ ఎస్కే బషీర్ ఎస్ కే సైదులు రాపోలు శంకర్ ఎస్కే మైబెల్లి కాల ప్రసాద్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు బత్తిని శ్రీనివాస్ కార్యదర్శి బత్తిని అంజయ్య ఎర్ర మాద సైదులు లక్ష్మయ్య కీర్తి వెంకటేశ్వర్లు ఎస్ కే బాల సైదా చిట్టి ప్రోలు శీను శ్రీనివాసచారి కొండ బాలకృష్ణ నామని రవి రఫీ మీరా రెబ్బ సత్యనారాయణ గంజి వెంకటయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అమావాస్య సందర్భంగా ప్రత్యేక పూజలు ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ ఫిబ్రవరి 28 (తెలంగాణ పత్రిక) ఉప్పల్ భగయత్ లో స్వయంభుగా వెలసిన కాలభైరవ స్వామి ఆలయంలో అమావాస్య సందర్భంగా ప్రత్యేక పూజలను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నిర్వహించారు, అనంతరం ఆయన మాట్లాడుతూ ఆ కాలభైరవ స్వామి ఆశీస్సులతో ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆయనను శాలువాతో సన్మానించారు, ఆలయ అర్చకులు రామకృష్ణ శర్మ కన్నయ్య పంతులు ఆశీర్వాదాలు తీర్థప్రసాదాల అందించారు, అనంతరం ఆలయ కమిటీ ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో ఉప్పల్ టిఆర్ఎస్ పార్టీ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లోజాతీయ సైన్స్ దినోత్సవం



పెబ్బేరు ఫిబ్రవరి 28 (తెలంగాణ పత్రిక) సర్ సీవీ రామన్ గారి రామన్ ఎఫెక్ట్,కారణంగా ప్రపంచంలో భారత ఖ్యాతి ని ఇనుమడింప జేయడం దానివల్ల అతడికి ప్రపంచ ప్రఖ్యాత నోబుల్ బహుమతి రావడం జరిగింది .ఇందుకోసం సాధించినగొప్పదనానికి గుర్తుగా ఫిబ్రవరి 28రోజు న పేరు మండల పరిధి యాపర్ల గ్రామం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాతీయ సైన్స్ దినోత్సవం పలుస శంకర్ గౌడ్ జి హెచ్ ఎం సైన్స్ టీచర్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకోవడం జరిగింది. విద్యార్థుల కు సైన్స్ లో క్విజ్ ప్రోగ్రామ్ నిర్వహించడం జరిగింది.గెలుపొందినవారికి బహుమతులు ఇవ్వడం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు బాబురెడ్డి,ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, బాలమ్మ,, ఈశ్వర్‌రెడ్డి,శ్రీధర్,ఇందిరమ్మ, రమేష్, ఆంజనేయులు, అనూష, విద్యార్థులు పాల్గొన్నారు.

## మరవేళ్ళి జెడ్.పి.హెచ్.ఎస్. కొత్త కళ



వట్టిపల్లి, సంగారెడ్డి, తెలంగాణ పత్రిక ఫిబ్రవరి28 వట్టి పల్లి మండల కేంద్రంలోని లోని జెడ్.పి. హెచ్.ఎస్.మరవేళ్ళి ఉన్నత పాఠశాల లో చేపట్టిన అభివృద్ధి పనులు, మరియు ప్రాథమిక పాఠశాలలో చెపట్టబోయే కొత్త టాయిలెట్లు,తాగునీటి సౌకర్యం,మరియు ఇతర మరమ్మత్తులను మరియు అభివృద్ధి పనులు గురించి పాఠశాల ఉపాధ్యాయులతో చర్చించి వారి అభిప్రాయలు మరియు సలహాలు,సూచనలు తీసుకోని పనిని వీలనంత తొందరగా పూర్తి చేస్తా అని మరవేళ్ళి గ్రామ మాజీ సర్పంచ్ పట్లోల్ల శివశరణ్ పాఠశాల ఉపాధ్యాయులుతొ చెప్పడం జరిగింధి. కార్పొరేట్ స్కూల్ లకి ఏ మాత్రం తక్కువ కాకుండా గవర్నమెంట్ స్కూల్లు ఉండే విధంగా అభివృద్ధి చేస్తా అన్నారు పాఠశాల ఆవరణలో మొక్కలు నాటించి, పాఠశాల ఆవరణలోని అహల్లాదమైన వాతావరణాన్ని నెలకొల్పే విధంగా పాఠశాలను తీర్చి దిద్దుత పాఠశాలలో ఉన్న అన్ని సమస్యలను పరిష్కారం,చేస్తా అని మాజీ సర్పంచ్ పట్టోల శివశరణ్ చెప్పుకొచ్చారు.

## జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

నేరేడుచర్ల తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 28జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల నేరేడుచర్ల నందు ఘనంగా నిర్వహించారు కార్యక్రమంలో పాఠశాల విద్యార్థిని విద్యార్థులు అధికసంఖ్యలో పాల్గొని వివిధ రకాల సైన్స్ ప్రాజెక్టులు తయారు చేసి ప్రదర్శించారు.విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస, క్విజ్ మరియు డ్రాయింగ్ పోటీలను నిర్వహించి విజేతలకు ప్రధానోపాధ్యాయులు బట్టు మధు చేతుల మీదుగా బహుమతులను పంపిణీ చేశారు సందర్భంగా విద్యార్థుల ఉద్దేశించి హెచ్ఎం బట్టు మధు మాట్లాడుతూ విద్యార్థులు విజ్ఞానశాస్త్ర ఆవిష్కరణలపట్ల అవగాహన పెంపొందించుకొని చదువుల్లో రాణిస్తూ భవిష్యత్తు భావిభారత శాస్త్రవేత్తలుగా ఎదగాలని కోరారు "రామన్ ఎఫెక్ట్" ద్వారా ప్రఖ్యాత నోబెల్ బహుమతి సాధించిన సర్ సివి రామన్ విజ్ఞానశాస్త్ర వికాసానికి అందించిన సేవలు అనన్య సామాన్యమని కొనియాడారు కార్యక్రమంలో ఉపాధ్యాయులు వీరబాబు, సైదులు, రషీద్ ఖాన్, జానకి రాములు, శౌరి, వెంకటేశ్వరరావు, అన్నపూర్ణ, నరసింహారావు, నాగమణి, హుస్రున్, వెంకటేశ్వర్లు, భానుమతి, జానయ్య, వెంకటరెడ్డి, యాదగిరి, రామ్మూర్తి బాలు, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్ రావు,లాల్ సాహెబ్, సరస్వతి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



# వెనకాల నిలబడే వ్యవస్థ బంద్ కావాలి

### స్థానిక ఎన్నికల్లో జనరల్ స్థానాల్లో బీసీల సత్తా చాటాలి.. బీసీ సేన రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు పసుపుల ప్రశాంత్ ముదిరాజ్



తెలంగాణ పత్రిక /రంగారెడ్డి జిల్లా : షాద్ నగర్ నియోజక వర్గంలో బీసీ సేన కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో బీసీ సేన రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు పసుపుల ప్రశాంత్ ముదిరాజ్ మాట్లాడుతూ, స్థానిక ఎన్నికల్లో జనరల్ కోటాలో బీసీల సత్తా చాటాలని మరియు వెనకాల నిలబడే వ్యవస్థ మారాలని వారు అన్నారు. బీసీ వర్గాలు భారత దేశ అభివృద్ధికి కీలక భూమిక పోషిస్తున్నాయి. వ్యవసాయం, వాణిజ్యం, సేవ రంగం, వ్యాపారం, ఉద్యోగాలు వంటి అన్ని రంగాల్లో తమ అంకితభావంతో ఎదుగుతూ దేశానికి సహకారం అందిస్తున్నాయి. కానీ, రాజకీయంగా బీసీల ప్రాతినిధ్యం తక్కువగా ఉండటం తీవ్రమైన అసమతుల్యతను సూచిస్తుంది. ఈ అసమతుల్యతను తొలగించేందుకు ఈ స్థానిక ఎన్నికలు మనకు గొప్ప అవకాశం అని వారు భావిస్తున్నారు. ఎందుకు బీసీల పాలన అవసరం? సమాజానికి న్యాయం చేయగల నాయకత్వం రావాలి. ప్రజా సమస్యలపై పని చేసే నాయకులు అధికారం పొందాలి. బీసీల సంక్షేమం కోసం పోరాడే హక్కుగా రాజకీయంగా బలమైన స్థానాన్ని నిర్మించుకోవాలని వారు అన్నారు. ఈ ఎన్నికల్లో బీసీల భాగస్వామ్యం పెరగాలి. మన బలాన్ని గుర్తించి, బీసీ వర్గాల అభ్యర్థులను గెలిపించాలి. ఒకరి ఓటు మరొకరి భవిష్యత్తును నిర్ణయిస్తుంది! కాబట్టి, మన సామూహిక శక్తిని అర్థం చేసుకుని, ఈ ఎన్నికల్లో బీసీల విజయాన్ని ఖాయం చేయాలి.బీసీలు ఎవరికి ఓటు వేయాలి?బీసీల అభివృద్ధిని ప్రోత్సహించే వారికి, బీసీ వర్గాలకు అన్యాయం చేయని వారికి, బీసీల హక్కులను కాపాడే వారికి మాత్రమే ఓటు వేసే సమయం ఇది. రాజకీయ పార్టీల వాగ్దానాలకు మోసపోకుండా, వాస్తవానికి దగ్గరగా ఉండే నాయకులను ఎంచుకోవాలి.మనం వెనుకబడి ఉండకూడదు! పార్టీలు మనల్ని ఓటు బ్యాంక్‌గా చూసే రోజులు పోయాయి. పాలనలో మనకు రావాల్సిన స్థానం, హక్కు, గౌరవం సాధించుకోవాలి. బీసీల నాయకత్వాన్ని బలంగా నిలబెట్టి, అధికారం మన చేతుల్లోకి తీసుకురావడమే ఈ ఎన్నికల అసలు లక్ష్యం. బీసీల పరిపాలన %-% సమాజ అభివృద్ధి,అనే నినాదంతో ముందుకు సాగుదాం. మనం ఒక్కటిగా ఉన్నప్పుడే బలమైన శక్తిగా మారగలం. స్థానిక స్థాయిలో బీసీ నాయకత్వాన్ని ప్రోత్సహించి, గెలిపించి, అధికారంలోకి తెచ్చే బాధ్యత మనదే! మన హక్కుల కోసం మనమే పోరాడాలి %-% మన భవిష్యత్తును మనమే నిర్మించాలి! ఈ ఎన్నికలు బీసీ వర్గాల భవిష్యత్తును,నిర్ణయించబోతున్నాయి. కాబట్టి, ప్రతి ఓటు బీసీ అభివృద్ధికి దోహదపడేలా ఉండాలి. మన బలాన్ని, మన ఐక్యతను నిరూపిద్దాం! ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు.బీసీ సేన అసెంబ్లీ అధ్యక్షులు కత్తి చంద్రశేఖరప్ప,అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి భూషణ్ నరేష్,అసెంబ్లీ కోశాధికారి చందూలాల్ జమాల్పూర్,అసెంబ్లీ యువజన ఉపాధ్యక్షులు శివ ముదిరాజ్ షాద్ నగర్ టౌన్ అధ్యక్షులు బీసీ సేన తంగేడుపల్లి శంకర్,ప్రధాన కార్యదర్శి షాద్ నగర్ బిసి సేన మల్కాపురం రవి,ఉపాధ్యక్షులు వరప్రసాద్ భాగ్యనగర్ కాలనీ,అధ్యక్షులు సురేందర్ గౌడ్,ఉపాధ్యక్షులు సాయిలు, ఫరూక్నగర్ మండల్,అధ్యక్షుడు మేకల వెంకటేష్ - ఉపాధ్యక్షులు మార్గం భద్రప్ప,11వ వార్డు అధ్యక్షులు మడంపల్లి శివకుమార్, అధ్యక్షులు ఇష్కం గారి హరికుమార్, తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా సంతు సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు



నేరేడుచర్ల తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 28 నేరేడుచర్ల పట్టణ కేంద్రంలోని నేరేడుచర్ల మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టి సెల్ అధ్యక్షుడు రమావత్ పాండు నాయక్ ఆధ్వర్యంలో శ్రీ సంతు సేవాలాల్ మహారాజ్ 286జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బంజారా నాయకులు ఈ కార్యక్రమంలో సంతుసేవాలాల్ మహారాజ్ సేవలు కొనియాడారు. సంతు సేవాలాల్ 286 జయంతి వేడుకలను నేరేడుచర్ల మండల పట్టణ పరిధిలో పులగం బండ తండా గ్రామపంచాయతీ రోడ్డు నుంచి నేరేడుచర్ల పట్టణ ప్రధాన కూడలి వద్ద వరకు సేవాలాల్ నినాదాలతో భారీగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం బంజారా మహిళలు ఆటపాటలను నృత్యాలతో సంతు సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలుజరుపుకున్నారు. అనంతరం విందు భోజనాల కార్యక్రమాలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో రమావత్ కిరణ్ నాయక్, సైదా నాయక్, శ్రీనివాస్ నాయక్, కోటి నాయక్, రవీందర్ నాయక్ ,నరేందర్ నాయక్, మంగ్యా ,అంజి, శ్రీధర్, భాస్కర్, నాగార్జున , హేమ్ల, లక్ష్మా, భీమ్లా ,అశోక్ నాయక్, సైదా, రమేష్ ,శంకర్ నాయక్, హుస్సేన్ ,శ్రీరాములు , గొనియా, సైదా నాయక్, బంజారా మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఆర్ఎస్ ఫీజుపై 25 శాతం రాయితీ..




రంగారెడ్డి జిల్లా, శేర్లింగంపల్లి నియోజకవర్గ, ఫిబ్రవరి 28, (తెలంగాణ పత్రిక) మార్చి 31 వరకు అవకాశం....శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో ఎల్ఆర్ఎస్ హెల్ప్? డెస్క్? ఏర్పాటు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తుదారులకు ఫీజు చెల్లింపులో 25 శాతం రాయితీని ప్రకటించారు. 2020 స్కీంలో భాగంగా ఎల్ఆర్ఎస్కు దరఖాస్తు చేసుకున్న వారికి ఈ రాయితీ వర్తిస్తుంది. ఈ మేరకు శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో బల్దియా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జోనల్ కమీషనర్ ఉపేందర్‌రెడ్డి హెల్ప్? డెస్క్?ను శుక్రవారం ఏర్పాటు చేసారు. ఈ డెస్క లో బల్దియా అదనపు సీసీపీ గంగాధర్, జోనల్ సీపీ శ్యాంకుమార్, ఏసీపీ సాయిబాబలు అందుబాటులో ఉండి అక్కడికి వచ్చిన దరఖాస్తుదారుల అనుమానాలను నివృత్తి చేసారు. ఈ సందర్భంగా జోనల్ కమీషనర్ ఉపేందర్‌రెడ్డి మాట్లాడుతూ అనధికారిక ప్లాట్లను క్రమబద్దీకరించుకునేందుకు 2020లో రూ . వెయ్యి రుసుము చెల్లించిన దరఖాస్తుదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చునన్నారు. ఇందుకు గాను పూర్తి ఫీజును మార్చి 31 లోగా చెల్లిస్తే. 25 శాతం రాయితీ లభిస్తుందన్నారు. దరఖాస్తు దారుల సౌలభ్యం కోసం వారికి తగు సేవలను అందించేందుకు జోనల్ కార్యాలయంలో ఎల్ఆర్ఎస్ హెల్ప్? డెస్క్?ను ఏర్పాటు చేసినట్లు జోనల్ కమీషనర్ ఉపేందర్‌రెడ్డి తెలిపారు. ప్రతి నిత్యం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సిబ్బంది హెల్ప్? డెస్క్?లో అందుబాటులో ఉండి సేవలను అందిస్తారన్నారు. నిర్ధరితకాలంలో స్థలాల క్రమబద్దీకరణకు దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులు ఈ సదావకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఆ సమయంలో దరఖాస్తు చేసుకున్న వారికి దరఖాస్తులో పొందుపరిచిన సెల్ నంబర్లకు తదుపరి ఫీజు చెల్లింపు సమాచారం చేరిందన్నారు. దరఖాస్తు పురోగతి, ఫీజు చెల్లింపు సమాచారం, డాక్యుమెంట్ల పరిశీలన సహా ఇతర అంశాలపై ఎటువంటి సందేహాలున్నా జోనల్ కార్యాలయంలోని హెల్ప్? డెస్క్? ద్వారా నివృత్తి చేసుకోవచ్చునని జడ్‌సీ ఉపేందర్‌రెడ్డి పేర్కొన్నారు. వివరాలకు హెల్ప్? డెస్క్? నంబరు 9391869141 లో సంప్రదించాలని ఆయన సూచించారు. హెల్ప్? డెస్క్?లో కొత్తగా ఎటువంటి దరఖాస్తులు స్వీకరించబడవని ప్రజలు ఈ విషయాన్ని గుర్తించాలని కోరారు. దరఖాస్తుదారులలో అవగాహన నిమిత్తం పలు ప్రాంతాలలో బ్యానర్లను సైతం ఏర్పాటు చేసామన్నారు..

# కరాటే శిక్షణ ఆత్మస్థైర్యంను పెంచుతుంది విద్యార్థులకు కరాటే బెల్ట్స్ , సర్టిఫికేట్స్ పంపిణీ

### ఎంఎల్ఏ బత్తుల లక్ష్మారెడ్డి,హీరో సుమన్



తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ ఫిబ్రవరి 28:మిర్యాలగూడ పట్టణంలోని రైస్ మిల్ ఓనర్స్ అసోసియేషన్ కార్యాలయం నందు సుమన్ షోటోఖాన్ కరాటే అకాడమి ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో నిర్వహించిన కరాటే బెల్ట్స్ , సర్టిఫికేట్స్ పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి , హీరో సుమన్ కరాటే నేర్చుకున్న విద్యార్థులకు బెల్ట్స్ సర్టిఫికేట్స్ అందజేశారు.ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ కరాటే శిక్షణ ద్వారా మనలో ఆత్మస్థైర్యం పెరగడంతో పాటు శారీరకంగా మానసికంగా చాలా చురుకుగా ఉంటారని అన్నారు.ముఖ్యంగా ఆడపిల్లకు కరాటే శిక్షణ ఇవ్వడం ద్వారా వారి ఆత్మరక్షణ కోసం బాగా సహాయపడుతుంది అని అన్నారు.ఇలాంటి అద్భుతమైన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తూ విద్యార్థులకు శిక్షణ ఇస్తున్న రామకృష్ణ మాస్టర్స్ కి ఈ కార్యక్రమ నిర్వాహకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా డీసీసీ అధ్యక్షుడు శంకర్ నాయక్,కాంగ్రెస్ నాయకులు బి.ఎల్.ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# అతివేగంతో ఆటో నడిపి చిన్నారి మృతి నేడు తీర్పు వెల్లడించిన జిల్లా ధర్మాసనం

మృతికి కారణమైన నిందితుడికి ఆరు నెలల జైలుశిక్ష 4100 జరిమానా గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 28రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట ఎస్సై ఎల్ శ్రీకాంత్ పత్రిక ప్రకటన ద్వారా తెలియజేస్తూ అతి వేగంగా అటో నడిపి చిన్నారి మృతికి కారణమైన అటో డ్రైవర్ కి ఆరు నెలల జైలు శిక్షతో పాటు రూ.4100 జరిమానా విధిస్తూ సిరిసిల్ల అదనపు ప్రథమశ్రేణి మేజిస్ట్రేట్ కావేటి సృజన శుక్రవారం తీర్పు చెప్పినారని గంభీరావుపేట ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు 29 జూన్ 2016 న గంభీరావుపేట మండలం దమ్మనపేట గ్రామానికి చెందిన చిన్నారి గుగులోతు సంజన(7) తన ఇంటి ఎదుట నిలబడి వుండగా గంభీరావుపేట కి చెందిన అటో డ్రైవర్ లింగంపల్లి శ్రీనివాస్ అతి వేగంగా వచ్చి సంజనని ఢీ కొట్టడంతో మరణించినది ఈ ఘటనపై కేసు నమోదు చేసి అటో డ్రైవర్ లింగంపల్లి శ్రీనివాస్ రిమాండ్ కి తరలించగా కోర్టులో పి.పి. సతీశ్ గౌడ్ ఈ కేసు వాదించారు గంభీరావుపేట కోర్టు కానిస్టేబుల్ జనార్ధన్ సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టాగా కేసు పూర్వాపరాలను పరిశీలించిన న్యాయమూర్తి నేరం రుజువు కావడంతో నిందితుడికి శిక్ష విధించారని ఎస్సై తెలిపారు

## కొలిండియా క్రీడల్లో సింగరేణికి పేరు తెచ్చిన మన్విత ని ఘనంగా సన్మానించిన జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ



కొత్తగూడెం ఆర్సి ఫిబ్రవరి 28 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. 31వ కోల్ ఇండియా క్రీడా పోటీలలో భాగంగా ఫిబ్రవరి 22నుండి 23 వరకు భద్రాద్రి కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో జరిగిన కోల్ ఇండియా అథ్లెటిక్స్ లో షాట్ పుట్, డిస్కస్ త్రో, మరియు జావలిన్ త్రో, మూడు బంగారు పతకాలు సాధించి, వ్యక్తిగత ఛాంపియన్షిప్ సాధించిన ఎస్టేట్స్ డిపార్ట్మెంట్కు చెందిన మాన్విత ని ఈ సందర్భంగా గురువారం జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ ఘనంగా సన్మానించారూ. ఈ కార్యక్రమంలో అడిషనల్ జనరల్ మేనేజర్ వెంకటాచారి, ఎస్టేట్ ఆఫీసర్స్, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

కొలిండియా క్రీడల్లో సింగరేణికి పేరు తెచ్చిన మన్విత ని ఘనంగా సన్మానించిన జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ



కొత్తగూడెం ఆర్సి ఫిబ్రవరి 28 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. 31వ కోల్ ఇండియా క్రీడా పోటీలలో భాగంగా ఫిబ్రవరి 22నుండి 23 వరకు భద్రాద్రి కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో జరిగిన కోల్ ఇండియా అథ్లెటిక్స్ లో షాట్ పుట్, డిస్కస్ త్రో, మరియు జావలిన్ త్రో, మూడు బంగారు పతకాలు సాధించి, వ్యక్తిగత ఛాంపియన్షిప్ సాధించిన ఎస్టేట్స్ డిపార్ట్మెంట్కు చెందిన మాన్విత ని ఈ సందర్భంగా గురువారం జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ ఘనంగా సన్మానించారూ. ఈ కార్యక్రమంలో అడిషనల్ జనరల్ మేనేజర్ వెంకటాచారి, ఎస్టేట్ ఆఫీసర్స్, మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## క్రెడిట్ కార్డ్ స్కామ్ సైబర్ మోసగాళ్ళతో జాగ్రత్త -జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ఐపీఎస్




తెలంగాణ పత్రిక,నల్లగొండ ఫిబ్రవరి 28:మీ క్రెడిట్ కార్డ్ పరిమితిని పెంచడానికి మీకు ఫోన్ కాల్ ద్వారా లేదా ఎస్ఎంఎస్ వస్తున్నట్లయితే, అది సైబర్ మోసగాళ్ళ పని అయ్యి ఉంటుదని వారి పట్ల జాగ్రత్త గా ఉండలని జిల్లా ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు. క్రెడిట్ కార్డ్ పరిమితిని పెంచే ఆఫర్‌తో సైబర్ మోసగాళ్ళు బ్యాంక్ ఉద్యోగిగా నటిస్తూ మాట్లాడి మిమ్మలను నమ్మించి సివివి, ఓటిపి,ఇతర వివరాల వంటి తెలుసుకొని క్రెడిట్ కార్డ్ హెూల్డర్ యొక్క సున్నితమైన డేటాను పొంది మీ క్రెడిట్ కార్డు లో ఉన్న లిమిట్ ను ఖాళీ చేస్తారని అన్నారు.అటువంటి కాల్స్ వస్తే నమ్మకండి, ముఖ్యంగా మీ ఏటీఎం కార్డు సివివి,నంబరు ఓటిపి వంటి వివరాలను ఎవ్వరికీ చెప్పవద్దని తెలిపారు.ఏలాంటి సంఘటనలు జరిగిన వెంటనే సైబర్ క్రైమ్‌ని www.cybercrime.gov.in నందు లేదా 1930 టోల్ ఫ్రీ నంబరు కు కాల్ చేసి రిపోర్ట్ చేయగలరు.

## ఇసుక అక్రమార్కులపై రెవెన్యూ అధికారులు కొరడా: పాల్వంచ మండల తాసిల్దార్

కొత్తగూడెం ఆర్ సి ఫిబ్రవరి 28 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండల కేంద్రంలోని, పాత పాల్వంచ చింతలచెరువు సమీపంలో, అక్రమంగా నిల్వ ఉంచిన నాలుగు లారీల ఇసుకను, సీజ్ చేసి, తాసిల్దార్ కార్యాలయం తరలించిన రెవెన్యూ అధికారులు, ఇకనుంచి అక్రమంగా ఇసుక రవాణా చేయటం, లేదు అక్రమంగా ఇసుక స్టాక్ చేసిన వారిపై, కఠిన చర్యలు తీసుకుంటామని పాల్వంచ మండల రెవెన్యూ అధికారులు తెలియజేస్తున్నారు పాల్వంచ మండల రూరల్ పట్టణ పరిధిలో , ఎక్కడ నా అక్రమ ఇసుక రవాణా జరిగితే, పాల్వంచ మండల తాసిల్దార్, ఫోన్ నెంబర్, 9392 919734 కు సమాచారం ఇవ్వాలంటూ, రెవిన్యూ అధికారులు, హుకుం జారీ చేశారు,




ప్రదించే పెదవుల కన్నా సాయం చేసే చేతులె మిన్న దయచేసి చిన్నారి పసి ప్రాణాన్ని వందేళ్ల అయిషు తో ప్రతి చెయి సాయం చేయాలనీ ప్రదిస్తూ మీ చింత సుదీర్

# ఇదెక్కడ న్యాయం పోలీస్ సారూ

## అక్రమ రవాణా ఇసుక ట్రాక్టర్ల పై రాజకీయ రచ్చ !

- అర్ధరాత్రి పట్టుబడిన వాహనాలను వదిలేస్తున్న పోలీస్ యంత్రాంగం !- సీఎం ఆదేశాలను బేఖాతరు చేస్తున్న రక్షణ శాఖ- పట్టుబడిన ఇసుక ట్రాక్టర్లను చీకటి మాటను ఎలా వదిలేస్తారంటూ మండిపాటు- అమాయకుల వాహనాలపై ఎఫ్ ఐ ఆర్ నమోదు అంటూ ఆరోపణలు- రాజకీయ నాయకులకు ఒక న్యాయం అమాయకులకు మరో న్యాయమా!- అశ్వరావుపేట ఇసుక ట్రాక్టర్ల విషయంలో వింత పోకడి?








అశ్వరావుపేట ఫిబ్రవరి 29.(తెలంగాణ పత్రిక):భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట పట్టణంలోని అక్రమ ఇసుక రవాణాకు కొరవేలేదు మండల పరిధిలోని కృత్రిమ ఇసుక దొరకటంతో కొందరు అధికార పార్టీ నాయకులు ట్రాక్టర్ల ద్వారా రాత్రి సమయంలో అక్రమ ఇసుక రవాణాలో జరిపిస్తున్నారు ఇటువంటి జరిపే సందర్భంలో పట్టణానికి సంబంధించిన సుమారు 36 ట్రాక్టర్లు నిత్యం ఇసుక రవాణా జరుపుతున్నట్లు అధికారులై చెబుతున్న మాట ఇటువంటి ట్రాక్టర్ల వెనక కొందరు రాజకీయ నాయకుల తో పాటు వ్యాపారస్తులు సైతం రవాణాలు జరిపిస్తున్నారు ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అక్రమ ఇసుక రవాణా పై ఉక్కు పాదం మోపటంతో కొంత రవాణా అడ్డకట్ట వేసినట్లు అయ్యింది దీంతో నాయకులు అర్ధరాత్రి సమయం నందు రవాణా జరిపిస్తున్నారు. ఇటువంటి సందర్భంలో పట్టణంలోని మరికొందరు చీకట మాటున అక్రమ ఇసుకను తరలిస్తున్న సందర్భంలో పోలీస్ శాఖ మరియు ఐ బి శాఖ సైతం దాడులను కొనసాగిస్తున్న సందర్భంలో పట్టుబడిన ఇసుక ట్రాక్టర్లను రాత్రి సమయం నందే ఏదో ఒకటి ఒప్పందం చేసుకొని వదిలేస్తున్నారని అమాయకుల ట్రాక్టర్లు పట్టుబడితే ఎఫ్ ఐ ఆర్ లు కోర్టులు అంటూ వేధిస్తున్నారని పట్టణంలో భారీగా ప్రచారాలు కొనసాగుతున్నాయి.

**గత నాలుగు రోజుల్లో పట్టుకున్న నాలుగు ట్రాక్టర్లు పై కేసులు లేనట్టా !**

మండల పరిధిలోని ఖమ్మంపాడు అనంతరం వాగు నుండి విచ్చలవిడిగా అక్రమ ఇసుక రవాణా జరుగుతూనే ఉన్నాయి. ఇటువంటి సందర్భంలో గత నాలుగు రోజుల క్రితం పట్టణానికి చెందిన నాలుగు ట్రాక్టర్లను పోలీస్ యంత్రాంగం పకడ్బందీగా పట్టుకున్నట్లు పట్టణంలో ప్రచారం కొనసాగింది ఇటువంటి ట్రాక్టర్ల పై ఎటువంటి కేసులు లేకుండా ఓ ఒప్పందాన్ని కుదుర్చుకొని రహస్యంగా ఇసుక ట్రాక్టర్లను బయటికి తరలించినట్లు సోషల్ మీడియా గ్రూపులో హల్చల్ జరుగుతున్నాయి నిజానికి పేట లోని కొందరు అధికార పార్టీ నాయకులు అండదండతో ఇటువంటి అక్రమ ఇసుక రవాణా జరుగుతున్న సందర్భంలో వారి ట్రాక్టర్లు పట్టుబడితే వెంటనే ఎలాంటి షరతులు లేకుండా వదిలేస్తున్నారని పట్టణంలో భారీ స్థాయిలో ప్రచారాలు కొనసాగుతున్నాయి

**నాయకులకు ఒక న్యాయం సామాన్య ప్రజలకు మరో న్యాయమా ?**

అశ్వరావుపేట పట్టణంలోని అక్రమ ఇసుక రవాణా సందర్భంలో పట్టుబడిన ఇసుక ట్రాక్టర్ల విషయాలపై సర్వత్ర విమర్శలను నెలకొంటున్నాయి అమాయకుల ట్రాక్టర్లు పట్టుబడితే ఎఫ్ ఐ ఆర్ లు మరియు కోర్టులు అంటూ రక్షకబటులు అనేక ఇబ్బందులు గురిచేసి అష్ట కష్టాలు పెడుతున్నారని పోలీస్ యంత్రాంగంలోని ఐ బి శాఖ పట్టుకుంటే ఒక లెక్క పోలీసులు పట్టుకుంటే మరో లెక్క లాగా వ్యవహరిస్తున్నారని బుధవారం సోషల్ మీడియాలో కొందరు రకరకాల కథనాలను ప్రచురిస్తూ ప్రశ్నిస్తున్నారు.

**ఎస్పీ ఆదేశాలను సైతం బేఖాతరు చేస్తున్న రక్షకబటులు**

గత కొన్ని రోజుల నుండి అనేక పత్రిక కథనాలలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని 17 ఇసుక ర్యాంపులపై నిగా పెట్టి వాటిని మూయించడం జరిగింది. అదేవిధంగా అక్రమ ఇసుక రవాణాపై జిల్లా కలెక్టర్లకు మరియు పోలీస్ శాఖ ఎస్పీలకు ముఖ్య ఆదేశాలను అందించిన సంగతి అందరికీ తెలిసిందే కానీ స్థానిక పట్టణ పరిధిలోని రక్షక బట్టలు మాత్రం వారికి అనుకూలంగా ఉన్న వారికి మాత్రమే ఇసుక రవాణా జరిపే సందర్భంలో మార్గదర్శకాలు సైతం ఏర్పాట్లు చేస్తున్నారని నచ్చని వారిపై ఉక్కు పాదం మోపి అనేక గొౣరెలు పెడుతున్నారని పట్టణం లోని ప్రజలు భారీ స్థాయిలో విమర్శలు చేస్తున్నారు ఇప్పటికైనా ఉన్నత స్థాయి అధికారులు స్పందించి బుధవారం నాడు సోషల్ మీడియాలో ప్రచారం అవుతున్న కథనాలపై స్పందించి అక్రమ ఇసుక రవాణా పై ఉక్కు పాదం మోపాలని పట్టణవాసులు కోరుకుంటున్నారు




## వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవాలయం లో సాధారణ భక్తుల సందడి



వేములవాడ. తెలంగాణ పత్రిక. ఫిబ్రవరి 28: దక్షిణ కాశీగా పేరు గాంచిన వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి వారి ఆలయంలో శుక్రవారం సాధారణ భక్తుల సందడి నెలకొంది. ధర్మ దర్శనంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆలయ అధికారులు పర్యవేక్షించారు. అర్చక స్వాములు వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోడె మొక్కులతో ఇతర మొక్కులు చెల్లించుకున్నారు. ముందుగా ధర్మగుండంలో పుణ్య స్నానాలు ఆచరించి సేవలో తరించారు.

## శ్రీ చైతన్య పాఠశాలలో సైన్స్ నమూనాల ప్రదర్శన



నేరేడుచర్ల తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 28జాతీయ సైన్స్ డే గా సివి రామన్ ఎఫెక్ట్ ఆమోదించిన రోజును ప్రతి సంవత్సరం సైన్స్ నమూనాల ప్రదర్శన రోజుగా జరుపుకుంటారు ఈ సందర్భంగా వివిధ శాస్త్రాల నుండి 100 నుండి 150 నమూనాలను ప్రదర్శించారు ముఖ్యఅతిథిగా పాలకీడు ఎస్సై లక్ష్మీ నర్సయ్య డిజియం సుధాకర్ ప్రారంభించారు పాఠశాల ప్రిన్సిపాల్ దేవరశెట్టి సత్యనారాయణ అందరు మాట్లాడుతూ ప్రదర్శించిన వాటిలో వాతావరణ కాలుష్యానికి, నీటి కాలుష్యానికి సంబంధించిన నమూనా మరియు మంకీగన్ వాల్కనోస్ ఆకట్టుకున్నాయని విద్యార్థులకు తరగతి గదిలో బోధించిన పాఠ్యాంశాలను చేయుట ద్వారా కృత్యాధార పద్ధతిలో విషయ పరిజ్ఞానం మరింత మెరుగవుతుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ శ్రీధర్, శ్రీవిద్య డిజిఎం సుధాకర్ కోఆర్డినేటర్ నాగేశ్వరరావు ఆర్ఐ సుజిత డీన్ విజయకృష్ణ ప్రైమరీ ఇంచార్జి శిరీష ప్రీ ప్రైమరీ ఇంచార్జి శైలజ మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు .

## వేములవాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫైర్ సేఫ్టీ పై అవగాహన కార్యక్రమం..



వేములవాడ, ఫిబ్రవరి, 28, తెలంగాణ పత్రిక.మార్చి 5వ తేదీ నుండి ఇంటర్మీడియట్ పరీక్షలు ఉన్న సందర్భంగా వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అగ్నిమాపక సిబ్బంది అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారుఈ సందర్భంగా పరీక్ష కేంద్రాలలో అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలపై ఉపాధ్యాయులకు, విద్యార్థులకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఫైర్ స్టేషన్ ఆఫీసర్ ఎన్ అనిల్ కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## షార్ట్ సర్క్యూట్తో దగ్ధమైన ఇల్లును పరామర్శించిన. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్.



కొత్తగూడెం ఆర్ సి ఫిబ్రవరి 28 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం లో సాయిరాం తండా గ్రామంలో షార్ట్ సర్క్యూట్ పూర్తిగా దగ్ధమైన ఇంటి గురించి తెలుసుకున్న,వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, ఆదేశానుసారంగా,గుగులోత్ వీరు, గారి ఇంటిని వెళ్లి పరామర్శించిన జూలూరుపాడు మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్, బాలాజీ, రఘు , రాంజీ, కిషన్, నరసింహారావు, కాంగ్రెస్ పార్టీ ఓ బి సి మండల అధ్యక్షులు ఆర్కే నాయుడు, మెంతుల కృష్ణ, మిరియాల కిరణ్ కుమార్, గ్రామస్తులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## విధులకు గైర్హాజరైన డాక్టర్ కు సోకాజ్ నోటీస్ జారీ

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి





తెలంగాణ పత్రిక,నల్లగొండ ఫిబ్రవరి 28: నార్కెట్ పల్లి మండలం, అక్కనపల్లి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మకంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి.ముందస్తు అనుమతి లేకుండా విధులకు గైర్హాజరైన మెడికల్ అధికారి డాక్టర్ వరూధినికి సోకాజ్ నోటీస్ జారీ అనుమతి లేకుండా విధులకు గైర్ హాజరైతే చర్యలు తప్పవు.మరోసారి హెచ్చరించిన జిల్లా కలెక్టర్ నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి శుక్రవారం నార్కెట్ పల్లి మండలం, అక్కనపల్లి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం సిబ్బంది హాజరు రిజిస్టర్ ను,మందుల స్టాక్ రిజిస్టర్ ను తనిఖీ చేశారు. తనిఖీ సందర్భంగా ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వరూధిని ఎలాంటి ముందస్తు అనుమతి లేకుండా, సెలవు పెట్టకుండా విధులకు గైర్హాజరైనట్లు సిబ్బంది ద్వారా ఆమె నిర్ధారించుకున్నారు. ముందస్తు అనుమతి లేకుండా ఎవరు విధులకు గైర్ హాజరు కావద్దని జిల్లా యంత్రాంగం పదేపదే అధికారులు, సిబ్బందికి తెలియజేస్తున్నప్పటికీ డాక్టర్ వరూధిని ఉన్నతాధికారుల అనుమతి లేకుండా, ముందస్తు సమాచారం లేకుండా,ఎలాంటి సెలవు పెట్టకుండా విదులకు గైర్హాజరు కావడం ఆమెకు విధుల పట్ల ఉన్న నిర్లక్ష్యాన్ని స్పష్టంగా తెలియజేస్తున్నదని, అందువల్ల ఆమెపై క్రమశిక్షణ చర్యలు ఎందుకు తీసుకోకూడదో రెండు రోజుల్లో వివరణ ఇవ్వాలని కోరుతూ జిల్లా కలెక్టర్ డాక్టర్ వరూధినికి షోకాజ్ నోటీసు జారీ చేశారు.పి హెచ్ సి సిబ్బందితో కలెక్టర్ మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు, చిన్నపిల్లలు, వృద్ధులు, తదితరులకు ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాల ద్వారా మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. మందుల స్టాక్ రిజిస్టర్ను తనిఖీ సందర్భంగా ఎలాంటి మందులు ఇస్తున్నారని? చికిత్స ఎలా చేస్తున్నారని? స్టాఫ్ నర్స్, తదితరుల ద్వారా అడిగి తెలుసుకున్నారు. ప్రత్యేకంగా గర్భిణీ స్త్రీలకు అందిస్తున్న చికిత్స, వారి పట్ల తీసుకుంటున్న జాగ్రత్తలు, అలాగే చిన్న పిల్లలకు ఇచ్చే టీకాలు ,తదితర వివరాలను అడిగారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం ద్వారా మంచి సేవలు అందించాలని, అందరిని జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. సమస్యాత్మక కేసులు వచ్చినట్లయితే నల్గొండ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ప్రధానాస్పత్రికి పంపించాలని సూచించారు.అ నంతరం జిల్లా కలెక్టర్ ఇదే మండలం చిన్న నారాయణపురం లో ఉన్న తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు .కళాశాల హాస్టల్ కిచెన్ ను, స్టోర్ ను, అలాగే వంట సరుకులు, కూరగాయలు, పప్పు దినుసులు అన్నిటిని పరిశీలించారు. వంటగది శుభ్రంగా లేకపోవడంపై ప్రిన్సిపల్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోసారి వంటగది అపరిశుభ్రంగా ఉన్నట్లయితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం విద్యార్థులతో జిల్లా కలెక్టర్ ముఖాముఖి మాట్లాడి ప్రశ్న, జవాబుల ద్వారా విద్య సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థినిలకు చాక్లెట్లను పంపిణీ చేశారు. కాగా తమ కళాశాల హాస్టల్ కు పక్కా భవనాన్ని మంజూరు చేయాలని ప్రిన్సిపల్, సిబ్బంది జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేయగా పరిశీలిస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు.జిల్లా కలెక్టర్ వెంకట్ నార్కెట్ పల్లి తహసిల్దార్ వెంకటేశ్వరరావు, తదితరులు ఉన్నారు.

## శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో మహా అన్నదానం



పినపాక,, పిబ్రవరి 28(తెలంగాణ పత్రిక)పినపాక మండలంలోని సీతంపేట గ్రామంలో మహా శివరాత్రి ఉత్సవాల పురస్కరించుకొని శుక్రవారం శ్రీ రాజరాజేశ్వరాలయం లో బండారు బ్రదర్స్ ఆధ్వర్యంలో మహా అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ వెంకటేశ్వర్లు ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా పాల్గొని మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అన్నదాన కార్యక్రమం సామాజిక ఐక్యత కు చిహ్నమని, ప్రజలంతా సమతా భావంతో సహాబంతి భోజనం చేయడం ఆరోగ్యకర సమాజానికి దర్పణమని సీఐ వెంకటేశ్వరరావు అన్నారు. స్థానికులతో పాటు పరిసర గ్రామాల ప్రజలు కార్యక్రమానికి హాజరై అన్న ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఛైర్మన్ బండారు నరేందర్, ఆలయ కమిటీ సభ్యులు, పలు శాఖల అధికారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కొమురారెడ్డి కన్నుమూత బాధాకరం. గాయత్రి అధినేత వద్దిరాజు కిషన్



(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి ఫిబ్రవరి 28: మండల కేంద్రం ఇనుగుర్తి కి చెందిన గంజి కొము రారెడ్డి కన్నుమూత బాధాకరమని గాయత్రి గ్రానైట్స్ గ్రూప్ ఆఫ్ సంస్థల అధినేత వద్దిరాజు కిషన్ విచారం వ్యక్తం చేశారు. కొమురారెడ్డి భౌతిక కాయం పై వద్దిరాజు కిషన్,సోదరుడు వెంకన్న పూలమాలలు ఉంచి నివాళులర్పించారు.కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్య వచనాలు చెప్పారు.

## రాజాపేట లో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు






యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 28 జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు శుక్రవారం రాజపేట మండలంలోని రాజపేట,చల్లూరు,బొందుగుల ఉన్నత పాఠశాలలలో ఘనంగా జరుపుకున్నారు.జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాజాపేటలో ప్రధానోపాధ్యాయులు జయంత అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు క్విజ్,వ్యాసరచన,వక్తృత్వ, డ్రాయింగ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.సైన్స్ ఉపాధ్యాయులు మాట్లాడుతూ సైన్స్ యొక్క ప్రాముఖ్యతను వివరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సంజీవులు,జానయ్య,ప్రభాకర్ ,వెంకటేశ్వర రావు,లెనిన్ శ్రీదేవి,అనిత,అరుణ కుమారి, సునీత,సౌజన్య,పాట్రీషియ, రాజేశ్వరి,మాధవి, జూనియర్ అసిస్టెంట్ రాజు పాల్గొన్నారు.చల్లూరు జి.ప.ఉ.పా.లో జాతీయ సైన్స్ దినోత్సవం : రాజపేట మండలం చల్లూరు జి. ప.ఉ పా.లో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని శుక్రవా రం ఘనంగా నిర్వహించారు. సి .వి . రామన్ తన ఆవిష్కరణ 'రామన్ ఎఫెక్టు' ను ప్రకటించిన రోజును ప్రతి సంవత్సరం జాతీయ సైన్స్ దినోత్సవంగా జరుపకుంటారని తెలిపారు.జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన, వక్తృత్వ పోటీలు మరియు ముగ్గుల పోటీలు నిర్వహించారు.విద్యార్థులు తయారు చేసిన సైన్స్ పరికరాలను ప్రదర్శించారు.అనంతరం విజేతలకు ప్రధానోపాధ్యాయురాలు బి.వసంత బహుమతులు అందజేశారు.సైన్స్ ఉపాధ్యాయులు రాజు,వీరభద్రం గార్లతో పాటు ఇతర ఉపాధ్యాయులు రమేష్,సుశీల,అమరేందర్ రెడ్డి,వరలక్ష్మి,కృష్ణవేణి మరియు సారంగపాణి పాల్గొన్నారు.ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్ ఆధ్వర్యంలో బొందుగుల ఉన్నత పాఠశాలలో జాతీయ సైన్సు దినోత్సవ వేడుకలు జరిగాయి.

## విశ్వభారత్ గ్లోబల్ స్కూల్లో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

తుర్కపల్లి ,ఫిబ్రవరి 28 (తెలంగాణ పత్రిక)తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామ పరిధిలో గల విశ్వ భారతి గ్లోబల్ స్కూల్లో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా విద్యార్థులు తయారు చేసిన విజ్ఞాన శాస్త్ర కృత్యాలను ప్రదర్శించారు.ఈ ప్రదర్శనను తిలకించిన విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు .ఈ సందర్భంగా క్విజ్, వకృత్వము, వ్యాసరచన పోటీలను నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు ప్రశంస పత్రము, మెడల్స్ ను అందజేశారు .ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ దశరథ గౌడ్, డైరెక్టర్ ప్రతిమ, ప్రిన్సిపాల్ సకినాల వెంకటేశ్వర ప్రసాద్, ఉపాధ్యాయులు సంతోషి, రాధా, రాజేశ్వరి, శైలజ, కల్పన, శిరీష లావణ్య, జకియా ,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## సోలార్ బ్యాటరీలు దొంగలించిన నిందితులు అరెస్ట్



నల్లబెల్లి ఫిబ్రవరి 28 (తెలంగాణ పత్రిక) సోలార్ బ్యాటరీ దొంగలించిన నిందితులు అరెస్ట్ ,నర్సంపేట డివిజన్లోని దిగ్గొండి నల్లబెల్లి మండలంలోని పలు గ్రామాల్లో సోలార్ లైట్లు సంబంధించిన బ్యాటరీలను దొంగలిస్తున్న ముఠా వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్న సంఘటన శుక్రవారం వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలో చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై వీ గోవర్ధన్ తెలిపిన వివరాలు ప్రకారం నల్లబెల్లి క్రాస్ రోడ్ జాతీయ రహదారి365లో. ఉదయం పోలీసుల వాహనాలు తనకి చేపడుతుండగా మల్లంపల్లి వైపు వెళ్తున్నా ఒక బజాజ్ ఆటోలో నలుగురు వ్యక్తులు ప్రయనిస్తుండగా. అనుమానం వచ్చి ఆటోను పరిశీలించగా సదరు వ్యక్తులు ఆటో వదిలి పారిపోయే ప్రయత్నం చేయగా వెంటనే స్పందించిన పోలీస్ సిబ్బంది వారిని అదుపులోకి తీసుకొని ఆటోని పరిశీలించగా అందులో 10 సోలార్ బ్యాటరీలు లభ్యం అయ్యాయి పట్టుబడిన నిందితులను వారితో ఆటోను పోలీస్ స్టేషన్ తరలించారు పట్టుబడిన వారిలో పర్వతగిరి మండలానికి చెందిన భూక్య నవీన్, అల్లాడి దుర్గ స్వామి, సంగెం మండలం తీగరాజు పల్లి కి చెందిన గూడూరు ఆరవీంద్, కర్ని అఖిలాష్ గా, పోలీసులు గుర్తించారు వీరి నుండి పది బ్యాటరీలు సహా ఒక ఆటో స్వాధీనం చేసుకుని. నిందితులపై కేసు నమోదు చేసి జోడిషియల్ రిమాండ్ కు తరలిస్తున్నట్లు ఎస్సై గోవర్ధన్ తెలిపారు.

## డ్రగ్స్,సైబర్ నేరాలపై అవగాహన



మఠంపల్లి, ఫిబ్రవరి 28,(తెలంగాణ పత్రిక): సూర్యాపేట ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ ఆదేశాల మేరకు మఠంపల్లి ఎస్ ఐ పి బాబు మండల కేంద్రంలోనీ మోడల్ స్కూల్, కళాశాలలో సైబర్ నేరాలపైన, గంజాయి, డ్రగ్స్ మత్తుమందులపై, రోడ్డు ప్రమాదాలపై పోలీసు కళాబృందంతో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది.పోలీస్ కళా బృందం వారు అవగహన కలిపిస్తూ జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ గారి అధ్వర్యంలో రోడ్డు ప్రమాదాలపై , సైబర్ నేరాలపై, గంజాయి డ్రగ్స్ మత్తు మందులు, గుట్కాపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రతి గ్రామంలో, స్కూల్లో, కళాశాలలో చదువుకునే విద్యార్థులు, యువతి యువకులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలి, సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు, బ్యాంక్ ఖాతా,ఎటిఎం కార్డ్ వివరాలు, ఓటీపీ వివరాలు ఇతరులకు తెలపవద్దుఅని తెలిపారు.

## జాతీయ సైన్స్ వేర్ దినోత్సవం సందర్బంగా రామ మందిర రూపాకల్పన చేసిన విద్యార్థులు




జగిత్యాల జిల్లా :తెలంగాణ దినపత్రిక ప్రతినిధి 02ు28ు2025జగిత్యాల కు చెందిన బాలికలు జాతీయ సైన్స్ వేర్ దినోత్సవం సందర్భంగా,న్యూ ఏసిఈ హై స్కూల్ విద్యార్థినీలు మామిడాల సహస్రిక, సిరిపురపు దీక్షిత, మేదిని రాజేశ్వరి, చెక్కపల్లి మృణాళిక, పప్పుశెట్టి భవిష్య, బోదుకానీ రక్షిత బోద్దున స్రవంతి ఉపాధ్యాయురాలు ప్రోత్సాహంతో, తమ ప్రతిభను దేశ ఉనికిని చాటుతూ అద్భుతమైన రామ మందిర నిర్మాణాన్ని తర్మాకోల్ తో తీర్చిదిద్ది స్కూల్ యాజమాన్య ప్రశంషాలు అందుకున్నారు

## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

కొండపాక, ఫిబ్రవరి 28,(తెలంగాణ పత్రిక): గజ్వేల్ నియోజకవర్గం పరిధిలోని కొండపాక మండల కేంద్రంలో శుక్రవారం జెడ్.పి. హెచ్. ఎస్ కొండపాకలో జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా సైన్స్ దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు.డాక్టర్ సివి రామన్ చిత్రపటానికి పూలమాలతో అలంకరించి,తర్వాత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సముద్రాల శ్రీనివాస్ సైన్స్ దినోత్సవ విశేషాలను తెలియజేశారు. ఈ సందర్భంగా పురస్కరించుకొని విద్యార్థులకు క్విజ్ పోటీలు డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు.ఆరు నుండి 9వ తరగతి విద్యార్థులు సుమారు 50 సైన్స్ ప్రయోగాలను సిద్ధం చేశారు.ఈ సైన్స్ ఎగ్జిబిషన్లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సముద్రాల శ్రీనివాస్ ప్రారంభించారు. విద్యార్థులంతా చాలా ఆసక్తిగా వాటి విశేషాలు తెలుసుకున్నారు విద్యార్థులు కూడా వాటిని అతిథులకు విచ్చేసిన విద్యార్థులకు విపులంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.



# కళాకారులకు ఐక్యతే శ్రీరామరక్ష

### - కళాకారుల వేదిక మండల అధ్యక్షుడిగా మల్లికార్జున్ రెడ్డి ఎన్నిక...- ప్రధాన కార్యదర్శిగా గట్టు మొగిలి..- ఉపాధ్యక్షులుగా చందబోయిన సంపత్,చేరుకు సంజీవ్..






చిగురుమామిడి,ఫిబ్రవరి 28(తెలంగాణ పత్రిక):కళాకారులకు ఐక్యతే శ్రీరామరక్ష అని,ఐక్యతగా ఉంటూ హక్కులు సాధించుకోవాలని తెలంగాణ రాష్ట్ర కళాకారుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు బోళ్ల కొంరెల్లి తెలిపారు.కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం గాగిరెడ్డిపల్లి గ్రామంలో కళాకారుల వేదిక సమావేశాన్ని శుక్రవారం పెద్ద ఎత్తున నిర్వహించారు.ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ స్వరాష్ట్ర సాధనలో కళాకారుల పాత్ర కీలకమని,గత ప్రభుత్వం కళాకారులను విస్మరించిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వమైన తమను గుర్తించి పేద కళాకారులకు ఇళ్లస్థలాలతో పాటు ఇందిరమ్మ ఇండ్లు, అర్హులైన కళాకారులకు పింఛన్ మంజూరు చేయాలని కోరారు.

కళాకారుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని తెలిపారు.అనంతరం నూతన మండల కమిటీని అందరి సమక్షంలో ఎన్నుకున్నారు.మండల అధ్యక్షుడిగా గాగిరెడ్డిపల్లె గ్రామానికి చెందిన అన్నాడి మల్లికార్జున్ రెడ్డిని,గౌరవ అధ్యక్షులుగా చిగురుమామిడి మండల కేంద్రానికి చెందిన పెనుకుల తిరుపతిని,ఉపాధ్యక్షులుగా లంబాడిపల్లె గ్రామానికి చెందిన చందబోయిన బోయిన సంపత్ యదవ్ ను,చిగురుమామిడికి చెందిన చెరుకు సంజీవ్ ను,ప్రధాన

కార్యదర్శిగా ఇందుర్తి గ్రామానికి చెందిన గట్టు మొగిళిని,సహాయ కార్యదర్శులుగా అందె హన్మయ్య,పులి కిషన్,ఎంర్ర అంజయ్య, డైరెక్టర్లుగా విశ్వనాథుని సత్యనారాయణ,మంద చంద్రయ్య,అందే హన్మయయ్య, అందే రవి,బండారి సంపత్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు బోళ్ల కొంరెల్లి,వర్కింగ్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి సంపత్ గౌడ్, ప్రధాన కార్యదర్శి బొడ్డు రాములు, కోశాధికారి అందే స్వామిలు తెలిపారు.నూతన మండల కమిటీని శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు.తమపై నమ్మకంతో తమను ఎన్నుకున్న సంఘం సభ్యులందరికీ నూతన కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ సమావేశంలో రాష్ట్ర కోశాధికారి అందే స్వామి,పడాల సత్యనారాయణ, కల్వల చంద్రారెడ్డి,కన్నం భూమయ్య, పెద్ద ఎత్తున కళాకారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మద్దతు ధరకే యాసంగి ధాన్యం కొనుగోలు చేయాలి మిల్లర్స్ అసోసియేషన్ సమావేశంలో శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి



తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ ఫిబ్రవరి 28:మిర్యాలగూడ పట్టణంలోని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నందు రైస్ మిల్స్ ఓనర్స్ తో యాసంగి రబీ ధాన్యం కొనుగోలు పై నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. రానున్న యాసంగి రబీ ధాన్యం కొనుగోలు విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కాకుండా ప్రతీ ఒక్క రైస్ మిల్లర్ ధాన్యం కొనుగోలు చేయాలని అన్నారు.అలాగే ప్రభుత్వ మద్దతు ధర కంటే తక్కువ ధరకు ధాన్యం కొనుగోలు చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.గతంలో జరిగిన పొరపాట్లను మరలా జరగకుండా రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు, రైస్ మిల్స్ ఓనర్స్ తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల విందుగా దుబ్బ రాజన్న రథోత్సవం

### - భక్తులందరి నోట " ఓం నమః శివాయ " అనే పంచాక్షరి మంత్రం - ఒగ్గు సప్పుడ్లు, డమరుక నాదాలు, శివశక్తుల చిందులతో పోటెత్తిన భక్తులు - భారీ సంఖ్యలో రథోత్సవానికి హాజరైన భక్తులు






సారంగాపూర్ ఫిబ్రవరి,28, (తెలంగాణ పత్రిక) మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని సారంగాపూర్ మండలం పెంబట్ల దుబ్బ రాజన్న స్వామి వారి రథోత్సవం ఉదయం 10.30 గంటలకు ఎంతో భక్తిశ్రద్ధలతో నియమా నిష్ఠలతో ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు నిన్నటి రాత్రంతా జాగరణలు చేసి ఉదయం డప్పు చప్పులతో గుడి ఆలయం చుట్టూ శివ భక్తులుతొ రథోత్సవం తిప్పారు తండ్రి శంకరా మళ్లీ తిరిగోస్తాం చల్లంగా చూడు అంటూ దేవుడి కి మహిళలు ప్రత్యేక మొక్కులు చెల్లిస్తూ ఇంటిదారి పట్టారు జగిత్యాల, నిజామాబాద్, కరీంనగర్, నలుములల నుంచి వచ్చిన భక్తులు తమ బాట పట్టారు జాతర ప్రశాంతంగా ముగియడంతో భక్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# ఓటి నిర్మాణం చేపడితే తీవ్ర ఆందోళన చేస్తాం

### - కమలాయపల్లి ఓటి నిర్మాణం విరమించుకొని నంగునూరు మండల రైతులను ఆదుకోవాలి... - సిద్దిపేట జిల్లా నీటిపారుదల శాఖ ఎస్ ఈ వినతి పత్రం అందజేసిన 10 గ్రామాల రైతులు.



నంగునూరు, ఫిబ్రవరి 28 (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా దూళిమిట్ట మండల పరిధిలోని కమలాయ పల్లి వద్ద ఓటి(ఆఫ్ టేక్ )నిర్మాణం చేయడం వల్ల నంగునూరు మండలంలోని పది గ్రామాల రైతులకు తీవ్ర అన్యాయం జరిగుతుందని సిద్దిపేట జిల్లా నీటిపారుదల శాఖ ఎస్ ఈ కి శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ మాట్లాడుతూ కమలాయపల్లి ముందు నుండి నుండి ఓటి నిర్మాణం చేపట్టి, డి3 కాలువకు అనుసంధానం చేయడం వల్ల రంగనాయక సాగర్ కుడి కాలువ ద్వారా కమలాయపల్లి, అర్జున పట్ల, జాలపల్లి, దూళి మిట్ట గ్రామాలకు నీరు అందుతాయన్నారు. ఇప్పటికే ఈ గ్రామాలకు తపాస్ పల్లి రిజర్వాయర్ ద్వారా ఆయకట్ట స్థిరకరణ జరిగిందని తెలిపారు. ప్రస్తుతం ఓటి చేపట్టడం వలన నంగునూరు మండలంలోని మైసంపల్లి, ఆంక్షాపూర్, ఖానాపూర్, నాగరాజుపల్లి, నంగునూరు అక్కనపల్లి, ఘనపురం, కొండంరాజుపల్లి, గట్లమల్యాల, ఖాతా గ్రామాల రైతులకు నష్టం జరుగుతుం దని, దీనిని దృష్టిలో పెట్టుకొని ఓటి నిర్మించాలనే ఆలోచనను విరమించుకో వాలని అధికారులను కోరారు. నంగునూరు మండలంలోని 10 గ్రామాల రైతు లను ఆదుకోవాలని కోరారు. లేని పక్షం లో తీవ్ర ఆందోళన చేపడతామని చెప్పారు.. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు అనగోని లింగం గౌడ్, మాజీ ప్రజాప్రతినిధులు జాప శ్రీకాంత్ రెడ్డి, ఎడ్ల సోమిరెడ్డి, రాగుల సారయ్య, పురేందర్, కిష్టారెడ్డి, నాగేందర్, అజీజ్, శ్రీనివాస్ రెడ్డి ఆయా గ్రామాల రైతు లు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణా అరికట్టాలంటూ సిపిఐ డిమాండ్ రెవెన్యూ, పోలీసు శాఖకు వినతి పత్రాల అందజేత

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 28 అక్రమ ఇసుక అరికట్టాలని సిపిఐ బృందం ఆధ్వర్యంలో శుక్రవారం తహసీల్దార్ కు వినతిపత్రం ను సిపిఐ బృందం అందజేశారు.ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి చిగుర్ల లింగం మాట్లాడుతూ బేగంపేట వాగు నుండి అక్రమంగా జెసిబి ల ద్వారా తరలిస్తున్న ఇసుక మాఫియాను తక్షణమే అరికట్టాలని సిపిఐ పార్టీ తరఫున డిమాండ్ చేశారు.అక్రమ పరిమిషన్ ఇవ్వకుండా చర్యలు తీసుకోవాలని ఇన్చార్జిత హసీల్దార్ వెంకటేశ్వర్లు రెడ్డి ని కోరారు.అక్రమ ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్లను ఆపే విధంగా చర్యలు తీసుకోవాలని రాజపేట ఎస్ఐ ని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ బేగంపేట కార్యదర్శి మూల హరినాథ్,ఏఐటీయూసీ మండల కార్యదర్శి మూలపోచయ రైతు సంఘం మండల అధ్యక్షుడు కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.




## టైలర్స్ ను సన్మానించిన వాసవి క్లబ్ సభ్యులు




కుకునూరుపల్లి, ఫిబ్రవరి 28,(తెలంగాణ పత్రిక): టైలర్స్ డే ను పురస్కరించుకొని శుక్రవారం కుకునూరుపల్లి మండల కేంద్రంలో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో టైలర్స్ లను సన్మానించారు. డబ్బెట నరసింహులు, ఆంజనేయులు ను వాసవి క్లబ్ సభ్యులు శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో వాసవి క్లబ్ సభ్యులు పాండు, శివ, రఘువీర్, సహదేవ్, స్వామీ తదితరులు పాల్గొన్నారు.

## డ్రంకెన్ డ్రైవ్ లో పలువురికి జరిమానా విధించిన పోలీసులు




గజ్వేల్ ప్రతినిధి, ఫిబ్రవరి 28,(తెలంగాణ పత్రిక):గజ్వేల్ పట్టణ పరిధిలో గజ్వేల్ ట్రాఫిక్ సీఐ మురళి ఆధ్వర్యంలో శుక్రవారం డ్రంకెన్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించారు. పట్టణ పరిధిలోని పిడిచెడ్, క్యాసారం ఎక్స్ రోడ్, తుప్రాన్ రోడ్, ముట్రాజ్ పల్లి రోడ్, సంగాపూర్ రోడ్, ఔటర్ రింగ్ రోడ్ పరిసర ప్రాంతాలలో మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారిని పట్టుకొని, గజ్వేల్ జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా విచారణ చేసి ఏడుగురికి 7000రూపాయల జరిమానా విధించినట్లు ట్రాఫిక్ సీఐ మురళి తెలిపారు. మద్యం సేవించి ఎవరు వాహనం నడిపిన కఠిన చర్యలుంటాయన్నారు.

## పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులను ఘనంగా సత్కరించిన రాచకొండకమిషనర్



రంగారెడ్డి ఫిబ్రవరి 28 (తెలంగాణ పత్రిక):–రాచకొండ పోలీస్ కమిషనరేట్ లో పనిచేస్తూ శుక్రవారం పదవీ విరమణ పొందిన పోలీస్ కంట్రోల్ రూమ్ ఎస్ఐ రాములు,ఉప్పల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ నరేందర్,నాగోల్ పోలీస్ స్టేషన్ ఏఎస్సై నారాయణరెడ్డి,చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ ఎండి జాఫర్ అలీ లకు సీపీ సుధీర్ బాబు,ఐపీఎస్ రాచకొండ కార్యాలయంలో సన్మానం చేయడం జరిగింది.ఈ సందర్బంగా సీపీ సుధీర్ బాబు మాట్లాడుతూ ప్రతీ ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ అనివార్యమన్నారు.ఎన్నో సవాళ్లతో కూడుకుని వున్న పోలీస్ ఉద్యోగం సంపూర్ణంగా పూర్తి చేసి పదవి విరమణ పొందడం గొప్ప విషయం అన్నారు.పదవీ విరమణ పొందుతున్న అధికారులు ఆరోగ్యాన్ని కాపాడుకోవా లన్నారు.ఈ యొక్క కార్యక్రమములో డీసీపీ అడ్మిన్ ఇందిర,అదనపు డీసీపీ అడ్మిన్ శివ కుమార్,ఎసిపి ఐటి సెల్ నరేందర్ గౌడ్,సీసీఆర్బి ఎసిపి రమేష్,చీఫ్ అకౌంట్స్ ఆఫీసర్ సుగుణ,చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పుష్పరాజ్,పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు సీహెచ్ భద్రారెడ్డి,కృష్ణారెడ్డి,కో ఆపరేటివ్ సొసైటీ డైరెక్టర్ రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన హరీశ్ రావు




నంగునూరు, ఫిబ్రవరి 28 (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం అంక్షాపూర్ గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్త పిల్లి జనార్ధన్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. నంగునూరు మాజీ ఉప సర్పంచి తుమ్మకోలు మహేందర్ రెడ్డి తండ్రి తుమ్మకోలు(సూది రెడ్డి) భూపతి రెడ్డి ఇటీవల మృతి చెందగా నంగునూరులో వారి కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియ జేశారు. భూపతి రెడ్డి చిత్రపటానికి నివాళులు అర్పించారు. నంగునూరు పంచాయితీ మాజీ వార్డు సభ్యుడు కోల నర్సింహులు భార్య రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా ఆమె మృత దేహానికి పూల మాల వేసి నివాళి అర్పించి, శోకసంద్రంలో ఉన్న కుటుంబాన్ని ఓదార్చారు.



# వాకిటి శ్రీహరికి మంత్రి పదవి ఇవ్వాలి

**- బీసీ ఎమ్మెల్యేలపై కుట్రలు ఆపకపోతే తీవ్ర పరిణామాలు - గురుకులం 500 పడకల ఆసుపత్రికి దివంగత బీసీ ఎమ్మెల్యేల పేర్లు పెట్టాలి- స్థానిక ఎన్నికల్లో అభ్యర్థులను దించుతాం- బీసీ పొలిటికల్ జెఏసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్**

వనపర్తి జిల్లా ఫిబ్రవరి 28 (తెలంగాణ పత్రిక ప్రతినిధి): మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి మంత్రి పదవి ఇవ్వాలని బీసీ పొలిటికల్ జెఏసి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ సిఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎంవైఎస్ ఫంక్షన్ హాలులో బీసీ పొలిటికల్ జెఏసి వనపర్తి జిల్లా విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి స్టేట్ చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బీసీ ఎమ్మెల్యేలపై కావాలనే కొందరు ఎటువంటి ఆధారాలు లేకుండా కుట్రపూరిత విష ప్రచారం చేస్తున్నారని, మక్తల్ ఎమ్మెల్యేపై కూడా ఊరు పేరు లేకుండా లెటర్లు రాసి సోషల్ మీడియాలో ట్రోల్ చేస్తున్నారని, ఇటువంటి చిల్లర పనులు మానుకోకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. బీసీలకు ఇచ్చిన హామీ ప్రకారం సమగ్ర కుల గణన చేపట్టిన ప్రభుత్వం చట్టబద్ధంగా 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు చర్యలు చేపట్టడం హర్షణీయమన్నారు. మార్చి 2వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు వనపర్తి జిల్లాకు వస్తున్న సందర్భంగా వారికి బీసీ పొలిటికల్ జెఏసి పక్షాన స్వాగతం పలుకుతున్నామని, అదే సందర్భంలో బీసీల పక్షాన కొన్ని విజ్ఞప్తులు కూడా చేస్తున్నామన్నారు. సిఎం శంకుస్థాపన చేయనున్న నూతన నిర్మాణాలకు నిస్వార్థంగా సేవలందించిన దివంగత బీసీ ఎమ్మెల్యేల పేర్లను పెట్టాలన్నారు దివంగత ఎమ్మెల్యేలు మూలమళ్ళ జయరాములు యాదవ్ గారి పేరును యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలకు, డా.బాలకష్టయ్య ముదిరాజ్ పేరును, 500 పడకల ఆసుపత్రికి పెట్టాలని కోరారు. ఈ విషయమై వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డిని కలిసి వినతి పత్రాన్ని అందజేయగా ఆయన సానుకూలంగా స్పందించారని, సిఎంతో మాట్లాడి సమీకృత గురుకుల, 500 పడకల ఆసుపత్రికి మహనీయుల పేర్లు పెడతామని హామీ ఇవ్వడం సంతోషకరమన్నారు. నామినేటెడ్ పదవులలో కూడా ఉమ్మడి జిల్లా బీసీ నాయకులకు తీవ్ర అన్యాయం జరిగిందని, త్వరలో భర్తీ చేయబోయే వాటిలోనైనా ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. స్థానిక సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు మార్చి 9న మదనాపూర్ నుండి మార్నింగ్ వాక్ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు



తెలిపారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థలు పంచాయతీ ఎన్నికల్లో బీసీ పొలిటికల్ జెఏసి తరఫున అభ్యర్థులను పోటీలో దించుతామని, అందుకు బీసీ నాయకులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. సమావేశం అనంతరం బీసీ పొలిటికల్ జెఏసి వనపర్తి పట్టణ అధ్యక్షునిగా దేవర శివ, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలుగా స్వప్న, జిల్లా ఉపాధ్యక్షునిగా గూడుషా, మాదనాపూర్ మండల కన్వీనరుగా నరసింహ యాదవ్, మండల వర్కింగ్ ప్రెసిడెంటుగా నరేష్, నెల్విడి గ్రామ అధ్యక్షునిగా విజయ్ లను నియమించి వారికి నియామక పత్రాలు అందజేశారు.
ఈ సమావేశంలో బీసీ పొలిటికల్ జెఏసి జిల్లా అధ్యక్షుడు వనం తిరుపతయ్య యాదవ్,రాష్ట్ర కార్యదర్శి వజగౌని వెంకటన్న గౌడ్, జిల్లా కార్యదర్శి బత్తుల జితేందర్, జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షుడు నరసింహ యాదవ్, నారాయణపేట జిల్లా అధ్యక్షుడు చిట్యాల లక్ష్మణ్, కొత్తకోట మండల అధ్యక్షుడు అంజన్న యాదవ్, మాదనాపూర్ మండల అధ్యక్షుడు మహేందర్ నాయుడు, పెద్దమందడి మండల అధ్యక్షుడు రమేష్ సాగర్, ఆత్మకూర్ మండల అధ్యక్షుడు సురేందర్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి అక్కల మల్లేష్, శ్రీరంగాపూర్ మండల అధ్యక్షుడు నాగరాజు యాదవ్, ఏదుల మండల అధ్యక్షుడు హనుమంతు, అలంపూర్ నియోజకవర్గ అధ్యక్షుడు నాగరాజు, ఎర్రవల్లి మండల అధ్యక్షుడు ఈదన్న, ఏదుల మాజీ సర్పంచ్ మశన్న, గుర్రం రాఘవేందర్ గౌడ్,దేవర శివ, గౌతమ్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## సైన్స్ ఫెయిర్ లో పాల్గొన్న డాక్టర్ ర్యాకల శ్రీనివాస్



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 28భువనగిరి రూరల్ యాదాద్రి జిల్లా భువనగిరి మండల పరిధిలో తాజ్ పూర్ గ్రామం లోని యు పి ఎస్ పాఠశాల ఆధ్వర్యంలో నేషనల్ సైన్స్ డే సందర్భంగా నిర్వహించిన సైన్స్ ఫెయిర్ కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్.అనంతరం విద్యార్థులు చేసిన ప్రాజెక్టు వర్క్ ను సందర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఇటువంటి కార్యక్రమంలో పాల్గొనడం వల్ల వారిలో వున్న నైపుణ్యాన్ని ప్రదర్శించవచ్చు అన్నారు.విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు

## సుధా స్కూల్లో ఘనంగా సైన్స్ దినోత్సవ వేడుక



పాలకుర్తి,ఫిబ్రవరి 28(తెలంగాణ పత్రిక): జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని సుధా స్కూల్ లో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు సైన్స్ ఫెయిర్ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ రాపాక విజయ్ కుమార్ మాట్లాడుతూ... కాంతి విక్షేపణంలో రామన్ ఎఫెక్ట్ గాను సివి రామన్ కు నోబెల్ బహుమతి వచ్చిందని ఆ రోజుని జాతీయ సైన్స్ దినోత్సవంగా నిర్వహిస్తామని అన్నారు. విద్యార్థులందరూ కూడా సైన్స్ పైన ఇష్టాన్ని పెంచుకోని, బాగా చదవాలని సూచించారు. విద్యార్థులందరూ ఎగ్జిబిట్స్ తయారు చేసి సైన్స్ ఫెయిర్ లో పాల్గొన్నారు. సైన్స్ టీచర్స్ ప్రాజెక్టులను పరిశీలించి ప్రథమ, ద్వితీయ మరియు తృతీయ బహుమతులకు విద్యార్థులను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తో పాటు డైరెక్టర్ నీలిమ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎంజీఎన్ఆర్ఈజీఎస్ పనులపై సామాజిక తనిఖీ



ఊరుకొండ ఫిబ్రవరి 28 (తెలంగాణ పత్రిక)నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలంలో శుక్రవారం రోజు రైతువేదిక దగ్గర ఎంజీఎన్ఆర్ఈజీఎస్ పనులపై గత సంవత్సరం 2023-24 యందు చేపట్టిన పనులపై సామాజిక తనిఖీ చేపట్టి వాటిపై శుక్రవారం రోజు ప్రజా వేదిక కార్యక్రమం యందు రాజేశ్వరి అడిషనల్ డిఆర్డిఓ నాగర్ కర్నూల్, చంద్రశేఖర్, ఏపిడి, జంగయ్య ఓంబుడ్స్ మెన్,కృష్ణయ్య ఎంపీడీఓ , మండలంలోని అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఎంజీఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది, వివిధ గ్రామాల ప్రజల సమక్షంలో తనిఖీ వివరాలను వివరించడం జరిగింది. తదుపరి అడిషనల్ డిఆర్డిఓ మాట్లాడుతూ సామాజిక తనిఖీ ప్రశాంతంగా నిర్వహించడం జరిగిందని, రాబోయే సంవత్సరంలో కూడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఈజీఎస్ పనులు చేపట్టాలని, ఎక్కువ మంది కూలీలు పనికి వచ్చునట్లు చర్యలు తీసుకోవాలని, ప్రస్తుతం ఏర్పాటు చేసిన నర్సరీలయందు మొక్కల పెంపకం విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేయడం జరిగింది.

## మేము నిత్యం నడిచే రహదారికి కంచవేశారు

పినపాక,, పిబ్రవరి 28(తెలంగాణ పత్రిక)పినపాక మండలం జానంపేట గ్రామపంచాయతీ ముకుందాపురం గ్రామానికి 20 సంవత్సరాలుగా రహదారి ఉందని, కొంతమంది వ్యక్తులు రహదారి అడ్డంగా కంచె ఏర్పాటు చేశారని ముకుందాపురం గ్రామస్తులు తాసిల్దార్ అద్దంకి నరేష్, ఎంపీడీవో సునీల్, ఎంపీవో వెంకటేశ్వరరావు కు వినతి పత్రాలు అందజేశారు. సమస్య తెలుసుకున్న సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నిమ్మల వెంకన్న, సిపిఎం మండల కమిటీ సభ్యులు దుబ్బా గోవర్ధన్ ముకుందాపురం గ్రామస్తుల న్యాయమైన సమస్యకు అండగా ఉంటామని తెలిపారు. అనంతరం సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నిమ్మల వెంకన్న మాట్లాడుతూ గతంలో ఈ రహదారిని ఉపాధి హామీలో పోయడం జరిగిందని, గ్రామపంచాయతీ నిధులనుండి గ్రావెల్ సైతం పోసారని తెలిపారు. కానీ ఒకరి ఇద్దరు వ్యక్తులు వారిని ఆ రహదారి గుండా నడవకుండా ఉంచేందుకు రహదారి కి.అడ్డంగా కంచవే శారని వారికి న్యాయం చేయాలని అధికారులను కోరారు. సుమారు 20 కుటుంబాల వారు ఈ రహదారి గుండా నడుస్తున్నారని తెలిపారు. సిపిఎం పార్టీ తరఫున వారి న్యాయమైన పోరాటానికి అండగా నిలుస్తామని తెలిపారు. అధికారులు వెంటనే ఆ ప్రాంతాన్ని సందర్శించి ముకుందాపురం గ్రామస్తులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు మడివి రమేష్, ముకుందాపురం గ్రామస్తులు పాల్గొన్నారు

## డ్రగ్స్, సైబర్ నేరాలపై అవగాహన

మునగాల - ప్రతినిధి, ఫిబ్రవరి 28, (తెలంగాణ పత్రిక) మునగాల మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ పాఠశాల, కళాశాలలో సైబర్ నేరాలపైన, గంజాయి, డ్రగ్స్ మత్తుమందులపై, పోలీసు కళాభృందంతో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. మునగాల ఏఎస్ఐ శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ అధ్వర్యంలో సైబర్ నేరాలపై, గంజాయి డ్రగ్స్ మత్తు మందులు, గుట్కాపై పటిష్టంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రతి గ్రామంలో, స్కూల్లో కళాశాలలో చదువుకునే విద్యార్థులు, యువతి యువకులు ఇంటర్నెట్ ను సద్వినియోగం చేసుకోవాలి, సైబర్ మోసగాళ్ళ వల్ల మోసాలకు గురి కావద్దు, బ్యాంక్ ఖాతా, ఏటీఎం కార్డ్ వివరాలు, ఓటీపి వివరాలు ఇతరులకు తెలపవద్దు, ఇతరులు ఆశ చూపితే వాటికి ఆకర్షితులు కావొద్దు మెసేజ్ లలో వచ్చే బ్లూ లింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదు చేయవద్దు అన్నారు. సైబర్ మోసాలపై 1930 టోల్ ఫ్రీ నంబర్ కు పిర్యాదు చేయాలని అన్నారు. వేధింపులపై 100 కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. యాప్ లలో వచ్చేటువంటి అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చెయ్యొద్దు అని తెలిపారు. యువత



చెడు వ్యసనాల బారిన పడొద్దు అన్నారు. గంజాయి మత్తుమందులకు సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిస్తే తప్పకుండా పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని తెలియజేశారు. అనంతరం పోలీసు కళబృందం వారు చక్కటి సాంస్కృతిక, పాటలతో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం నందు మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ బూర సైదయ్య గౌడ్ గారు,పోలీస్ సిబ్బంది కానిస్టేబుల్ శివ కోటేశ్వరరావు, మహిళా కానిస్టేబుల్ జ్యోతి, కళాబృందం ఇంచార్జ్ యల్లయ్య, గోపయ్య, గురులింగం, క్రిష్ణ, చారి, నాగర్జున విద్యార్థులు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కరాటే శిక్షణ ఆత్మస్థైర్యంను పెంచుతుంది



తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ ఫిబ్రవరి 28:మిర్యాలగూడ పట్టణంలోని రైస్ మిల్ ఓనర్స్ అసోసియేషన్ కార్యాలయం నందు సుమన్ షోటోఖాన్ కరాటే అకాడమి ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో నిర్వహించిన కరాటే బెల్ట్స్ , సర్టిఫికేట్స్ పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి , హీరో సుమన్ కరాటే నేర్చుకున్న విద్యార్థులకు బెల్ట్స్ సర్టిఫికేట్స్ అందజేశారు.ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ కరాటే శిక్షణ ద్వారా మనలో ఆత్మస్థైర్యం పెరగడంతో పాటు శారీరకంగా మానసికంగా చాలా చురుకుగా ఉంటారని అన్నారు.ముఖ్యంగా ఆడపిల్లకు కరాటే శిక్షణ ఇవ్వడం ద్వారా వారి ఆత్మరక్షణ కోసం బాగా సహాయపడుతుంది అని అన్నారు.ఇలాంటి అద్భుతమైన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తూ విద్యార్థులకు శిక్షణ ఇస్తున్న రామకృష్ణ మాస్టర్స్ కి ఈ కార్యక్రమ నిర్వాహకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా డీసీసీ అధ్యక్షుడు శంకర్ నాయక్,కాంగ్రెస్ నాయకులు బి.ఎల్.ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.



## అండర్ 16 స్టేట్ లెవెల్ క్రికెట్ టోర్నమెంట్ 'శంకర్ క్రికెట్ అకాడమీ' ఘన విజయం

**-5 ఓవర్లలో ఓపెనర్స్ చందు, యోగి, మ్యాచ్ ముగింపు**

పెబ్బేరు ఫిబ్రవరి 28 ( తెలంగాణ పత్రిక) పెబ్బేర్ మండలానికి చెందిన శంకర్ క్రికెట్ అకాడమీ ప్లేయర్స్ అద్భుతమైన ఆట తీరును కనబరుస్తున్నారు ఇలా చెప్పుకుంటూ పోతే శంకర్ క్రికెట్ అకాడమీ విజయాలకు అలవాటు పడ్డట్టుగా ఉంది, ఎక్కడ కూడా ఓటమిరుగని శంకర్ క్రికెట్ అకాడమీ అనడానికి ఎలాంటి సందేహం లేదు, గత వారం వనపర్తి లో జరిగిన వర్మ్ ఆప్ మ్యాచ్'లో వనపర్తి 174/9 వికెట్స్ కోల్పోయింది 90 రన్స్ తేడాతో గెలుపొందిన శంకర్ క్రికెట్ అకాడమీ, చరణ్ ( 120) నాటౌట్ గా నిలిచాడు, యోగేశ్వర్ రెడ్డి 71 రన్స్ చేశారు, ఇకపోతే 28 ఫిబ్రవరి శుక్రవారం నాడుఅండర్ 16 స్టేట్



లెవెల్ క్రికెట్ టోర్నమెంట్ మేడ్చల్ ఫస్ట్ మ్యాచ్'లో శంకర్ క్రికెట్ అకాడమీ పెబ్బేర్ వర్సెస్ నిర్మల్ టాస్ గెలుపొందిన నిర్మల్ బ్యాటింగ్ ఎంచుకున్నది 10 ఓవర్లకు 76 టార్గెట్ సెకండ్ ఇన్నింగ్స్ ఓపెనర్స్ చందు-35, యోగి-33 ఇద్దరే 5 ఓవర్ లోనే మ్యాచ్ ముగించేశారు. క్రికెట్ అకాడమీ ప్లేయర్స్ కు పెబ్బేరు పట్టణ కేంద్ర ప్రజలు అభినందనలు తెలియజేశారు.

## ఇంటర్ పరీక్షల పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు

**వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సిఎస్.**



ఏటూరునాగారం(ములుగు) ఫిబ్రవరి28 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: ఇంటర్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. శుక్రవారం రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి ఇంటర్ పరీక్షల నిర్వహణ, ఎల్ఆర్ఎస్ పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ లు సిహెచ్ మహేందర్ జి, సంపత్ రావు లతో కలిసి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి పాల్గొన్నారు. ఇంటర్ పై లిరాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ, మార్చి 5 నుంచి ఇంటర్ పరీక్షలు ప్రారంభం కాబోతున్నాయని అన్నారు. పరీక్షల నిర్వహణకు అవసరమైన సిబ్బంది నియామకం, శిక్షణ పూర్తయిందని, ప్రశ్న పత్రాలు జిల్లాకు చేరుకున్నాయని, రేపటి నుంచి ప్రశ్నాపత్రాలు స్ట్రాంగ్ రూమ్ లో నుంచి పోలీస్ స్టేషన్లకు చేరుతాయని అన్నారు. ప్రశ్నాపత్రాలు తరలింపు పోలీసు బందోబస్తు మధ్య ఉంటుందని అన్నారు. ఇంటర్ పరీక్షల నిర్వహణపై సమన్వయ సమావేశాలు జిల్లాలో జరిగాయని, అవసరమైన మేర ఫ్లయింగ్ స్క్వార్డులను ఏర్పాటు చేయాలని సీఎస్ సూచించారు. పరీక్షలు నిర్వహించి సంబంధిత జవాబు పత్రాలు పోస్టల్ ద్వారా పంపే వరకు వరకు జిల్లాలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్ ఉండాలని, సండే పంపు లోపల జిరాక్స్ షాపులను మూసివేయాలని, పరీక్ష కేంద్రాల వద్ద అవసరమైన సిబ్బందిని ఏర్పాటు చేసి విద్యార్థులను పూర్తిగా చెక్ చేసిలోపలికిఅనుమతించాలని ఎటువంటి కాపీయింగ్ కు పరీక్ష కేంద్రాల్లో అవకాశం ఉండవద్దని సీఎస్ తెలిపారు. పరీక్షా కేంద్రాలకు ఇన్విజిలేటర్లు, ఇతర సిబ్బంది, విద్యార్థులు ఎవరు సెల్ ఫోన్, ఇతర ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ తీసుకుని రావడానికి వీలు లేదని సిఎస్ స్పష్టం చేశారు. పరీక్ష కేంద్రాల వద్ద అవసరమైన త్రాగు నీరు, విద్యుత్ సరఫరా ఉండాలని, విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ఆర్టిసి బస్సులు నడపాలని అన్నారు. ఎల్ఆర్ఎస్ పై సమీక్షిస్తూ లిసీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, ఎల్.ఆర్.ఎస్ - 2020 క్రింద 25 లక్షల దరఖాస్తులు వచ్చాయని, గత సెప్టెంబర్ 2024 లో జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం కొన్ని దరఖాస్తుల క్రమబద్ధీకరణ మాత్రమే జరిగిందని అన్నారు. ఎల్ఆర్ఎస్ ప్రక్రియను సులభతరం చేసేందుకు ప్రభుత్వం కొన్ని నూతన నిర్ణయాలు తీసుకుందని అన్నారు. ఎల్ఆర్ఎస్ ప్లాట్ రిజిస్ట్రేషన్ సమయంలో రుసుము చెల్లించి క్రమబద్దికరణ చేసుకోవచ్చని తెలిపారు. లక్షా 90 వేల వరకు ఎల్.ఆర్.ఎస్ దరఖాస్తుల ఆమోదించే వాటికి మార్చి 31 వరకు క్రమబద్ధీకరణ చేసుకుంటే చెల్లించాల్సిన రుసుము లో 25% మినహాయింపు ఉంటుందని సమాచారం అందించామని అన్నారు. ఆగస్టు 26, 2020 వరకు 10శాతం ప్లాట్లు విక్రయించిన లే ఔట్ లను



క్రమబద్ధీకరించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని, సబ్ రిజిస్టర్ ద్వారా నిర్ణయిత నమూనాలో నూతన దరఖాస్తులు సేకరించి ఎల్ఆర్ఎస్ కోసం మున్సిపల్ శాఖకు వివరాలు పంపించి క్రమబద్ధీకరణ చేస్తామని అన్నారు. క్రమబద్దీకరించని భూములలో ఎటువంటి రిజిస్ట్రేషన్లకు, నిర్మాణాలకు అనుమతించడం ఉండదని, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా క్రమ బద్దీకరణ చేసుకోవాలని, మార్చి 31 వరకు ప్రభుత్వం అందించిన అవకాశాన్ని వినియోగించుకొని 25 శాతం రాయితీ పొందాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ, పరీక్షా కేంద్రాలకు ఎవరు సెల్ ఫోన్ తీసుకొని రావద్దని, ఈ అంశాన్ని మరోసారి స్పష్టం చేస్తూ ప్రతి పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్ లకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇంటర్ పరీక్షలు జిల్లాలో సమర్థవంతంగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని ఎక్కడ ఏ చిన్న పొరపాటు జరగవద్దని తెలిపారు. ఈ సమావేశంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బ్యెండోవర్ ఉల్లంఘన

### -ఇద్దరికి లక్ష రూపాయల జరిమానా విధింపు



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- ఫిబ్రవరి 28. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, కేసముద్రం మండలంలోని గిర్ని తండాకు చెందిన, బానోతు పద్మ అనే మహిళకు, అలాగే అమీనాపూర్ కు చెందిన ఆంగోతు జ్యోతి అనే మహిళకు, తహసిల్దార్ టి. దామోదర్ చెరో యాబ్యై వేల రూపాయలు జరిమానా విధించడంతో, బానోతు పద్మ, ఆంగోతు జ్యోతి లు చెరో యాబ్యై వేల రూపాయలు (మొత్తంగా లక్ష రూపాయలు) చెల్లించారు. వివరాలు ఈ విధంగా ఉన్నాయి. కేసముద్రం మండలం గిర్ని తండాకు చెందిన బానోతు పద్మ అనే మహిళను, గతంలో నాటు సారా కేసులలో ముద్దాయిగా ఉండడంతో ఆమెను కేసముద్రం తహసిల్దార్ టి. దామోదర్ ముందు తేదీ 23-05-2024 న బ్యెండోవర్ చేశారు. అయితే సదరు బానోతు పద్మ మళ్లీ 30-08-2024 న నాటు సారాయి అమ్ముతూ పట్టు పడడంతో, అలాగే కేసముద్రం మండలం అమీనాపూర్ కు చెందిన ఆంగోతు జ్యోతి అనే మహిళ కూడా గతంలో నాటు సారా కేసులలో ముద్దాయిగా ఉండటంతో, ఆమెను కేసముద్రం తహసిల్దార్ టి. దామోదర్ ముందు తేది 29-04-2024 న బ్యెండోవర్ చేశారు. అయితే సదరు ఆంగోతి జ్యోతి మళ్లీ తేదీ 22-07-2024 న నాటు సారాయి అమ్ముతూ పట్టు పడటంతో, బ్యెండోవర్ నియమాల ను ఉల్లంఘిస్తూ, మళ్లీ నాటు సారా అమ్ముతూ పట్టుబడడంతో, బ్యెండోవర్ నియమాలను పాటించడం లేదని, ఉల్లంఘన నియమాల కింద, సదరు బానోత్ పద్మ, ఆంగోతు జ్యోతి లను కేసముద్రం తహసిల్దార్ టి. దామోదర్ ముందు ఈ రోజు ప్రవేశపెట్టగా, వారు సదరు మహిళలకు చేరో యాబ్యై వేల రూపాయల జరిమానా విధించడం తో, బానోతు పద్మ, ఆంగోతు జ్యోతి లు చేరోయాబ్యై వేల రూపాయల జరిమానా ను ప్రభుత్వ మునకు చాలన్ ద్వారా చెల్లించారని, గూడూరు ఎక్స్యెజ్ సిఐ, ఎన్. బిక్షపతి తెలిపారు. ఇందుమూలంగా ప్రజలకు తెలియజేయునది ఏమనగా, ఎక్స్యెజ్ ఎన్ఫోర్స్మెంట్ డ్యెరెక్టర్ కమలహాసన్ రెడ్డి ఆదేశాల మేరకు, నాటు సారా కేంద్రాలప్యె, నాటు సారా ముడి సరుకు, రవాణా దారులప్యె నిఘా పెంచామని, నాటు సారా తయారుచేసిన, అమ్మిన, కొనినా, రవాణా చేసిన, నాటు సారా తయారీకి ఉపయోగించు ముడి పదార్థాల్యెన బెల్లం, పట్టిక, నాటు సారా తయారీకి వాడే చెక్కర ఈస్టులను కూడా అక్రమంగా రవాణా చేసిన, నిలువ చేసిన, చట్ట పరంగా చర్యలు తీసుకోబడతాయని తెలియజేస్తున్నాము. స్పెషల్ డ్ర్యెవ్ లో భాగంగా విస్తృతంగా దాడులు నిర్వహించనున్నామని, చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోనున్నామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీఐ, శీలం రాజేశ్వరి, హెడ్ కానిస్టేబుల్ బుచ్చయ్య, కానిస్టేబుల్ సుధాకర్, యుగంధర్, నరేష్, వెంకన్న, బాలకృష్ణ, దేవేందర్, కిషోర్, సాయిరాం, గద్దర్ లు పాల్గొన్నారు.

# నీటిపారుదల శాఖ అధికారులను నిర్బంధించిన ర్యెతులు





నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి:-28 నిజామాబాద్ జిల్లా సాలూర మండలం ఫతేపూర్ సాలూర క్యాంప్ గ్రామపంచాయతీ భవనంలో నీటిపారుదల శాఖ అధికారులను ర్యెతులు బంధించారు. తమ పంటలకు నిజాంసాగర్ కాలువ నీటిని అధికారులుఅందించలేకపోతున్నారని, దీంతో పంటలు ఎండుతున్నాయని ర్యెతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులను కార్యాలయంలో ఉండగానే బయట నుంచి తాళం వేసి ఆరుబయట బ్యెటాయించారు. బోధన్ రూరల్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని అధికారులతో మాట్లాడి ర్యెతులను సముదాయించారు. నీటిపారుదల శాఖాధికారులు ఉన్నతాధికారులతో మాట్లాడి నీటి సరఫరాకు చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో ర్యెతులు ఆందోళన విరమించారు.

# కొడిమ్యాల మేరు సంఘం ఆధ్వర్యంలో ఈలర్స్ డే వేడుకలు



కొడిమ్యాల : ఫిబ్రవరి 28. (తెలంగాణ పత్రిక)కొడిమ్యాల మేరు సంఘం ట్యెలర్స్ డే ను పురస్కరించుకొని అధ్వర్యంలో మేరు కుల ద్యెవం జడగిరి శంకరదాసమయ్యకు పూజ కార్యక్రమము నిర్వహించి, మేరు సంఘ సభ్యుల అధ్వర్యంలో కేక్ కట్ చేసి, అనంతరం స్వీట్ పంపిణి చేశారు. ఇట్టి కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు: దీకొండ పెద్ద గంగాధర్ అధ్యక్షులు దీకొండ గంగాధర్,ఉపాధ్యక్షులు రాపర్తి నర్సింగరావు,ప్రధాన కార్యదర్శి దీకొండ స్వామి,కోశాధికారి దీకొండ శ్రీనివాస్,రాపర్తి నవీన్ మరియు సంఘ సభ్యులు, దీకొండ.గంగారం, దీకొండ.గంగాధర్(డి జి ఆర్)దీకొండ పెద్ద రాజేందర్, సోమ నర్సయ్య, దీకొండ. రమేష్ , సోమ.వెంకటి, దీకొండ. చంద్ర శేఖర్, రాపర్తి చిన్న సత్యం, రాపర్తి లక్ష్మణ్,సోమ గణేష్, సోమ.సాగర్, దీకొండ.వెంకట రమణ, దీకొండ నిఖిల్, దీకొండ.రాజేష్, దీకొండ పవన్, మరియు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# ఆక్స్ఫర్డ్ ప్ర్యెవేటు పాఠశాలలో జాతీయ విజ్ఞానిక దినోత్సవం



గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 28 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో జాతీయ విజ్ఞానిక దినోత్సవం పురస్కరించుకుని శుక్రవారం రోజున ఆక్ఫర్డ్ ప్ర్యెవేటు పాఠశాలలో యువిక 2025 పేరుతో కార్యక్రమాన్ని నిర్వహించారు ఇట్టి కార్యక్రమంలో విద్యార్థులు 190 రకాల స్యెన్స్ నమూనాలు తయారు చేసి వారి సృజనాత్మకతను చాటారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్.సంతోష్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో స్యెన్స్ పట్ల అభిరుచిని ఆలోచన శక్తిని పెంపొందించుటకు ఇటువంటి కార్యక్రమాలు ఉపయోగ పడతాయని తెలియజేశారు ఈకార్యక్రమంలోహరికిషన్,దేవరాజు,పద్మజ,ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# విశ్వ బ్రహ్మాణ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



చందుర్తి మండలం. తెలంగాణ పత్రిక. ఫిబ్రవరి 28.చందుర్తి మండల కేంద్రంలో చందుర్తి గ్రామ గాయత్రి విశ్వ బ్రహ్మణ సంఘం నూతన అధ్యక్షుడిని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. సంఘం అధ్యక్షుడిగా చిలుముల హన్మయ్య చారి, ఉప అధ్యక్షుడిగా రాజూరి బ్రహ్మ చారి, కార్యదర్శి గా రాజూరి రవీందర్ చారి,కోశాధికారి రాజూరి విష్ణు కుమార్ చారి లను నియమిస్తున్నట్లు సంఘం సభ్యులు తెలిపారు. నూతన కమిటీ సభ్యులను గౌరవ అధ్యక్షులు రాజూరి శ్రీకాంత్ చారి శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు హన్మయ్య చారి మాట్లాడుతూ సంఘం అభివృద్ధి కి అన్నివేళలాకృషి చేస్తానని సంఘం సభ్యులకు ఏ సమస్య వచ్చిన ముందుండి పనిచేస్తానని అన్నారు. ఈ నూతన కమిటీ ఎన్నికలలో గోవిందా చారి,రాజేందర్, మహేష్ సద్గుణ చారి, రఘురామ్, అరుణ్, సందీప్, సాయికృష్ణలు పాల్గొన్నారు.

# బహుజన రాజ్యాధికారం కోసం ఎస్సీ ఎస్టీ బీసీ బహుజనులంతా ఐక్యంగా ఉద్యమిద్దాం

### -పెద్ద ఎత్తున బహుజన్ సమాజ్ పార్టీకి మద్దతుగా నిలవాల్సిన తరుణం ఆసన్నమ్యెంది

### -తడికల శివకుమార్ జిల్లా ఇన్ చార్జి



భద్రాచలం ఫిబ్రవరి 28 (తెలంగాణ పత్రిక) భద్రాచలం పట్టణ కేంద్రంలో బహుజన్ సమాజ్ పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా ముఖ్య కార్యకర్తలకు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజర్యెన జిల్లా ఇన్చార్జి తడికల శివకుమార్ సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ దేశంలో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ మ్యెనారిటీ, మహిళలు ఆధిపత్య కులాల్లోని పేదలు ఒకే తాటిప్యెకి వచ్చి బహుజన్ సమాజ్ పార్టీకి మద్దతుగా నిలవాల్సిన తరుణం వచ్చిందని, ఆ దిశగా బహుజన సమాజ్ పార్టీ ద్వారా రాజకీయ అధికారంలో జనాభా దామాషా ప్రకారం వారి వాటా పొందేందుకు పెద్ద ఎత్తున బహుజన్ సమాజ్ పార్టీలో చేరవలసిన సమయం వచ్చిందన్నారు. భద్రాచలం నియోజకవర్గంలో రోజురోజుకి పార్టీ బలపడుతుందని బహుజన వాదం వ్యాప్తి అవుతుందన్నారు. భద్రాచలం నియోజకవర్గ స్థాయిలో బీసీ, ఎస్సీ, ఎస్టీలు మత మ్యెనారిటీలు, మహిళలు అనేక ఇబ్బందులకు గురవుతున్న పాలక ప్రభుత్వాలు ఏమాత్రం సోయి లేకుండా వ్యవహరిస్తున్నాయని, రానున్న ఎన్నికల్లో బహుజనులంతా ఏకమ్యె వారికి బుద్ధి చెప్పాలని బహుజన జండాని ఎగరవేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు కేశపాక కృష్ణ, పాకా వెంకటేశ్వర్లు, పీకా మల్లికార్జున్ రావు, మడకం ప్రసాదు, భద్రాచలం నియోజకవర్గం అధ్యక్షులు కొండ చరణ్, భద్రాచలం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి సామల ప్రవీణ్, భద్రాచలం నియోజకవర్గ కోశాధికారి కొప్పుల నారాయణ, చర్ల మండల అధ్యక్షులు కొండా కౌశిక్, చర్ల మండల ఉపాధ్యక్షులు చెన్నాం మోహన్, దుమ్ముగూడెం మండల ఉపాధ్యక్షులు జక్క వెంకటేష్, చర్ల మండల ప్రధాన కార్యదర్శి ఏకుల వెంకటేశ్వర్లు, దుమ్ముగూడెం మండల ప్రధాన కార్యదర్శి కొండ ప్రవీణ్, చర్ల మండల కోశాధికారి పంబి కుమారి, పార్టీ నాయకులు గొల్లమందల పెంటయ్య పాల్గొన్నారు.

# మహిళా ట్యెలర్ కు ఘన సన్మానం...



హుజురాబాద్ ఫిబ్రవరి 28 (తెలంగాణ పత్రిక)శుక్రవారం రోజున ప్రపంచ ట్యెలర్స్ దినోత్సవం సందర్భంగా ఇల్లందకుంట వాసవి క్లబ్ ఆధ్వర్యంలో శ్రీరాముల పల్లె గ్రామంలో మహిళా ట్యెలరు గుండా విజయలక్ష్మి ని ప్రోత్సాహకంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వాసవి క్లబ్ వారు మాట్లాడుతూ ట్యెలరింగ్ అనేది పూర్వకాలంలో పద్మశాలీలు మాత్రమే వస్త్రాలు కుట్టేవారు. ప్రస్తుతం అన్నివర్గాల వారు ట్యెలరింగ్‌లో ప్రావీణ్యం సంపాదించుకున్నారు. ట్యెలరింగ్ వృత్తిప్యెనే ఆధారపడి పిల్లలను ఉన్నత చదువులు చదివించడంతోపాటు పెండ్లిళ్లు చేస్తూ జీవనం సాగిస్తున్నారు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు వంగల ప్రవీణ్ కుమార్, కార్యదర్శి గుండా శ్రీనివాస్, కోశాధికారి కండెం వేణు, డిస్టిక్ చ్యెర్మన్ గుండా కేదారి, వాసవి క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# మోహనా చారి సార్.! మీ సేవలపూర్వం...





### -రిట్యెర్మెంట్ సమావేశంలో పలువురి ప్రశంస.

(తెలంగాణపత్రిక)నెల్లికుదురుఫిబ్రవరి28:సమయపాలన,క్రమశిక్షణ, విద్యా బోధనలో మీ సేవలు అపూర్వమ్యెనవని ఎంఈఓ రాందాస్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నన్నవేని స్వప్న,వివిధ ఉపాధ్యాయ సంఘాల నేతలు కొత్త నరసింహారెడ్డి,పెరుమాండ్ల యాదగిరి,బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు నల్లాని పాపారావు, పేరెంట్స్ కమిటీ మాజీ చ్యెర్మన్ గుంటూరు శ్రీనివాస్ ప్రభృతులు పదవీ విరమణ సన్మాన గ్రహీత మోహనా చారి సార్ ను ప్రశంసించారు. మండలంలోని మునిగల వీడు హ్యె స్కూల్ స్కూలసిస్టెంట్ హిందీ పండిట్ దురుసోజు మోహనా చారి రిట్యెర్మెంట్ వేడుక శుక్రవారం హెచ్ఎం స్వప్న అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. మోహనా చారి అరుణకుమారి దంపతులను పాఠశాల హెచ్ఎం ఉపాధ్యాయ బృందంతో పాటు విద్యార్థినీ విద్యార్థులు కుటుంబ సభ్యులు ఆహూతులు బంధు మిత్రులు షాలువాలు పూలమాలల తో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..జాతీయ భాష హిందీని బాల బాలికలకు చక్కగా బోధిస్తూ భాషాభివృద్ధికి కృషి చేశారని కొనియాడారు. కార్యక్రమం లో మోహనా చారి కుమారులు దురుసోజు పవన్, సాయి కుమార్,నాయకులు ఇసంపల్లి స్యెదులు, వివిధ సంఘాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# చుట్టపు చూపుగా వస్తా. జీతం తీసుకుంటా..

### -అంతా నాఇష్టం.

### -విధులకు రాను

### -గ్రామ సమస్యలు భేఖాం



మఠంపల్లి, ఫిబ్రవరి 28,(తెలంగాణ పత్రిక )అంతా ఇష్టం నన్ను ఎవరు ఏమి చేయలేరు విధులకు హాజరుకాను జీతం తీసుకుంటా అంటూ సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలంలోని కృష్ణాతండా పంచాయతీ కార్యదర్శి వింత పోకడ ఇదేమని ప్రశ్నించిన వారిప్యె అక్రమ కేసులు నమోదు చేపిస్తానని హెచ్చరించిన దాఖలాలు కూడా ఉన్నాయాని పలువురు పేర్కొంటున్నారు. గ్రామంలో పారిశుధ్య లోపం తోపాటు ఆర్థిక వనరులు కూడా చాలా వరకు గల్లంతు అయ్యాయని గ్రామస్తులు పేర్కొంటున్నారు. గత కొన్ని రోజులక్రితం తండాలో నాలుగు వీధికుక్కలు కరవగా పంచాయతీ కార్యదర్శి పట్టించుకు పోగా గాయస్థులపట్ల దురుసుగా మాట్లాడినట్లు గిరిజనులు ఆరోపిస్తున్నారు. పింఛన్లు మంజూరి కోసం వచ్చిన వృద్ధులను, వితంతువులను కాలితో తన్నడం జరిగిందని తండాకు చెందిన భూక్యా నాగు అను వ్యక్తి భోరున విలపించిన తీరు పలువురుని కంటతడి పెట్టంచింది. తండాలో తాగునీరు, పారిశుధ్య పనులలో అశ్రద్ధ చూపిస్తూ ప్రశ్నించిన వారిని తన అనుచరులతో భౌతిక దాడులు చేపిస్తున్నారానే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కావున ఉన్నతధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. వివరణ:ఈవిషయం ప్యె ఎం పి డి ఓ ను వివరణ కోరగా పంచాయతీ కార్యదర్శి తో వివరణ తెలుసు కుంటామని చెప్పి ఫోన్ లిఫ్ట్ చేయడం లేదు దీనిలో మతలబు ఎవరికీ ఎరుక పాఠాకులకే ఎరుక

# నర్సింగాపూర్ లో జాతీయ స్యెన్స్ దినోత్సవం

చందుర్తి మండలం. తెలంగాణ పత్రిక. ఫిబ్రవరి 28.చందుర్తి మండలంలో నర్సింగాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జాతీయ స్యెన్స్ దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులకి స్యెన్స్ కి సంబందించిన వర్కింగ్ మోడల్స్ మరియు డ్రాయింగ్ పోటీలు,ఉపన్యాస, క్విజ్ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతి ప్రదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జితేందర్, ఉపాధ్యాయులు లక్ష్మణ్, పావని, బాలరెడ్డి, జాకీర్, మహేష్, బన్నాజీ, ఈగ శ్రీనివాస్, అనిత పాల్గొన్నారు.

# నూతన బ్రిడ్జి నిర్మాణానికి నిధులు మంజూరు అయ్యేది,ఎప్పుడు...

**-మండల సిపిఎం పార్టీ డిమాండ్.**



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, ఫిబ్రవరి,28)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రం నుంచి,మర్ల పేట కు, మరియు విలాసాగరుకు వెళ్లే రహదారి మధ్యలో నూతన బ్రిడ్జి నిర్మాణం చేపట్టవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది, అలాగే మండల కేంద్రం నుంచి విలాసాగర్ వరకు రోడ్డు పూర్తిగా డ్యామేజ్ అయిన సందర్భంలో నూతన డాంబర్ రోడ్డు నిర్మాణం చేపట్టవలసిన అవసరం ఎంతైనా ఉంది. అన్నీ ఉండి అల్లుడి నోట్లో శని మాదిరిగా ఈ బోయినిపల్లి మండలంలో రోడ్ల పరిస్థితి చూసుకుంటే మరి పాలకుల నిర్లక్ష్యం, అవినీతిమయమో తెలియదు గాని ఇలాంటి నిర్లక్ష్యాల వల్ల మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితిని. ఇప్పటికైనా చొప్పదండి ఎమ్మెల్యే బోయినిపల్లి మండలం లో ఉన్న రోడ్లమీద దృష్టి పెట్టి యుద్ధ ప్రాతిపదికన నిధులు మంజూరు చేసి రోడ్ల నిర్మాణం, మరియు బ్రిడ్జిల నిర్మాణం చేపట్టవలసిన అవసరం ఉంది మరికొద్ది రోజుల్లో వర్షాకాలం సమీపిస్తున్న సందర్భంలో ఈ సమస్యను దృష్టిలో పెట్టుకొని అభివృద్ధి పనులు చేపట్టాలని ఈ సందర్భంగా మండల సిపిఎం పార్టీ కన్వీనర్, గురుజాల శ్రీధర్,ప్రజల పక్షాన పత్రిక ముఖంగా డిమాండ్ చేయడం జరుగుతుంది.

# రైతులకై పోరాటాలు ఆగవు అంటున్న బిఆరెస్ నాయకులు

**-రైతుల పక్షాన పోరాటం చేస్తాం**
**-బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య ఆద్వర్యంలో**

మల్కపేట కాల్వ పరివాహక రైతులు కాల్వ నీళ్ల కోసం చేసే పోరాటానికి మద్దతు ఉంటమాని అని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య అన్నారు. శుక్రవారం దేవుని గుట్ట తండా లో ఎండిపోయిన పంట కాలువ, పంట పొలాలను మాజీ జెడ్పిటిసి చీటీ లక్ష్మణ్ రావు, బీఆర్ఎస్ నాయకులతో కలిసి పరిశీలించి మాట్లాడారు. గత 15 రోజులుగా భూగర్భ జలాలు అడుగంటి బోరు బావుల్లో నీల్లు లేక అరిగోస పడుతున్నారని తెలిపారు. ఎండుతున్న వరిపోలాన్ని చూడలేక పశువులను నీటిని మల్కపేటకు పంపింగ్ చేసి రైతులను ఆడుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇక్కడ బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వరుస కృష్ణ ,



పీఏసీఎస్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ అందే సుభాష్ ,కొండ రమేష్ గౌడ్ ,నాయకులు నమిలికొండ శ్రీనివాస్, గూగులోత్ పెంటయ్య, అజ్మీర రాజు నాయక్,అజ్మీర తిరుపతి నాయక్, భూక్య ప్రభు, ధరావత్ కళ్యాణ్ తదితరులు ఉన్నారు.

# బోయినిపల్లి మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్షకు దరఖాస్తుల గడువు మార్చి 10 వరకు పెంపు - ప్రిన్సిపాల్ రఘునాథ్



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, ఫిబ్రవరి, 28)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రం లో తెలంగాణ మోడల్ స్కూల్ లో 2025-26 విద్యా సంవత్సరంనకు ఆరవ తరగతిలో గల 100 సీట్లకు మరియు 7, 8,9,10 వ తరగతులలో ఖాళీగా ఉన్న సీట్ల ప్రవేశమునకు,మార్చి 10 వ తేదీ వరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ ఎరువ రఘునాథ్, తెలిపారు.ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 13 తేదీన, 6 వ తరగతి వారికి ఉదయం 10:00 గంటల నుండి 12:00గంటల వరకు మరియు 7,8, 9 ,10 వ తరగతుల వారికి అదే రోజున మధ్యాహ్నం 2 గంటల నుండి 4 గంటల వరకు ఉంటుందని పేర్కొన్నారు. మాడల్ స్కూల్ ప్రత్యేకతలు.ఇంటిరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ బోర్డ్ , కె-యాన్ ల సహాయంతో విద్యాబోధన, కంప్యూటర్ ల్యాబ్,సైన్స్ ల్యాబ్,మాథ్స్ ల్యాబ్,అటల్ ల్యాబ్, గ్రంథాలయం, విశాలమైన క్రీడా స్థలం. ఉచిత నోట్ బుక్స్, టెక్స్ట్ బుక్స్ మరియు యూనిఫామ్స్. పూర్తి ఆంగ్ల మాధ్యమంలో ఉత్తమ బోధన, ఉత్తమ ఫలితాలు, ఆటపాటలతో పాటు సాంస్కృతి అంశాలతో పాటు వివిధ పోటీ పరీక్షలలో విద్యార్థులను తీర్చిదిద్దుట. వృత్తి విద్యాకోర్సులైన బ్యూటీ అండ్ వెల్నెస్, ఐటీ,ఐటీ ఇ ఎస్ మీడియా అండ్ ఎంటర్టైన్మెంట్ కోర్సులు ఉపాధిఆర్టీసీబస్సుసౌకర్యంకలదు.కావునఆసక్తికలవారు%ఫ్రీజు:7/వ శ్రీఖఅస్త్రుఖుఖుఎం.ఎన్త్రస్త్ర.స్త్రశీజ.ఱఅ% వెబ్ సైట్ ద్వారా ఆన్లైన్లో లో దరఖాస్తు చేసుకోగలరు. దరఖాస్తు ఫీజు ఓపెన్ కేటగిరి వారికి 200 రూపాయలు, బీసీ ,ఎస్ సి ,ఎస్ టి , పీహెచ్ %డ% ఈడబ్ల్యూఏస్ వారు 125 రూపాయలు చెల్లించి ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోగలరు.

# అనుకోని ప్రమాదం- ఆపదలో యువకుడు- దిక్కు తోచని కుటుంబం కోటి ఆశలు ఖతం

రాచర్ల గొల్లపల్లి కి చెందిన యువకుడు దాసరి శ్రీకాంత్ బిజేపీ కార్యకర్త గత 20 రోజుల క్రితం బొప్పాపురం భరత్ పెట్రోల్ భంకు సమిపంలో అనుకోకుండా బైకు అదుపుతప్పి వెన్నుపూస ఆపరేషన్ జరగడం బాదితుడు మంచానికే పరిమితం కావడం హాస్పిటల్ లో దాదాపుగా ఏడు లక్షలు ఖర్చుచేసినా కోలుకోని స్థితిలో శ్రీకాంత్ మంచానికే పరిమితం కావడం తో చేతికి అందిన కొడుకు మీద కోటి ఆశలు పెట్టుకున్న తల్లి దండ్రులు భార్య పిల్లలు దిక్కు తోచని స్థితిలో ఉన్నారు. ఈ పరిస్థితి తెలుసుకున్న బిజపీ జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి లో శు క్రవారం పార్టీ కార్యకర్త దాసరి శ్రీకాంత్ కు గత నెల బైక్ పై వెళు ండక ప్రమాదవశాత్తు కింద పడిపోయాడు. సమాచారం తెలుసుకున్న ఆయన శుక్రవారం వారి స్వగృహాలకు వెళ్లి పరామర్శించారు. అదేవిధంగా నారాయణపురం గ్రామంలో శెట్టిపల్లి కిష్టయ్య ఇటీవల ప్రమాదవశాత్తు బైక్ బైక్ పైనుంచి కిందపడి గాయాలు కాగా వారిని కూడ పరామర్శించి ఇరువురికి మనోధైర్యాన్ని కల్పించాడు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అన్ని విధాలుగా అండగా ఉంటుందని భరోసా కల్పించారు. తనతోపాటు మండల అధ్యక్షులు పొన్నాల తిరుపతి రెడ్డి , బీజేవైఎం జిల్లా అధ్యక్షులు రాగుల రాజిరెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి, చందుపట్ల లక్ష్మారెడ్డి, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు బొమ్మడి స్వామి, ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ఉడుగుల యాదగిరి,





తంగళ్ళపల్లి ఎస్సీ మోర్చా అధ్యక్షులు వంశీ, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి మానక కుమార్, బీజేవైఎం మండల అధ్యక్షులు జితేందర్ రెడ్డి, కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు పిట్ల శ్రీశైలం, మండల ఉపాధ్యక్షులు దాసరి గణేష్, సోషల్ మీడియా కన్వీనర్ శాగ లక్ష్మణ్, బూత్ అధ్యక్షులు పందిళ్ళ మధు, మరియు బీజేవైఎం నాయకులు ఆకుల సృజన్,ఆకుల సాగర్,దండు సాయి,పిట్లరాజు,పల్ల కొండ శంకర్ తది తరులుఉన్నారు.

# చింత సుదీర్ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీ కీ బి నెగెటివ్ రక్తదానం తల్లీ బిడ్డ క్షేమం

**-రక్తదానం చేసిన ఎండీ మోసిన్**

జగిత్యాల మత శిషు హాస్పిటల్ లో అత్యవసర సమయంలో డెలివరి కీ వచ్చిన %తీ% నగర్ కు చెందిన మౌనిక కీ రక్త శ్రవం ఎక్కువ కావడం వాళ్ళ అత్యవసరంగా బి నెగెటివ్ రక్తదాత కావాలని చింత సుదీర్ కీ సమాచారం అందించ్చిన వెంటనే తన తోటి డోనర్ అయిన ఎండీ మోసిన్ దరూరు క్యాంప్ కీ కాల్ చేసిన వెంటనే స్పందించి తన అమూల్యమయినా బి నెగెటివ్ రక్తన్ని దానం చేసి తల్లీ బిడ్డ ప్రాణాలను కాపాడి మానవత్వం చాటుకున్నారు.రక్తదానం అనంతరం చింత సుదీర్ మాట్లాడుతూ ప్రతి 18 సం నిండిన యువత తప్పక రక్తదాననికి ముందుండాలని రక్తదానం చేసే ప్రతి




వ్యక్తి కీ ప్రభుత్వం ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు రక్తదానం చప్రాణదాతలు గా చరిత్రలో నిలవండి

# పేదింటి బిడ్డ కళ్యాణానికి సాయం చేసిన కాంగ్రెస్ నాయకులు

కరీంనగర్ తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 28 తిమ్మాపురం మండల పరిధిలోని మల్లాపూర్ గ్రామానికి చెందిన మడ్డి ఉమా సంపత్ గౌడ్ గార్లకు ఇద్దరు అమ్మాయిలు పేద కుటుంబం కూలీ చేస్తూ జీవనాధారం కొనసాగిస్తున్నారు కాగా మొదటి కూతురు వివాహానికి ఆర్థిక ఇబ్బందులు ఉన్న విషయం రావుల పరశురాములు గౌడ్ ద్వారా విషయం తెలుసుకొని మండల కాంగ్రెస్ నాయకులు మాజీ వైస్ ఎంపీపీ తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు 10000, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎస్ ఎల్ గౌడ్ 5000 మామిడి అనిల్ 5000 బుధవారం శ్రీనివాస్ 5000 మల్లాపూర్ గ్రామానికి చెందిన రావుల పరుశరాములు గౌడ్ 5000 కర్ణ బత్తుల మనోహర్ 5000 గోప్ప మల్లారెడ్డి 2500 కాల్వ మల్లేశం 2500 మొత్తం కలిపి 40 వేల రూపాయలను కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి వారి కుటుంబానికి అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు



పాశం సమ్మయ్య పత్రి కనకయ్య గడ్డం వెంకటేష్ శ్రీధర్ ఆశిక్ పాషా రావుల కృష్ణ గౌడ్ గుంటి మధుకర్ బుర్ర వెంకటేష్ గౌడ్ గూడా సందీప్ మండల నాయకులు కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# దుబ్బ రాజన్న బ్రహ్మోత్సవాల భాగంగా రతోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న పద్మశాలి సేవ సంఘం నాయకులు

సారంగాపూర్ ( తెలంగాణ దినపత్రిక ) ఫిబ్రవరి 28జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం సారంగాపూర్ మండలం పెంబట్ల గ్రామంలోని దుబ్బ రాజన్న స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా రథోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న పద్మశాలి సేవా సంఘం నాయకులు మహాశివరాత్రి సందర్భంగా ఆ పరమశివుని ఆశీస్సులు గ్రామ ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటూ.ఈ సందర్భంగా పద్మశాలి సేవా సంఘం ప్రెసిడెంట్ వాసం శ్రీనివాస్ మాట్లాడుతూ భక్తులందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో పాడి పంటలతో వర్ధిల్లాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చిందం శ్రీనివాస్, లైసెట్టి వేణు, పద్మశాలి సంఘం నాయకులు



తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ కంటి వైద్య శిబిరమును సద్వినియోగం చేసుకోవాలి

**-లయన్స్ క్లబ్ మాజీ రీజియన్ చైర్మన్ శివ శ్రీనివాస్**

మల్లాపూర్ ఫిబ్రవరి 28 2025 (తెలంగాణ పత్రిక )లయన్స్ క్లబ్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని లయన్స్ క్లబ్ మాజీ రీజియన్ చైర్మన్ శివ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో స్థానిక లయన్స్ క్లబ్ సభ్యులతో కలిసి ఉచిత కంటి వైద్య శిబిరం కు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి మూడవ తేదీన మండల కేంద్రంలోని శ్రీ వాసవి మాత ఆలయంలో మల్లాపూర్ లయన్స్ క్లబ్, రేకుర్తి కంటి దావకాన ఆధ్వర్యంలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరము నిర్వహిస్తున్నామని, ఈ శిబిరాన్ని మండల వ్యాప్తంగా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇక్కడ కార్యదర్శి



సుతారి రాజేందర్, కోశాధికారి మార్గం రాజేశ్వర్, మాజీ అధ్యక్షులు రుద్ర రాంప్రసాద్, కనుక సంజీవ్, ఏఎంసీ డైరెక్టర్ నూతిపల్లి రాజం, తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ సైన్స్ దినోత్సవం..

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- ఫిబ్రవరి 28. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రం లోని, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు) గూడూరులో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా, పాఠశాలలో విద్యార్థులలోని సృజనాత్మకతను ప్రదర్శించే విధంగా, వివిధ రకాల ప్రతిభా పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు బి. సదాశివ ప్రారంభించారు. 6 నుండి 10వ తరగతి విద్యార్థులు పాఠ్యాంశాల లోని వివిధ రకాల భావనలకు సంబంధించిన, నమూనాలను, ప్రయోగాలను నిర్వహించారు. శాస్త్రీయ భావనల నిత్యజీవిత వినియోగంలో భాగంగా, వివిధ రకాల ఎగ్జిబిట్లను తయారు చేసి రూపొందించారు. మోడల్ హౌస్, పశు వుల కాపరి చెప్పులు, గాలిలో గల వివిధ వాయువులు, జెసిబి, ఏటీఎం మిషన్, మోడరన్ చెక్పోస్ట్, వివిధ రకాల ఫుడ్ కాంపోనెంట్స్, ఫార్మర్స్ ప్రొటెక్షన్ షూస్, కాంబినేషన్ యూజెస్ ఆఫ్ ఫిష్ విత్ ప్లాంట్స్, ఎలక్ట్రానిక్ షాపింగ్ ట్రాలీ, బ్లాక్ ది బస్ విండో, వాక్యూమ్ క్లీనర్,వేస్ట్ మెటీరియల్ యూజింగ్ టార్చ్ లైట్, ఎలక్ట్రికల్ మెష్ డోర్ ప్రొటెక్షన్ మస్కిటోస్, రెయిన్ అలారం థ్రెడ్ హ్యాంగర్, సౌండ్ ట్రావెల్ త్రో కండక్టర్ వంటి అనేక నమూనాలను ప్రదర్శించారు. చిత్రలేఖనం, క్విజ్ పోటీలు నిర్వహించాము. విజేతలందరికీ




బహుమతులు అందించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాలలోని సైన్సు ఉపాధ్యాయులు సునీత, హరి శంకర్, శ్రీధర్, రాజు, అనిల్ ల ఆధ్వర్యంలో నిర్వహించారు. పాఠశాలలోని 100 మంది విద్యార్థులు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, జి. శ్రీనివాస్, శరత్ బాబు, వెంకటేశ్వర్లు, లక్ష్మీ , సులోచన, ప్రమీల, సంధ్యారాణి, ఫిజికల్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు, లచ్చయ్య మొదలగు వారు పాల్గొన్నారు. ప్రదర్శనలో పాల్గొన్న విద్యార్థులను అభినందించారు.

# ఎస్ఎల్బీసీ టన్నెల్లో చిక్కుకున్న ఎనిమిది మంది సజీవసమాధి

ఎస్ఎల్బీసీ టన్నెల్ ప్రమాదంలో చిక్కుకున్న ఎనిమిది మంది ప్రాణాలతో బయటపడతారని అందరూ ఆశించారు. కానీ ఈ ప్రమాదం చివరకు తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. టన్నెల్ లో చిక్కుకున్న ఎనిమిది మంది సజీవ సమాధి అయ్యారు. టన్నెల్ లో 3 మీటర్ల లోతు బురదలో వీరి మృతదేహాలను గుర్తించారు. అత్యాధునిక పరికరాలు, రాడార్ల సాయంతో మృతదేహాలను గుర్తించడం జరిగింది. మృతదేహాల గుర్తింపులో ఐఐటీ మద్రాస్ నిపుణుల బృందం కీలక పాత్ర పోషించింది. మృతి చెందిన వారిలో ఇద్దరు ఇంజినీర్లు కాగా, మిగిలిన ఆరుగురు కార్మికులు. టన్నెల్ లో చిక్కుకున్న అందరూ మరణించారని నిర్ధారణ కావడంతో అక్కడ తీవ్ర విషాదం నెలకొంది. ఏడు రోజుల క్రితం గత శనివారం టన్నెల్ లో ప్రమాదం చోటుచేసుకుంది.

# ఊరుకొండలో నేటి నుంచి కూరగాయల సంత ప్రారంభం

ఊరుకొండ ఫిబ్రవరి 28 (తెలంగాణ పత్రిక)నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలంలో నూతనంగా కూరగాయల వారాంతపు సంత తేదీ 01 మార్చి 2025 శనివారం నుండి ప్రారంభం చేయడం జరుగుతుందని అన్నారు.ఈ విషయంపై ఊరుకొండ గ్రామ అభివృద్ధి కమిటీ మాట్లాడుతూ ఊరుకొండ గ్రామ సమస్త ప్రజానీకానికి ఊరుకొండ మండల కేంద్రంలో నూతనంగా కూరగాయల సంత(అంగడి) ప్రారంభిస్తున్నామని తెలియజేశారు ఇది మన అంగడి మన సంతలో మన మండల రైతులు పండించిన తాజా కూరగాయలు ఆకుకూరలు పండ్లు విక్రయించడానికి సంసిద్ధంగా ఉన్నారని, ఇట్టి సంత ఏర్పాటు వలన మన మండల రైతులు లబ్ధి పొందుతారని అదేవిధంగా ఊరుకొండ మండలంలోని అన్ని గ్రామాల ప్రజలకు తాజా కూరగాయలు అందుబాటులోకి వస్తాయని తాజా కూరగాయలు తక్కువ ధరలకు రైతుల నుండి ఊరుకొండ మండల ప్రజలకు అందుబాటులో రాబోతున్నాయని కాబట్టి సంత ఏర్పాట్లు మరియు అభివృద్ధిలోమండలప్రజలుసహకరించవలసిందిగామరియుసద్విని యోగపరుచుకోవాల్సిందిగా వారు కోరారు. ఈ యొక్క సంత ప్రతి శనివారం సాయంత్రం 4 గంటల నుండి 8 గంటల వరకు ఎమ్మార్వో ఆఫీస్ పక్కన ఉంటుందని అన్నారు. సంతకు అన్ని ఏర్పాట్లు చేశామని అన్నారు. నూతనంగా ఏర్పాటు చేస్తున్న ఈ యొక్క సంతను ఊరుకొండ మండల అధికారులు నాయకులు రైతులు ప్రజలు యువకులు అందరూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# విద్యార్థి దశ నుండే శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలి

# నిత్య జీవనశైలిలో సైన్స్ ఎంతో ముఖ్యమైనది

## జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్.

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి:-28 నిత్య జీవన శైలిలో సైన్సు చాలా ముఖ్యమైందని జిల్లావిద్యాశాఖ అధికారి పార్శి అశోక్ విద్యార్థులకుసూచించారు..విద్యార్థి దశ నుండి శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకున్నప్పుడేసైన్స్ లో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని డీఈవోఅశోక్ వెల్లడించారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని స్నేహసొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ స్వచ్ఛంద సంస్థ దివ్యాంగులపాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగానిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లావిద్యాశాఖ అధికారి పార్శి అశోక్, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులుజన విజ్ఞాన వేదిక జిల్లా బాధ్యులు, సైన్స్ లో రాష్ట్రపతిఅవార్డు గ్రహీత నర్రా రామారావు, జిల్లా సైన్స్ అధికారి గంగాకిషన్, అర్బన్ సిడిపిఓ జిల్లా ఇన్చార్జి సంక్షేమ అధికారినిసౌందర్య, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు రాష్ట్రస్థాయి అవార్డుగ్రహీత విజయానందరావు తదితరులు పాల్గొన్నారు..ఈ సందర్భంగా డీఈవో అశోక్ మాట్లాడుతూ మన నిత్య జీవితంలో ప్రతి నిమిషం గడవడం అంటే కేవలం సైన్స్ తో ముడిపడి ఉంటుందని



స్పష్టం చేశారు. విద్యార్థి దశ నుండి సైన్స్ పట్ల పరిశోధనలు చేసినప్పుడు వారి మెదడులో శాస్త్రీయ దృక్పథం అలవాడుతుందని చెప్పారు.. ఎప్పుడైతే శాస్త్రీయ దృక్పథం అనేది పిల్లల్లో అలవాటుతుందో వారికి తెలియకుండానే వారి మెదడు వారి దృష్టి ఎప్పుడు శాస్త్రీయ దృక్పథం వైపు అలాగే వారికి మేధాశక్తి పెరుగుతుందని తెలిపారు.. ఈ మేధో శక్తి ద్వారా విద్యార్థుల నడవడిక,చదువుతోపాటు శాస్త్రీయ పరిజ్ఞానం క్రీడల వైపు మరలుతుందని చెప్పారు.. పిల్లలు కూడా ఎలాంటి చెడు అలవాట్లవైపు మొగ్గుచూపే ఆస్కారం ఉండదని



తెలియజేశారు...స్నేహ సొసైటీ అందుల పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులు ప్రదర్శించిన సోలార్ విద్యుత్ ప్రయోగం, జల విద్యుత్ ప్రయోగం, మానవ శ్వాస వ్యవస్థ ఇతర ప్రయోగాలు చూసి సంతోషం వ్యక్తం చేశారు.. ఇంతగా అంధ మానసిక, దివ్యంగా విద్యార్థుల్లో మేధో సంపత్తి పెంచే దిశగా స్నేహ సొసైటీ కార్యదర్శి ఎస్. సిద్దయ్య,అందుల ప్రత్యేక పాఠశాల ప్రిన్సిపాల్ జ్యోతి, మానసిక వికలాంగుల ప్రత్యేక పాఠశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరి, ఉపాధ్యాయ బృందాన్ని జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ అభినందించారు.

# ఘనంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆత్మీయ వీడ్కోలు




ముస్తాబాద్ ఫిబ్రవరి 28 (తెలంగాణ పత్రిక)ముస్తాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం కళాశాల ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ద్వితీయ సంవత్సర విద్యార్థులకు ప్రథమ సంవత్సర విద్యార్థులు వీడుకోలు పలికారు అనంతరం విద్యార్థులు సాంస్కృతి కార్యక్రమాలు అలరించారు. ఈ సందర్భంగా కళాశాల అధ్యాపకులు మాట్లాడుతూ ఇంటర్మీడియట్ విద్య విద్యార్థుల యొక్క విద్యా జీవితంలో అత్యంత కీలకమైన దశ అని అనేక ఆటు పోట్లు మానసిక అవరోధాలు ఒత్తిళ్ళు ఎదుర్కోవలసి వస్తుందని విద్యార్థులకు ఎలాంటి మానసిక ఒత్తిళ్ళు గురికాకుండా , విద్యార్థులు జరగబోయే వార్షిక పరీక్షలలో మంచి మార్కులు సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎం సి పి యు పార్టీ తహసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం

శేర్లింగంపల్లి ,తెలంగాణపత్రిక,ఫిబ్రవరి,28)ఎన్నికలలో ఇచ్చిన 6గ్యారంటీలను తక్షణమే అమలు చేయాలని, ఎం సి పి యు పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఈరోజుశేరిలింగంపల్లి తహసీల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది అనంతరం ఎంసీపీ ఐ (యు) గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి వర్గ సభ్యులు ఇస్లావత్ దశరథ్ నాయక్, పల్లె మురళి మాట్లాడుతూ గత పది సంవత్సరాలు తెలంగాణ ప్రజలను నిర్బంధ విధానాలతో స్వేచ్ఛ స్వాతంత్రాలను హరించి ప్రశ్నించి ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేసే స్వేచ్ఛ వాతావరణం లేకుండా చేసిన బి ఆర్ ఎస్ పార్టీని రాష్ట్ర ప్రజలు ఓడించి ఉన్న ఆశలతో మీకు ఓటు వేసి అధికారంలోకి తెచ్చారు, ్ అందుకోసం ప్రజలు చేసిన త్యాగం కేసిఆర్ రాష్ట్ర ఖజానాను దివాలా తీయించి మిగులు బడ్జెట్గా ఉన్న రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చారని మీకు అనేక సభల్లో చెబుతూనే దివాలా తీసిన రాష్ట్ర బడ్జెట్ను దృష్టిలో పెట్టుకోకుండా ప్రజలకు అరచేతుల వైకుంఠ చూపించి ఆరు గ్యారెంటీ లతో పాటు 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారు అధికారంలోకి వచ్చిన మరుక్షణం నుంచి టిఆర్ఎస్ అప్పులపై చేస్తున్న ప్రచారం కన్నా చేసిన ఎన్నికల ఆరు గ్యారెంటీ ల అమలుపై దృష్టి పెట్టడంలో వైఫల్యం చెందారు ఈ అవకాశం కోసం కాచుకొని ఉన్న ఫాసిస్ట్ బిజెపి నియంతృత్వ అవినీతి విఆర్ఎస్ లు తిరిగి ప్రజలను మోసం చేయడానికి చేస్తున్న ప్రచారానికి మీ పాలన వైఫల్యమైన కారణం అవుతున్నది,1, ఎన్నికలలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను తక్షణమే అమలు చేయాలి,వీటి అమలుకు కావలసిన నిధులను ఈ బడ్జెట్ సమావేశాల్లో కేటాయించాలి,2, హామీల అమలకు కావలసిన నిధుల సేకరణకు 100 కోట్ల ఆస్తి పైబడి ఉన్న వారందరికీ ప్రజా సంక్షేమ టాక్స్ ని అమలు చేయాలి,3, బడ్జెట్లో విద్య, వైద్య, మహిళ, యువజన సంక్షేమ రంగాలకు 40 శాతం నిధులు కేటాయించాలి,4, గత ప్రభుత్వాలు ఇచ్చిన అసైన్డ్ భూములలో ఉన్నపేదప్రజలకు చట్టబద్ధత కల్పించి పట్టాలు ఇవ్వాలి వారందరికీ ప్రభుత్వ పథకాలన్నీ ల్పించి పట్టాలు ఇవ్వాలి వారందరికీ ప్రభుత్వ పథకాలన్నీ వర్తింపజేయాలి,5, ప్రభుత్వ భూములను చట్టంలో ఉన్న వసుగులు ఆసరాగా చేసుకుని రెవెన్యూ అధికారులతో కలిసి అక్రమంగా చేసుకున్న పట్టాలను రద్దుచేసి పేద ప్రజలకు పంపిణీ చేయాలి,6, ఎన్నో ఏళ్లుగా ప్రభుత్వ భూముల్లో నివాసాలు ఏర్పాటు చేసుకున్న పేద ప్రజలకు ఇళ్ల పట్టాలు ఇచ్చి ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం మంజూరు చేయాలి, 7, జాబ్ క్యాలెండర్ ప్రకటించి ఖాళీగా ఉన్న రెండు లక్షల ఉద్యోగాలను 6 నెలల్లో పూర్తి చేయాలి, ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 4000 రూపాయల నిరుద్యోగ భృతి ఇవ్వాలి,8, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎస్సీ ఎస్టీ మైనార్టీ అగ్రవర్ణ పేద ప్రజల జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్ కల్పించి ఎన్నికలు నిర్వహించాలి,9, శాసనసభ చట్ట సభల్లో బీసీలకు బిసి జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్ కల్పించే తీర్మానం ఆమోదించి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలి ,10, విద్యా హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి, కేంద్ర ప్రభుత్వం చేస్తున్న జాతీయ విద్యా విధానాన్ని రాష్ట్రంలో అమలు చేయమని అసెంబ్లీలో తీర్మానించాలి రానున్న బడ్జెట్ సమావేశాల్లో




విద్యారంగానికి 20 శాతం నిధులు కేటాయించాలి,ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు తక్షణమే విడుదల చేయాలి, ప్రభుత్వ విద్యను ప్రోత్సహించాలి, ప్రైవేట్ విద్యా రంగాన్ని రద్దు చేయుటకుచర్యలు తీసుకోవాలి,11, కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు జరిగిన అన్యాయంపై రాష్ట్ర వ్యాప్తంగా ఒత్తిడి పెంచే విధంగా ప్రభుత్వం కార్యాచరణ ప్రకటించి ఢిల్లీకి అఖిలపక్ష పార్టీల బృందాన్ని తీసుకుపోవాలి,అని డిమాండ్ చేశారుఎంసీపీ ఐ (యు)గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి వర్గ సభ్యులు తాండ్ర కళావతి, ఏఐఎఫ్డి డబ్ల్యు హైదరాబాద్ అధ్యక్షురాలు వి. అనితకమిటీ సభ్యులు బి విమల, మియాపూర్ డివిజన్ నాయకులు జి శివాని, యం డి సుల్తానా బేగం, అమీనా బేగం ఇందిరా, డి లక్ష్మి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

# వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ కొంకి వెంకటేష్



వనపర్తి జిల్లా ఫిబ్రవరి 28 (తెలంగాణ పత్రిక ప్రతినిధి):కాంగ్రెస్పార్టీ నిరుద్యోగ యువత కోసం గొప్పఅవకాశాన్నిఅందిస్తోందన్నారు కావున నిరుద్యోగ యువతీ యువకులు కు వివిధ 50 ప్రముఖ కంపెనీలు పాల్గొననున్న ఈ మెగా జాబ్ మేళాలో మీకు తగిన ఉద్యోగ అవకాశాన్ని పొందండి.అర్హత:10వ తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ, %దీ.ఎవఎష్ట్ర% హయ్యర్ ఎడ్యుకేషన్ పూర్తి చేసినవారందరికీ అవకాశం ఉద్యోగ అవకాశాలు: అనేక విభాగాల్లో తేదీ: 01 మార్చి 2025 సమయం: ఉదయం 10:00 గంటల నుండి 3:00వరకు, స్థలం: వనపర్తి పాలిటెక్నిక్ కాలేజీ మీ రిజ్యూమ్, విద్యా సర్టిఫికేట్లు,పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు, అవసరమైన, డాక్యుమెంట్స్ వెంట తెచ్చుకోవాలి. సంస్థల ప్రతినిధులు ప్రత్యక్ష ఇంటర్వ్యూలు నిర్వహిస్తారు. ఈ అవకాశాన్ని వదులుకోకండి,మీ కెరీర్ను మెరుగుపరుచుకోండి.

# విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలి...

## -సి రామరాజు, జన విజ్ఞాన వేదిక నాయకులు.

రాజన్న సిరిసిల్లబ్యూరో, ఫిబ్రవరి 27.(తెలంగాణ పత్రిక) విద్యార్థులు వైజ్ఞానిక ఆలోచన విధానం అలవర్చుకొని ఉన్నతంగా ఎదగాలని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు సి రామరాజు శుక్రవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శనను ప్రారంభించారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల సిరిసిల్ల జాతీయ సైన్స్ దినోత్సవ సందర్భంగా కార్యక్రమానికి జన విజ్ఞాన వేదిక బాధ్యులు గౌరవ రామరాజు సంపత్ కుమార్ శ్రీహరి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ చకినాల శ్రీనివాస్ విద్యార్థులు తయారుచేసిన ఎగ్జిబిట్స్ ను పరిచయం చేశారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలని, తద్వారా నూతన ఆలోచనలను, ప్రశ్నించడం ద్వారా శాస్త్రీయ ఆలోచన పెంపొందుతుందని తెలియజేశారు. శాస్త్రీయత, శాస్త్రీయత విధానం, శాస్త్రీయ విజ్ఞానం వల్ల కలిగే ప్రయోజనాలను తెలియజేశారు. మూఢనమ్మకాలు నమ్మవద్దని ఏదైనా శాస్త్రీయంగా పరిశీలించి నిజనిర్ధారణ చేయాలని తెలియజేశారు. బయట దొరికే ఆహార పదార్థాలు, వాటి వల్ల జరిగే నష్టాలు ముఖ్యంగా శీతల పానీయాల వల్ల మన శరీరాన్ని అది ఎంత



కృంగదీస్తుందో సవివరంగా తెలియజేశారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ చకినాల శ్రీనివాస్ గారు మాట్లాడుతూ, విజ్ఞాన శాస్త్రం మానవ అభివృద్ధికి మూలం అని ఈరోజు మనం పొందుతున్న అధునాతన టెక్నాలజీ పూర్తిగా సైన్స్ అభివృద్ధి ఫలాలు అని తెలిపారు.ఈ ఎగ్జిబిట్స్ తయారీలో పిల్లలు ఎలా కష్టపడ్డారో తెలియజేస్తూ, పాఠశాల సైన్స్ ఉపాధ్యాయులు తూముల తిరుపతి మరియు రాజగోపాల్ రెడ్డి గారి కృషిని అభినందించారు. అగస్త్య ఇంటర్నేషనల్ వారి సహకారంతో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రస్తుతం మన దేశంలో జరుగుతున్న శాస్త్రీయ అభివృద్ధి,




చంద్రయాన్ 2 విజయవంతం కావడంలో శాస్త్రజ్ఞుల కృషిని స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల పట్టణంలోని పలు పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బైరి రవీందర్, టీ.తిరుపతి, రవీందర్, రాజగోపాల్ రెడ్డి, రమాదేవి, బి. శకుంతల, దేవిడ్సన్, రాజేశం, దేవేందర్, ఉపేందర్ , అనిల్, రాజు,విజయలక్ష్మి పాల్గొన్నారు. అగస్త్య ఇంటర్నేషనల్ ట్యూటర్స్ నందిని, మేఘన, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# భారత్ ఆర్థిక వ్యవస్థ వృద్ధికి ప్రపంచ బ్యాంకు కీలక సూచనలు

2047 నాటికి భారత్ అభివృద్ధి చెందిన దేశంగా అవతరించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ముందుకు సాగుతోంది. భారత్ అధిక ఆదాయ దేశంగా మారాలంటే 7.8 శాతం వృద్ధి రేటు సాధించాలని ప్రపంచ బ్యాంకు తాజాగా విడుదల చేసిన 'ఇండియా కంట్రీ మెమోరాండం' నివేదికలో పేర్కొంది.భారత్ వృద్ధి రేటు 7.8 శాతం చేరుకోవాలంటే దేశీయ స్థూల జాతీయ ఆదాయం ప్రస్తుతం ఉన్న దాంతో పోలిస్తే సుమారు ఎనిమిది రెట్లు పెరగాలని తెలిపింది. ఆర్థిక రంగంతో పాటు భూ, కార్మిక రంగంలో సంస్కరణలు అవసరమని అభిప్రాయపడింది. ఇందుకోసం ప్రస్తుత కార్యక్రమాలు కొనసాగించడంతో పాటు నూతన సంస్కరణలను విస్తరించాలని పేర్కొంది. భారత్ 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా మారాలంటే సగటు వృద్ధి రేటు 7.8 శాతంగా ఉండాలని పేర్కొంది. వేగవంతమైన సంస్కరణల ద్వారానే ఇది సాధ్యమవుతుందని తెలిపింది.2000-2024 మధ్య కాలంలో భారత్ వృద్ధి రేటు సగటున 6.3 శాతంగా ఉందని వెల్లడించింది. గ్లోబల్ మాన్యుఫ్యాక్చరింగ్ హబ్గా మారడానికి ఇటీవలి కాలంలో భారత్ అనేక నిర్మాణాత్మక సంస్కరణలను చేపట్టిందని తెలిపింది. వీటిలో భాగంగానే మౌలిక సదుపాయాల కల్పన, మానవ మూలధనాన్ని మెరుగుపరచడం, స్థూల ఆర్థిక స్థిరత్వాన్ని పెంపొందించడం వంటి సంస్కరణలు చేపట్టిందని వెల్లడించింది.

# ధడేల్ మంటున్న మాదిగ దండోరా గుండె సప్పుడు డప్పు చప్పుడు

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని మార్చి ఒకటిన గ్రామ గ్రామాన మాదిగ అమరవీరుల సంస్మరణ దినోత్సవం ఘనంగా నిర్వహించాలి ఈరోజు ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో వీర్నపల్లి ఎల్లారెడ్డిపేట ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మహజన సోషలిస్టు పార్టీ ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు కానాపురం లక్ష్మణ్ మాదిగ హాజరై మాట్లాడుతూ గ్రామాలలో మండల కేంద్రాలలో ఉదయం మండల అధ్యక్షులు గ్రామ అధ్యక్షుల ఆధ్వర్యంలో అమరవీరుల దినోత్సవం జరుపుకొని మధ్యాహ్నం 12 గంటలకు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రానికి ప్రతి ఊరు నుండి చేరుకోవాలని అంబేద్కర్ చౌరస్తా దగ్గరికి అక్కడ టౌన్ అండ్ జిల్లా ఆధ్వరంలో పెద్ద ఎత్తున అమరవీరులకు జోహార్లు మరియు నివాళులర్పించడం జరుగుతుంది కాబట్టి తప్పకుండా ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి రాష్ట్ర నాయకత్వం జిల్లా నాయకత్వం మండల నాయకత్వాలు గ్రామ నాయకత్వం సీనియర్ నాయకులు అందరు కూడా హాజరుకావాలని తెలియజేస్తున్నాంఎస్సీ వర్గీకరణ పోరాటంలో ప్రాణాలను అర్పించిన మాదిగ అమరవీరుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలిఎస్సీ రిజర్వేషన్ల కేటాయింపులు శాస్త్రీయంగా చేయాలి ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు కానాపురం రక్షణ మాదిగవివరణ ఎస్సీ వర్గీకరణ పోరులో భాగమై భావితరాల భవిష్యత్తు కోసం తమ విలువైన ప్రాణాలను తృణప్రయంగా వదిలిపెట్టిన మాదిగ అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని వారిని స్మరిస్తూ మార్చి ఒకటిన మాదిగ అమరవీరుల సంస్కరణ దినోత్సవం ఘనంగా నిర్వహించాలని ఎం ఎస్ పి జిల్లా అధ్యలని వారి పోరాట త్యాగాలను గుర్తుచేసుకోనేలా నగరం నడిబొడ్డున ఐదు ఎకరాల స్థలాన్ని కేటాయించి అమరుల స్థూపాన్ని నిర్మించాలని వారి స్మృతులకు గుర్తుగా ఒక మ్యూజియంను ఏర్పాటు చేయాలని అలాగే వారి కుటుంబ సభ్యులకు 25 లక్షల నగదు ఇల్లు ఒకరికి ఉద్యోగాన్ని కేటాయించి వారి సంక్షేమానికి ప్రభుత్వం ముందుకు రావాలని తెలంగాణ అమరవీరుల మాదిరిగానే వీరిని గుర్తించి గౌరవించాలని కోరారు రాష్ట్ర ప్రభుత్వం తీబంధనలు పాటించిన 11% రిజర్వేషన్ వస్తాయని అన్నారు కానీ మాల కులానికి లాభం చేకూర్చడం కోసమే కమీషన్ మరియు రాష్ట్ర ప్రభుత్వం శాస్త్రీయతను హేతుబద్ధతను పాటించలేదన్నారు ప్రస్తుతం ప్రభుత్వం కమిషన్కు మార్చి 10 వరకు గడువు పొడిగించిన నేపథ్యంలో ఇప్పటికైనా ఈ లోపాలను పొరపాట్లను సవరించి అన్ని కులాలకు న్యాయం జరిగేలా వర్గీకరణ చేయాలని డిమాండ్ చేశారుఅమరుల త్యాగ ఫలితంగా మందకృష్ణ



మాదిగ గారి సారథ్యంలో జాతి యావత్ పోరాటాల ద్వారా సాధించుకున్న ఎస్సీ వర్గీకరణ శాస్త్రీయంగా జరగాలని కోరుతూ భవిష్యత్ ప్రయాణాన్ని కొనసాగిస్తామని 30 ఏళ్ల పోరాటంలో అసువులు బాసిన మాదిగ అమరవీరులకు గ్రామ గ్రామాన ఘనమైన నివాళులు అర్పించి మాదిగ వాడల్లో సంస్కరణ సభలు ఏర్పాటు చేసి వారి త్యాగాలను గుర్తు చేస్తూ కీర్తించాలని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి మరియు అనుబంధ విభాగాల శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు

# ఇండియా ఇంటిగ్రేడ్ రెసిడెన్షియల్'కు 500 పడకల ఆసుపత్రికి మాజీ దివంగత శాసన సభ్యులు పేర్లు పెట్టాలి

### -తెలంగాణ రాష్ట్ర పొలిటికల్ జేసి ఛైర్మన్ రాచల యుగంధర్ గౌడ్

వనపర్తి జిల్లా ఫిబ్రవరి 28 (తెలంగాణ పత్రిక ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి వనపర్తి జిల్లా పర్యటన సందర్భంగా వివిధ అభివృద్ధి పనులకు మార్చి 2న శంకుస్థాపనలు చేయడానికి విచ్చేస్తున్న సందర్భంగా సమీకృత గురుకుల యంగ్ ఇండియా ఇంటిగ్రేడ్ రెసిడెన్షియల్ పాఠశాల, 500 పడకల ఆసుపత్రికి మాజీ దివంగత శాసన సభ్యులు పేర్లు పెట్టాలని తెలంగాణ రాష్ట్ర పొలిటికల్ జేసి చైర్మన్ రాచల యుగంధర్ గౌడ్ వనపర్తి జిల్లా కేంద్రంలోని వనపర్తి శాసన సభ్యుల క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. వనపర్తి స్థానిక శాసన సభ్యులు తూడిమేఘారెడ్డి ముఖ్యమంత్రితో చర్చించి దివంగత శాసన సభ్యుల పేర్లు పెడతామని శాసన సభ్యులు తూడిమేఘారెడ్డి స్పష్టమైన హామీ ఇచ్చారు. శాసన సభ్యులు స్పందన పై బీసీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.



దివంగత శాసన సభ్యులు మూలమల్ల జయరాములు యాదవ్. డాక్టర్ బాలకృష్ణయ్య (కీ.శే) పేర్లు పెట్టాలని తెలంగాణ రాష్ట్ర పొలిటికల్ జేఏసీ చైర్మన్ రాచాల యుగేందర్ గౌడ్ వనపర్తి స్థానిక శాసన సభ్యులు తూడిమేఘారెడ్డికి వినతి పత్రం సమర్పించారు సానుకులంగా స్పందించారు.

# విద్యార్థులకు స్కాలర్షిప్లు ఇవ్వలేని ముఖ్యమంత్రి ఏ ముఖం పెట్టుకొని వనపర్తికి వస్తున్నారు

### -ఎట్టి పరిస్థితుల్లో ముఖ్యమంత్రిని అడ్డుకుంటాం
### -జిల్లాలో ఇప్పటివరకు 6 మంది విద్యార్థులను బలి తీసుకున్న ప్రభుత్వం
### -తెలంగాణ విద్యార్థి పరిషత్ వనపర్తి జిల్లా అధ్యక్షుడు వంశీ యాదవ్




వనపర్తి జిల్లా ఫిబ్రవరి 28 (తెలంగాణ పత్రిక ప్రతినిధి): తెలంగాణ విద్యార్థి పరిషత్ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో టీజీవిపి జిల్లా అధ్యక్షుడు వంశీ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్లో ఉన్నటువంటి 5800 కోట్ల స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి ప్రభుత్వం ఏర్పడి 14 నెలలు పూర్తయిన మధ్యానికి మంత్రిని నియమించిన ఈ ప్రభుత్వం ఇంకా విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడం సిగ్గుచేటు అన్నారు ప్రభుత్వ మరియు గురుకుల హాస్టల్ లో విద్యార్థులు పిట్టల రాలిపోతున్న స్పందించని ముఖ్యమంత్రి అని అన్నారు ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షుడు శివ నగర కార్యదర్శి దేవి ప్రసాద్ శ్రీమన్ బబ్లు మనీ శివ తదితరులు పాల్గొన్నారు

# స్కెన్స్ ప్రయోగాలను ప్రదర్శించిన విద్యార్థులు.



ముస్తాబాద్ ఫిబ్రవరి 28 (తెలంగాణ పత్రిక)ముస్తాబాద్ జాతీయ స్కెన్స్ దినోత్సవం సందర్భంగా ముస్తాబాద్ బాలుర ఉన్నత పాఠశాలలో స్కెన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు ఈ స్కెన్స్ ఎగ్జిబిషన్ కు కాంప్లెక్స్ ల పరిధిలోని వివిధ ప్రాథమిక పాఠశాల విద్యార్థి విద్యార్థులు సందర్శించి విద్యార్థులు పలు విధాల స్కెన్స్ ప్రయోగాలను ప్రదర్శించారు. విద్యార్థులు తయారుచేసిన ప్రయోగాలను ఉపాధ్యాయులు పరిశీలించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి నిమ్మ రాజిరెడ్డి మాట్లాడుతూ స్కెన్స్తోనే దేశం అభివృద్ధి జరుగుతుందని,ఇలాంటి స్కెన్స్ ఎగ్జిబిషన్లు పిల్లల్లో సృజనాత్మకతను పెంపొందించడానికి అవకాశం ఉంటుందని శాస్త్రీయ పరంగా అనేక విషయాలు తెలుస్తాయని, అన్నారు.ఈ కార్యక్రమంలో పలు పాఠశాల ఉపాధ్యాయులు దేవేందర్ రావు లక్ష్మణ్ గౌడ్ , వెంకటేష్ ,ఆనందం ,బాల్ లింగం రాజిరెడ్డి, వినీల , ఉమ,స్వప్న విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మోడాల సుజాత సేవలు చిరస్మరణీయం..





### -ఘనంగా ఆమె వర్ధంతి వేడుకలు
### -కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో రోగులకు పండ్ల పంపిణీ
### -అనాధలకు అన్నదానం
### -పాల్గొన్న ఆర్ఎంఓ శివప్రసాద్, హెచ్ఓడి సుధారాణి

వనపర్తి జిల్లా ఫిబ్రవరి 28 (తెలంగాణ పత్రిక ప్రతినిధి): ప్రభుత్వ ఆరోగ్య పర్యవేక్షణ అధికారిగా మోడాల కవిత (సుజాతాదేవి) వైద్య సామాజిక సేవలు చిరస్మరణీయం అని వనపర్తి ఆర్ఎంఓ శివప్రసాద్ అభినందించారు. వనపర్తిలో శుక్రవారం ఆమె ద్వితీయ వర్ధంతి వేడుకలు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. రోగులకు పండ్లు పంచి పెట్టారు. అనాధలకు అన్నదానం చేసి అమెకు నివాళి అర్పించారు. సుజాతాదేవి భర్త, పాత్రికేయ, ధ్యాన, వ్యక్తిత్వ వికాస నిపుణులు డాక్టర్ మోడాల చంద్రశేఖర్, కూతురు హౌస్ సర్జన్ డాక్టర్ మోడాల రచన ఆధ్వర్యంలో చేయూత అనాధ ఆశ్రమంలో బాలలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకుడు విట్టా శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం వనపర్తి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఉన్నత వైద్యాధికారులు ఆర్ఎంఓ శివ ప్రసాద్, జనరల్ మెడిసిన్ హెచ్ఓడి సుధారాణి ఆధ్వర్యంలో రోగులకు పండ్లు పంచి పెట్టారు. ఈ సందర్భంగా వారు సుజాతాదేవి చేసిన వైద్య, సామాజిక సేవలను కొనియాడారు. డా.మోడాల చంద్రశేఖర్ మాట్లాడుతూ వనపర్తి పట్టణానికి చెందిన నా భార్య సుజాతాదేవి, ప్రభుత్వ సీనియర్ ఆరోగ్య పర్యవేక్షణ అధికారిణిగా విధులు, సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించారు. నేను కరస్పాండెంట్ గా నిర్వహించిన, మా రచన ఎడ్యుకేషనల్ సొస్కెటీ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో ఆమె సలహాదారు రాలిగా పాలుపంచుకున్నారు. వందలాది మంది ఆరోగ్య విద్యార్థులను తీర్చిదిద్ది, ఉపాధి కల్పించారు. తాను అనారోగ్యంతో పోరాటం చేస్తూనే, నాకు గొప్ప భార్యగా తోడ్పాటు అందించారు. మా కూతురు రచన వైద్య చదువుకోసం, తన జీవితాన్నే త్యాగం చేశారు. పలు వ్యయ ప్రయాసలకోర్చి పోరాడారు అన్నారు. ఆ ప్రయత్నంలో గెలిచి కూతురిని డాక్టర్ ని చేసి, ప్రజలకు అంకితమిచ్చి, అందరి మనసుల్లో శాశ్వత స్థానం సంపాదించారు. ఇక సెలవంటూ పరమాత్మ సన్నిధికి వెళ్ళిపోయారు. అని ఆమె సేవలను ఆయన కొనియాడారు. ఆమె చిత్ర పటానికి పూల మాల వేసి నివాళి అర్పించారు. ఆమె ఆత్మ సద్గతి చెందాలని ఆ శివ పరమాత్మను ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ హౌస్ సర్జన్ లు డాక్టర్ శ్రావ్య, డాక్టర్ సందేశ్, పాత్రికేయులు మల్యాల బాలస్వామి, శివ, సామాజిక కార్యకర్త సాయికుమార్, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రామలింగేశ్వర ఆలయంలో సీసీ కెమెరాలు ప్రారంభించిన సీఐ రామ్ నర్సింహారెడ్డి

గొల్లపల్లి ఫిబ్రవరి 28 (తెలంగాణ పత్రిక)గొల్లపల్లి మండలము గ్రామము లోని చిల్వకోడుర్ శ్రీ రామలింగేశ్వర ఆలయంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ప్రారంభించిన ధర్మపురి సీఐ రామ్ నర్సింహారెడ్డి, ఎస్సై సిహెచ్ సతీష్ , అనంతరం శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ దాసరి తిరుపతి గౌడ్, వైస్ చైర్మన్ సింగారపు కొమురయ్య కమిటీ సభ్యులను సిఐ రామ నరసింహారెడ్డి, శాలువాతో సన్మానించి అభినందించారుకార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ వైస్ చైర్మన్ కమిటీ సభ్యులు నక్క కొమురయ్య సికినికాంతం నాగయ్య గంధం నర్సయ్య అల్లాడి వేణు అల్లాడి గోపి గట్ల శ్రీధర్ ఆలయ అర్చకులు బజరంగము మరియు గ్రామస్తులు



పాల్గొన్నారు

# 13 వ డివిజన్ లో తాగు నీటికి కట కటా..

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి:-28 నిజామాబాద్ నగరంలోని 13 వడివిజన్ లో మంచి నీటి కోసం మహిళలు రోడ్డెక్కారు. శుక్రవారం నగర శివారులోని సారంగపూర్ లో మంచినీటి సరఫరా జరుగడం లేదని మహిళలు ఆందోళనకు దిగారు. ఖాళీ బిందెలతో రోడ్డుపై నిరసన తెలిపారు. ఈసంధర్బంగా రోడ్డుకు ఇరువైపుల వాహనాలు నిలిచిపోయి ట్రాఫిక్ జా అయింది. చివరకు మున్సిపల్ కమీషనర్ దిలిప్ కుమార్ మంచి నీటి సరఫరా చేస్తామని హామీ ఇవ్వడంతో మహిళలు శాంతించి ఆందోళన విరమించారు.



# మల్లాపూర్ లో అంగరంగ వైభవంగా రథోత్సవము





మల్లాపూర్ ఫిబ్రవరి 28 2025 (తెలంగాణ పత్రిక)మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మల్లాపూర్ మండలం లోని గుట్ట పై కొలువుదిరి గత మూడు రోజులుగా ఎంతో భక్తిశ్రద్ధలతో నియమా నిష్ఠలతో ఆ మహా దేవుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు నిన్నటి రాత్రంతా జాగరణలు నిర్వహించారు మల్లాపూర్ సోమేశ్వర స్వామి చల్లగా చూడు శివయ్య మల్లచ్చే యేడు పిల్లాపాపలతో మళ్ళీ తిరగోస్తాం తండ్రి అంటూ ఆ దేవదేవుడికి ప్రత్యేక మొక్కులు చెల్లించారు. వివిధ గ్రామాల నుండి వచ్చినటువంటి భక్తులు తమ కోరికలు విన్నవించుకున్నారు. గత మూడు రోజులుగా నిర్వహించిన జాతర ప్రశాంతంగా జరగడంతో ఆలయ సభ్యులు తో పాటు భక్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.గుట్ట కింద రథోత్సవ కార్యక్రమం అంగరంగ వైభావంగా భక్తులు శివ నమ స్మరణ తో మారు మోగింది.. ఆలయ ఆధ్వర్యంలో అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమం అట్టహాసంగా నిర్వహించారు. ఉదయం నుండే భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారికి పూజలు చేశారు. పూర్వ చరిత్ర కలిగి కాకతీయుల కాలంలో తేజోమయంగా విలసిల్లిందని పలువురు గ్రామ ప్రజలు చెప్పారు. కోరికలు తీర్చే కొంగుబంగారమై స్వామివారి సన్నిధిలో నిద్ర చేస్తే ఎలాంటి ఆపదలైన తొలిగిపోతాయని ఇక్కడ భక్తుల విశ్వాసం. ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు. పలువురు కోడెలు కట్టేసి మొక్కు చెల్లించుకున్నారు.వీరితోపాటు గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు ఆలయ కమిటీ సభ్యులు ప్రజాప్రతినిధులు మహిళా సంఘాల సభ్యులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# మల్లాపూర్ మండల సీనియర్ పంచాయితి కార్యదర్శుల యూనియన్ ఎంపిక



మల్లాపూర్ ఫిబ్రవరి 28 2025 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ మండల కేంద్రములో మల్లాపూర్ మండల సీనియర్ పంచాయితి కార్యదర్శుల యూనియన్ ఎంపిక జరిగింది. దీనిలో అధ్యక్షులుగా యన్ నారాయణ రెడ్డిగౌరవ అధ్యక్షులు మురళీప్రధాన కార్యదర్శి రంజిత్ కుమార్ఉప అధ్యక్షులు అబ్దుల్ మోబిన్ కోశాధికారి బాలా చందర్లను ఎన్నుకున్నారు.

# ఘనంగా జాతీయ స్కెన్స్ దినోత్సవం..

### -మండల విద్యాధికారి ఎన్ శంకర్.

(తెలంగాణ పత్రిక ప్రతినిధి సదాశివపేట ఫిబ్రవరి 28) జాతీయ స్కెన్స్ దినోత్సవ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆత్మకూరు నందు క్విజ్ పోటీలు స్కెన్స్, రంగోలి స్కెన్స్ ఎగ్జిబిషన్ స్కెన్స్ సెమినార్ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ శంకర్ గారు విధ్యార్థులు స్కెన్స్ పట్ల అభిరుచి అవగాహన పెంచుకోవాలని స్కెంటిఫిక్ టెంపర్ అభివృద్ధి చేసుకోవాలని సీవీ రామన్ ను ఆదర్శంగా తీసుకోవాలని భావి శాస్త్రవేత్తలు గా పైకి రావాలని తెలియచేయడం జరిగింది మరియు విజేతలకు బహుమతి ప్రధానం చెయడం జరిగింది ఈ కార్యక్రమానికి %ఎవీ% శ్రీ శంకర్ గారు మరియు ఉపాధ్యాయులు రామకోటయ్యగారు, సందీప్ కుమార్ గారు, తాజుద్దీన్ గారు, శ్రీనివాస రావు గారు, జ్యోతిర్మయి టీచర్, సుమలమ్మ టీచర్,



సంతోష్ గారు, నరేందర్ రాజు గారు, గోపాల్ గారు, నవీన్ చంద్ర గారు పాల్గొన్నారు.

# బహుజన రాజ్యాధికారం కోసం ఎస్సీ ఎస్టీ బీసీ బహుజనులంతా ఐక్యంగా ఉద్యమిద్దాం

### -పెద్ద ఎత్తున బహుజన్ సమాజ్ పార్టీకి మద్దతుగా నిలవాల్సిన తరుణం ఆసన్నమైంది
### -తడికల శివకుమార్ జిల్లా ఇన్ చార్జి

భద్రాచలం ఫిబ్రవరి 28 (తెలంగాణ పత్రిక) భద్రాచలం పట్టణ కేంద్రంలో బహుజన్ సమాజ్ పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా ముఖ్య కార్యకర్తలకు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఇన్చార్జి తడికల శివకుమార్ సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ దేశంలో ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ, మహిళలు ఆధిపత్య కులాల్లోని పేదలు ఒకే తాటిపైకి వచ్చి బహుజన్ సమాజ్ పార్టీకి మద్దతుగా నిలవాల్సిన తరుణం వచ్చిందని, ఆ దిశగా బహుజన సమాజ్ పార్టీ ద్వారా రాజకీయ అధికారంలో జనాభా దామాషా ప్రకారం వారి వాటా పొందేందుకు పెద్ద ఎత్తున బహుజన్ సమాజ్ పార్టీలో చేరవలసిన సమయం వచ్చిందన్నారు. భద్రాచలం నియోజకవర్గంలో రోజురోజుకి పార్టీ బలపడుతుందని బహుజన వాదం వ్యాప్తి అవుతుందన్నారు. భద్రాచలం నియోజకవర్గ స్థాయిలో బీసీ, ఎస్సీ, ఎస్టీలు మత మైనారిటీలు, మహిళలు అనేక ఇబ్బందులకు గురవుతున్న పాలక ప్రభుత్వాలు ఏమాత్రం సోయి లేకుండా వ్యవహరిస్తున్నాయని, రానున్న ఎన్నికల్లో బహుజనులంతా ఏకమై వారికి బుద్ధి చెప్పాలని బహుజన జండాని ఎగరవేయాలని పిలుపునిచ్చారు.

# అయ్యా... ఈ ఆఫీసులో ఎవరు ఉండరా..?

## - సహాయ వ్యవసాయ సంచాలకులు దుబ్బాక డివిజన్ కార్యాలయం వద్ద పడిగాపులు కాస్తున్న రైతులు.
## - ప్రతిరోజు ఇలాంటి పరిస్థితే.. ఎవరు కనిపించకపోవడంతో బిక్కుబిక్కుమంటూ దిక్కులు చూస్తున్న రైతులు



ఆఫీసులో ఖాళీ కుర్చీ... టేబుల్ పై రెండు స్టాంపులు



ఆఫీసు వరండాలో కూర్చున్న రైతులు...

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 28 (తెలంగాణ పత్రిక): సిద్దిపేట జిల్లా దుబ్బాక డివిజనల్ వ్యవసాయ సహాయ సంచాలకుల పనితీరు రైతులకు ఏమాత్రం పనికిరాకుండా పోయింది. కనీసం కార్యాలయం నిర్వహణ తీరుతెన్నులను చూస్తే పాడుబడ్డ భవనాన్ని తలపించేలా కనిపిస్తుంది. రైతులకు ప్రభుత్వం ద్వారా అందాల్సిన సమాచారం అందకపోగా... రైతులకు కనీసం కార్యాలయం వద్ద కూడా అందుబాటులో అధికారులు ఉండకపోవడం గమనార్హం. రైతులకు ఉన్న సందేహాలు నివృత్తి పరుచుకునేందుకు ఒక్కరు కూడా దిక్కులేరని నిరాశతో రైతులు బిక్కముఖం వేసుకొని దిక్కులు చూస్తున్నారు. రాష్ట్రంలో రైతుల పక్షపాతిగా ప్రభుత్వం ఉందని చెప్పే పాలకులు, ఉన్నతాధికారులు మాటలకే పరిమితమైనారని.. క్షేత్రస్థాయిలో చేతలు లేకపోవడం సిగ్గుచేటుగా ఉంది. ప్రభుత్వాలు మారిన రైతుల బ్రతుకులు మారడం లేదని సదరు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే, ఎంపీ స్థానికులు ఐనప్పటికీ... అధికారులకు కనీసం విధులు నిర్వహించే విషయంలో ఏ మాత్రం చిత్తశుద్ధి లేకపోవడం... ప్రజలకు రైతులకు అందుబాటులో సేవలందించకపోవడం ఆలోచించి దగ్గర విషయమే. శుక్రవారం తెలంగాణ పత్రిక బృందం దుబ్బాక డివిజనల్ వ్యవసాయ సహాయ సంచాలకుల కార్యాలయాన్ని సందర్శించగా మండలంలోని బల్వాంతాపూర్ గ్రామానికి చెందిన ఇద్దరు రైతులు సార్.. మాకు మోడీ డబ్బులు పడతలేవు తెలుసుకుందామని వచ్చినం సార్ అంటూ మాట్లాడారు. మేము ఆఫీసు సార్లం కాదు అనగానే.. ఆఫీస్ తీసే ఉంది కానీ ఒక్కసారు కూడా ఆఫీసులో లేరని... కనీసం ఆఫీసులో అటెండర్ కూడా లేకపోవడం వల్ల ఎవరైనా వస్తారేమో చూసుకుంటూ వరండాలో కూర్చుని ఉన్నామని... మీరు రాగానే మీరే సార్లు కావచ్చు అనుకోని మీతో చెబుతున్నాం అని చెప్పారు. ఇట్టి విషయమై కార్యాలయంలో లోపలికి వెళ్లి చూడగా ఖాళీ కుర్చీలు తప్ప సదరు రైతులు చెప్పినట్లు ఒక్క అధికారి లేకపోవడమే కాకుండా..

అధికారులను గూర్చి అడిగి తెలుసుకునేందుకు కనీసం అటెండర్ కూడా లేడు. ఖాళీ కుర్చీలు.. టేబుల్ మీద రెండు స్టాంపులు... ఆఫీసులో రైతుల కోసం పంపిన సమాచార పత్రాలను పనికిరాని చెత్తగా గదిలోఓ పక్కన పెడితే దుమ్ము పట్టిపోయాయి... అంతేకాదు ఇంకా ఆఫీస్ పరిసరాలు పూర్తి అధ్వాన్నంగా చెత్త జగారముతో ఉన్నాయి. అసలు ఆఆఫీసు ప్రతిరోజు తీస్తున్నారా... అక్కడికి అధికారులు వస్తున్నారా అనే ప్రశ్నలు కరెక్టేల దర్శనమిచ్చాయి. జిల్లా కలెక్టర్, వ్యవసాయ శాఖ కమిషన్ స్పందించి తగు చర్యలు చేపట్టి రైతులకు సత్వర సేవలు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

### రైతు బతుకే ఇట్టైంపోయింది

చెప్యాల నర్సయ్య..
(రైతు.., బల్వాంతాపూర్)
ఏమో సారు... ఇప్పటికీ రెండు మూడు సార్లు వచ్చి పోయినం.. ఆఫీస్ కి వచ్చి పోవుడే ఉంది కానీ ఆఫీసులో ఒక్కసారు కనిపించటం లేదు.. రైతులకు అసలు ఎవరు చెప్పేటోళ్లు లేరు.. రైతు బతుకు ఇట్టైంపోయింది.



చెప్యాల నర్సయ్య (రైతు) బల్వాంతాపూర్

### రైతును ఎవరు పట్టించుకుంటలేరు :

**బొజ్జ రాజయ్య (రైతు.., బల్వాంతాపూర్)**



బొజ్జ రాజయ్య (రైతు) బల్వాంతాపూర్

ఎన్నో రోజుల నుంచి చూస్తూనే ఉన్నాం.. లీడర్లకైతే ఫోన్ చేసి చెబితే పనిచేస్తారు.. అప్పుడు ఆ గవర్నమెంట్ లో గట్లే ఉంది.. ఇప్పుడున్న మార్తదేమో అనుకుంటే ఈ గవర్నమెంట్ లో కూడా అట్లనే ఉంది.. రైతును ఎవరు పట్టించుకుంటలేరు.

# ఆక్రమణకు గురవుతున్న చెరువులు..!

## అనుమతులు లేవంటున్న తాహసిల్దార్...?



- అసలు నాలా అనుమతులు ఇచ్చింది ఎవరో..?
- నాలా అనుమతులు ఇస్తే ఏ శాఖ ఇచ్చిందో అధికారుల"కేరు క"...?
- మూడు వైపులా చెరువు శిఖం భూమి"కబ్జా"..?
- సుమారు నాలుగు ఎకరాలలో ఫెన్సింగ్ తో "ఆక్రమణ"..?
- సుడా పరిధిలో ఉంటుందన్న పంచాయతీ కార్యదర్శి అరుణ కుమారి..!
- డాక్యుమెంట్లు కోసం ఎదురుచూస్తున్న అంటూ వివరణ...?
- వెంచర్ అభివృద్ధి పనులు శరవేగంగా సాగుతున్న వైనం..
- కోట్లాది రూపాయల ప్రభుత్వ చెరువు శిఖం భూమి" ఆగ మాగం"..?

**తెలంగాణ పత్రిక కథనం**

ఖమ్మం జిల్లాలో రియల్ ఎస్టేట్ వ్యాపారుల ఆగడాలకు అడ్డుపద్దు లేకుండా కొనసాగుతుందని ఆరోపణలు వినిపిస్తున్న నేపథ్యంలో ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండల కార్యాలయాలకు ఎదురుగా ఉన్న ఓ చెరువును ఆక్రమించి ఎఫ్ టి ఎల్ బఫర్ జోన్లలో చెరువు శిఖం భూమిని మూడు వైపులా దాదాపుగా ఆక్రమించి ఓవైపు ప్రహరీ కూడా నిర్మాణం చేసి ప్రహరీ గోడ అవతల వైపు చెరువు శిఖం భూమిని ఆక్రమించి దర్జాగా ఫెన్సింగ్ తో ఆక్రమించిన వైనం వెలుగు చూసింది. గత రెండు మూడు నెలలుగా ఓ వెంచర్ నిర్వాహకులు రోడ్లు విద్యుత్ స్తంభాలు లాంటి పనులు చేస్తూ శరవేగంగా వెంచర్ అభివృద్ధి చేసే పనుల్లో బిజీగా ఉన్నారు. ఈ నేపథ్యంలో స్థానికుల నుండి ఫిర్యాదులు ఆరోపణలు వెల్లువెత్తడంతో పరిశీలించగా పలు విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఈ నేపథ్యంలో స్థానిక తహసీల్దారును తెలంగాణ ప్రతినిధి వివరణ కోరగా పంచాయతీరాజ్ ఇరిగేషన్ శాఖల నుండి ఎటువంటి ప్రతిపాదనలు రాలేదని వెంచర్ ఉండదని మాత్రం తెలుస్తోందని అన్నారు. కాగా ఆ వెంచర్ నిర్వాహకులు ప్రభుత్వ అనుమతుల కోసం తాహసిల్దార్ కార్యాలయానికి వచ్చినట్లు తిరస్కరించిన మాట వాస్తవం కాదా అని ప్రశ్నించగా జరిగి ఉండవచ్చని తహసీల్దార్ వివరణ ఇచ్చారు. కానీ ప్రభుత్వ నిబంధనలు ప్రకారం భూమి రికార్డులు యాజమాన్యపు హక్కులు ప్రభుత్వ అసైన్మెంట్ భూమి వివరాలు రెవెన్యూ శాఖ పరిధిలో నిక్షిప్తంగా ఉంటాయి. కానీ రెవెన్యూ అధికారులు పంచాయతీరాజ్ ఇరిగేషన్ సుడా అధికారుల అనుమతులు తీసుకొని చివరిగా తమను,(రెవెన్యూ) శాఖను సంప్రదిస్తారని సమాధానం ఇచ్చారు. ఇదే వ్యవహారంపై స్థానిక పంచాయతీ కార్యదర్శి అరుణ ను ప్రశ్నించగా సుడా పరిధిలో ప్రక్రియ జరుగుతుందని గ్రీన్ బెల్టు గురించి సమాచారం కూడా సుడా వద్ద ఉంటుందని స్థానిక గ్రామపంచాయతీకి సంబంధం ఉండదా అని ప్రశ్నించగా రియల్ ఎస్టేట్ ఇతర నిర్మాణాల విషయంలో దగ్గరికి వెళ్లి పరిశీలిస్తే సంబంధిత వ్యక్తులు సంస్థలు ఇచ్చే డాక్యుమెంట్లను పరిశీలించడం తప్ప అంతవరకు తమకు కూడా తెలవదని అన్నారు సదరు నిర్వాహకులు డాక్యుమెంట్లను సమర్పిస్తామని అంటున్నారు గానీ పూర్తిస్థాయిలో అందించడం లేదని శుక్రవారం సాయంత్రం డాక్యుమెంట్లను అందించినట్లు పరిశీలిస్తున్నట్లు ఆమె అన్నారు. కాగా రఘునాథపాలెం గ్రామపంచాయతీ పరిధిలోని సర్వే నెంబర్74/ఆ,75/అ,75/ఆ నందు ఓ వెంచర్ నిర్వాహకులు వెంచర్నిర్మాణం అభివృద్ధి పనులు శరవేగంగా జరుపుతున్నారు. డాక్యుమెంట్లు అనుమతుల గురించి పలుమార్లు అడిగినట్లు పంచాయతీ కార్యదర్శి తెలిపారు. కాగా విశ్వసనీయ సమాచారం మేరకు 2020 సంవత్సరంలో అనుమ తులు పొందినట్లు ఇప్పుడు అభివృద్ధి పనులు, వెంచర్నిర్మాణం చేస్తున్నట్లు నిర్వాహకుల్లో ఒకరు అంగీకరించినట్లు తెలిసింది. కాగా పంచాయతీ కార్యదర్శిని సంప్రదించిన ఓ బడా బాబు మరో బడా వ్యక్తిని యజమానిగా చూపిస్తూ ప్రచారం నిర్వహించడం విశేషం. ప్రభుత్వం మాత్రం చెరువులు కాపాడే ఉద్దేశంతో హైదరాబాదు నగరంలో హైడ్రాను ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని చెరువులను కబ్జాల కోరల నుండి రక్షించేందుకు తీవ్రంగా శ్రమిస్తున్న వేళ ఖమ్మం జిల్లా కేంద్రానికి సమీపంలోని కోట్లాది రూపాయల ప్రభుత్వ చెరువు శిఖం భూమిని బడాబాబులు మూడు వైపులా కబ్జా చేసి దర్జాగా అభివృద్ధి పనులు చేస్తూ ఓ వెంచర్ నిర్మాణానికి పూర్తిస్థాయిలో అనుమతులు లేకుండా చకచకా ఏర్పాట్లు చేయడం వెనక పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. కాగా చెరువు శిఖం భూములను కాపాడాల్సిన రెవిన్యూ ఇరిగేషన్ పంచాయతీరాజ్ శాఖ అధికారులు కన్నెత్తి చూడకపోవడం తో అక్రమం ఆగనంటోంది అనేస్థాయికి చేరిందని పలువురు రఘునాథపాలెం మండల ప్రజలు ఆందోళన ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం బఫర్ ఎఫ్ టి ఎల్ జోన్లలో వెంచర్ల నిర్మాణానికి అనుమతులు ఉండవని కొందరు అంటుండగా అవినీతికి అలవాటు పడిన అధికారుల నిర్వాకం వలన కాసులకు కక్కుర్తి పడి అడ్డదారుల్లో అనుమతులు జారీ చేస్తూ తెర వెనుక ఉండి అన్నీ తామై వ్యవహారాలను చక్కబెట్టుతున్నట్లు ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి. కోట్లాది రూపాయలు విలువచేసే చెరువు శిఖం భూములు ఆక్రమణలకు గురై అక్రమార్కులకు కాసులు వర్షం కురిపిస్తుంటే సంబంధిత రెవెన్యూ ఇరిగేషన్ శాఖ అధికారులుచోద్యం చూస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనాసంబంధిత పంచాయతీరాజ్ రెవెన్యూనీటిపారుదల సుడా అధికారులు స్పందించి పూర్తిస్థాయిలో విచారణ చేసి అన్యాక్రాంతమవుతున్న చెరువు శిఖం భూములను స్వాధీనం చేసుకొని చెరువును అక్రమార్కుల చెర నుండి విముక్తి కల్పించాలని రఘునాథపాలెం గ్రామ మండల ప్రజలు జిల్లా కలెక్టర్ ను ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారు.



### ఆస్తి పన్ను బకాయిలపై
## కదలిన యంత్రాంగం
## బకాయి చెల్లించని రెండు దుకాణాలు సీజ్

*నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణపత్రిక) ఫిబ్రవరి:28 నగరపాలక సంస్థకు చెందిన దుకాణాల ఆస్తి పన్ను బకాయిలు చెల్లించని వారిపై ఎట్టకేలకు కార్పొరేషన్ కార్యాలయ సిబ్బంది చర్యలు చేపట్టారు. బకాయిలు చెల్లించని కారణంగా నిజామాబాద్ పట్టణంలోని నాలుగు షాపులను బల్దియా అధికారులు శుక్రవారం సీజ్ చేశారు. ఆస్తిపన్ను వసూళ్ల కోసం కమిషనర్ దిలీప్ కుమార్ ఆధ్వర్యంలో మున్సిపల్ అధికారులు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా నగరంలోని వినాయక్ నగర్ లోని దుకాణాలు తిరుగుతూ పెండింగ్ బకాయిలను వసూలు చేశారు. పెండింగ్ లో ఉన్న రూ 6.18 లక్షలు బకాయిలు చెల్లిం చని అరుణ్ ఐక్రీం,రూ30 వేల రూపాయల బకాయిలు చెల్లించలని యదగిరిబాగ్ షాపులను సీజ్ చేసినట్లు పేర్కొన్నారు. అదే విధంగా ఎల్ జి షోరూం రూ. 2 లక్షలు, ఐడిఎఫ్ సి బ్యాంక్ వారు రూ 4 లక్షలు,విశాల్ మార్ట్ రూ 4 లక్షల బకాయిలు చెల్లించాలని హెచ్చరించారు. అలాగే ఇతర వ్యాపారులను సకాలంలో బకాయిల ను చెల్లించి బల్దియా అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు. రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, బిల్ కలెక్టర్లు ఉన్నారు.*

# ప్రభుత్వ వసతిగృహ విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలి

## -స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

నిర్మల్ జిల్లా ప్రతినిధి–తెలంగాణ పత్రిక–ఫిబ్రవరి 28:– ప్రభుత్వ వసతి గృహాల్లో చదివే విద్యార్థులందరికీ నాణ్యమైన చదువుతో పాటు మెరుగైన వసతులను కల్పించాలనీ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం రాత్రి నిర్మల్ పట్టణంలోని నటరాజ్ నగర్ ప్రభుత్వ వెనకబడిన కులాల బాలుర కళాశాల వసతి గృహాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా తరగతి గదులు, విద్యార్థుల వసతి గృహాలు, వంటగది, స్టోర్ రూమ్, మరుగుదొడ్లు, రీడింగ్ రూమ్ అదనపు కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. వసతి గృహ నిర్వహణకు సంబంధించి అన్ని రకాల రిజిస్టర్లను తనిఖీ చేశారు. విద్యార్థులందరికీ స్వయంగా భోజనాన్ని వడ్డించారు. విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. విద్యార్థులతో ముచ్చటిస్తూ వారి బాగోగులను తెలుసుకున్నారు. విద్యార్థులందరికీ అన్నిపూటల మెనూ ప్రకారం భోజనం అందించాలని ఆదేశించారు. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలిగిన వెంటనే ఉపాధ్యాయులకు తెలియజేయాలన్నారు. విద్యార్థుల చదువుకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో మాట్లాడుతూ, ఖచ్చితమైన సమయపాలన పాటిస్తూ చక్కగా చదువుకొని పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన కులాల అధికారి వి. రాజేశ్వర్ గౌడ్, ఎస్.డబ్ల్యూఓ డి. లత, ఎస్ డబ్ల్యుఓ ఎన్. శ్రీనివాస్ రెడ్డి, ఇతర అధికారులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8941110143

# సంత్ సేవాలాల్ మహారాజ్ చూపిన మార్గంను అనుసరించాలి





**- జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

ఏటూరునాగారం(ములుగు) ఫిబ్రవరి28 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:సంత్ సేవాలాల్ మహారాజ్ చూపిన మార్గంలో నడుస్తూ, ఆయన ఆశయాల సాధనకు కృషి చేసినప్పుడే ఆ మహనీయుడికి నిజమైన నివాళి అర్పించినట్లు అవుతుందని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు.శుక్రవారం జిల్లా కేంద్రంలో శ్రీశ్రీశ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ వారి 286 జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సంత్ సేవాలాల్ జయంతి పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ 18 వ శతాబ్దంలోనే అనేక ఆంక్షలతో కూడిన నాటి సమాజంలోనూ ఎన్నో అవరోధాలను అధిగమిస్తూ సేవాలాల్ మహారాజ్ సంఘ సంస్కర్తగా పని చేశారని అన్నారు. ఆయన పరమపదించి దాదాపు రెండు వందల సంవత్సరాలు దాటినా కూడా సేవాలాల్ మహారాజ్ ను దైవంగా భావిస్తున్నారంటే ఆయన చేసిన బోధనలు, అనుసరించిన మార్గం ఎంత గొప్పదో అర్థం చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. అహింసా మార్గాన్ని అవలంభించాలని, అనర్ధాలకు కారణమయ్యే మద్యపానానికి దూరంగా ఉండాలని, మహిళలను గౌరవించాలని సేవాలాల్ చేసిన బోధనలు ప్రతిఒక్కరికిఅనుసరణీయమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సేవాలాల్ మహారాజ్ జయంతిని అధికారికంగా నిర్వహిస్తోందని అన్నారు. చదువు వలననే ఏ జాతి అయినా బాగుపడుతుందని, చదువు, ఆరోగ్యం మీద శ్రద్ధ కనబరచాలని, అభివృద్ధి చెందిన వారు మిగతా వారి ఉన్నతికి పాటుపడాలని, మనం ఏం చేయాలన్న వారి స్పూర్తి తీసుకొవాలన్నారు. సామాజిక రుగ్మతలను పారద్రోలేందుకు సేవాలాల్ మహారాజ్ గొప్పతనం గురించి, ఆయన చేసిన బోధనలు భవిష్యత్ తరానికి సైతం అందేలా కృషి చేయాల్సిన బాధ్యతను గుర్తెరిగి ముందుకు సాగాలని ఆయన సూచించారు. గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ మాట్లాడుతూ సంత్ సేవాలాల్ బంజారా జాతి అభివృద్ధికి, వారి అభ్యున్నతికి 22 సూత్రాలను అందించారని అన్నారు. భాష వేషము కట్టుబొట్టు మన యొక్క సాంప్రదాయాలు మన యొక్క పద్ధతులు కూడా కాపాడుకుంటేనే మనం పలానా ట్రైబల్ ఒక లంబాడి గా గుర్తిపు ఉంటుందని అన్నారు. ఏదైనా మారాలంటే మననుండే మారాలని, దానికోసం వారు చూపిన బాటలో నడవాలని అన్నారు. సామాజికంగా గిరిజనులు ఇంకా ఎదగాలని అన్నారు. సేవాలాల్ మహరాజ్ చెప్పిన విధంగా సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవాలని అన్నారు. మాజీ గ్రంథాలయ చేర్మెన్ పోరిక గోవిందనాయక్ మాట్లాడుతూ, బంజారా జాతి సేవాలాల్ చూపిన విధంగా ఏకతాటిపై ఉండాలని, మద్య మాంసాలకు దూరంగా వుండాలని, ఆయన ఆశయాలను సాధించి బంజారా సంస్కృతిని కాపాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమములో బంజారా ముఖ్య స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్యానికి అనుగుణంగా వస్త్ర ఉత్పత్తి చేయాలి...

**- హ్యాండ్లూమ్స్ టెక్స్టైల్స్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యార్**

**- వివిధ శాఖల ప్రభుత్వ ఆర్డర్లు, ప్రొడక్షన్ పై సమీక్ష**

**- హాజరైన జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**



సిరిసిల్ల, ఫిబ్రవరి28,(తెలంగాణ పత్రిక)రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆర్డర్ ప్రకారం లక్ష్యానికి అనుగుణంగా వస్త్రం ఉత్పత్తి చేయాలని హ్యాండ్లూమ్స్ టెక్స్టైల్స్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యార్ సూచించారు. సిరిసిల్లలోని వస్త్ర పరిశ్రమకు చెందిన యజమానులు, ఆసాములు, కార్మికులు, టెక్స్టైల్ పార్క్ పరిశ్రమల యజమానులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శుక్రవారం హ్యాండ్లూమ్స్ టెక్స్టైల్స్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆర్డర్ల వివరాలను వెల్లడించారు. ఇప్పటిదాకా ఎంత ఉత్పత్తి చేశారో ఆరా తీశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ శాఖలు, సమగ్ర శిక్ష అభియాన్, మహిళా శక్తి చీరల ఆర్డర్లపై సమీక్షించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఆయా శాఖలకు ఆయా శాఖల నుంచి సిరిసిల్ల వాసన పరిశ్రమకు అందించిన ఆర్డర్లలో 50 శాతం మార్చి 15వ తేదీలోగా అందజేయాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఆయా వస్త్రాల ఉత్పత్తిలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? అని అడిగి తెలుసుకున్నారు. గతంలో తాము ఉత్పత్తి చేసిన వస్త్రాలకు సంబంధించిన బిల్లులు చెల్లించాలని, సెస్ విద్యుత్తు బ్యాక్ బిల్లింగ్ సమస్య పరిష్కరించాలని, యంత్రాల కొనుగోలు తదితర అంశాలకు సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా హ్యాండ్లూమ్స్ టెక్స్టైల్స్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శైలజా రామయ్యార్ మాట్లాడుతూ జిల్లాలోని యజమానులు, ఆసాములు, కార్మికుల్లో అర్హులైన వారందరికీ బ్యాంకుల నుంచి రుణాలు అందజేసే ప్రక్రియ ప్రారంభమైందని తెలిపారు. వివిధ శాఖలకు సంబంధించిన బకాయిలను త్వరలోనే అందజేస్తామని ప్రకటించారు. విద్యుత్ బ్యాక్ బిల్లింగ్ అంశాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని స్పష్టం చేశారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు ఆరు నెలల పాటు ఉపాధి కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. దీనికి అనుగుణంగా సిరిసిల్లలోని పరిశ్రమ బాధ్యులు ప్రణాళిక ప్రకారం ఉత్పత్తి చేయాలని, మిగతా రోజుల్లో ప్రైవేట్ మార్కెట్ నుంచి ఆర్డర్లు పొందేలా సిద్ధం కావాలని సూచించారు. మార్కెట్ అనుగుణంగా సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. పరిశ్రమకు సంబంధించి వివిధ సమస్యలపై చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇటీవల సమీక్షించారని గుర్తు చేశారు. వస్త్ర పరిశ్రమ బాధ్యులకు ఏమైనా ఇబ్బందులు ఉంటే రాతపూర్వకంగా తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. వాటిని త్వరితగతిన పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు. వస్త్ర పరిశ్రమ బాధ్యులు ఆయా శాఖల ఆర్డర్లు తీసుకుని పూర్తి చేసి అందజేయాలని ఆదేశించారు. దీంతో ఇంకా ఆర్డర్లు వచ్చే అవకాశం ఉంటుందని వివరించారు. ఆలస్యం అయితే పరిశ్రమపై ప్రభావం పడుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన యార్న్ బ్యాంక్ నుంచి ముడి సరుకు పంపిణీలో ఇబ్బందులు త్వరలోనే అన్ని పరిష్కరిస్తామని తెలిపారు.ఈ సమావేశంలో జిఎం టీ.జీ.ఎస్.కో రఘునందన్, ఎ.డి టీ.జీ.ఎస్.కో సందీప్ జోషి గౌతమ్, ఏ.డి. హ్యాండ్లూమ్స్ అండ్ టెక్స్టైల్ సాగర్ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తేయూలో సివి రామన్ జన్మదిన వేడుకలు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి:-28నిజామాబాద్ డిచ్పల్లి మండలంలోనితెలంగాణ విశ్వవిద్యాలయంలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఛాంబర్ లో శుక్రవారం సివి రామన్ జన్మదిన వేడుకలు ప్రిన్సిపాల్ మామిడాల ప్రవీణ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ శాస్త్ర విజ్ఞానాన్ని వినియోగించవలసింది మానవ కల్యాణానికే కానీ మారణ హెూమానికి కాదని సివి రామన్ తెలిపారని కొనియాడారు. విశ్వవిద్యాలయాలు లోతైన శాస్త్రీయ పరిశోధన నిర్వహించి సమాజానికి దిక్సూచిగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమానికి పరీక్షల నియంత్రణ అధికారి కే సంపత్ కుమార్,వైస్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ,పి ఆర్ ఓ ( డైరెక్టర్) ఏ పున్నయ్య, సైన్స్ డీన్ ఆచార్య సిహెచ్ ఆరతి, డాక్టర్ నాగరాజు డాక్టర్ ప్రసన్న శీల, డాక్టర్ నీలిమ, డాక్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఇనుగుర్తిలో ఘనంగా ఎఐసిటియు సభలు



(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి ఫిబ్రవరి 28: మండల కేంద్రం ఇన్ని వృత్తిలో కార్మిక సంఘాల కేంద్రం(ఎ ఐసిటియు) మహబూబాబాద్ జిల్లా రెండవ మహాసభలు అమరవీరుల స్తూపం వద్ద జెండా ఎగురవేసి శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు.దీనికి హాజరై ఏఐసిటియు రాష్ట్ర కార్యదర్శి రాయబండి పాండురంగాచారి మాట్లాడుతూ పోరాటాలతో సాధించుకున్న హక్కులను రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని విమర్శించారు.ఎస్ ఎల్ బి సి టన్నల్లో కార్మికులను 6 రోజులు గడిచినా బయటికి తీసుకు రాకపోవడం దారుణమన్నారు.కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు రామ్మోహనాచారి, కుమారస్వామి,వెంకన్న,ఉపేందర్,వేల్పుల వెంకన్న,సత్యనారాయణ,వీరేష్,మహేందర్,రమేష్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఎడ్లబండ్ల పోటీలను ప్రారంభించిన సిఐ రామునరసింహ రెడ్డి



గొల్లపల్లి ఫిబ్రవరి 28 (తెలంగాణా పత్రిక)గొల్లపల్లి మండలం లోత్తునూరు లోని శ్రీ రాజరాజేశ్వర ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఎడ్ల బండ్ల పోటీలు నిర్వహించగా పోటీల్లో 15 ఎడ్ల బండ్లు పాల్గొనగా వారిలో ప్రథమ స్థానంలో గెలుపొందిన దెబ్బటి సాయి వెంకట్ సీతారాంపల్లి వారికి మాజీ సర్పంచ్ మూస్కు నిశాంత్ రెడ్డి పావుతులం బంగారం, దుతీయ బహుమతి మదాసు వెంకట శివ కి తాండ్ర ప్రశాంత్ పది తులాల వెండి తృతీయ బహుమతి షేక్ ఆయన్ తిర్మలాపూర్ కి ఒరగంటి మల్లేష్ నాలుగు తులాల వెండిని విజేతలకు దాతలు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముస్కు నిశాంత్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ బీమా సంతోష్ వైస్ చైర్మన్ పుర పాటి రాజిరెడ్డి,బోనాల రత్నయ్య ,రేగొండ సత్యనారాయణ, పుట్టపాక సత్యం పొన్నం స్వామిగౌడ్,ఆకుల సుమన్,ఎన్ లక్ష్మీకాంతం,శ్రీనివాస్,తిరుపతి,శేఖర్,మల్లేశం, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు

# ట్రాక్టర్ ను ఢీకొని యువకుడు మృతి

(తెలంగాణ పత్రికా ప్రతినిధి సదాశివపేట ఫిబ్రవరి 28) సదాశివపేట పట్టణంలో తేదీ 28-02-2025 నాడు అందాజ 10 గంటల 30 నిమిషాల సమయంలో సాయి కార్తిక్ తండ్రి అంబన్న వయసు 18 సంవత్సరాలు కులం గొల్ల వృత్తి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం నివాసం గురు నగర్ కాలనీ సదాశివపేట తన స్నేహితుని స్కూటీపై గురు నగర్ కాలనీ నుండి బస్టాండ్ వైపు వస్తుండగా మార్గమధ్యలో అస్త్ర కాంప్లెక్స్ ముందు జహీరాబాద్ నుండి సదాశివపేట వెళ్ళు రోడ్డుపక్కలగల డివైడర్ మధ్యలో మొక్కలకు నీళ్లు పట్టుచున మున్సిపల్ మహేంద్ర ట్రాక్టర్ గల దానిని ఎటువంటి ముందస్తు జాగ్రత్తలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా వెళుచుండగా నీటి ట్యాంకర్ ను వెనుక నుండి ఢీకొట్టగా మృతుడు సాయి కార్తీక్ కు తీవ్ర గాయాలయ్యాయి,అంబులెన్స్ లో సంగారెడ్డి గోకుల్ ఆస్పత్రికి తీసుకుని వెళ్ళగా అప్పటికి చనిపోయినాడు అని డాక్టర్లు నిర్ధారించినారు.

# సైనిక్ పాఠశాలలో జాతీయ విజ్ఞాన దినోత్సవం



చొప్పదండి,తెలంగాణ పత్రిక, ఫిబ్రవరి 28 చొప్పదండి మండల పరిధిలోని రుక్మాపూర్ సైనిక్ స్కూల్ లో జాతీయ విజ్ఞాన దినోత్సవం నిర్వహించారు.ప్రతి సంసత్సరం ఫిబ్రవరి 28న విజ్ఞాన దినోత్సవం నిర్వహిస్తామని,రామన్ ఎఫెక్ట్ ను కనిపెట్టిన చంద్ర శేఖర వెంకట రామన్ (సి వి రామన్ ) 28 ఫిబ్రవరి 1928న తన పరిశోధనా ఫలితాన్ని ధ్రువపరుచుకున్నారని, ఈ రోజును నేషనల్ సైన్స్ డే గా జరుపుకుంటున్నామని పాఠశాల డైరెక్టర్ కె సి రావు, ప్రిన్సిపాల్ జి కాళహస్తి తెలిపారు.అనంతరం విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన, క్విజ్ పోటీలను సైన్స్ ఉపాధ్యాయులు నిర్వహించారు. ఫిబ్రవరి మాసం మొత్తం రోజు ఒక సైంటిస్ట్ గురించి విద్యార్థులకు భోదించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్నల్ కె .సి .రావు డైరెక్టర్, జి . కాళహస్తి ప్రిన్సిపాల్ , కె . శ్రీనివాస్ ఎస్ వి పి, ప్రమోద్ రాజు జేవీపీ,గౌతమికుమారి, మహేష్ మహేందర్ సైన్స్ ఫాకల్టీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో సైన్స్ డే వేడుకలు



కథలాపూర్ తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 28 కథలాపూర్ మండలం భూషణరావుపేట్, చింతకుంట గ్రామాల్లోని జడ్పీ హైస్కూల్లో శుక్రవారం సైన్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు వివిధ రకాల ప్రయోగాలు తయారుచేసి ప్రదర్శించారు ప్రయోగాలను గ్రామస్తులు తిలకించారు ముంచే ప్రయోగాలు తయారు చేసిన విద్యార్థులకు బహుమతులు అందించారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మరియు సైన్స్ టీచర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# నిరుపయోగకరంగా మారిన చేతిపంపు



వనపర్తి జిల్లా చిన్నంబావి మండల ప్రతినిధి,తెలంగాణ పత్రిక28 చిన్నంబావి మండలం లోని కొప్పునూరు గ్రామంలో ప్రధాన రహదారి పక్కల బలరామయ్య ఇంటి పక్కల ఎన్నో ఏళ్లుగా గ్రామస్తులకు తాగునీరు అవసరాలకు నీరు అందించిన బోరు చెడిపోయింది.ఈ యొక్క బోరును ఎవరు పట్టించుకోకపోవడంతో నిరుపయోగకరంగా మారింది. వేసవికాలంలో కూడా త్రాగునీరు అందించిన బోరు చెడిపోవడంతో ప్రజలు చాలా ఇబ్బందులకు గురయ్యారు.పలుమార్లు గ్రామ పంచాయితీ అధికారులకు విన్నవించినా కూడా పట్టించుకోలేదని ఇకనైనా అధికారులు త్వరగా రిపేరు చేయించాలని కోరారు..

## మందమర్రి నివాసి మంచిర్యాలలో ఆత్మహత్య



మందమర్రి టౌన్ ఫిబ్రవరి 28 (తెలంగాణ పత్రిక)మందమర్రి పట్టణంలోని రామన్ కాలనీకి చెందిన,నస్పూర్ వినయ్, అనే వ్యక్తి, మంచిర్యాలలోని హమాలివాడ రైల్వే ట్రాక్ పై ఆత్మహత్య చేసుకున్నాడు,పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది

## పదవీ విరమణ పొందుతున్న ఓడ్నాల



మందమర్రి టౌన్ ఫిబ్రవరి 28 (తెలంగాణ పత్రిక) తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారులు, టీ బీ జీ కే ఎస్ యూనియన్, సెంట్రల్ వైస్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ, కాసిపేట గాని కార్మికుల పక్షపాతి, పదవి విరమణ పొందుతున్న ఓడ్నాల రాజన్న కి టీబీజీకేఎస్ యూనియన్ ఆధ్వర్యంలోలి శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమానికి బెల్లంపల్లి మాజీ ఎం ఎల్ ఏ దుర్గం చిన్నయ్య, మందమర్రి ఏరియా వైస్ ప్రెసిడెంట్ మేడిపల్లి సంపత్, బిఆర్ఎస్ పార్టి మందమర్రి పట్టణ అధ్యక్షుడు జె ,రవీందర్,సెంట్రల్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ, ఓ, రాజశేఖర్, సెంట్రల్ నాయకులు సిహెచ్ , వెంకటరమణ, ఏరియా నాయకులు, ఇప్ప సమ్మయ్య, విర రెడ్డి,సీపెల్లి రాజలింగు, బెల్లం అశోక్, బైరి శంకర్, అఫ్జల్ ఉద్దీన్ ,కొప్పుశ్రీనివాస్ తిరుపతి బెల్లం అరుణ్, రంజిత్, అందే శ్రీకాంత్, రాముసూరి రాజేష్, పాని ప్రతాప్,కాసిపేట (-1) గని టీ బి జీ కే స్ సీనియర్ నాయకులు, యువ నాయకులు, కార్మికులులి

## వేములవాడ మహాశివరాత్రి దేవాలయం ఆదాయం ప్రకటించిన ఆలయ అధికారులు



వేములవాడ, ఫిబ్రవరి, 28, తెలంగాణ పత్రిక. వేములవాడ మహాశివరాత్రి జాతరలో 2 లక్షల 60 వేల మంది భక్తులు దర్శనం చేసుకున్నారని ఆలయ అధికారి కే వినోద్ తెలిపారు . మహాశివరాత్రి ఆదాయం 1 కోటి 31 లక్షల 89 వేలు, కోడె మొక్కులు ద్వారా 45 లక్షల 83 వేలు , ప్రసాదాల ద్వారా 57 లక్షల 12 వేలు . వచ్చాయని వివరాలు వెల్లడించారు.

## ఎలాంటి రిమార్కు లేకుండా పదవి విరమణ అభినందనీయం..





నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి:-28 ఎలాంటి రిమార్కు లేకుండా పదవి విరమణచేయడం ఎంతో గోప్ప విషయమని అదనపు డీసీపీ (అడ్మిన్) బస్వారెడ్డి తెలిపారు. నిజామాబాద్ కమిషనరేట్ పరిధిలో 36 సంవత్సరాల సర్వీసు పూర్తి చేసుకొని ప్రస్తుతం నిజామాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్ లో ఏఎస్ఐ విధులు నిర్వహిస్తున్న ఏ. వెంకన్న, అలాగే 30 సంవత్సరాలు సర్వీస్ పూర్తి చేసుకొని ప్రస్తుతం రుద్రూర్ పీ.ఎస్ హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న కోల విఠల్ లు శుక్రవారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పదవీవిరమణ సందర్భంగా శాలువలతో సత్కరించి" పదవి విరమణ శుభాకాంక్షలు సర్టిఫికేటు (జ్ఞాపికలతో) " ఘనంగా సత్కరించడం జరిగినది. ఈ సందర్భంగా అదనపు డీసీపీ (అడ్మిన్) బస్వారెడ్డి మాట్లాడుతూ పోలీస్ శాఖలో ఎంతో పనివత్తిడితో విధులు నిర్వర్తించారనీ తెలిపారు.ప్రతీ ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పక ఉంటుందని ,మీరు డిపార్టుమెంట్ కు చేసిన సేవలు ఎంతో ఘన నీయమని ఆయన పేర్కొన్నారు. ఈ వీడ్కోళ్లు సందర్భంగా పోలీస్ కార్యాలయ ఆఫీస్ సూపరింటెండెంట్ శంకర్, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి శ్రీనివాస్ రావు, రిజర్వు ఇన్స్ పెక్టర్స్ సతీష్, వారికుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన వైద్యం అందించాలి: కలెక్టర్

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి:-28నిజామాబాద్ మాక్లూరు మండలంలో స్థానికంగా అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలని వైద్యులను, సిబ్బందిని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ఆదేశించారు. మాక్లూర్ పీహెచ్సీని ఆయన శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎలియాతండాలో కొనసాగుతున్న గిరిజన సంక్షేమ బాలికల మినీ గురుకుల పాఠశాలను సందర్శించారు. పీహెచ్సీలో అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాలను పరిశీలించారు. స్థానికంగా నిర్వహిస్తున్న రక్త పరీక్షలు, రోగులకు అందిస్తున్న చికిత్సల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. రిజిస్టర్లను పరిశీలించి పీహెచ్సీ నిర్వహణ తీరును గమనించారు మందుల సరఫరాపై ఆరా..అన్ని రకాల ఔషధాలు సరఫరా అవుతున్నాయా లేదా అని కలెక్టర్ ఆరా తీశారు. రక్తపోటు, డయాబెటిక్ పరీక్షలు ప్రతి రోజు సగటున ఎంత మందికి నిర్వహిస్తున్నారు..? రాపిడ్ టెస్ట్ కిట్లు అందుబాటులో ఉన్నాయా అని పీహెచ్సీ వైద్యులను అడిగి తెలుసుకున్నారు. వాక్సినేషన్ రూంను సందర్శించి ఫ్రీజర్లో ఉంచిన వాక్సిన్లను, స్టోర్ రూంలో మందుల గడువు తేదీలను పరిశీలించారు. ఆస్పత్రి ఆవరణ, పరిసరాలు శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని అధికారులకు సూచించారు. కనీసం రెండు రోజులకు ఒకసారి అయినా ఆస్పత్రి పరిసరాలు శుభ్రం



చేసేలా సిబ్బందిని కేటాయించాలని స్థానిక ఎంపీవోను ఆదేశించారు. స్థానికంగా అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలని వైద్యులను, సిబ్బందిని ఆదేశించారు.మినీ గురుకులం పరిశీలనఅనంతరం కలెక్టర్ ఎలియాతండాలో గిరిజన సంక్షేమ బాలికల మినీ గురుకులాన్ని సందర్శించి, విద్యార్థుల కోసం వండిన భోజనాన్ని పరిశీలించారు. కొత్త బియ్యం కేటాయించడం వల్ల అన్నం కాస్తంత మెత్తగా అవుతోందని నిర్వాహకులు తెలుపగా, గురుకులానికి కేటాయించిన బియ్యం నాణ్యతను కలెక్టర్ తనిఖీ



చేశారు. సంబంధిత అధికారులకు ఫోన్ చేసి నాణ్యమైన సన్నబియ్యం కేటాయించాలని ఆదేశించారు. స్టోర్ రూంలో నిల్వ ఉంచిన ఆహార పదార్థాలను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా అని ఆరా తీశారు. నాణ్యతతో కూడిన పౌష్టికాహారం అందించాలని నిర్వాహకులకు సూచించారు. ఆహార పదార్థాలు కలుషితం కాకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికారు. కలెక్టర్ వెంట మాక్లూర్ డిప్యూటీ తహసీల్దార్ పద్మలత, గురుకుల పాఠశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ విద్యారాణి తదితరులు ఉన్నారు.

# ఘనంగా ప్రపంచ టైలర్స్ డే వేడుకలు...

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- ఫిబ్రవరి 28. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాద్ జిల్లా, కొత్తగూడెం మండల కేంద్రంలో, ప్రపంచ టైలర్సడే వేడుకలను మేరు సంఘం అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మేరు సంఘం అధ్యక్షుడు గంగాపురపు బిక్షపతి అధ్యక్షతన, కుట్టుమిషన్ రూపకర్త విలియమ్స్ హౌవే చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించి జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా కమిటీ మెంబర్, గూడూరు రాంచందర్ హాజరై మాట్లాడుతూ.. ఆది మానవునికి వన్నె తెచ్చిన వృత్తి టైలర్ వృత్తి, ఈ వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న మేరు కులస్థులు ప్రస్తుతం దీన పరిస్థితులలో జీవనం కొనసాగిస్తున్నాయి. నేడు రెడీమేడ్ వ్యవస్థ పెరిగి కుట్టుపని పూర్తిగా అంతరించిపోయి, మేరు కులస్థులు రోజు వారి కూలి పని చేస్తూ, జీవనం కొనసాగించే పరిస్థితులు ఏర్పాడ్డాయి. కావున నేటి ప్రభుత్వం మేరు కులస్థులను ఆదుకోవాలని, 50 సంవత్సరాలు పైబడిన వారికీ నెలకి 5000 పింఛన్ ఇవ్వాలని, మేరు కులస్థులకు అదునాథణమైన



జుక్కి కుట్టుమిషన్ ఉచితంగా పంపిణి చేయాలనీ, ప్రభుత్వ పరమైన యూనిఫామ్ ను ఆయా మండల పరిధిలో ఉన్న మేరు కులస్థులచే ఎలాంటి టెండర్ లేకుండ, నేరుగా మేరు కులస్థులచే కుట్టించాలని, మేరు కులస్థులను అన్ని రంగాల్లో వెనుకబడినందున ఇందిరమ్మ ఇండ్లు కూడా మేరు కులస్థులకు ఇచ్చి, రాజకీయాపారంగా అన్ని రంగాల్లో కూడా ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మేరు కులస్థులు వరంగల్ జిల్లా కోశాధికారి రామగిరి యాదగిరి స్వామి, కొత్తగూడ మండల కార్యదర్శి ధీకొండ నర్సయ్య, కోశాధికారి గూడూరు దుర్గప్రసాద్, సీనియర్ నాయకులు పొడిశెట్టి రవీందర్, గూడూరు గణేష్, గూడూరు రాంనర్సయ్య, మండల కమిటీ మెంబెర్స్ గట్ల శ్రీనివాస్, ధీకొండ సాయికుమార్, మాడిశెట్టి సురేష్, అడప యుగేందర్, పొడిశెట్టి సురేష్, కొత్తకొండ వెంకన్న, శ్రీను, చంద్రదీప్, నితిన్, అతిథులు అంభేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు రాజాం సారంగం, మాజీ సర్పంచ్ భూపతి తిరుపతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు లావణ్య వెంకన్న, మాజీఎంపీటీసీ హాలవత్ సురేష్, నేతకానీ సంఘం అధ్యక్షుడు జిమ్మిడి సంతోష్, టిఆర్ఎస్. మండల అధ్యక్షుడు కొమ్మానబోయిన వేణు యాదవ్ పాల్గొన్నారు.

# పెరిగిన పెన్షన్ వెంటనే చెల్లించాలి...

మందమర్రి టౌన్ ఫిబ్రవరి 28 (తెలంగాణ పత్రిక) 11వ వేజ్ బోర్డు కాల పరిమితులో రిటైర్మెంట్ అయిన కార్మికులకు పెరిగిన పెన్షన్ ను వెంటనే చెల్లించాలని సింగరేణి సి %డ% ఎండి కి విశ్రాంత కార్మిక సంఘం బహిరంగలేక. తేదీ 28.2.2025 మంచిర్యాల జిల్లా కేంద్రంలో సింగరేణి విశ్రాంత కార్మిక సంఘం సమావేశమై 11వ వేజ్ బోర్డు కాల పరిమితులో రిటైర్మెంట్ అయిన కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని సింగరేణి సి అండ్ ఎండి, బలరాం నాయక్ కి మంచిర్యాల జిల్లా సింగరేణి విశ్రాంత కార్మిక సంఘం బహిరంగ లేక వ్రాయడం జరిగినది. 1.7.2021 నుండి 31.5. 2023 వరకు 11వ వేజ్ బోర్డు కాల పరిమితులో రిటైర్డ్ అయిన విశ్రాంత కార్మికులకు పెన్షన్ లను సవరించి అమలు చేయాలని అదేవిధంగా పదకొండవ వేజ్ బోర్డ్ లో రిటైర్డ్ అయిన విశ్రాంత కార్మికులకు 44 నెలల పెరిగిన పెన్షన్ ఏరియర్స్ పెన్షన్ పేమెంట్ ఆర్డర్ కాపీలను ను వెంటనే చెల్లించాలని కోరినారు. రిటైర్మెంట్ కార్మికులకు రివైజ్డ్ పెన్షన్ పేమెంట్ ఆర్డర్ కాపీలను వెంటనే ఇవ్వాలని కోరినారు, వితంతువు పెన్షన్లను వెంటనే మంజూరు చేయాలని సింగరేణిలో మారుపేరులను వెంటనే సరి చేయాలని సిపిఎంఆర్ ఎస్ మెడికల్ కార్డుకు సంబంధించిన భార్యాభర్తలకు అధికారులకు మాదిరిగానే 25 లక్షల వరకు వైద్యం అందించాలని కోరుతున్నాము. స్వంత గృహాలు లేని విశ్రాంత కార్మికులకు 200 గజాల స్థలాన్ని కేటాయించాలని అర్హులైన విశ్రాంత కార్మికులకు తెల్ల రేషన్ కార్డులను ఇవ్వాలని,జూలై 2021 నుండి సకాలంలో పెరిగిన పెన్షన్ అమలు చేయకపోవడం వలన దాదాపు 3000 పైచిలుకు మంది విశ్రాంత కార్మికులు 11వ వేస్ బోర్డు కాలములో పెరిగిన జీతానికి అనుగుణంగా పెన్షన్ పెరగక పోవడం వలన విశ్రాంత కార్మిక కుటుంబాలు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులకు గురి అవుతున్నారని వెంటనే పెన్షన్ అమలు పరచాలని విశ్రాంత కార్మికులకు రావలసిన 44 నెలల పెరిగిన పెన్షన్ ఏరియర్స్ ను వెంటనే చెల్లించాలని 11వ వేజ్ బోర్డులో దిగిపోయిన ఒక్కొక్క కార్మికునికి ప్రతినెల 3 వేల నుండి 6000 పై చిలుకు వరకు పెన్షన్ పెరగడమే కాకుండా 44 నెలల ఏరియర్స్ లక్ష పైచిలుకు కార్మికులకు చెల్లించినట్లయితే లక్ష పై చిలుకు నుండి రెండు లక్షలపై చిలుకు వరకు ఏరియర్స్ వచ్చే అవకాశం ఉందని తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురి అవుతున్న విశ్రాంత కుటుంబాలకు ఈ సమస్య పరిష్కరించినట్లయితే ఎంతో ఉపయోగపడుతుందని 11వ వేతన ఒప్పందంలో బేసిక్ పై పెరిగిన పెన్షన్ ను అమలుపరిచే



విధంగా తమరు వెంటనే సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వగలరని కోరుతున్నాము. ఈ కార్యక్రమములో అధ్యక్షులు గజెల్లి వెంకటయ్య ఉపాధ్యక్షులు బూర్ల జ్ఞాని, కార్యదర్శి అడిచర్ల రాజేశం, ఆర్గనైజింగ్ కార్యదర్శి కాటం లక్ష్మణ్, నాయకులు కార్యవర్గ సభ్యులు బి లక్ష్మీనారాయణ గౌడ్, నారాయణరావు, అంకం చంద్రయ్య ,పి రామ్ రెడ్డి ,ఎం రాజయ్య రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ ఉద్యోగులను సన్మానం చేసిన డిపో మేనేజర్



నర్సంపేట ఫిబ్రవరి 28 (తెలంగాణ పత్రిక)ఆర్టీసీ నర్సంపేట డిపోలో ఉద్యోగులు ఏ డి సి పొగాకు సాంబయ్య , కండక్టర్ జయప్రద పదవీ విరమణ చేయుచున్న సందర్భంగా వారికి వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ .అనంతరం కుటుంబ సభ్యులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేసి అభినందన సభ ఏర్పాటు చేసి వారికి మెమెంటో పూలదండలతో బహుమతులు ప్రదానంచేసి శాలువాలతో సన్మానం చేశారు .ఈ కార్యక్రమం లో మాట్లాడుతూ ఆర్టీసీలో



38సంవత్సరాలు సుదీర్ఘంగా విశిష్ట సేవలు అందించిన సాంబయ్య జయప్రద విరమణ తరువాత కుటుంబం తో సంతోషం గా ఆయురారోగ్యాలతో ఉండాలని అన్నారు.డిపో ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని పూలమాలలతో, శాలువాలతో, బహుమతులతో ఘనంగా సన్మానం చేసి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ మేనేజర్ భవానీ , ఎం ఎఫ్ ప్రభాకర్ , సెక్యూరిటీ హెడ్ వీరారెడ్డి టీం రిటైడ్ ఉద్యోగులు, డిపో సిబ్బంది వారి బంధువులు, కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గేదెలను కడగడానికి వెళ్లి వ్యక్తి మృతి...

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి:-28 ఎడపల్లి మండలంలోని పులి చెరువులో గురువారం సాలూర మండల కేంద్రానికి చెందిన మంగలి రమేష్ (35) గేదెలను కడగడానికి చెరువు వద్దకు వెళ్లారు. ప్రమాదవశాత్తు అందులో పడి మృతి చెందాడు. ఈ ఘటనపై మృతుడి తండ్రి లక్ష్మణ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎడపల్లి ఎస్ఐ వంశీకృష్ణారెడ్డి తెలిపారు.



## అబ్బురపరిచిన విద్య వైజ్ఞానిక ప్రదర్శన

### - ప్రాథమిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు నీలం సంపత్

వెల్గటూర్ ఫిబ్రవరి 28(తెలంగాణ పత్రిక)వెల్గటూర్ మండలం పాశిగామలోని ప్రభుత్వ పాఠశాల లో విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచి శాస్త్రీయ దృక్పథం అలవర్చుకోవాలని మండల విద్యాధికారి బోనగిరి ప్రభాకర్ అభిప్రాయపడ్డారు. జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని పాశిగామ ప్రాథమిక పాఠశాల జరిగిన వైజ్ఞానిక ప్రదర్శన ఆయన ప్రారంభించారు. ప్రాథమిక స్థాయి విద్యార్థులు తయారుచేసిన అబ్బురపరిచే వర్కింగ్ మోడల్స్ విద్యార్థుల తల్లిదండ్రులను ఉపాధ్యాయులను ఆకర్షించాయి. విజ్ఞాన శాస్త్రం అనేది మానవ జీవితంలో నిత్య కృత్యం. భౌతిక రసాయన జీవశాస్త్ర అంశాలకు సంబంధించి వివిధ రకాల వర్కింగ్ మోడల్స్ ను విద్యార్థు లు తయారుచేసి ప్రదర్శించారు. వాటి గురించి వివరించారు. ఇలాంటి కార్యక్రమాల నిర్వహణ వల్ల విద్యార్థులలో సృజనాత్మకత పెరుగుతుందని తద్వారా, వివిధ రకాల నైపుణ్యాలు మండల విద్యాధికారి పేర్కొన్నారు. ఈ సైన్స్ ఫెయిర్ నిర్వహణకు కృషిచేసిన ప్రధానోపాధ్యాయులు నీలం సంపత్ కుమార్, ఉపాధ్యాయులు మహేష్ లను ఆయన అభినందించారు. కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సురేందర్ స్వామి, అనిల్ కుమార్, గుగ్గిల రవీందర్, గంగరాజం, ఉపాధ్యాయులు గోనె సత్తయ్య, రోజా, క్లస్టర్ రిసోర్స్ పర్సన్ వైద్య వెంకటేశ్వర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు, యువజన సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ని
# మర్యాదపూర్వకంగా కలిసిన నిర్మల్ జిల్లా డిసిసి



నిర్మల్ జిల్లా ప్రతినిధి–తెలంగాణ పత్రిక–ఫిబ్రవరి 28:– ఏఐసిసి కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జి గా నియమితులై తొలిసారిగా గాంధీభవన్ లో జరుగుతున్న తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సమావేశానికి విచ్చేసిన మీనాక్షి నటరాజన్ ని శుక్రవారం నిర్మల్ జిల్లా డిసిసి అధ్యక్షులు కుచాడి శ్రీహరి రావు మర్యాదపూర్వకంగా కలిసి పలు జిల్లా కి సంబంధించిన పాలు పార్టీ అంశాలను చర్చినట్లు జరిగిందని తెలిపారు.



# జాతీయ పసుపు బోర్డు కార్యదర్శిగా ఎన్.భవాని,ఐఏఎస్

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి:–28

వాణిజ్య అండ్ పరిశ్రమల మంత్రిత్వ శాఖ 2017వ బ్యాచ్ నాగాలాండ్ కేడర్కి చెందిన ఎన్.భవాని,ఐఏఎస్ను జాతీయ పసుపు బోర్డు కార్యదర్శిగా నియమించింది.

ఈ మేరకు వాణిజ్య మరియు పరిశ్రమల శాఖ డిప్యూటీ డైరెక్టర్ అరుణ్ కుమార్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. సుగంధ ద్రవ్యాల బోర్డు డైరెక్టర్ (పరిశోధన) డాక్టర్ ఎ.బి. రెమా, సుగంధ ద్రవ్యాల బోర్డు మరియు జాతీయ పసుపు బోర్డు మధ్య కార్యకలాపాలను సమన్వయం చేస్తారు. ఈ విషయాన్ని నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ఎంపీ అరవింద్ తెలియజేశారు.

## పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు
# యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ వాయిస్ సందేశం



**యాదాద్రి జిల్లా భువనగిరి ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 28**: కొద్ది రోజుల్లో ప్రారంభం కానున్న పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఆత్మవిశ్వాసాన్ని నింపే వాయిస్ మెసేజ్ పంపించారు.జిల్లాలోని 192 ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 5,125 విద్యార్థిని విద్యార్థులకు ఏకకాలంలో ఈరోజు రాత్రి 7 గంటలకు వాయిస్ సందేశం పంపించారు.

కొద్ది రోజుల్లో పరీక్షలు ప్రారంభం కానున్నాయని ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు హాజరుకావాలని నిరాశ నిస్పృహలకు దరి చేరనియ్యకుండా ఉండాలని సూచించారు. ప్రణాళిక బద్ధంగా ఏ సమయంలో ఏ రోజులో ఎలా రివిజన్ చేసుకోవాలో నిర్ణయించుకుని ముందుకు సాగాలని తప్పనిసరిగా మంచి మార్కులతో ఉత్తీర్ణులు అవుతారని భరోసా నింపారు.కొద్దిమంది విద్యార్థులు చదువుతున్నాము కానీ గుర్తుండట్లేదని ఆందోళన పడుతుంటారని,ఇష్టంతో ఏకాగ్రతతో చేసే ఏ విషయమైనా గుర్తుంటుందని, ప్రతికూల ఆలోచనలు మాని, పక్కాగా గుర్తుకు వస్తాయనే విశ్వాసంతో ఏకాగ్రతతో చదివితే అన్ని గుర్తుంటాయని తెలిపారు.

అంతేకాకుండా చదివే క్రమంలో ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయవద్దని తగినంత నిద్రపోవాలని మంచి ఆహారం తీసుకోవాలని సూచించారు.

కష్టంతో కాకుండా ఇష్టపడి చదివి అత్యుత్తమ ఫలితాలు సాధించాలని శుభాకాంక్షలు తెలియజేశారు.

దీనిపై ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు హర్షాన్ని వ్యక్తం చేస్తున్నారు.నేరుగా కలెక్టర్ విద్యార్థిని విద్యార్థులందరికీ ఉత్సాహపరిచే సందేశాన్ని పంపించడం ద్వారా మరింత ప్రోత్సాహం అందిందని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు..

# జిల్లా ఎస్పీ ముందు ఇద్దరు మావోయిస్టుల లొంగుబాటు




కామారెడ్డి, ఫిబ్రవరి 28,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి): కామారెడ్డి జిల్లా ఎస్పీ సింధు శర్మ ఎదుట ఇద్దరు మావోయిస్టు సభ్యులు లొంగిపోయారు. ఈ మేరకు శుక్రవారం తన కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో లొంగిపోయిన మావోయిస్టు సభ్యుల వివరాలను ఆమె వెల్లడించారు. పోరు వద్దు...ఊరు ముద్దు, ఆయుధాలను, అజ్ఞాతాన్ని వీడండి, జనజీవన స్రవంతిలో కలవండి, లొంగిపోతే పునరావాసం కల్పిస్తామని ఆమె అజ్ఞాతంలో ఉన్న వారికి హామీ ఇచ్చారు. పోలీస్ శాఖ ప్రజలకు చేస్తున్న వివిధ రకాల సహాయ సహకారాలు, లొంగిపోయిన మావోయిస్టుల పట్ల చూపిస్తున్న ఆదరణను తెలుసుకుని ఇకపై తాము కూడా కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంత జీవితం గడపాలని నిర్ణయించుకొని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చెర్ల గ్రామానికి చెందిన గుర్రాల విజయ్ కుమార్ అలియాస్ ఆకాష్, చత్తీస్ ఘడ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా ఉసూర్ పోలీసు స్టేషన్ పరిధిలోని ఉట్లపల్లి గ్రామానికి చెందిన సారీ బాలకృష్ణ లు లొంగిపోయినట్లు తెలిపారు. గుర్రాల విజయ్ కుమార్ అలియాస్ ఆకాష్ 2022 సంవత్సరంలో హెడ్మా నాయకత్వంలో సీపీఐ మావోయిస్టు పీఎల్జీ ఏ ఫస్ట్ బెటాలియన్ లో పార్టీ మెంబర్ గా చేరినట్లు తెలిపారు.

ఈ సందర్భంగా పార్టీకి కావలసిన వస్తువులను సరఫరా చేసేవాడని ఇలా రెండు సంవత్సరాలు సీపీఐ మావోయిస్టు పార్టీలో సప్లై టీ మెంబర్ గా పని చేశాడని 2024లో అతన్ని టెక్నికల్ టీం మెంబర్ గా తీసుకున్నట్లు తెలిపారు. ఆ తర్వాత నుండి అతను అజ్ఞాతంలోకి వెళ్లి బెటాలియన్లు టెక్నికల్ టీం మెంబర్ గా కొనసాగినట్లు పేర్కొన్నారు. ఇతను 2024 జూన్ లో పుసుగుప్ప సీఆర్పీఎఫ్ క్యాంపు పై దాడి చేసి ఆయుధాలు ఎత్తుకెళ్లాలని ఎత్తించినట్లు తెలిపారు. 2024 జూలై లో జమ్మి గూడా లో పోలీసులకు మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో ఇద్దరు మావోయిస్టులు చనిపోయినట్లు తెలిపారు. సెప్టెంబర్ 2024 లో గుండ్రాజు గూడెం లో పోలీసులకు మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో అందరూ తప్పించుకున్నారన్నారు. 2024 డిసెంబర్ లో పాలగూడ లో పోలీసులకు మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు చనిపోయినట్లు తెలిపారు.

2025 జనవరిలో తమ్మెల్ బట్టి లో పోలీసులకు మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో ఎన్ని మంది మావోయిస్టులు చనిపోయినట్లు తెలిపారు. జనవరి 2025 తుమారెల్ లో మావోయిస్టులకు పోలీసులకు మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో ఒక మావోయిస్టు చనిపోయినట్లు చెప్పారు. 2025 జనవరిలో మల్లంపేట లో పోలీసులకు మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో అందరూ తప్పించుకున్నారన్నారు. 2025 ఫిబ్రవరిలో పెద్ద ఉట్లపల్లి లో పోలీసులకు మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదుర్కొన్న అందరు తప్పించుకున్నారన్నారు. వీటన్నింటిలో కూడా విజయ్ కుమార్ అలియాస్ ఆకాష్ పాల్గొన్నట్లు తెలిపారు. మరో మావోయిస్టు అయినా సోడి బాలకృష్ణ 2018లో చర్ల ఏరియా కమిటీ మలేషియా మెంబర్ గా అరుణ్ డీవీసీ ఆధ్వర్యంలో చేరినట్లు తెలిపారు. 2019లో చర్ల ఏరియా కమిటీ పార్టీ మెంబర్గా శారద ఏసీఎస్ ఆధ్వర్యంలో పని చేసినట్లు తెలిపారు. 2022– 23లో మనుగు ఏరియా కమిటీ ఏసీఎస్ మంగుతు గార్డుగా పని చేసినట్లు చెప్పారు. ఇప్పటివరకు కూడా చర్ల కమిటీ ఏసి మెంబర్ గా పని చేస్తున్నట్లు తెలిపారు.

2019 ఫిబ్రవరిలో కొండపల్లి లో పోలీసులకు మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో అందరూ తప్పించుకున్నారన్నారు. 2020 లో రెంగావ్ లో పోలీసులకు మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో 9 మంది మావోయిస్టులు చనిపోయినట్లు తెలిపారు. 2021 లో కర్రి గుట్ట లో పోలీసులకు మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో పది మంది మావోయిస్టులు చనిపోయినట్లు తెలిపారు. 2022 కొండపల్లి పోలీసులకు మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో అందరూ తప్పించుకున్నట్లు తెలిపారు. 2022లో పుంజారి కాంకెలో పోలీసులకు మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు చనిపోయినట్లు తెలిపారు. 2023లో పాలగూడ లో పోలీసులకు మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో ఇద్దరు మావోయిస్టులు చనిపోయినట్లు తెలిపారు. 2023లో కర్రి గుట్ట లో పోలీసులకు మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో ఒక మావోయిస్టు చనిపోయినట్లు పేర్కొన్నారు. 2024లో ధర్మారం సిఆర్పిఎఫ్ క్యాప్ పై దాడి చేసి ఆయుధాలు ఎత్తుకెళ్లాలని ప్రయత్నించగా ఇందులో ముగ్గురు మావోయిస్టులు చనిపోయినట్లు తెలిపారు. ఈ కేసుల్లో సోడి బాలకృష్ణ ప్రత్యక్షంగా పాల్గొన్నట్లు వివరించారు.

నిషేధిత సీపీఐ మావోయిస్టు పార్టీ సిద్ధాంతాల పట్ల ఆకర్షితులై పార్టీలో చేరిన ఈ ఇద్దరు ఆ పార్టీలో జరుగుతున్న అర్థం లేని హింస, సిద్ధాంత లేమీ తదితర సంఘటనలు చూసి పార్టీపై ఉన్న భ్రమలు తొలగిపోయి వాస్తవాన్ని గ్రహించారన్నారు. సిపిఐ మావోయిస్టు పార్టీ ప్రజలకు దూరమై పతనం అంచున ఉన్నదన్నారు. ఛత్తీస్ గఢ్ లో జరుగుతున్న సంఘటనలను బట్టి అర్థం చేసుకోవచ్చన్నారు. చాలామంది మావోయిస్టులు, మిలీషియా సభ్యులు, సానుభూతిపరులు పార్టీని వదిలేసి వేరే ప్రాంతానికి వెళ్ళిపోతున్నారన్నారు.

**అజ్ఞాతంలో ఐదుగురు మావోయిస్టులు...**

కామారెడ్డి జిల్లా నుంచి ఐదుగురు మావోయిస్టులు అజ్ఞాతంలో ఉన్నట్లు జిల్లా ఎస్పీ సింధు శర్మ తెలిపారు. ఇస్రోజివాడి గ్రామానికి చెందిన లోకేటి చంద్రరావు అలియాస్ పడకాల స్వామి అలియాస్ ప్రభాకర్, మాచారెడ్డి మండలం ఆరేపల్లి గ్రామానికి చెందిన ఎర్ర గొల్ల రవి అలియాస్ దినేష్, ఇస్రోజివాడి గ్రామానికి చెందిన లోకేటి రమేష్, లోకేటి లావణ్య అలియాస్ శాంతి, అడ్లూరు ఎల్లారెడ్డి కి చెందిన లింగయ్య గారి వెంకట్ రెడ్డి లు అజ్ఞాతంలో ఉన్నట్లు తెలిపారు. వీరు కూడా జనజీవ స్రవంతి లోకి రావాలని ఆమె కోరారు. వీరు జనజీవన స్రవంతి లోకి వస్తే ప్రభుత్వ ప్రతిఫలాలు, పునరావాసం, జీవనోపాధి కల్పిస్తామని హామీ ఇచ్చారు. మీడియా సమావేశంలో అడిషనల్ ఎస్పీ నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ కి వచ్చేవారు న్యాయం దొరుకుతుందని రావాలి
# అంతటి నిబద్ధతతో మన పనితనం కనిపించాలి
### పోలీస్ స్టేషన్ ని ఆకస్మికంగా తనిఖీ చేసిన నిర్మల్ జిల్లా ఎస్పీ–డా.జి.జానకి షర్మిల




**నిర్మల్ జిల్లా ప్రతినిధి–తెలంగాణ పత్రిక–ఫిబ్రవరి 28:** ఉదయం జిల్లా ఎస్పీ డాక్టర్ జి.జానకి షర్మిల నర్సాపూర్ (జి) పోలీస్ స్టేషన్ ని తనిఖీ చేసి పోలీస్ స్టేషన్ల పరిసరాలను పరిశీలించారు. అక్కడి పోలీస్ సిబ్బంది నిర్వహిస్తున్న విధులను ఎస్.ఐ లు ఎస్పీ కి వివరించారు. ఈ తనిఖీల్లో భాగంగా పోలీస్ స్టేషన్ల కు చేరుకున్న జిల్లా ఎస్పీ అక్కడి అధికారులకు పలు సూచనలు చేస్తూ పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు న్యాయం జరుగుతుందనే నమ్మకాన్ని ప్రజలకు కలిగించాలని పోలీస్ స్టేషన్ అధికారులకు, సిబ్బందికి సూచించారు. అనంతరం జిల్లా ఎస్పీ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహించే సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిసరాలు, సిసి కెమెరాలు, సిబ్బంది పని తీరును పరిశీలించడంతో పాటు పెండింగ్లో తీవ్రమైన నేరాల సి.డి ఫైల్స్, స్థిరాస్థి చోరీలు, ఐటీ కేసుల ప్రస్తుత స్థితిగతులపై రికార్డులను తనిఖీ చేశారు. అలాగే పోలీస్ స్టేషన్ పరిధిలో కల నేర ప్రవృత్తి కల వారిని ప్రతి రోజు తనిఖీ చేయాలని, అలాగే ఆస్తి నేరాలకు పాల్పడే వారిపై నిఘా పెట్టాలని, పోలీస్ స్టేషన్ల పరిధిలో తిరిగే అనుమానితుల సమాచారాన్ని సేకరించాలని సిబ్బంది అంకితభావంతో విదులు నిర్వర్తించాలని కష్టంలో పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు పోలీసులు స్వాంతన చేకూర్చాలని, పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తిస్తూ వారి ఇచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలియజేశారు. అలాగే ప్రజలు వాహనాలు నడిపేటప్పుడు ట్రాఫిక్ నియామాలు పాటించాలని తాగి వాహనాలు నడపవద్దని అన్నారు. అలాగే బ్లూ కోట్స్, పెట్రోల్ కార్స్ నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని మరియు డయల్ 100 కాల్స్ వచ్చిన వెంటనే తక్షణమే స్పందించి సంఘటన స్థలానికి చేరుకొని బాధితులకు న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ స్టేషన్ అధికారులు, సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ తో ఏఎస్పీ రాజేష్ మీన, నిర్మల్ గ్రామీణ సీఐ కృష్ణ, నర్సాపూర్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ సాయి కిరణ్ మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఓబి కార్మికుడి దారుణ హత్య



పినపాక, ఫిబ్రవరి 28(తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లాహొమణుగూరు ఏరియాలోని ఆఫ్ లోడింగ్ పనులు నిర్వహించే దుర్గా కంపెనీలో మెకానిక్ హెల్పర్ గా పనిచేసే ముని ప్రసాద్ బిస్కర్మ (32) అనే వ్యక్తిని దారుణంగా హత్య చేశారు. మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని గాంధీనగర్ చర్చి సమీపంలో శుక్రవారంహొ మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు. సమాచారం అందుకున్న మణుగూరు పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని హత్యకు సంబంధించిన వివరాలను సేకరిస్తున్నారు. గుర్తు తెలియని దుండగులు ప్రసాద్ ను బలమైన బండరాయితో కొట్టి హత్య చేసినట్లుగా పోలీస్ లు గుర్తించారు. మృతుడు మధ్యప్రదేశ్ రాష్ట్రం సిద్ధి జిల్లా గోహరి గ్రామానికి చెందిన వ్యక్తిగా గుర్తించారు.హొ కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## అంతర్జాతీయ సైన్స్ డేను ఘనంగా నిర్వహించిన
# గురుకుల పాఠశాల విద్యార్థులు





(తెలంగాణ పత్రిక ప్రతినిధి సదాశివపేట ఫిబ్రవరి 28): సంగారెడ్డి జిల్లా మండలంలో కొత్లాపూర్ గ్రామంలో బీసీ గురుకుల రెసిడెన్షియల్ స్కూల్అండ్కాలేజ్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ సైన్స్డే దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు

విద్యార్థులు ఇలాంటి ప్రయోగా లు చేస్తున్నారని విద్యార్థులు సైన్స్ పట్ల మక్కువ మరింత పెంచుకోవాలని తద్వారా మరిన్ని ఆవిష్కరణలు చేయవచ్చని ఆవిష్కరణ ద్వారా ప్రజలకు మరింత సౌకర్యం ఏర్పడుతుందని ఈ సందర్భంగా ఉపాధ్యాయులు పేర్కొన్నటువంటి పరిస్థితి విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియజేశారు. విద్యార్థులు సైన్స్ పట్ల ఉన్నటువంటి ఆసక్తిని ఉపాధ్యాయులు గుర్తించి వారికి తగిన ప్రోత్సాహం అందించడంతో విద్యార్థులు ఇలాంటి ప్రయోగాలు చేస్తున్నారని ముందు రాబోయే రోజుల్లో విద్యార్థులు సైన్స్ పట్ల మక్కువ మరింత పెంచుకోవాలని తద్వారా మరిన్ని ఆవిష్కరణలు చేయవచ్చని ఆవిష్కరణ ద్వారా దేశానికి, రాష్ట్రానికి, మన ప్రాంతానికి పలు రంగాల్లో మరిన్ని సేవలందించే అవకాశం ఉంటుందని, ప్రజలకు ఆవిష్కరణ ద్వారా మరింత సౌకర్యం ఏర్పడుతుందని ఈ సందర్భంగా ఉపాధ్యాయులు పేర్కొన్నటువంటి పరిస్థితి ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కె.స్రవంతి, వైస్ ప్రిన్సిపాల్ జి. మహేశ్వరి, క్లాస్ టీచర్ మునియమ్మ, విద్యార్థులు రుమాండ్ల విశాలాక్షి మరియు తోటి బాల బాలికలు విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## జెడ్ పి హెచ్ ఎస్ హైస్కూల్ వెల్ జర్లలో
# సైన్స్ డే గ్రాండ్ సెలబ్రేషన్స్
### ఆధ్యాధునిక పరికరాలు సొంతంగా తయారు చేసి ఆకట్టుకున్న విద్యార్థులు
### స్కూల్ హెడ్మాస్టర్ సుఖేందర్ రెడ్డి గారు విద్యార్థుల పట్ల ప్రశంసల వర్షం



**తెలంగాణ పత్రిక: షాద్ నగర్ ఫిబ్రవరి 28:** షాద్ నగర్ నియోజకవర్గంలో ఫరూక్ నగర్ మండలంలోని వెల్ జర్ల గ్రామంలో జెడ్ పి హెచ్ ఎస్ హై స్కూల్ పాఠశాలలో ఈరోజు విజ్ఞాన శాస్త్ర దినోత్సవం (సైన్స్ డే) సందర్భంగా విద్యార్థులు సైన్స్ కి సంబంధించిన పరిశోధనలు వారే సొంతంగా పరికరాలు సమకూర్చుకొని ఒక శాస్త్రవేత్తలు లాగా వాటిని తయారు చేసి అది ఎలాంటి ప్రయోజనాలు ప్రయోగాలకు ఉపయోగపడుతుందో వాటి గురించి ఉపాధ్యాయ బృందానికి వివరిస్తూ ఆ విద్యార్థులు ఎంతో ఉపయోగాత్మకంగా తయారుచేసిన ఈ పరికరాలను చూపిస్తూ ఆకట్టుకున్నారు. అదేవిధంగా ఈ గ్రామంలో ఇలాంటి విద్యను ఇంకా ఎంతో ముందుకు మండల స్థాయి జిల్లాస్థాయి రాష్ట్రస్థాయి మరియు జాతీయస్థాయిలో కూడా ఈ విద్యార్థులు వాళ్ళ యొక్క ప్రతిభను కొనసాగించాలిఅంటే మాకు కొంత ప్రభుత్వం పరంగామరియు గ్రామపరంగా అవకాశాలకుఎదురుచూస్తున్నామని వారువ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలోవిద్యార్థులు, విద్యార్థినీలు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

## సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి: ఎస్సై ఆంజనేయులు

కామారెడ్డి, ఫిబ్రవరి 28,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కల్లు డిపో లతో పాటు దుకాణాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని కామారెడ్డి జిల్లా భిక్కనూరు ఎస్సై ఆంజనేయులు సూచించారు. భిక్కనూరు పోలీస్ స్టేషన్ లో కల్లు దుకాణాల యజమాలతో ఆయన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛమైన కల్లు విక్రయించాలని సూచించారు. ఎంతో మంది కల్లు తాగిదొంగతనాలకు పాల్పడుతున్నారన్నారు. ఈ విషయంలోకల్లు దుకాణ నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకొని సిసి కెమెరాలు ఏర్పరచుకోవాలని సూచించారు.



## తప్పు పోయిన వ్యక్తిని గుర్తించి పట్టుకున్న కానిస్టేబుల్



కామారెడ్డి, ఫిబ్రవరి 28,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి): కామారెడ్డి జిల్లా కేంద్రం లోని గ్రంథాలయం దగ్గర శుక్రవారం రామారెడ్డి పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ సాయిలుకి తప్పి పోయిన వ్యక్తి కనిపించడం తో గుర్తించారు. వెంటనే హనుమంతు కిష్టయ్య కుటుంబానికి సమాచారం ఇచ్చారు. వెంటనే కుటుంబ సభ్యులు చేరుకొని తప్పు పోయిన కిష్టయ్యను గుర్తించి ఇంటికి తీసుకెళ్లారు. వారు కానిస్టేబుల్ సాయిలు కి కృతజ్ఞతలు తెలిపారు.

### ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల సందర్భంగా 2కే రన్ ర్యాలీని ప్రారంభించిన

# అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

## మహిళా సాధికారితకు బ్యాంకులు అనేక రకాలుగా చేయూత




నిర్మల్ జిల్లా ప్రతినిధి–తెలంగాణ పత్రిక–ఫిబ్రవరి 28:– రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం పట్టణంలోని ఆర్డిఓ కార్యాలయం నుంచి ఎన్టీఆర్ మినీ స్టేడియం వరకు 2కేరన్ నిర్వహించారు. ఈ2కేరన్‌ను స్థానిక సంస్థల అదనపుకలెక్టర్ ఫైజాన్ అహ్మద్ జెండా ఊపి ప్రారంభించారు. మహిళల్లో ఆర్థికఅక్షరాస్యత పెంపొందించే విధంగాఅవగాహన కల్పించేలా నినాదాలు చేస్తూ ఈ2కేరన్ ర్యాలీ ఎన్‌టి ఆర్ స్టేడియం వరకు కొనసాగింది.

అనంతరం స్టేడియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఫిబ్రవరి 24 నుంచి 28 వరకు జిల్లాలో ఆర్బీఐ ఆర్థిక అక్షరాస్యత వారోత్సవాలు నిర్వహించుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం బ్యాంకుల ద్వారా మహిళలను అన్ని రంగాల్లో పరిపుష్టం చేయడమే అన్నారు. మహిళా సాధికారితకు బ్యాంకులు అనేక రకాలుగా చేయూతను అందిస్తున్నాయని తెలిపారు. ఆయా పథకాలకు, రుణాలకు అర్హులైన మహిళలందరూ వాటిని సద్వినియోగపరచుకొని ఆర్థికంగా ఎదగాలన్నారు. మహిళలకు సంబంధించిఆర్థిక అంశాలతో ముడిపడి ఉన్న అన్ని రకాల పథకాలపై అధికారులు మహిళలకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. స్వయం సంఘాలకు చేయూతనివ్వడానికి ఎన్నో రకాల పథకాలు ఉన్నాయని, మహిళా సాధికారిత సాధించడానికి ఈ పథకాలు ఎంతగానో తోడ్పడతాయని తెలిపారు. మహిళలకు పొదుపుపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. బ్యాంకుల సహకారంతో మహిళలు వాణిజ్య, వ్యాపార రంగాల్లో రాణించగలుగుతున్నారని తెలిపారు. వివిధ వర్గాల మహిళలు, ట్రాన్స్ జెండర్లు బ్యాంకు ఖాతాలు కలిగి ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్, జెడ్పి సీఈవో గోవింద్,మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, మెప్మా పీడీ సుభాష్, వెనుకబడిన తరగతుల అధికారి రాజేశ్వర్ గౌడ్, సిడిపిఓ నాగలక్ష్మి, ఎస్బిఐ చీఫ్ మేనేజర్ అశోక్ కుమార్, ఎస్.హెచ్.జి ల మహిళలు, బ్యాంకర్లు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని జిల్లాలో అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలి-కలెక్టర్ అభిలాష అభినవ్

### ముస్లిం సోదరులు ఉపవాసం ఉండే సమయాల్లో వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు



నిర్మల్ జిల్లా ప్రతినిధి–తెలంగాణ పత్రిక–ఫిబ్రవరి 28:– శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రంజాన్ మాసంలో తీసుకోవాల్సిన చర్యలపై అధికారులు, ముస్లిం మత పెద్దలతో ఎస్పీ జానకి షర్మిల తో కలిసి ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మార్చి 2 నుంచి రంజాన్ మాసం ఉపవాసాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో మసీదుల దగ్గర నిరంతరం ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలను నిర్వహించాలని, మసీదుల పరిసర ప్రాంతాల్లో ఎప్పటికప్పుడు బ్లీచింగ్ పౌడర్ ను చల్లాలి సూచించార. ప్రార్థనాసమయాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలన్నారు. త్రాగునీరు అందుబాటులో ఉంచాలని, ప్రార్థనా సమయాల్లో విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు దుకాణ సముదాయాలను అదనపు సమయాల్లో తెరిచి ఉండే విధంగా అనుమతించడం జరుగుతుందన్నారు. ముస్లింల సహాయార్థం టోల్ ఫ్రీ నంబరును ఏర్పాటు చేస్తామని తెలిపారు. రంజాన్ మాసంలో ముస్లింలకు ఏవైనా సమస్యలు ఎదురైతే అధికారులు త్వరితగతిన స్పందించి, వారి సమస్యలను పరిష్కరించాలన్నారు. రంజాన్ పండుగనాడు అన్ని ఈద్గాలలో ప్రార్థనలు చేసుకునేందుకు వీలుగా తగు చర్యలు చేపట్టాలన్నారు. ఈద్గాలలో త్రాగునీరు, షామియానాలు, ఇతర ఏర్పాట్లను చేయాలని ఆదేశించారు. ఈద్గా పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచాలని, అన్ని మతాల పండుగలను సహోదర భావంతో జరుపుకోవాలని కలెక్టర్ కోరారు. జిల్లా ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ, రంజాన్ మాసంలో ముస్లింలకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. మసీదుల వద్ద ప్రార్థనా సమయాల్లో ట్రాఫిక్, పార్కింగ్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా దుకాణాలను అదనపు సమయాల్లో తెరిచి ఉంచేందుకు అనుమతులు ఇస్తామన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, అదనపు ఎస్పీ ఉపేంద్ర రెడ్డి, మైనారిటీ సంక్షేమ అధికారి మోహన్ సింగ్, మున్సిపల్ కమిషనర్లు జగదీశ్వర్ గౌడ్, జాదవ్ కృష్ణ, రాజేష్ కుమార్, ముస్లిం మత పెద్దలు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సర్వే వివరాలను ఆన్లైన్ లో పక్కాగా నమోదు చేయాలి :జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్




పాలకుర్తి ఫిబ్రవరి 28(తెలంగాణ పత్రిక): శుక్రవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ తో కలిసి ఎంపీడీఓలతో డేటా ఎంట్రీ ప్రక్రియపై టెలీ కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల (సమగ్ర ఇంటింటి కుటుంబ) సర్వేలో వివరాలను నమోదు కాని కుటుంబాల కోసం ఈ నెల 16 నుంచి 28 వరకు మరోసారి జరిగిన సర్వేలో భాగంగా వచ్చిన వివరాలను వెంటనే ఆన్లైన్ లో నమోదు చేయాలన్నారు.మున్సిపాలిటీ పరిధిలో, అలాగే మండలాల వారీగా ఎన్ని దరఖాస్తులు వచ్చాయని? వచ్చిన దరఖాస్తులకు సంబంధించి సర్వే పూర్తి అయ్యిందా? లేదా? అని కలెక్టర్ పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) కార్యాలయం, ప్రజాపాలన సేవా కేంద్రాలు, టోల్ ఫ్రీ నంబర్ ద్వారా, అలాగే ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులకు సంబంధించిన వివరాలను వెంటనే ఆన్లైన్ లో నమోదు చేయాలని ఆదేశించారు. అనంతరం ఇందిరమ్మ ఇళ్లకి సంబంధించి కలెక్టర్ మాట్లాడుతూ.. ఎల్1, ఎల్2, ఎల్3 జాబితాలను త్వరగా పరిశీలన పూర్తిచేసి, గ్రామాల వారీగా తుది జాబితాను తయారు చేయాలన్నారు. జాబితాలో ఏమైనా మార్పులు, చేర్పులు ఉంటే ఖచ్చితమైన కారణాలు ఉండాలన్నారు. అర్హుల వివరాలు మాత్రమే ఉండాలని, ప్రభుత్వం నిర్దేశించిన నియమాలకు అనుగుణంగా జాబితాలను తయారు చేయాలని, నిబంధనలను పాటించకుండా అనర్హులను జాబితాలో చేరిస్తే ఆయా పంచాయతీ కార్యదర్శులపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఈ సమీక్షలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, హౌసింగ్ పీడీ మాతృ నాయక్, ఎంపిడిఓలు, తదితరులు, పాల్గొన్నారు.

# సైకిళ్లు సిద్ధం..తీసుకెళ్లడానికి మీరు సిద్ధమా??



యాదాద్రి భువన జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 28 యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రభుత్వ విద్యాసంస్థల్లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు 70సైకిళ్ళు ఇవ్వడానికి జిల్లా యంత్రాంగం సిద్ధంగాఉందని మంచి మార్కులు సాధించి అట్టి సైకిళ్లను తీసుకెళ్లడానికి కష్టపడి చదివి సిద్ధమవ్వాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు కోరారు. 192 ప్రభుత్వ విద్యాసంస్థల్లో 10వ తరగతి చదువుతున్న 6074 మందివిద్యార్థిని,విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో చద వాలని అత్యధిక మార్కులు తెచ్చుకున్న 70మంది విద్యార్థినీ,విద్యార్థుల కుసైకిల్స్ ఇవ్వడమే కాకుండా జిల్లా కలెక్టరేట్లో వారిని, వారి తల్లిదండ్రులను పిలిచి సన్మానం చేస్తామని కలెక్టర్ తెలిపారు.

మరియు నిర్మాణ్ యాజమాన్యానికి కలెక్టర్ గారు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో %ఖూజూ% ,నిర్మాణ్ ప్రతినిధులు, అడిషనల్ కలెక్టర్ గంగాధర్,డీఈవో సత్యనారాయణ,ఎంఈఓ లు తదితరులు పాల్గొన్నారు

# బోర్గాం(పి) జడ్పీహెచ్ఎస్ లో ఘనంగా సైన్స్ దినోత్సవం





**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి28**
నిజామాబాద్ నగరంలోని బోర్గాం(పి) జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు.
ఈ సందర్భంగా పాఠశాలలో సైన్స్ ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశారు. విద్యార్థులు ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో హైడ్రాలిక్ పవర్ జనరేటర్, సిస్మోగ్రాఫ్, డెన్సిటీ, సోలార్ ఎక్లిప్స్, ఫ్యాన్ విత్ క్యాప్ తదితర ఎగ్జిబిట్స్ ప్రదర్శించారు. కార్యక్రమంలో స్కూల్ హెడ్ మాస్టర్ శంకర్, సైన్స్ ఉపాధ్యాయులు వినోద్, వేణు, అమ్మాజీ, సంధ్య, అనుపమ, శ్రీనివాస్, శ్యాంప్రసాద్, గంగాధర్ తదితర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్‌కు అభినందనలు

కరీంనగర్ తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 28: స్థానిక వివేకానంద డిగ్రీ మరియు పీజీ కళాశాలకు చెందిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ సార్వ లావణ్య కక్కెర్ల సాయిరాం బెంగళూరు లో జరిగిన జాతీయ సమైక్యత శిబిరాని ముగించుకొని వచ్చిన సందర్భాన్ని పురస్కరించుకొని ఈ రోజు కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ వి ఆగంరావు గారు విద్యార్థులను అభినందించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిహెచ్ శ్రీనివాస్ గారు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ శ్రీనివాస్ గారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మా కళాశాల నుండి ఎన్ఎస్ఎస్ వాలంటీర్ ఎంపికావడం సర్వసాధారణం అని, ఇది మా యొక్క ప్రోగ్రాం అధికారుల మరియు ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ నియమ, నిబద్ధతను, అంకితభావాన్ని తెలియజేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్సును కళాశాల కరస్పాండెంట్ వి. ఆగం రావు ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాస్, ఏ సి ఓ బి సంపత్ కుమార్ ఏవో బి శ్రవణ్ కుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు ధనపురి సాగర్, బి. మహేష్ వివిధ విభాగాధిపతులు అధ్యాపకులు అభినందించారు.

# రావుస్ స్కూల్ సంగారెడ్డిలో విద్యార్థులు చదువుతోపాటు పరిశోధనలపై నైపుణ్యం సాధించాలి

సంగారెడ్డి , ఫిబ్రవరి 28, (తెలంగాణ పత్రిక). సంగారెడ్డి జిల్లా కేంద్రంలో రావుస్ పాఠశాలలో ప్రైమరి స్కూల్ లో సైన్స్ డే సందర్భంగా విద్యార్థులు సైన్స్ మ్యాస్ సంబంధించిన తయారు చేసివాటిని ప్రదర్శించారు. ఈ సందర్భంగా రావుస్ పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు పరిశోధనల పై నైపుణ్యం సాధించాలన్నారు.
విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. పాఠశాల సందర్శించిన విద్యార్థుల తల్లిదం డ్రులు,మేధావులు వాటినిచూసి విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు తయారుచేసిన పరికరాలు పలువురుని ఆకట్టుకున్నాయి. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహక బహు మతులు



అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సపల్‌తో పాఠశాల ఉపాధ్యాయులు పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రఘు కుటుంబాన్ని పరామర్శించిన, ఎంజెఎఫ్ జాతీయ అధ్యక్షుడు దాసు

సూర్యాపేట జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 28 (తెలంగాణ పత్రిక) : సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్టు పడిశాల రఘు ఇటీవల మృతి చెందడంతో.. శుక్రవారం రఘు నివాసానికి చేరుకొని రఘు కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా మాదిగ జర్నలిస్టుల జాతీయ అధ్యక్షుడు దాసు మాట్లాడుతూ... కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా జర్నలిస్టుల తరఫున ముందుండి ఎన్నో సామాజిక సేవ కార్యక్రమాలు చేపట్టాడని అలాగే మాదిగ జర్నలిస్టులకు రాష్ట్ర నాయకుడిగా ఎన్నో సేవలందించారంటూ ఈ సందర్భంగా గుర్తు చేశారు. రఘు కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు. పడిశాల రఘు మృతి పట్ల ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ కూడా తీవ్ర విచారం వ్యక్తం చేశారని తెలిపారు. రఘు కుటుంబాన్ని పరామర్శించేందుకు మంద క్రిష్ణ మాదిగ కూడా సిద్ధంగా ఉన్నారని త్వరలోనే రఘు కుటుంబాన్ని పరామర్శిస్తారని ఈ సందర్భంగా తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మాదిగ జర్నలిస్టులు మరియు ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాలు నాయకుల ందరూ రఘు కుటుంబానికి అండగా ఉన్నారని ఈ సందర్భంగా తెలిపారు అనంతరం హుజూర్ నగర్ నియోజకవర్గ లో బైక్ మీద నుండి వెళ్తుండగా ఇటుక రాయి ఎక్కి స్కిడ్ అయి కిందపడి కాలికి బలమైన గాయంతో చికిత్స పొందుతూ తన ఇంట్లో రెస్ట్ తీసుకుంటున్న ఎంజెఎఫ్ సూర్యాపేట సంయుక్త కార్యదర్శి కొమ్ము మహేష్ ను పరామర్శించారు,ఆరోగ్య విషయంలో చాలా జాగ్రత్తలు పాటించాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఎం జె ఎఫ్ రాష్ట్ర నాయకులు కోట రాంబాబు, బంక వెంకట్ రత్నం, పిడమర్తి గాంధీ, జిల్లా నాయకులు బొంగారాల మట్టయ్య, తోటపల్లి నాగరాజు, హుజూర్ నగర్ నియోజకవర్గ అధ్యక్షుడు బయ్యారపు రవీంద్ర, నియోజకవర్గ నాయకులు చెరుకుపల్లి శ్రీకాంత్,సత్యరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల కండ్లు కప్పి ఇసుక అక్రమ రవాణా..?

కామారెడ్డి, ఫిబ్రవరి28,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి/ కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలం మద్దికుంట రెడ్డి పేట గ్రామాల మధ్య అటవీ ప్రాంతంలో అక్రమంగా ఇసుక అక్రమ రవాణా జరుగుతున్నట్లు తెలుస్తుంది అటవీశాఖ అధికారుల కల్లుగప్పి అడవిలో ఇసుక అక్రమ రవాణాకు అక్రమార్కు లు తెరలేపుతున్నట్లు విమర్శలు వినిపిస్తున్నాయి. ఇసుక అక్రమ రవాణా దారులు ఇసుకను ట్రాక్టర్ల కొద్దీ డంపు చేసి నిల్వ చేస్తున్నారు ఇక్కడ నుండి అవసరమైన వారికి రాత్రివేళ డబ్బులు తీసుకుని అక్రమ రవాణా చేస్తున్నారు ఈ విషయం తెలిసిన అధికారులు తెలియనట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి.
ఒకవైపు ప్రభుత్వం ఇసుక మాఫియాకు అడ్డుకట్ట వేసేందుకు చర్యలు చేపడుతున్న ఇక్కడ మాత్రం నిబంధనను పట్టించుకోవడంలేదని విమర్శలు తినవస్తున్నాయి ఇసుక తీసుకొచ్చేందుకు అటవీ ప్రాంతంలో



ఉన్న చెట్లను నరికి వేసిన అధికారులు వారిపై చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యారని గ్రామస్తులు యువకులు, ఆరోపిస్తున్నారు.
అక్రమ ఇసుక రవాణాను అరికట్టవలసిన బాధ్యత అధికారులపై ఉందని యువకులు అంటున్నారు.

### ఎస్బిఐ ఉద్యోగుల

# డిమాండ్లను వెంటనే నెరవేర్చాలి

## బ్యాంకు ముందు నిరసన వ్యక్తం చేసిన బ్యాంకు సిబ్బంది




తెలంగాణ పత్రిక ప్రతినిధి/ నేలకొండపల్లి ఎస్బిఐలో ఉద్యోగుల డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని కోరుతూ నెలకొండపల్లిలోని ఎస్బిఐ బ్యాంక్ ముందు శుక్రవారం ఉద్యోగులు నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్యాంకులో ఉద్యోగస్తుల కొరత ఉంది దానికోసం అన్ని బ్యాంకింగ్ బ్రాంచ్ లో ఎక్కడెక్కడ అయితే రిక్రూమెంట్ కావాలో సరిపడా స్టాఫ్ ని వెంటనే నియమించాలన్నారు బ్యాంకులకు వారంలో ఐదు రోజులు మాత్రమే పని చేసే విధానాన్ని గా బ్యాంకింగ్ ని త్వరలో ఇంప్లిమెంటేషన్ చేయాలన్నారు ఐబీఏ ఇచ్చిన రేసి డ్యూయల్, ని క్లియర్ చేయాలని కోరారు గ్రా ట్యూటీ యాక్ట్ నీ ఇంక్రీజ్ చేసి సీలింగ్ ని 25 లక్షల వరకు పెంచాలనీ బ్యాంక్ సిబ్బంది నిరసన వ్యక్తం చేశారు ఈ ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఎస్బిఐ శాఖ బ్రాంచ్ మేనేజర్ బి వెంకటేశ్వర్లు, ఫీల్డ్ ఆఫీసర్ సత్య, సర్వీస్ మేనేజర్ ఎస్బిఐ యూనియన్ లోకల్ సెక్రెటరీ, నరసింహారావు, మరియు బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు

## విశ్వభారత్ గ్లోబల్ స్కూల్లో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం



తుర్కపల్లి ,ఫిబ్రవరి 28 (తెలంగాణ పత్రిక)తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామ పరిధిలో గల విశ్వ భారతి గ్లోబల్ స్కూల్లో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా విద్యార్థులు తయారు చేసిన విజ్ఞాన శాస్త్ర కృత్యాలను ప్రదర్శించారు.ఈ ప్రదర్శనను తిలకించిన విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు .ఈ సందర్భంగా క్విజ్, వకృత్వము, వ్యాసరచన పోటీలను నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు ప్రశంస పత్రము, మెడల్స్ ను అందజేశారు .ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ దశరథ గౌడ్, డైరెక్టర్ ప్రతిమ, ప్రిన్సిపాల్ సకినాల వెంకటేశ్వర ప్రసాద్, ఉపాధ్యాయులు సంతోషి, రాధా, రాజేశ్వరి, శైలజ, కల్పన, శిరీష లావణ్య, జకియా ,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు డాక్టర్. బానోతు సారంగపాణి



నల్లబెల్లి ఫీబ్రవరి 28 (తెలంగాణ పత్రిక) కొండాపూర్ గ్రామానికీ చెందిన బోడ వీరన్న – విజయ దంపతుల కూతురు రమ్య శ్రీ – మోహన్ లాల్ ల వివాహనికి హాజరై నూతన వధూ వరుల ఆశీర్వదించిన బిఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు డాక్టర్. బానోతు సారంగపాణి వీరి తో పాటు బిఆర్ ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు కొండా కుమార్ , మాజీ సర్పంచ్ గువ్వ రాజు , ఊరటి అమరేందర్ ,మాజీ మండల కొ ఆప్షన్ మెంబర్ మసూద్ ,మాజీ ఎంపీటీసీ గుగులోతూ సారయ్య , సపావత్ దేవ్ సింగ్ , మూడు చెక్కల పల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు మూడు మంజీ లాల్ , మాజీ ఉప సర్పంచ్ ఇస్లావత్ రవి నాయక్ ,గ్రామ పార్టీ యూత్ అధ్యక్షుడు ఉడుత శ్రీకాంత్ , కొండా ఆనంద్ ,కల్లూరి భిక్ష పతి , లక్క నవీన్ ,తది తరులు నూతన వధూ వరులను ఆశీర్వదించారు.

## వాసవి సీనియర్ సిటిజన్స్ క్లబ్ సూర్యాపేట ఆధ్వర్యంలో అన్నదానం



మునగాల – ప్రతినిధి, ఫిబ్రవరి 28, (తెలంగాణ పత్రిక)వాసవి సీనియర్ సిటిజన్స్ క్లబ్ సూర్యాపేట అధ్యక్షులు చింత వెంకన్న మాతృమూర్తి అనంతలక్ష్మి జ్ఞాపకార్థం ఆమె వర్ధంతి సందర్భంగా ముకుందాపురంలోని ఇందిరా అనాథ వృద్ధాశ్రమంలో శుక్రవారం అన్నదాన కార్యక్రమము నిర్వహించారు. వృద్ధాశ్రమంలో అనాధలు భోజనం చేసేటప్పుడు చెట్ల యొక్క ఆకులు పడుతున్నాయని ఆలోచించి రు. ఐదు వేల విలువగల షాడో గ్రీన్ కార్పెట్ వృద్ధాశ్రమానికి అందించారు. గుడుగుంట్ల గురువమ్మ దాతృత్వంలో అందరికీ అరటి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చింతా వెంకన్న, కార్యదర్శి గుండా అశోక్, ఐపిసి గుడుగుంట్ల విద్యాసాగర్, క్యాబినెట్ సెక్రెటరీ బికుమల్ల కృష్ణ, రీజియన్ చైర్మన్ గుమ్మడి వెల్లి శ్యాంసుందర్, జోన్ చైర్మన్ గుమ్మడవెల్లి శ్రీకాంత్, గౌరవ సలహాదారులు కందిబండ సూరయ్య, అక్కెనపల్లి సత్యానారాయణ, గుడుగుంట్ల లక్ష్మి, టాస్కా అధ్యక్షులు ఆరే రామకృష్ణారెడ్డి ఇంకా ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## భాష్యం విద్యా మందిరంలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు

వెల్దుర్తి మండల ప్రతినిధి ఫిబ్రవరి28 తెలంగాణ పత్రికమెదక్ జిల్లా వెల్దుర్తి మండలం లో భాష్యం విద్యా మందిరంలో జాతీయ సైన్స్ దినోత్సవం పురస్కరించుకొని స్కూల్ కరస్పాండెంట్ గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో సైన్స్ ఎగ్జిబిషన్ ప్రారంభించడం జరిగింది. అందులో భాగంగా సైన్స్ టీచర్ శిరీష గౌడ్ పిల్లలకు విజ్ఞాన శాస్త్రం అనేది మానవ జీవితంలో నిత్య కృత్యం భౌతిక రసాయన జీవశాస్త్ర అంశాలకు సంబంధించి వివిధ రకాల మోడల్స్ ను విద్యార్థులు తయారుచేసి ప్రదర్శించారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల విద్యార్థుల్లో సృజనాత్మకత పెరుగుతుందని తద్వారా వివిధ రకాల నైపుణ్యాల వల్ల విద్యార్థులకు అవగాహన పెరుగుతుంది. ప్రాజెక్టులను ప్రదర్శింపజేసి అందులో ఉన్నత స్థాయి విద్యార్థులను ఎంపిక చేయడం జరిగింది ప్రథమ బహుమతి ఆరో తరగతి ప్రభుదాస్ కు, ద్వితీయ బహుమతి ఆరో తరగతి శ్రీవత్సకు, తృతీయ బహుమతి మూడవ తరగతి శ్రీహర్ష నీ ఎంపిక చేయడం జరిగిందని ప్రిన్సిపల్ దీపక్ తెలిపారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# పెబ్బేరుకు 30 పడగల దవఖాన జీవో కాఫీ విడుదల చేసిన ఎమ్మెల్యే మేఘారెడ్డి

### - ముఖ్యమంత్రి చేత భూమి పూజ - సంతోషం వ్యక్తం పరిచినచేసిన కాంగ్రెస్ శ్రేణులు

పెబ్బేరు ఫిబ్రవరి28 ( తెలంగాణ పత్రిక): వనపర్తి నియోజకవర్గంలోని పెబ్బేరు మండల కేంద్రానికి 30 పడగల ఆసుపత్రి మంజూరు అయినట్టు అట్టి జీవో కాపీని శుక్రవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో విడుదల చేశారు.ఈ సందర్భంగా పెబ్బేరు మండల కాంగ్రెస్ నాయకులు మార్కెట్ యార్డ్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.పెబ్బేరు పట్టణానికి 30 పడకల ఆసుపత్రి మంజూరు చేసినందుకు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి కాంగ్రెస్ నాయకులు కృతజ్ఞతలు చేశారు. జాతీయ రహదారిపై తరచుగా రోడ్డు ప్రమాదాలు అవుతుండటం వల్ల పెబ్బేరులో 30 పడకల ఆసుపత్రి అవసరమని తూడి మేఘారెడ్డి మంజూరు చేయడం జరిగిందని,14 నెలల నుంచి పెబ్బేరు మండలానికి నిధులలో ప్రత్యేకమైన పెద్దపీట వేయడం జరుగుతుందని,పెబ్బేరు మండలంపై ప్రత్యేక దృష్టి సాధించి పెబ్బేరు మండలానికి 30 పడకల ఆసుపత్రి మంజూరు చేయించినందుకు ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజ నర్సింహ్మా,నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లు రవికి ప్రత్యేక చొరవ తీసుకొని ఆసుపత్రి మంజూరుకు కృషి చేసిన స్థానిక ఎమ్మెల్యే



మేఘారెడ్డికి మండల కాంగ్రెస్ నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.త్వరలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా భూమి పూజ కార్యక్రమం జరుగుతుందని వారు తెలియజేశారు.కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్,మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ఎద్దుల విజయ వర్ధన్ రెడ్డి,రంగాపురం రాంచంద్రారెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్, సురేందర్ గౌడ్,బూరమోని రాములు యాదవ్,యుగేందర్ రెడ్డి,మాజీ డైరెక్టర్ రాములు తదితరులు పాల్గొన్నారు

## మానవునికి ఆదునికేతవైపు

# అడుగులు వేయించింది దర్జీలే

### - వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకొని ఆర్థికాభివృద్ధి సాధించాలి- టైలర్ వృత్తిదారులను ప్రభుత్వం ఆదుకోవాలి- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా



కొత్తగూడెం టౌన్ ఫిబ్రవరి 28 ( తెలంగాణ పత్రిక) ఆది మానవున్నీ తన నైపుణ్యంతో ఆదునికేతవైపుఅడుగులువేయించింది దర్జీలేనని, వారికి తగిన గుర్తింపు ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. టైలర్స్ దే సందర్భంగా శుక్రవారం రామవరం సెంటర్లో ఏర్పాటు చేసిన ఉత్సవంలో పాల్గొని టైలర్లకు శుభాకాంక్షలు తలిపారు, కేకును కట్ చేసి స్వీట్లు పంపిణి చేశారు. అనంతరం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృత్తులపై ఆధారపడి జీవిస్తున్నపేద వర్గాలు తమ వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకొని ఉన్నతంగా ఎదగాలని అన్నారు. వస్త్ర వ్యాపారంలో కార్పొరేట్ సంస్థలు అడుగుపెట్టడంతో టైలర్లకు ఉపాధి కరువవుతుందని అన్నారు. రెడీ మేడ్ దుస్తుల ప్రవేశంతో టైలర్ వృత్తి కనుమరుగయ్యే పరిస్థితి ఏర్పడుతోందని అన్నారు. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా టైలర్లు ఆధునికతవైపు అడుగులు వేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం టైలర్ వృత్తిదారులకు వడ్డీలేని బ్యాంకు రుణాలు, ఆధునిక పరికరాలు అందించాలని కోరారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కంచర్ల జమలయ్య, టైలర్లు నర్సింహరావు, పురుషోత్తం, బ్లూ మూన్ తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి పరీక్షలు

# సమర్ధవంతంగా నిర్వహించాలి

### - అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 28 (తెలంగాణ పత్రిక): జిల్లాలో 10 వ తరగతి పరీక్షలు సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి అధికారులకు ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టరెట్ లో కాన్ఫరెన్స్ హల్ జిల్లా కలెక్టర్ 10వ తరగతి పరీక్షల నిర్వహణపై జిల్లాస్థాయి సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 21 నుండి ఏప్రిల్ 4 వరకు నిర్వహించే 10వ తరగతి పరీక్షల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చెయ్యాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో 79 పరీక్షా కేంద్రాల్లో 14138 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు తెలిపారు. వీరిలో రెగ్యులర్ స్టూడెంట్లు 14124 ప్రైవేట్ 14 మంది ఉన్నారన్నారు. పరీక్షలను నిష్పాక్షికంగా నిర్వహించేందుకు చీఫ్ సూపరిడెంట్స్, ఫ్లయింగ్ స్క్వాడ్లు, సిట్టింగ్ స్క్వాడ్లను ఏర్పాటు చేసి కఠినమైన నిఘా పెట్టాలని తెలిపారు. స్ట్రాంగ్ రూముల వద్ద పటిష్టమైన భద్రత ఏర్పాటు చేసి... కస్టోడియన్ మరియు డిపార్ట్మెంటల్ అధికారులను నియమించాలని ఆదేశించారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో ముందుగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశిస్తూ, పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ ఉన్నందున జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని సూచించారు. పరీక్షా కేంద్రాల్లోకి ఎవరు సెల్‌ఫోన్



తీసుకురావడానికి అనుమతి లేదని స్పష్టం చేశారు. విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా అవసరమైన మార్గాల్లో బస్సు సర్వీసులు నడిపేలా ఆర్టీసీ అధికారులను ఆదేశించారు.పరీక్షా కేంద్రాల వద్ద ఫస్ట్ ఎయిడ్ కిట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు,తగిన మందులతో మెడికల్ ఆఫీసర్, ఆశాలను అందుబాటులో ఉంచాలని వైద్య శాఖ అధికారులను సూచించారు. పరీక్షా సమయంలో ఎటువంటి విద్యుత్ అంతరాయం లేకుండా విద్యుత్ శాఖ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. తాగునీరు, మరుగుదొడ్లు వంటి మౌలిక వసతులు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ గరిమా అగ్రవాల్, రెవిన్యూ అబ్దుల్ హమీద్ ఆర్డీఓలు సధానందం, చంద్రకళ, అడిషనల్ డిసీపీ సుభాష్ చంద్రబోస్, డిఇఓ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ పల్వాన్ కుమార్, డీపీఓ దేవకీదేవి, విద్యుత్ శాఖ ,ఆర్టీసీ, పోస్టల్, ఆర్డబ్ల్యూఎస్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులను పరామర్శించిన బీసీ సేన నాయకులు

# ఒకే ఆటోలో 15 మంది ఎట్లా కూర్చుంటారు!

### - ఆర్టీఓ, విద్యా అధికారులు ఏమి చేస్తున్నారు?- బీసీ సేన రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు పసుపుల ప్రశాంత్ ముదిరాజ్



తెలంగాణ పత్రిక /రంగారెడ్డి జిల్లా బ్యూరో షాద్ నగర్ పట్టణంలోని శ్రీ సత్య సాయి ప్రైవేట్ పాఠశాల విద్యార్థులు ఆటో ప్రమాదానికి గురై గాయపడ్డారు. నందిగామ మండలంలోని వీర్లపల్లి, చర్ల అంతిరెడ్డి గూడ, అప్పారెడ్డి గూడ గ్రామాలకు చెందిన 15 మంది విద్యార్థులు ఉదయం పాఠశాలకు వెళ్లేందుకు ఆటోలో ప్రయాణిస్తుండగా, రెడ్ రోజ్ ఫంక్షన్ హాల్ సమీపంలో ఎదురుగా వచ్చిన బైక్ కారణంగా ఆటో బోల్తా పడింది.ఈ ప్రమాదంలో ఆటో డ్రైవర్ పిచ్చకుంట్ల పాండు తీవ్రంగా గాయపడగా, కొంతమంది విద్యార్థులకు తీవ్ర గాయాలు అయ్యాయి. గాయపడిన విద్యార్థులను వెంటనే ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రికి తరలించారు.ఈ విషయం తెలిసిన వెంటనే బీసీ సేన నాయకులు ఆసుపత్రికి చేరుకుని, గాయపడిన విద్యార్థులను పరామర్శించారు. వైద్యులతో మాట్లాడి, వారికి మెరుగైన చికిత్స అందించాలని సూచించారు. ప్రస్తుతం విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉంది.ఈ ఘటనపై బీసీ సేన రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ప్రశాంత్ ముదిరాజ్ మాట్లాడుతూ, “ఒకే ఆటోలో 15 మంది ఎట్లా కూర్చుంటారు? అసలు ఆర్టీఓ మరియు విద్యా అధికారులు ఏమి చేస్తున్నారు?” అని ప్రశ్నించారు.”ఈ ఘటనను దృష్టిలో ఉంచుకుని, భవిష్యత్తులో ఇటువంటి ప్రమాదాలు జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై సంబంధిత అధికారులతో చర్చించనున్నాము. విద్యార్థుల భద్రత మా ప్రాధాన్యత,” అని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బీసీ సేన అసెంబ్లీ అధ్యక్షులు కత్తి చంద్రశేఖరప్ప, అసెంబ్లీ బీసీ సేన ప్రధాన కార్యదర్శి భూషం నరేష్, అసెంబ్లీ బీసీ సేన ట్రెజరర్ చందులాల్, షాద్ నగర్ టౌన్ అధ్యక్షులు తంగిడిపల్లి శంకర్, టౌన్ బీసీ సేన ప్రధాన కార్యదర్శి రవి మల్కాపూర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## జెడ్పిహెచ్ఎస్ ఊరుకొండపేటలో నేషనల్ స్కెన్స్ డే వేడుకలు



ఊరుకొండ ఫిబ్రవరి 28 (తెలంగాణ పత్రిక) నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం ఊరుకొండపేట గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నేషనల్ స్కెన్స్ డే వేడుకలను జరుపుకోవడం జరిగింది. ఇందులో భాగంగా విద్యార్థులు తమ ప్రతిభను ఇదే వేదికగా చూపించడం జరిగింది. విద్యార్థులు ఎల్లప్పుడూ ఇన్నోవేషన్ లో ముందుండాలని ఇలాంటి మరిన్ని కార్యక్రమాలు చేస్తూ విద్యార్థులకు ప్రోత్సహిస్తామని ఉపాధ్యాయులు చెప్పడం జరిగింది.ఈ సందర్భంగా విద్యార్థులు కూడా తమ ప్రతిభను చూపడంతో సంతోషం వ్యక్తం చేశారు. అలాగే నేషనల్ స్కెన్స్ డే వేడుకల్లో భాగంగా క్విజ్ కాంపిటేషన్ కూడా పెట్టడం జరిగింది.

## జిల్లా సుభిక్షంగా ఉండాలని కోరుకున్నా : కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా ఫిబ్రవరి 28): జిల్లాలోని ప్రజలంతా సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని స్వామి వారిని ప్రార్థించినట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్, ఖమ్మం రూరల్ మండలం తీర్దాల సంగమేశ్వర స్వామి ఆలయం సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,స్వామి వారి చల్లని దీవెనలు భక్తులందరిపై ఉండాలని, జిల్లా ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు.దర్శనానంతరం భక్తులతో ఆలయం వద్ద, జాతర సందర్భంగా చేసిన ఏర్పాట్లు ఎలా వున్నాయని అడిగి తెలుసుకున్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేశామని జిల్లా కలెక్టర్ తెలిపారు.అనంతరం ఆలయ నిర్వహణ కమిటీ సభ్యులు, అర్చకులు జిల్లా కలెక్టర్ ను శాలువాతో సత్కరించి, ప్రసాదం అందజేశారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ రాంప్రసాద్, దేవాదాయ శాఖ అధికారులు, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## సాయి జీనియస్ హై స్కూల్ లో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు.




కోరుట్ల తెలంగాణ పత్రిక, ఫిబ్రవరి 28కోరుట్ల పట్టణంలోని సాయి జీనియస్ హై స్కూల్ లో రామన్ ఎఫెక్ట్ను కనిపెట్టిన చంద్రశేఖర్ వెంకటరమణ తన పరిశోధన ఫలితాలను ధ్రువీకరించిన రోజు ఫిబ్రవరి 28. దీంతో ఆ రోజును నేషనల్ సైన్స్ డే గా జరుపుకోవాలని 1987లో భారత ప్రభుత్వం ప్రకటించింది. దీనిలో భాగము ఈరోజు ఘనంగా సైన్స్ డే నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో విద్యార్థులు చేసిన సైన్స్ 55 నమూనాలను ప్రదర్శించారు. ఇట్టి సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ చౌకి రమేష్ మాట్లాడుతూ రామన్ ఎఫెక్ట్ అనే ప్రయోగానికి 1930 సంవత్సరం నోబెల్ అవార్డు లభించింది. సైన్స్ పట్ల విద్యార్థులకు ఆసక్తిని పెంపొందించడానికి మరియు సి.వి. రామన్ యొక్క గొప్పతనాన్ని సాధించిన విజయాలను విద్యార్థులకు తెలియజేశారు, రాబోయే కాలంలో మీరు కూడా మంచి సైంటిస్టులుగా తయారు కావాలని పిల్లలకు సూచించారు.ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయుల బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా లో 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు జిల్లా ఎస్.పి. డి. ఉదయ్ కుమార్ రెడ్డి

వెల్దుర్తి మండల ప్రతినిధి ఫిబ్రవరి 28 తెలంగాణ పత్రిక మెదక్ జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకుని (మార్చ్ 01 వ తేది నుండి 31 వ తేదీ వరకు) జిల్లా వ్యాప్తం గా 30,30(ఎ) పోలీసు యాక్ట్ 1861 అమలులో ఉంటుందని మెదక్ జిల్లా ఎస్.పి . డి.ఉదయ్ కుమార్ రెడ్డి తెలిపినారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా జిల్లాలో ప్రజలు ధర్నాలు, రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని తెలిపినారు. అలాగే ప్రజా ధనాన్ని నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్.పి. హెచ్చరించారు. కాబట్టి జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు తమకు ఈ విషయంలో సహకరించాలని తెలిపినారు.



# పార్కింగ్లో బండి పెడితే... పెట్రోల్ మాయం



దుబ్బాక ప్రతినిధి, ఫిబ్రవరి28(తెలంగాణ పత్రిక):దుబ్బాక మండల కేంద్రంలో ఉన్న బస్టాండ్ ఖాళీ స్థలాన్ని పార్కింగ్ కు ఆర్టీసీ అధికారులు టెండర్ వేశారు. దుబ్బాక మండలం గంభీర్ పూర్ గ్రామానికి చెందిన శ్రీకాంత్ అనే వ్యక్తి వృత్తి రీత్యా హైదరబాద్ లో పని చేస్తున్నరు. ఈ నెల 22 న వారి ద్విచక్ర వాహనంలో రూ.400 పెట్రోల్ పోసి దుబ్బాక బస్టాండ్ లో తన ద్విచక్ర వాహనాన్ని పార్కింగ్ లో పెట్టి రసీదు తీసుకొని వెళ్ళారు. వెళ్లే ముందు పార్కింగ్ వారితో గతంలో జరిగిన విషయం రూ.400 పెట్రోల్ పోయించి పార్కింగ్ లో పెట్టి వారం రోజుల తర్వాత వచ్చి చూసే సరికి పెట్రోల్ ఏమాత్రం లేదని ఆశ్చర్యపోయారు.అదే విధంగా 22న పార్కింగ్ చేసి వెళ్ళాడు శుక్రవారం రోజు వచ్చి చూసే సరికి పెట్రోల్ ఎం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. పార్కింగ్ సిబ్బంది తో మాట్లాడితే మాకేం తెలవదు మాకేం అవసరం అన్నట్లు మాట్లాడినట్లు శ్రీనివాస్ తెలిపారు.పార్కింగ్ సిబ్బంది మాత్రం అసలు పెట్రోల్ పోసినవో లేదో అని మాట్లాడారని అన్నారు. బస్ స్టాండ్ లోపల ద్విచక్ర వాహనాలు నిలిపితే అంతే సంగతి వాటి ప్లగులు తీయడం తెలవకుండా ఉండడం ఇది పార్కింగ్ సిబ్బంది తీరు చూస్తుంటే పెట్రోల్ దోపిడీకి పరోక్షంగా పాల్పడుతున్నట్టుగానే ఉంది. అసలేం జరుగుతుంది అని గమనించకుండా పార్కింగ్ ఎందుకు నిర్వహిస్తున్నట్టు.. పెట్రోల్ పోయింది సరే, అసలు బండి పోతే బాధ్యుడు ఎవరు..? ఇలాంటి వారిపై అధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

# మెదక్ జిల్లాలో షీటీమ్స్ తో మహిళలకు, బాలికలకు, విద్యార్థినిలకు, భరోసాషీటీమ్ కంప్లైంట్ క్యర్ కోడ్

## జిల్లా ఎస్.పి డి. ఉదయ్ కుమార్ రెడ్డి



వెల్దుర్తి మండల ప్రతినిధి ఫిబ్రవరి 28 తెలంగాణ పత్రిక మెదక్ షీటీమ్స్ ఫిబ్రవరి నెలలో ఇప్పటి వరకు నిర్వహించిన అవేర్నెస్ కార్యక్రమాల వివరాలు జిల్లా వ్యాప్తంగా ఈవ్ టీజర్స్ పట్టుకొని 07 ఫైర్ లను మరియు 09 ఇ- పెట్టి కేసులను నమోదు చేయడం జరిగినది. రెడ్ హాండ్ గా తూప్రాన్ సబ్ డివిజన్ లో 21 మందిని, మెదక్ సబ్ డివిజన్ లో 23 మంది మొత్తం 44 మందిని పట్టుకుని కౌన్సెలింగ్ నిర్వహించడం జరిగింది.షీ టీమ్స్ బృందాలు 198 సార్లు హాట్స్పాట్ లను సందర్శించి 36 అవగాహన కార్యాక్రమాలు నిర్వహించడం జరిగింది మెదక్ జిల్లాలో మెదక్, తూప్రాన్ డివిజన్ల వారీగా షీ టీమ్స్ మెదక్ జిల్లాలో ఉన్న షీ టీమ్స్ బృందాలు ప్రభుత్వ కళాశాలలో, ప్రభుత్వ పాఠశాలల్లో, తెలంగాణ మోడల్ స్కూళ్లలో, రెసిడెన్షియల్ స్కూల్ లలో కేజీబీవీ స్కూళ్లలో విద్యార్థిని విద్యార్థులకు ర్యాగింగ్/ ఇవిటీజింగ్/ పోక్సో/ షీ టీమ్స్/ యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్, డ్రగ్స్ మత్తు పదార్థాల అనర్థాలపై అవగాహన అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. మెదక్ డివిజన్ షీ టీమ్స్ (58) హాట్స్పాట్, (128) సార్లు సందర్శించడం జరిగింది మరియు ప్రభుత్వ స్కూల్లో విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. తూప్రాన్ డివిజన్ షీ టీమ్స్ (57) హాట్స్పాట్, (66) సార్లు సందర్శించడం జరిగింది, మరియు ప్రభుత్వ స్కూల్లో విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భగా జిల్లా ఎస్.పి డి.ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ... ఎలాంటి వేధింపులకైన గురయ్యేన మహిళలు షీటీంకు పిర్యాదు చేయదలచుకునే మహిళలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, మహిళల వివరాలు గోప్యంగా ఉంచబడతాయని అంతే కాకుండా మహిళలు అత్యవసర పరిస్థితుల్లో డయల్-100 కు కాల్ చేసి తక్షణ పోలీస్ సహాయం పొందాలని సూచించారు. ఎవరైనా వేధించిన రోడ్డుపై వెళ్లేటప్పుడు అవహేలనగా మాట్లాడిన ఉద్దేశపూర్వకంగా వెంబడించిన వెంటనే 100 లేదా షీటీమ్ వాట్సప్ నెంబర్ 8712657963,పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712657888 , లకు ఫోన్ చేసినచో మరియు ( షీ టీమ్ మెదక్ జిల్లా ఫేస్ బుక్, మెయిల్ (ట్విట్టర్) పిర్యాదు చేసినచో వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఫిర్యాదు అందిన వెంటనే ఆ ప్రదేశానికి చేరుకుంటామని మరియు ఫోన్ చేసిన వారి నెంబరు పేర్లు గోప్యంగా ఉంచుతామని మహిళలు మరియు బాలికల రక్షణ గురించి షీటీమ్స్ పని చేయడం జరుగుతుందని, మీకు ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే వాట్సప్ నెంబర్ కు ఫోన్ చేసి తెలపాలని మీకు తెలియకుండా పోలీసులు సివిల్ డ్రస్ లలో ముఖ్య కూడళ్ళల్లో తిరుగుతున్నారని అలాగే చదువుకునే విద్యార్థినిలకు 18 సంవత్సరాలు నిండకుండానే వివాహము చేస్తున్నట్లుగానే తెలిస్తే వెంటనే 1098 కు తెలియజేయాలని మరియు యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ యూనిట్ను మెదక్ జిల్లాలో ప్రారంభించడం జరిగిందని మనుషుల అక్రమ రవాణా జరిగితే వెంటనే సమాచారం అందించాలని ఆర్గనైజ్డ్ నేరాలు చేసే వారిపై ఫిర్యాదు చేయాలని సూచించారు.జిల్లా ఎస్.పి డి. ఉదయ్ కుమార్ రెడ్డి పర్యవేక్షణలో తూప్రాన్ డి.ఎస్.పి వెంకట్ రెడ్డి మరియు మెదక్ డి.ఎస్.పి ప్రసన్న కుమార్ ఆద్వర్యంలో షీటీమ్స్ బృందాలు పని చేయడం జరుగుతుంది. షీటీమ్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ శ్రీ దేవదాస్ మరియు కానిస్టేబుళ్లు ప్రమీల , విజయ్, స్వరూప, గంగామణి వారి వారి డివిజన్ల వారిగా విధులు నిర్వహించడం జరుగుతుంది.

# ఎస్ఎస్సి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

## కామారెడ్డి జిల్లా కలెక్టర్



కామారెడ్డి , ఫిబ్రవరి 28,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)పదవ తరగతి వార్షిక పరీక్షలు మాల్ ప్రాక్టీస్ కు తావివ్వకుండా, పకడ్బందీగా నిర్వహించాలని కామారెడ్డిజిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో చీఫ్ సూపరింటెండెంట్ లు, డిపార్టుమెంటు అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మార్చి 21 నుండి ఏప్రిల్ 4 వరకు ఉదయం 9.30 గంటల నుండి మధ్యాహ్నం 12-30 వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో 54 కేంద్రాల్లో 12,579 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని తెలిపారు. పరీక్ష హాలులోకి విద్యార్థులను నిశిత పరిశీలన చేసి కేంద్రంలోకి పంపించాలని తెలిపారు. పరీక్ష హాలులోకి ఎలక్ట్రానిక్ గూడ్స్, గడియారాలు అనుమతించడం జరుగదని తెలిపారు. బయటి వ్యక్తులు ఎవరు కూడా పరీక్ష కేంద్రంలోకి అనుమతించబోమని తెలిపారు. పరీక్ష ప్రశ్న పత్రాలను పోలీసు స్టేషన్ నుండి సరఫరా చేయడం జరుగుతుందని, కేంద్రాల్లో సూపరింటెండెంట్ గదిలో ఏర్పాటు చేసిన సి సి టివి ముందు ప్రశ్న పత్రాలను ఓపెన్ చేయాలనీ తెలిపారు. పరీక్షల నిర్వహణ అనంతరం ఏరోజుకారోజు జవాబు పత్రాలను పోస్టాఫీసుకు పంపించాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా విద్యా శాఖాధికారి రాజు, పరీక్షల విభాగం అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీల సంఖ్య పెంచి మంజూరైన పనుల ను ప్రారంభించాలి

## కామారెడ్డి జిల్లా కలెక్టర్



కామారెడ్డి , ఫిబ్రవరి 28,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి):ఉపాధి హామీ కూలీల సంఖ్య పెంచాలని, పనులు మంజూరై ప్రారంభించని వాటిని కన్వర్ట్ చేస్తూ సి సి రోడ్లు నిర్మించాలని కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. శుక్రవారం అధికారులతో కలిసి మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం, సమగ్ర కుటుంబ సర్వే, గ్రామీణ ప్రాంతాల్లో పన్నుల వసూళ్లు, ఎల్.ఆర్.ఎస్., త్రాగునీటి సౌకర్యాలు, ఇందిరమ్మ ఇండ్లు అంశాలపై ఎంపీడీఓ లు, తహసీల్దార్లు, ఎంపీఒ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఉపాధిహామీ పథకంలో కూలీల సంఖ్య పెంచాలని, కనీసం రోజుకి ప్రతీ గ్రామ పంచాయతీలో 50 మంది కూలీలు పనిచేసే విధంగా ప్రోత్సహించాలని తెలిపారు. ఇప్పటివరకు పనులు మంజోరై పనుకుప్రారంభించని వాటిని కన్వర్ట్ చేస్తూ సి సి రోడ్లు నిర్మించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని, మంజూరైన పనులు ప్రారంభించి ఈ ఆర్థిక సంవత్సరం మార్చి 31 లోగా పనులు పూర్తిచేయని వాటిని కూడా కన్వర్ట్ చేసి సి సి రోడ్లు నిర్మించాలనీ సూచించారు. సమగ్ర కుటుంబ సర్వే ఈ రోజు వరకు వచ్చిన వాటిని ఆన్ లైన్ లో పొందుపరచాలని తెలిపారు.ఈ ఆర్థిక సంవత్సరం ముగిసే లోగా పెండింగులో నున్న ఏరియార్స్, రెగ్యులర్ పన్నులు వసూలు చేయాలని తెలిపారు. ఎల్.ఆర్.ఎస్. కేంద వచ్చిన దరఖాస్తులను పరిశీలించి చర్యలు చేపట్టాలని తెలిపారు. జిల్లాలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని తెలిపారు. దినపత్రికల్లో వచ్చే వ్యతిరేక వార్తలకు రిజాయిండర్ జారాచేయాలని తెలిపారు. త్రాగునీటి సమస్యలు రాకుండా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రైవేటు అద్దె బోరుబావులు సిద్ధం చేసుకోవాలని సూచించారు. గ్రామ పంచాయతీ ట్రాక్టర్లను త్రాగునీటి సరఫరాకు అత్యవసర పరిస్థితులలో వినియోగించుకోవాలని తెలిపారు. ఓపెన్ బావుల్లో కోరినేషన్ చేయించాలని తెలిపారు. బోరుబావులు మరమ్మతులు చేయడానికి ఒక ఫిట్టర్ ను గ్రామ పంచాయతీ నిధులతో ఎంగేజ్ చేయాలని సూచించారు. రెసిడెన్షియల్ పాఠశాలలు, వసతి గృహాల్లో త్రాగునీటి సమస్యలు రాకుండా చూడాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు లబ్ధిదారుల జాబితాలను ఎంపీడీఓ లు పరిశీలించి పంపించాలని తెలిపారు. ప్రతీ మండలంలో డెమోయిస్ట్రేషన్ క్రింద ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణాలకు నిధులు మంజూరు చేయడం జరిగిందని, వాటిని త్వరగా నిర్మించాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సబ్ కలెక్టర్ కిరణ్మయి, అదనపు కలెక్టర్లు వి.విక్టర్, శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ ప్రభాకర్ ,జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, జడ్పీ సీఈవో చందర్, సిపిఓ రాజారాం, మున్సిపల్ కమీషనర్ లు, ఎంపీడీఓ లు, తహసీల్దార్లు, ఎంపీఒ లు, తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం నయాబజార్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కె ఎస్ రామారావు గారు రిటైర్ అవుతున్న సందర్భంగా సన్మానం




(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా ఫిబ్రవరి 28): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సంఘం ప్రెసిడెంట్ మరియు రిటైర్ నయా బజార్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గారైన ఖమ్మం %ఖూ% రామారావు ఈరోజు రిటైర్ అయిన సందర్భంగా ఎల్ఐసి ఎండిఆర్టి ఏజెంట్ ,కేర్ హెల్త్ ఇన్సూరెన్స్ సీనియర్ హెల్త్ ప్లానర్ నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి వారికి సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రిన్సిపల్ అనిల్ కుమార్, సీనియర్ అధ్యాపకుల్లు శ్రీసత్యనారాయణ రెడ్డి జాన్ పాటిల్ నరేందర్ , జయప్రకాష్ , క్రిష్ణ కిరీట్ శ్రీనివాస్ రవి మతి అనిత మేడం మతి ఉమా సుందరి మేడం , ఇతర అధ్యాపకలు ,లైబ్రెరియన్ ఫణి కుమార్ ,వ్యాయామధ్యాపకులు వెంకటేశ్వర్లు ,ఆఫీస్ స్టాఫ్ అయినా భాస్కర్ రెడ్డి నాగరాజు మన్నారాయణ , ఆఫీస్ సిబ్బంది మరియు ఒకేషనల్ అధ్యాపకుడు నివాస్, రాంబాబు అధ్యాపకురాలు సింధు మేడం శ్వేతా మేడం సమీర్న్ మేడం మానస మేడం మరియు మానస మేడం ఈ కార్యక్రమాన్ని పాల్గొని జయప్రదం చేశారు

# ప్రాథమిక పాఠశాలలో సైన్స్ జాతీయ దినోత్సవం




గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 28 :రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం రోజున సి వి రామన్ సైన్స్ జాతీయ దినోత్సవం పురస్కరించుకొని పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు చంద్రకళ ఆధ్వర్యంలో విద్యార్థులు వివిధ రకాలములైన విజ్ఞాన పరిశోధనలు చేశారు పిల్లలు చేసిన కొన్ని పరిశోధనలు గాలి నీరు కాలుష్యం కాకుండా ఎలా నివారించవచ్చు కోతులను తరిమికొట్టే యంత్రాలు గన్ ఏటీఎం ప్రింటర్ మిషన్ సోలార్ వివిధ రకాలైనటువంటి యంత్రాలు తయారుచేసి అవి ఎలా పని చేస్తాయో విద్యార్థులు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు చంద్రకళ తో పాటు రామచంద్రం,దేవరాజు, అంబేద్కర్, రాజు,ఇన,రమ్య, స్వరూప పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుతోపాటు పరిశోధనల పై నైపుణ్యం సాధించాలి



మునగాల - ప్రతినిధి, ఫిబ్రవరి 28, (తెలంగాణ పత్రిక)మునగాల మండలంలోని ఆకుపాముల మాంటిసోరి ప్రైమరి స్కూల్ లో సైన్స్ డే సందర్భంగా విద్యార్థులు సైన్స్ మ్యాస్ సంబంధించిన తయారు చేసి వాటిని ప్రదర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరక్టర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు పరిశోధనల పై నైపుణ్యం సాధించాలన్నారు. విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. పాఠశాల సందర్శించిన విద్యార్థుల తల్లిదండ్రులు, మేధావులు వాటిని చూసి విద్యార్థులను అభినందించారు. విద్యార్థులు తయారుచేసిన పరికరాలు పలువురుని ఆకట్టుకున్నాయి. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సపల్ లీమా రోస్, వైస్ ప్రిన్సిపాల్ జినేష్ తో పాటు అధ్యాపకులు పాల్గొన్నారు.

# రెడ్ల రేపాక గ్రామంలో ఘనంగా శ్రీ భవాని శంకరా స్వామి కళ్యాణ మహోత్సవం



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం బాలరాజు ఫిబ్రవరి 28.యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని రెడ్ల రేపాక గ్రామంలో పుణ్యక్షేత్రమైన శ్రీ భవాని శంకర స్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా గ్రామ పెద్దలు రేపాక ప్రదీప్ రెడ్డి కుటుంబ సభ్యులు మరియు గుర్రం లక్ష్మారెడ్డి కుటుంబ సభ్యులు గుడిచైర్మన్ మరియు కమిటీ సభ్యులు పాల్గొని కళ్యాణ మహోత్సవ వేడుకలు నిర్వహించినారు.మూడు రోజుల నుండి రుద్రాభిషేకం పురుష సూక్త లక్ష్మీ గణపతి హెూమము వాస్తు నవగ్రహాల పూజలు మహా పూర్ణ హెూమముగ్రామ పెద్దలు పాల్గొని నిర్వహించినారు. చుట్టుపక్కల గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని భగవంతుని ఆశీస్సులు పొందినారు. గ్రామ అభివృద్ధి ప్రదాత రేపాక ప్రదీప్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూప్రతి సంవత్సరము శ్రీ భవాని శంకరా స్వామి కళ్యాణ వేడుకలు ఘనంగా నిర్వహిస్తామని గ్రామ పెద్దలు ప్రజల సహకారం తీసుకుంటున్నామని మాట్లాడినారు,గ్రామం ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

## వీ.సీ ద్వారా కలెక్టర్లు, ఎస్పీలతో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సమీక్ష



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 28:కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి సూచించారు.ఈ నెల 5వ తేదీ నుండి ప్రారంభం కానున్న ఇంటర్ వార్షిక పరీక్షల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్లు,పోలీస్ కమిషనర్లు, ఎస్పీలతో సీ.ఎస్ శుక్రవారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష జరిపారు.ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ,ఎలాంటి పొరపాట్లకు, కాపీయింగ్ కు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో సాఫీగా పరీక్షలను నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలన్నారు.పరీక్షా కేంద్రాలలోకి ఎట్టి పరిస్థితుల్లోనూ సెల్ ఫోన్లను అనుమతించకూడదని,చీఫ్ 4 సెక్షన్ అమలు చేస్తూ, గట్టి పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేయాలని అన్నారు.అదే విధంగా ఎల్ఆర్ఎస్ పై సీఎస్ మాట్లాడుతూ..ఎస్ఆర్ఎస్ - 2020 కింద 25 లక్షల దరఖాస్తులు వచ్చాయని,గత సెప్టెంబర్ 2024లో జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం కొన్ని దరఖాస్తుల క్రమబద్ధీకరణ మాత్రమే జరిగిందన్నారు.ఎల్ఆర్ఎస్ ప్రక్రియను సులభతరం చేసేందుకు ప్రభుత్వం కొన్ని నూతన నిర్ణయాలు తీసుకుందన్నారు. ఎల్ఆర్ఎస్ ప్లాట్ రిజిస్ట్రేషన్ సమయంలో రుసుము చెల్లించి, క్రమబద్ధీకరణ చేసుకోవచ్చని తెలిపారు.లక్షా 90 వేల వరకు ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను ఆమోదించే వాటికి మార్చి 31 వరకు క్రమబద్ధీకరణ చేసుకుంటే చెల్లించాల్సిన రుసుములో 25% మినహాయింపు ఉంటుందని సమాచారం అందించామన్నారు.ఆగష్టు, 26,2020 వరకు 10% ప్లాట్లు విక్రయించిన లేఔట్ లను క్రమబద్ధికరించేందుకు విక్రయించిన లేఔట్ లను క్రమబద్ధికరించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని, సబ్ రిజిస్టర్ ద్వారా నిర్ణయిత నమూనాలో నూతన దరఖాస్తులు సేకరించి ఎల్ఆర్ఎస్ కోసం మున్సిపల్ శాఖకు వివరాలు పంపించి, క్రమబద్ధీకరణ చేస్తామన్నారు.క్రమబద్ధీకరించని భూములలో ఎటువంటి రిజిస్ట్రేషన్లకు, నిర్మాణాలకు అనుమతించడం ఉండదని, ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా క్రమబద్ధీకరణ చేసుకోవాలని, మార్చి 31 వరకు ప్రభుత్వం అందించిన అవకాశాన్ని వినియోగించుకొని 25% రాయితీ పొందాలని తెలిపారు.వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ హనుమంత రావు,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్, అడిషనల్ డి సి పి లక్ష్మీనారాయణ, ఆర్ డి ఓ కృష్ణారెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణకే సీసీ కెమెరాల ఏర్పాటు...పిట్లం ఎస్ఐ రాజు

తెలంగాణ పత్రిక జుక్కల్ ప్రతినిధి:నేరాల నియంత్ర ణకే సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్సై రాజు అన్నారు. శుక్రవారం పీట్లం మండలంలోని మద్యల చెరువు గ్రామం ల్లో సీసీ కె మెరాలు ఏర్పాటు చేశారు. ఎస్ఐ రాజు మాట్లాడుతూ గ్రామస్తుల సహకారంతో 8 నిఘా నేత్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. నిఘా నేత్రాల ద్వారా వీటి వల్ల నేరాల నియంత్రనతో పాటూ ఏదైనా సంఘటనలు జరిగిన ప్పుడు వ్యక్తులను గుర్తించడం సులభం అవుతుందన్నారు.నేరస్తులను గుర్తించడంలో సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగడతాయని తెలిపారు. సీసీ కెమెరాలు ఉన్న చోట దొంగతనాలు, నేరాలు చేయడానికి భయపడతారని తె లిపారు. మండలంలో అన్నీ గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కోరారు.



## శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి దేవస్థానంలో జాతర లో పర్యవేక్షణ



జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి (ఫిబ్రవరి 28)జహీరాబాద్ నియోజకవర్గం లోని ఝరాసంగం మండలం లో శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి దేవస్థానంలో జాతర లో పర్యవేక్షణ చేస్తున్న సులోచన ఇన్స్పెక్టర్ రంగారావు కార్యనిర్వహణాధికారి సార శ్రీనివాస్ శివానంద్ భుజంగం కృష్ణ కార్యనిర్వహణాధికారి వి శివారుద్రప్ప పాల్గొన్నారు

## వీధి కుక్కల దాడిలో 13 మేకపిల్లల మృత్యువాత



గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 28 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం నర్మాల గ్రామానికి చెందిన ఓరగంటి వెంకటి కి చెందిన మేకల మందపై వీధి కుక్కల దాడిలో 13 మేక పిల్లలు మృత్యువాత పడ్డాయి సుమారు లక్ష రూపాయల వరకు నష్టం వాటిల్లిందని బాధితుడు రోధిస్తూ తమని ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకున్నాడు

## మానుకోట ఆస్పత్రిలో కాన్పు సర్టిఫికేట్ల కష్టాలు

# జనన ధృవీకరణ పత్రాలకులకు అష్ట కష్టాలు

- ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న సిబ్బంది. ప్రభుత్వ ఆస్పత్రిలో కొరవడిన పర్యవేక్షణ
- తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్న ఆస్పత్రి సిబ్బంది, జనన ధృవీకరణ నమోదులో తప్పుల తడక
- సరైన వివరాలు నమోదు చేయకపోవడంతో ఇక్కట్లు, వివరాలు ఎంట్రీలో కొట్టొస్తున్న సిబ్బంది నిర్లక్ష్యం
- ఇంటి పేరు, తల్లి తండ్రిల పేర్లలో స్పెల్లింగ్ మిస్టేక్స్, మిస్టేక్స్ సరి చేసుకునేందుకు లాయర్ అఫిడవిట్‌లు
- అడ్వకేట్ అఫిడవిట్‌లు, ఆన్‌లైన్ నమోదులో వందల్లో ఖర్చులు, ఆస్పత్రి చూట్టూ పడిగాపులు కాస్తున్న బాధితులు
- పర్యవేక్షణ లోపం, అధికారుల అసమర్ధతనమే ప్రధానకారణం
- బర్త్ సర్టిఫికేట్ దీనికి ఇటీవల అనేక ఇక్కట్లు తలెత్తుతున్నాయి
- వివరాలు సరిగ్గా ఉన్నవారికి ఎలాంటి రిస్క్ లేదు. కానీ వివరాలు సరిగ్గా నమోదు కానీ వారికే కొద్దిమంది అసమర్ధతనం వల్ల ఇబ్బందులు తలెత్తుతున్నాయి



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి:- ఫిబ్రవరి 28. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, ప్రభుత్వ ఏరియా ఆస్పత్రుల్లో కాన్పు చేయించుకోవడం ఒక ఎత్తు అయితే!, కాన్పు ధృవపత్రం తీసుకోవడం మరో ఎత్తుగా మారింది?. నెలల తరబడి ఆస్పత్రి చుట్టూ తిప్పించుకుంటూ బాధితుల ఉసురు పోసుకుంటున్నా అధికారులు. ఒక బర్త్ సర్టిఫికేట్ తీసుకోవాలంటే, బాధితులు అరిగోసలు పడుతున్న ఘటన. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో చోటు చేసుకుంది. మానుకోట ఏరియా ఆస్పత్రిలో జనన ధృవీకరణ నమోదులో సిబ్బంది తీవ్ర నిర్లక్ష్యం వహిస్తోంది. కాన్పు కోసం వచ్చిన కుటుంబాలకు డెలివరీ వరకు బాగానే చేసిన, వారి వివరాల నమోదులో మాత్రం జాప్యం చేస్తున్నారు. నిర్లక్ష్య ధోరణితో, తూతూ మంత్రంగా వివరాలు ఎంట్రీ చేసి చేతులు దులుపుకుంటున్నారు. దీంతో కాన్పు అనంతరం ఆస్పత్రిలో డెలవరీకి సంబంధించిన వివరాలు తీసుకోవడానికి వచ్చే వారికి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. తల్లిదండ్రుల పేర్ల నమోదులో స్పెల్లింగ్ మిస్టేక్స్ ఉంటుండగా, ఆ ధృవపత్రం ఇవ్వడంలో కూడా అలసత్వం వహిస్తున్నారు. ఈ కారణంగా.. ఆస్పత్రికి వచ్చిన బాధితులు గంటల తరబడి వేచి ఉండటం, రోజుల తరబడి ఆస్పత్రి చుట్టూ తిరుగుతున్నారు. ఇంతటి తో సమస్య సద్దుమణిగిందా? అంటే.. లేదు. ఆస్పత్రిలో సిబ్బంది నమోదు చేసిన తప్పుడు వివరాలతోనే సర్టిఫికేట్ ఇవ్వడం కారణంగా, దాన్ని సరి చేసుకునేందుకు లాయర్ అఫిడవిట్ తీసుకోవాల్సి వస్తుంది. ఈ అఫిడవిట్‌లకు వందల్లోనే ఖర్చవుతోంది. అడ్వకేట్ అఫిడవిట్ అనంతరం.. వెళ్లి మీసేవలో అప్లయ్ చేసుకొని స్థానిక మున్సిపాలిటీలో సబ్మిట్ చేయడం జరుగుతోంది. ఈ తతంగం మొత్తం పూర్తవ్వడానికి బాధితులు రోజుల తరబడి వేచి చూడాల్సిన దుస్తితి నెలకొంది. కేవలం ప్రభుత్వ ఆస్పత్రిలో సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ, తప్పుడు రికార్డులు నమోదు చేయడమే ప్రధాన కారణం. అలసత్వం వహిస్తూ బాధితులకు వెంటనే కాన్పు సర్టిఫికేట్లు ఇవ్వకపోవడంతో పడిగాపులు కాస్తున్నారు. దీన్ని జిల్లా వైద్యాధికారి కానీ, జిల్లా ఉన్నత అధికారులు కానీ, పట్టించుకోకపోవడం, పర్యవేక్షణ లోపించడం కారణంగా.. బాధ్యతలను మరిచి, ఆస్పత్రి నిర్వహకులు, సిబ్బంది వ్యవహరిస్తున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు. ఆస్పత్రిలో చేరింది మొదలు.. సరైన వివరాలు నమోదు చేసుకొని పేషెంట్ డిశ్చార్జ్ అయ్యేరోజే కాన్పు సర్టిఫికేట్ ఇస్తే.. పిల్లల జనన ధృవపత్రాలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తవు. ఈ పద్ధతిని ఆస్పత్రి సిబ్బంది పెడచెవిన పెట్టిన కారణంగా కొత్త ఇక్కట్లు తలెత్తుతున్నాయి. ఇప్పటికైనా.. ఆస్పత్రిలో చేరిన రోజు నుంచి డిశ్చార్జ్ అయ్యే వరకే.. బాధితులకు జనన ధృవపత్రాలు అందజేయాలని బాధితులు కోరుతున్నారు.

## పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో

# ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ గడపాలి

### - జిల్లా ఎస్పీ డి. ఉదయ్ కుమార్ రెడ్డి

వెల్దుర్తి మండల ప్రతినిధి ఫిబ్రవరి 28 తెలంగాణ పత్రిక:సుదీర్ఘకాలం సేవలు అందించిన నర్సాపూర్ ఎస్సై యస్. శ్రీనివాస్ కుటుంబ సభ్యుల సమక్షంలో నిర్వహించిన పదవీ విరమణ కార్యక్రమం. శాలువా, పూలమాలతో సత్కరించి సాదరంగా సాగనంపిన జిల్లా ఎస్పీ. ఉదయ్ కుమార్ రెడ్డి సుదీర్ఘకాలం పోలీసు వ్యవస్థకు సేవలందించి పదవీ విరమణ పొందుతున్న నర్సాపూర్ ఎస్సై యస్.శ్రీనివాస్ ని కుటుంబ సమేతంగా జిల్లా పోలీసు కార్యాలయానికి ఆహ్వానించి పదవీ విరమణ కార్యక్రమాన్ని నిర్వహించిన జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి మొదటగా కుటుంబ సభ్యుల సమక్షంలో శ్రీనివాస్ దంపతులకు జిల్లా ఎస్పీ పూలమాల శాలువా తో సత్కరించి బహుమతి ప్రధానం చేసి అభినందించారు. ఎలాంటి రీమార్కులు లేకుండా సర్వీసును పూర్తి చేసి పదవీ విరమణ పొందడం అభినందనీయమని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు వ్యవస్థకు చేసిన సేవలు మరువలేనివని, మెదక్ జిల్లా ప్రశాంత వాతావరణంలో ఉండడానికి ఒకప్పటి సంఘవిద్రవశక్తులతో పోరాటంలో కీలకపాత్ర పోషించి ప్రస్తుత సమాజం శాంతి భద్రతల పరిరక్షణలో కీలకపాత్ర పోషించినందుకు ఎంతగానో అభినందనలు తెలియజేశారు. పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆరోగ్యాన్ని



కాపాడుకుంటూ సంతోషంగా జీవించాలని తెలియజేశారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో 1982 వ సంవత్సరంలో శ్రీనివాస్ గారు పోలీసు కానిస్టేబుల్ గా మెదక్ జిల్లా పోలీసు వ్యవస్థలోకి అడుగుపెట్టి దాదాపు 43 సంవత్సరాల 6 నెలల పాటు పోలీసు వ్యవస్థకు సేవలు అందించి ఈరోజు పదవి విరమణ పొందడం జరుగుతుంది. సర్వీసులో భాగంగానే 2001 లో హెడ్ కానిస్టేబుల్ గా, 2011 లో ఏఎస్ఐగా, 2015లో ఎస్సైగా అంచలంచలుగా పదోన్నతి పొంది ప్రస్తుతం నర్సాపూర్ లో విధులను నిర్వర్తించి ఈరోజు పదవి విరమణ పొందడం జరుగుతుంది. శాంతి భద్రతల పరిరక్షణలో తన వంతు పాత్రను పోషించడం జరిగింది. ముఖ్యంగా తన సర్వీసులు మొత్తాన్ని ఎలాంటి రిమార్కులు లేకుండా పూర్తి చేసినందుకుగాను ప్రభుత్వం గుర్తించి సేవ, ఉత్తమ సేవా పథకాలతో గౌరవించింది. ఎస్సై యస్.శ్రీనివాస్ చివరగా జిల్లా ఎస్పీ మరియు సిబ్బంది కరతాల ధ్వనులతో అభినందనలు తెలియజేసి వీడ్కోలు పలకడం జరిగింది. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ యస్. మహేందర్ గారు మరియు యస్బి ఇన్స్పెక్టర్ శ్రీ సందీప్ రెడ్డి మరియు శ్రీ. వాళ్య నాయక్ , కుటుంబ సభ్యులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## భౌతికకాయానికి నివాళు లర్పించిన టీజీఎస్సీసిడిసి మాజీ చెర్మెన్ వై నరోత్తం



జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి (ఫిబ్రవరి 28)జహీరాబాద్ నియోజకవర్గం ఝరాసంఘం మండలం ఈదులపల్లి గ్రామంలో గత రాత్రి ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో మరణించిన శోభారాణి భర్త పార్టీవ దేహాన్ని ఈ రోజు వారి గ్రామంలో సందర్శించి నివాళు లర్పించి కుటుంబసభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియ జేసిన టీజీఎస్సిసిడిసి మాజీ చెర్మెన్ వై నరోత్తం ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ శంకర్ పాటిల్ గ్రామ మాజీ సర్పంచ్ బస్వరాజ్ అల్తాఫ్ గ్రామస్తులు ఉన్నారు

## పదవీ విరమణ కార్మికుడికి సహోద్యోగుల ఆత్మీయ సత్కారం

పినపాక,, పిబ్రవరి 28,(తెలంగాణ పత్రిక)సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియా పీకే ఓసి సెక్షన్ 2 లో శావేల్ ఆపరేటర్ గా పనిచేసి పదవీ విరమణ చేసిన స్పెషల్ గ్రేడ్ ఆపరేటర్ ఆకారపు సమీంద్ర చారి యశోద దంపతులను అధికారులు కార్మిక సంఘాల నాయకులు ఆపరేటర్లు ,సహోద్యోగులు శాలువా పూలమాలలు జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. శుక్రవారంఓ సి-2 ఆవరణలో జరిగిన చారి సన్మాన సభలో గని మేనేజర్ కె సురేష్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సంస్థ పట్ల అంకితభావం, ఫిఫ్టీన్ క్యూబిక్ మీటర్ షావెల్ ఆపరేటర్ గా ఆయనకున్న ప్రత్యేకతలు ముప్పయి ఐదున్నర సంవత్సరాల పాటు ఆపరేటర్ గా చారి సింగరేణి సంస్థకు చేసిన సేవలను ఈ సందర్భంగా ఆయన కొనియాడారు. అనంతరం చారి విశ్రాంత జీవితం ఆనందమయం కావాలని ఆకాంక్షిస్తూ దంపతులకు పదవీ విరమణ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు మధుసూదన్, రిలే సి ఇంచార్జ్ భూక్య



భాంగ్య, భూక్య రామదాస్, బుడ్డి బాబ్జి, కార్మిక సంఘాల నాయకులు సురేందర్ జానకి ప్రసాద్ గుర్తింపు సంఘం (ఏఐటీయూసీ), వత్సవాయి కృష్ణంరాజు, మిద్దేపాక పాక శ్రీనివాస్ ప్రాతినిధ్య సంఘం (ఐ ఎన్ టి యు సి) అధికారులు, వివిధ కార్మిక సంఘాల నాయకులు, రిలే సి ఆపరేటర్లు, కార్మికులు, సూపర్వైజర్లు, బంధుమిత్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మార్చి 8న జాతీయ లోక్ అదాలత్

### - కక్షిదారులు లోక్ అదాలత్లను సద్వినియోగ పరుచుకోండి-

### జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి న్యాయమూర్తి వెంకటేష్

హుజురాబాద్ ఫిబ్రవరి 28 (తెలంగాణ పత్రిక)జాతీయ తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థలఆదేశాల మేరకు కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా అన్ని కోర్టులలో మార్చి 8న జాతీయ లోక్ అదాలత్లు నిర్వహించనున్నట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి న్యాయమూర్తి వెంకటేష్ తెలిపారు. జిల్లా కోర్టు ఆవరణలోని న్యాయ సేవాసదన్లో శుక్రవారము ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో 21 వేల పైగా కేసులు కోర్టుల్లో పెండింగ్లో ఉన్నాయని వాటిలో లోక్ అదాల లలో రాజీ చేయదగిన 3120 కేసులను గుర్తించి వాటిలోని 3120 కేసులలో కక్షిదారులకు నోటీసుల జారీ చేసినట్లు తెలిపారు. ఈ లోక్ అదాలత్లో రాజీ చేయదగిన సివిల్, క్రిమినల్, ఫ్యామిలీ, బ్యాంక్, చెక్ బౌన్స్, మోటార్ ప్రమాద కేసులు కూడా పరిష్కరించనున్నట్లు తెలిపారు. ఈ లోక్ అదాలత్



లో రాజీ ద్వారా కేసులు పరిష్కరించుకుంటే అప్పీలు ఉండదని సమయం, డబ్బు వృధా కాకుం ఉంటుందని తెలిపారు. రాజీయే రాజమార్గంగా కక్షిదారులు ఈ లోక్ అదాలత్లను సద్వినియోగ పరుచుకొని వారిపై కేసులను పరిష్కరించుకోవాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## ఉద్యోగ విరమణ పొందిన

# పోలీస్ అధికారులకు సన్మానం



(తెలంగాణ పత్రిక ప్రతిని ధి జిల్లా ఫిబ్రవరి 28): ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులకు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పూలమా లలు, శాలువలతో ఘనంగా సన్మానించారు. పోలీస్ కమిషనర్ కార్యాల యంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ..

సుదీర్ఘ కాలంగా వివిధ విభాగాలలో భాద్యతయుతమైన విధులు నిర్వహించి పోలీస్ శాఖ కు ఎనలేని సేవలతో పోలీస్ అధికారుల మన్ననలు పొందారని పోలీస్ కమీషనర్ కొనియాడారు. విధినిర్వహణలో తోడ్పాటు అందించిన కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు. పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. ఉద్యోగ విరమణ పొందిన వారు ఎల్. శ్రీనివాసరావు, ఎస్సై PCR, ఖమ్మం,కె. మైసయ్య, ARSI (AR)ARSI (AR) ఎండి. అజ్మతుల్లా,-తిరుమాలయపాలెం PS. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ఆడ్మిన్ నరేష్ కుమార్, అడిషనల్ డీసీపీ లా& ఆర్డర్ ప్రసాద్ రావు, అడిషనల్ డీసీపీ (AR) కుమారస్వామి, AR ఏసీపీ నర్సయ్య, సుశీల్ సింగ్, ఆర్ ఐ అప్పలనాయుడు, పోలీస్ అసోసియేషన్ రాష్ట్రఆర్గనైజింగ్ సెక్రటరీ వెంకటేశ్వర్లు, మోహన్ రావు, పంతులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించిన ఎంపీడీవో

తుర్కపల్లి ,ఫిబ్రవరి 28 (తెలంగాణ పత్రిక)తుర్కపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మధ్యాహ్న భోజన పథకాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఝాన్సీ లక్ష్మీబాయి పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి భోజనం చేసి సంతృప్తిని వ్యక్తం చేశారు. మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాంపల్లి శ్రీనివాస్ ,ఉపాధ్యాయులు బల్ల ఉపేందర్ రావు, దేస శ్రీనివాసచారి, పలుగుల సతీష్ కుమార్, ధూళిపాల జ్యోతి, ముసుగుల సుజాత, చింతలపూడి విశ్వేశ్వరరావు, బండి మధుకర్, రాజమైన అంబాజీ ,ఆదరాశి పల్లి వెంకటలక్ష్మి, మల్లం చంద్రమౌళి పాల్గొన్నారు

ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం......

తుర్కపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా విద్యార్థులు తయారు చేసిన విజ్ఞాన శాస్త్ర కృత్యాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు రాంపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ శాస్త్రవేత్తలు అందించిన విజ్ఞానాన్ని మానవ ప్రగతికి ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# నేటి నుండి శ్రీ సంతోషిమాత దేవాలయంలో జీవద్వజ పునర్ ప్రతిష్ట మహోత్సవాలు


శ్రీ సంతోషిమాత దేవస్థానం - సూర్యాపేట



సూర్యాపేటజిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 28(తెలంగాణ పత్రిక ): జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషిమాత దేవాలయంలో మార్చి 1నుండి3 వరకు త్రయాహ్నిక దీక్షగా జీవద్వజ పునర్ ప్రతిష్ట మహోత్సవాలు ఘనంగా నిర్వహించుటకు అన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని దేవాలయం నూతన రంగుల పాటు, విద్యుత్ అలంకరణలతో విరజిల్లుతుంది.వేద పండితులు దేవాలయ ప్రధాన అర్చకులు ఇరువంటి శివరామకృష్ణ శర్మ సహాయ అర్చకులు బట్టారం వంశీకృష్ణ శర్మ ఆధ్వర్యంలో ఈ ప్రతిష్ట మహోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా మార్చి 1న ఉదయం 11 గంటలకు కలశస్థాపన, గణపతి పూజ, స్వస్తివాచనం, గోపూజ పంచగవ్యప్రాసన, దీపారాధన, రక్షాబంధనం, దీక్ష కంకణ, వస్త్రధారణ వాస్తు, నవగ్రహ, క్షేత్రపాలక పూజలతో పాటు అగ్ని ప్రతిష్ట, వాస్తు హెూమం, నిర్వహించనున్నారు. అదే రోజు సాయంత్రం 6 గంటలకు మంటప ఆవాహన దేవతల పూజలు మూలమంత్ర జప హెూమం తో పాటు జీవద్వజముకు జలాధివాసం నిర్వహించనున్నారు. మార్చి 2 ఆదివారం ఉదయం ప్రాతంకాలిక పూజలతో పాటు సాయంత్రం 6 గంటలకు జీవద్వజముకు ధాన్యాదివాసం, ఫల, పుష్ప, శయ్యది వాస కార్యక్రమములు నిర్వహించనున్నారు. మార్చి 3 సోమవారం ఉదయం 10 గంటలకు రేవతి నక్షత్ర యుక్త మేష లగ్న పుష్కరాంశమున శ్రీ జగద్గురు పుష్పగిరి శంకరాచార్య మహాసంస్థాన పీఠాధిపతులు శ్రీ మత్పరమహంస పరివ్రాజకాచార్య అనంత శ్రీ విభూషిత శ్రీ విద్యా శంకర భారతి మహాస్వామి కరకమలములచే జీవద్వజ యంత్ర ప్రతిష్టా మహెూత్సవం నిర్వహించనున్నారు. ప్రతిష్ట సందర్భంగా జీవద్వజ యంత్ర స్థాపన, బింబస్థాపన, కళాన్యాసం, కళహెూమం దృష్టి దేను దర్శనం, మహా పూర్ణాహుతి, కలశోద్వాసన మహదాశిర్వచనములు, తీర్థ ప్రసాద వినియోగం, అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించనున్నారు. జీవద్వజ పునర్ ప్రతిష్ట సందర్భంగా భక్తులు తమ ఇంటి ఆడపడుచులను ఆహ్వానించి నూతన వస్త్రములతో పండుగ వాతావరణంలో ఈ ప్రతిష్ట వేడుకల్లో పాల్గొనాలని దేవాలయ అధ్యక్ష కార్యదర్శులు నూక వెంకటేశం గుప్తా, బ్రాహ్మ0డ్లపల్లి మురళీధర్ లు తెలిపారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారి అనుగ్రహం పొందాలన్నారు.

# మేరు కులస్తులను బి.సి (ఎ) లో చేర్చాలి

## మండల మేరు సంఘం అధ్యక్షులు కీర్తి రాజ్ కమల్

## మేరు సంఘం ఆధ్వర్యంలో ఘనంగా టైలర్స్ డే వేడుకలు

పాలకుర్తి, ఫిబ్రవరి 28(తెలంగాణ పత్రిక):–కుట్టు మిషన్ వృత్తి దారులను ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని, సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన మేరు కులస్తులను బి.సి (ఎ)లో చేర్చాలని మేరు సంఘం పాలకుర్తి మండల అధ్యక్షులు కీర్తి రాజ్ కమల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కుట్టు మిషన్ సృష్టి కర్త ఎలియాస్ హెూవే జన్మదినం ఫిబ్రవరి 28 తేదీ ని పురస్కరించుకుని శుక్రవారం టైలర్స్ డే వేడుకలను మేరు సంఘం భవనంలో ఏర్పాటు చేయగా కీర్తి రాజ్ కమల్ మేరు కుల దైవం శ్రీ శ్రీ శ్రీ జరగిరి శంకర దాసమయ్య, ఎలియాస్ హెూ చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. సమాజంలో కుట్టు మిషన్ వృత్తి పై ఆధారపడిన మేరు కులస్తుల జీవనం రెక్కాడితే డొక్కాడని విదంగా అగమ్యగోచరంగా మారిందని, రెడిమేడ్ దుస్తుల పరిశ్రమలతో బతుకు కుదేలై చాలీ చాలని పనులతో కొట్టుమిట్టాడు తున్న మేరు కులస్తులకు ప్రభుత్వం కమీషన్ ను ఏర్పాటు చేయాలని, తిరిగి చెల్లించని ఋణాలను, వడ్డీ లేని ఋణాలను, అందించాలని, ప్రతి కుంటుంబానికి ఆటో మెటిక్ జుకీ మిషన్ లు ఇవ్వాలని డిమాండ్



చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి సోమ వెంకన్న, జిల్లా సహాయ కార్యదర్శి మండల ప్రధాన కార్యదర్శి కొత్తకొండ వాసు, మండల సహాయ కార్యదర్శి గూడూరు లెనిన్, సంగ వెంకటేశ్వర్లు, గూడూరు నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

# గొల్లపల్లి వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి పదవి విరమణ



గొల్లపల్లి ఫిబ్రవరి 28 (తెలంగాణ పత్రిక) గొల్లపల్లి మండల వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి గ్రేడ్ 2 ఎండి, ఫైజుద్దీన్,పదవి విరమణ పొందారు 41 సం.విధులు నిర్వహించరు ముఖ్యఅతిథిగా జిల్లా మార్కెట్ అధికారి డి ప్రకాష్, పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ భీమా సంతోష్, వైస్ చైర్మన్ రాజిరెడ్డి, మార్కెట్ కార్యవర్గ సభ్యులు, జలందర్, శివయ్య కొమురయ్య, సత్యయ్య, గంగా మియా,మాజీ చైర్మన్ కాంపెల్లి హన్మాండ్లు, లొక మల్లారెడ్డి, తిరుపతి నాయక్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి, నరసయ్య సురేందర్ మార్కెట్ సిబ్బంది పాల్గొన్నారు నేటితో కార్యదర్శి బాధ్యులు ముగియడంతో శనివారం నూతన బాధ్యతలు స్వీకరించనున్న కార్యదర్శి వరలక్ష్మి,

# డిగ్రీ కళాశాలలో జాతీయ విజ్ఞాన దినోత్సవం

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఫిబ్రవరి 28రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శు క్రవారం రోజున జాతీయ విజ్ఞాన దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపల్ విజయలక్ష్మి అధ్యక్షతన మాథ్స్, ఫిజిక్స్, బోటనీ, జువాలజీ, కెమిస్ట్రీ,కంప్యూటర్ సైన్స్ శాస్త్ర విభాగాల అధ్యాపకులచే నిర్వహించగా ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సి.వి.రామన్ యొక్క పుట్టినరోజు సందర్భంగా ఈ యొక్క సైన్స్ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని, ఈరోజు దేశం అభివృద్ధి పదంలో నడుస్తుంది అంటే అది సైన్స్ ద్వారానే సాధ్యమవుతుందని, పారిశ్రామిక,వైద్య విద్య, వ్యవసాయ రంగాలలో అత్యున్నత అభివృద్ధి స్థానములు నిలబెట్టటానికి,మానవ జీవనశైలి అభివృద్ధిలోఈ సైన్స్ ఎంతగానో దోహదపడుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులకు మోడల్స్, పోస్టర్స్, ఉపన్యాస, రంగోలి, ఎస్సే రైటింగ్ లో పాల్గొన్న విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ బహుమతులు అందజేశారు. ఇట్టికార్యక్రమానికి వైస్ ప్రిన్సిపాల్ ఎం.ప్రభాకర్, ఐక్యు ఏసి కోఆర్డినేటర్.వై.



ఆంజనేయులు, ఎన్ఎస్ఎస్ పిఓ పాక. ధర్మపురి, డబ్ల్యూఈసి కోఆర్డినేటర్ వి. వాణి, టాస్క్ కోఆర్డినేటర్. శ్రావణ్ కుమార్. ఆదివిష్ణు. కే.వీ. బిక్షమయ్య, మనోహర్ శ్రీనివాస్, కృష్ణ ప్రసాద్ మహేష్, జగన్నాథం శ్రీనివాస్, మహేష్, భార్గవి, శైలజ,దీపిక తదితర అధ్యాపకులు మరియు అధ్యాపకేతర బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మేరు కార్మికులను ప్రభుత్వము ఆదుకోవాలి

కామారెడ్డి, ఫిబ్రవరి 28,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)కామారెడ్డి జిల్లా బాన్సువాడ పట్టణంలో శుక్రవారం నా రోజున టైలర్స్ డే




సందర్భంగా బాన్సువాడ మేరు సంఘం ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ కార్యాలయాధికారి డి ఏ ఓ పడాల విజయ్ కుమార్ శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మీరు సంఘ అధ్యక్షులు హనుమాన్లు మాట్లాడుతూ మేరు వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న 50 సంవత్సరాలు నిండిన వారికి మూడు వేల నెలసరి పెన్షన్ సౌకర్యం కల్పించాలని మేరు వృత్తి కార్మికులకు ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టించాలని మేరుకులో వృత్తికి చేసుకునే వారికి అధునాతనమైన యంత్రాలు ఇప్పించాలని ఆయన డిమాండ్ చేశారు టైలరింగ్ బ్యాగుల తయారీపై ఉచిత శిక్షణ ఇప్పించి గుర్తింపు కార్డులు సర్టిఫికెట్లు ఇప్పించాలని ఆయన కోరారు మీరు కులవృత్తి చేసుకునే ప్రతి ఒక్కరికి 10 లక్షల రూపాయల వరకు రుణం నేరుగా అందించాలని కోరారు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 100 కోట్ల రుణాలు మేరు కార్మికులకు ప్రభుత్వ అందించాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పలువురు కార్మికులు పాల్గొన్నారు.

# ఖమ్మం మామిళ్లగూడెం శ్రీ చైతన్య టెక్నో స్కూల్ లో ఘనంగా జరిగిన సైన్స్ డే

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా ఫిబ్రవరి 28):–ఖమ్మం జిల్లా స్థానిక మామిళ్లగూడెం శ్రీ చైతన్య టెక్నో స్కూల్ నందు ఈరోజు సైన్స్ డే ని చాలా ఘనంగా నిర్వహించారు. ఇందుకుగాను పిల్లలు వివిధ రకాల ప్రాజె క్టులను తయారు చేశారు. ఈ ప్రాజెక్టులన్నిటిని ప్రిన్సిపాల్ గారు పాఠశాలలో ఒక చిన్న ప్రదర్శనశాలగా కనపరిచారు. దీనికి ముఖ్య అతిథులుగా జి .ఎల్లయ్య (రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్) మరియు డాక్టర్ బాలస్వామి విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలకు విద్య పట్ల ఆసక్తి కలిగే విధంగా కొన్ని మంచి మాటలు తెలిపారు. మన యొక్క గొప్ప శాస్త్రవేత్త సర్ సి వి రామన్ గారి గురించి, వారి యొక్క గొప్పతనం గురించి తెలియజేశారు. అలాగే పిల్లలు అందరూ కూడా భవిష్యత్తులో ప్రయోజకులు కావడానికి ఎలాంటి కృషి చేయాలో తెలియ చేశారు. ప్రతి ఒక్కరూ కృషితో, పట్టుదలతో ఒక మంచి స్థాయికి చేరుకోవాలని తెలిపారు. మాట్లాడినా అనంతరం పిల్లల యొక్క ప్రాజెక్టులను అతిథులు సందర్శించారు. ఇందులో ఎక్కువగా " వైర్లెస్ పవర్ ట్రాన్స్మిషన్ ఆన్ ఫ్యూచర్ రోడ్స్ ",రోబోటిక్ కార్","ఫైర్ అలారం"" మిస్సైల్ లాంచర్ "," హైడ్రాలిక్ లిఫ్ట్ బ్రిడ్జ్ ", "డ్రిప్ ఇరిగేషన్ సిస్టం", బాగా ఆకట్టుకున్నాయి. ఇందుకుగాను పిల్లలందరినీ అతిథులు అభినందించారు.ఈ కార్యక్రమానికి విద్యాసంస్థల చైర్మన్ మల్లెం పాటి శ్రీధర్ , డైరెక్టర్ శ్రీవిద్య , డీజీఎం చేతన్ , ప్రిన్సిపాల్ నీరజ, అకాడ మిక్ కోఆర్డినేటర్ కృష్ణారావు, డీన్ సైదు బాబు ,ప్రైమరీ ఇన్చార్జి హారిక, సైన్స్ అధ్యాపక బృందం , చంద్రశేఖర్ , నాగమల్లికా మరియు విద్యార్థినీ, విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.





# మానవునికి ఆదునికేతవైపు అడుగులు వేయించింది దర్జీలే

### - వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకొని ఆర్థికాభివృద్ధి సాధించాలి- టైలర్ వృత్తిదారులను ప్రభుత్వం ఆదుకోవాలి- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా





భద్రాద్రి కొత్తగూడెం 28ఫిబ్రవరి (తెలంగాణ పత్రిక )కొత్తగూడెం : ఆది మానవున్నీ తన నైపుణ్యంతో ఆదునికేతవైపు అడుగులువేయించింది దర్జీలేనని, వారికి తగిన గుర్తింపు ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. టైలర్స్ డే సందర్భంగా శు క్రవారం రామవరం సెంటర్లో ఏర్పాటు చేసిన ఉత్సవంలో పాల్గొని టైలర్లకు శుభాకాంక్షలు తలిపారు, కేకును కట్ చేసి స్వీట్లు పంపిణి చేశారు. అనంతరం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృత్తులపై ఆధారపడి జీవిస్తున్నపేద వర్గాలు తమ వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకొని ఉన్నతంగా ఎదగాలని అన్నారు. వస్త్ర వ్యాపారంలో కార్పొరేట్ సంస్థలు అడుగుపెట్టడంతో టైలర్లకు ఉపాధి కరువవుతుందని అన్నారు. రెడీ మేడ్ దుస్తుల ప్రవేశంతో టైలర్ వృత్తి కనుమరుగయ్యే పరిస్థితి ఏర్పడుతోందని అన్నారు. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా టైలర్లు ఆధునికతవైపు అడుగులు వేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం టైలర్ వృత్తిదారులకు వడ్డీలేని బ్యాంకు రుణాలు, ఆధునిక పరికరాలు అందించాలని కోరారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కంచర్ల జమలయ్య, టైలర్లు నర్సింహరావు, పురుషోత్తం, బ్లూ మూన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలను నిలిపివేయాలి



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:– ఫిబ్రవరి 28. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):– మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి పక్కన గల, ఐటీడీఏ విద్యా కేంద్ర ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణాలను నిలుపుదల చేయాలని, శుక్రవారం రోజున తుడుందెబ్బ ఆధ్వర్యంలో డిప్యూటీ తహశీల్దార్ కోమల కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న, తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు ఈసం సుధాకర్ మాట్లాడుతూ.. భారత రాజ్యాంగం లోని ఐదవ షెడ్యూల్ భూభాగంలో, 1/59,1/70, ఆర్టికల్ 19(5) కి విరుద్ధంగా, గూడూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి పక్కన, గత 20 సంవత్సరాల క్రితం ఐటీడీఏ ఆధ్వర్యంలో, గిరిజన విద్యా కేంద్రం ఉండేదని, ఆ విద్యా కేంద్రానికి సంబంధించిన ప్రభుత్వ భూమిని కొందరు గిరిజనేతరులు ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నారని, ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా ఏజెన్సీ ప్రాంతంలో, ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వారిపై, చట్ట రీత్యా చర్యలు తీసుకొని అట్టి నిర్మాణాలు వెంటనే నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోతుడుందెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షులు పడిగే నాగేశ్వరావు దొర, తుడుందెబ్బ జిల్లా, మండల అధ్యక్షులు బొల్లి సారయ్య, లింగాల కిరణ్ కుమార్, తుడుందెబ్బ నాయకులు పడిగే మంగయ్య దొర, కొట్టెం వజ్జయ్య, ఈసం మల్లిఖార్జున్, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించాలి

## రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి

తెలంగాణ పత్రిక కామారెడ్డి ప్రతినిధి :రాష్ట్రవ్యాప్తంగా మార్చి 5వ తేదీ నుండి 25వ తేదీ వరకు జరగనున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి ఇంటర్ బోర్డు కమిషనర్ కృష్ణ ఆదిత్య, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు పోలీసు ఉన్నత అధికారులు, జిల్లా అధికారులతో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ఇంటర్ వార్షిక పరీక్షలను ప్రశాంత వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సమర్థవంతంగా నిర్వహించేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని, పోలీసు శాఖ ఆధ్వర్యంలో బందోబస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులతో మాట్లాడుతూ, జిల్లాలో ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని,మాల్ ప్రాక్టీస్ కు తా వివ్వకుండ నిర్వహించాలని అన్నారు. ప్రతీ పరీక్ష కేంద్రంలో మెడికల్ టీమ్ ఏర్పాటుచేయాలని, ఇతర బయటి వ్యక్తులు లోనికి రాకుండా పరిశీలించాలని, ఇన్విజిలేటర్ గా ఇతర మండలాల టీచర్లను నియమించాలని అన్నారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగకుండా చూడాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. విద్యార్థుల సౌకర్యార్థం ఆర్టీసీ లో బస్ పాసు ఏ రూట్లలో ఉన్ననూ, తన ఇంటి నుండి పరీక్ష కేంద్రానికి ఉచితంగా ప్రయాణం చేయవచ్చని ఆర్టీసీ అధికారులు తెలిపారు. జిల్లాలో ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులు గ్రామీణ ప్రాంతంలో.13,744, పట్టణ ప్రాంతంలో 20,394 ఉన్నాయని తెలిపారు. ఆయా దరఖాస్తులను పరిశీలించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు వి.విక్టర్, శ్రీనివాస్ రెడ్డి, సబ్ కలెక్టర్ కిరణ్మయి, ఆర్డీఓ ప్రభాకర్, పలు శాఖల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తదితరులు పాల్గొన్నారు.



# పర్యవేక్షణ కరువు..ఇష్టరాజ్యంగా వ్యవహారం

**- ఎన్ని సంఘటనలు జరిగినా మార్పులు రావా?- ప్రైవేట్ వాహనాలలో పిల్లల బాధ్యత ఎవరిది?- విద్యార్థుల భద్రత కోసం ఏం చేస్తున్నారు?-మారాల్సింది తల్లిదండ్రులా? యాజమాన్యాలా? అధికారులా?- వాహనాల తనిఖీలు మున్నాళ్ళ ముచ్చటగానే మిగిలాయా?- ఇందులో తప్పెవరిది?విద్యార్థులను పరామర్శించిన స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు**







తెలంగాణ పత్రిక /రంగారెడ్డి జిల్లా బ్యూరో : ఒకవైపు విద్యా శాఖ, ఇం కోవైపు యాజమాన్యం మైత్రితో చాలామంది విద్యార్థులు, తల్లిదండ్రులలో తెలియని అయోమయం, భయం, ఆందోళనలకు తెరలేపినట్లు అయ్యింది. ఇది ఇప్పుడు కాదు,

చాలా సంవత్సరాలనుండి జరుగుతున్నా, నేటికి ఏ శాఖ అధికారులలో కూడా సరైన స్పందన రాలేదనే చెప్పుకోవచ్చు. ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలకు ఫీజులు పెంచడం మీద ఉన్న సోయి, విద్యార్థుల భద్రత మీద లేదనే చెప్పుకోవచ్చు. దీనికి తోడు కొంతమంది అధికారులు సహకారం, తల్లిదండ్రుల పిసినారి తనం, వెరసి పిల్లల ప్రాణాలకు ముప్పు ఏర్పడిందనే విద్యార్థి సంఘాలు అగ్రహిస్తున్నాయి. ఇక వివరాల్లోకి వెళితే, నేటి శుక్రవారం ఉదయం నియోజకవర్గం నందిగామ మండలం వీర్లపల్లి, చర్ల అంతిరెడ్డి గూడ, అప్పారెడ్డి గూడ గ్రామాలకు చెందిన 15 మంది చిన్నారులను ప్రైవేట్ (సత్యసాయి స్కూల్)కు ప్రైవేట్ వాహనం ఆటోలో పాఠశాలకు తీసుకొచ్చే క్రమంలో రెడ్ రోజ్ ఫంక్షన్ హాల్ వద్ద రాంగ్ రూట్లో వస్తున్న బైక్ ను తప్పించబోయి అదుపు తప్పడంతో విద్యార్థులకు చిన్నపాటి గాయాలతో బయటపడ్డారు. భారీ ప్రమాదం నుండి విద్యార్థులు బయటపడటంతో తల్లిదండ్రులు, రోడ్డుపై వెళ్లే ప్రయాణికులు, వాహనదారులు కూడా ఊపిరి పీల్చుకున్నారని చెప్ప వచ్చు. లేకుంటే అటు ఇటుగా అయినా ఏం జరిగినా ఊహించని విషాదం లో అందరూ ఉండాల్సిన పరిస్థితి ఏర్పడుతుండేనని స్థానికులు అంటున్నారు.

ఇన్సూరెన్స్ టైం పూర్తి..తనిఖీలేక్కడా?

చాలా ప్రైవేట్ పాఠశాలల బస్సులలో ఇన్సూరెన్స్ టైం పూర్తయ్యి ఏడాది గడచినా కొన్ని బస్సులు కొంతమంది అధికారులకు తెలియకనో లేక ఏదైనా అయితే మాకు తెలిసిన అధికారులే ఉన్నారు కదా ఏమౌతుందనో గానీ దర్జాగా రోడ్లపై బస్సులను నడుపుతున్నారని విద్యార్థి సంఘాలు, ప్రజా సంఘాలు మండిపడుతున్నారు.

నిర్లక్ష్యానికి నిదర్శనం..ప్రమాదాలకు గురౌతున్న ప్రైవేట్ వాహనాలు.

వీర్లపల్లి, చర్ల అంతిరెడ్డి గూడ, అప్పారెడ్డి గూడ గ్రామాలకు చెందిన చిన్నారులు ఆటోలో పాఠశాలకు బయలుదేరి వెళుతుండగా ఆటో బోల్తా పడిన విద్యార్థులను ఈ ఘటనలో గాయపడ్డ పలువురు విద్యార్థులను చికిత్స నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించగా వారిని నియోజకవర్గం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, టిఆర్ఎస్ నాయకులు మురళి కృష్ణ యాదవ్ పరామర్శించడం జరిగింది. ఇంతవరకు బాగానే ఉన్నా మరి సంబంధిత అధికారులు అటు ప్రైవేట్ వాహనాలపై, పాఠశాలలపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని విద్యార్థి, ప్రజా సంఘాలు ప్రశ్నిస్తున్నారు. అధికారులు ఎలాంటి చర్యలు చేపడుతారో చూడాలి ఇక...!

## ప్రయాగరాజ్ కుంభమేళా కి బైక్ పై వెళ్లిన ఉపాధ్యాయుడికి సన్మానం



ఫిబ్రవరి 28 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణం ప్రభుత్వ ఉన్నత పాఠశాల కొత్తవాడ ప్రాంగణంలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పనిచేయుచున్న ఉపాధ్యాయుడు తాటిపాముల రమేష్ ఇటీవల జరిగిన మహా కుంభమేళాకు రాయికల్ నుండి ప్రయాగ్ రాజ్ వరకి ఒంటరిగా తన బైక్ పైన ప్రయాణం చేసి పుణ్యస్నానం చేసి తిరిగి ఒక్కరే ప్రయాణం చేసి జగిత్యాల చేరుకోవడం జరిగింది తను ఒక్కడే 2000 కిలోమీటర్లు బైక్ పైన సాహసం చేసి ఈ ఘనత సాధించడం జరిగింది దీనికై అభినందిస్తూ ప్రభుత్వ ఉన్నత పాఠశాల కొత్త వాడ ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందము తాటిపాముల రమేష్ ని ఘనంగా సత్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ రంగు ప్రభాకర్ ఉపాధ్యాయ బృందము రాజకిషన్ శోభన్ రాజేందర్ వేణుగోపాల్ అక్బర్ అనిత హలీం సంధ్య రమేష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## పిట్లంలో ఉచిత పశు వైద్య శిబిరం



కామారెడ్డి, ఫిబ్రవరి 28,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) కామారెడ్డి జిల్లా పిట్లం మండలం గోరారం తండాలో శుక్రవారం పశుగణాభివృద్ధి సంస్థ ఎగ్జిక్యూటివ్ అధికారి మజీద్ అహ్మద్ ఆధ్వర్యంలో ఉచిత పశు గర్భకోశ చికిత్స శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశుగణాభివృద్ధి సంస్థ తరపున ఉచితంగా పశువులకు మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు అలాగే శిబిరంలో గర్భకోశ వ్యాధుల పశువులకు సాధన చికిత్స దూడలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు 46 పశువుల గాను వివిధ రకాల పరీక్షలు నిర్వహించి మందులు ఇచ్చినట్లు తెలిపారు ఈ వైద్య శిబిరానికి మండల పసి వైద్యాధికారి డాక్టర్ సంతోష్ కుమార్ సూపర్వైజర్ తిరుపతి గోపాలమిత్రలు శ్రావణ రాములు గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## కంచన పెల్లి గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు 54,000 మన్యం లక్ష్మమ్మకు అందజేత... ఎమ్మెల్యే సౌజన్యంతో గ్రామ శాఖ ఆధ్వర్యంలో.



తెలంగాణ పత్రిక వలిగొండ బాలరాజు ఫిబ్రవరి 28. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని అంచనపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు రేసు బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును 54 వేల రూపాయలు మన్యం లక్ష్మమ్మ వైఫ్ ఆఫ్ లక్ష్మారెడ్డి కి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జక్క రాజేందర్ రెడ్డి, యూత్ అధ్యక్షులు జక్కజంగారెడ్డి,జిల్లా నాయకులు డేగల అంజయ్య, గౌరవ అధ్యక్షులు ఎడమ నరసింహారెడ్డి,మాజీ వాడు మెంబర్ ఎడమ రాఘవేందర్ రెడ్డి, వడ్లకొండ సునీత,కొలిచెలిమి అండాలు, పెద్ద నరసింహారెడ్డి, చిట్యాల జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్ ను సన్మానించిన న్యాయవాది బోయిని ఆనంద్

చిగురుమామిడి,ఫిబ్రవరి28(తెలంగాణ పత్రిక):హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఇటీవల నియామకమైన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుందరగిరి గ్రామానికి చెందిన కంది తిరుపతిరెడ్డిని,డైరెక్టర్ కుతుబుద్దీన్ ను ముదిమాణిక్యం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు,ప్రముఖ న్యాయవాది బోయిని ఆనంద్ శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా న్యాయవాది ఆనంద్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి విశేష కృషి చేసిన కంది తిరుపతిరెడ్డిని గుర్తించి రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మార్కెట్ కమిటీ చైర్మన్ గా తిరుపతిరెడ్డిని నియమించడం హర్షనీయమని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పని చేసిన ప్రతి కార్యకర్తకు గుర్తింపు ఉంటుందని ఆనంద్ ఆశాభావం వ్యక్తం చేశారు. 6గ్యారంటీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలనను విజయవంతంగా సాగిస్తుందని ఆనంద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు చిట్టుమల్ల రవీందర్,గ్రామ శాఖ అధ్యక్షులు పచ్చిమట్ల జగన్, వంగ కనకయ్య, తదితరులు ఉన్నారు.



## నైపుణ్యాన్ని వెలికితీయడానికి క్రీడాపోటీలు దోహదం

**- జాతీయ స్థాయికి ఎదిగి జిల్లా ఖ్యాతిని చాటాలి- వసతులు కల్పించి క్రీడాకారులను ప్రభుత్వం పోత్సహించాలి- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**



కొత్తగూడెం టౌన్ ఫిబ్రవరి 28 ( తెలంగాణ పత్రిక)క్రీడలతో సమైక్య భావన, యూవకుల మధ్య సంబంధాలు మెరుగుపడతాయని సీపీఐ భద్రాద్రి జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. పట్టణంలోని ప్రగతి మైదానంలో ఆర్గనైజర్ హరీష్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను శుక్రవారం సాబీర్ పాషా ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభలో ఆయన మాట్లాడుతూ గ్రామీణ, పట్టణ మారుమూల ప్రాంతాల క్రీడాకారుల నైపుణ్యాన్ని వెలికితీయడానికి ఇలాంటి పోటిలు దోహద పడతాయని తెలిపారు. యువకులు అసాంఘిక శక్తులవైపు ఆకర్షతం కాకుండా చదువులు, క్రీడా, సాంస్కృతిక రంగాలవైపు దృష్టిసారించి ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవాలని సూచించారు. ఓడిన క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించి గెలుపుకోసం మరింత కృషి చేయాలని కోరారు. క్రీడలు, సాంస్కృతిక రంగాలను ప్రభుత్వం ప్రోత్సహించాలని, అన్ని ప్రాంతాల్లో క్రీడామైదానాలు, ఆట వస్తువులను సమకూర్చాలని కోరారు. కార్యక్రమంలో కొత్తగూడెం ట్రాఫిక్ ఎస్ఐ నరేష్ , నాయకులు నేరెళ్ల రమేష్, చల్ల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## కుంగ్ఫు కరాటేలో సత్తా చాటిన రాంపూర్(కలన్) పాఠశాల విద్యార్థులు



తెలంగాణ పత్రిక జుక్కల్ ప్రతినిధి :సంగారెడ్డిలో ఫిబ్రవరి 26వ తేదీన ఆదివారం వారియర్స్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన 2వ ఓపెన్ నేషనల్ కుంగ్ఫు కరాటే పోటీలలో పిట్లం మండలం రాంపూర్(కలన్) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థినిలు 3 గోల్డ్ మెడల్స్,3 సిల్వర్ మెడల్స్ సాధించారు. కుంగ్ఫు మాస్టర్ శివప్రసాద్ పాఠశాల విద్యార్థులను,ప్రధానోపాధ్యాయులు శ్రీలతతో పాటు పాఠశాల ఉపాధ్యాయ బృందం పాఠశాల విద్యార్థులను అభినందించారు. విద్యార్థులకు శుక్రవారం సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉ పాధ్యాయులు విట్టల్,అధ్యాపక బృందం సాయిబాబు,సయ్యద్ నబీ,బుజ్జయ్య, స్వరూప,రాజు, శివనాగేశ్వరరావు, నీలిమ, పిటి మల్లేష్,పాఠశాల విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## మిర్చి రైతులపై కనికరం లేని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు

**- బూర్గంపాడు మండలంలో మిర్చి పంటని సందర్శించిన సిపిఎం పార్టీ మండల కమిటీ - సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు.**



కొత్తగూడెం ఆర్ సి, ఫిబ్రవరి 28 (తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఆంధ్ర తెలంగాణ సరిహద్దు ప్రాంతమైన, బూర్గంపాడు మండల కేంద్రంలోని, మిర్చి రైతులపై కనికరం లేని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గిట్టుబాటు రేటు ఇవ్వకుండా, దళారులకు తాకట్టు పెడుతున్న మోడీ సర్కార్ ఎకరానికి లక్షన్నర పెట్టుబడి పెడుతున్న కౌవులు రైతులు భార్య మెల్లో పుత్తులు బంగారం బ్యాంకుల్లో తాకట్టుపెట్టి, మిర్చి పంటకు పెట్టుబడి పెట్టి ఆరుగాలం చేసిన పంట చేతికి వచ్చిన తర్వాత ప్రభుత్వం గిట్టుబాటు రేటు ఇవ్వకుండా సోద్యం చూస్తున్న ప్రభుత్వాలు, రైతులు ఏం చేస్తారో ఇంత అన్యాయం రేటు లేకుండా ప్రభుత్వాలు వ్యవహరిస్తున్న తీరు మార్చుకోవాలి, కనీసం కింటాకి 25000 గిట్టుబాటు రేటు రైతులకి ఇవ్వాల్సిందే, రేటు కల్పించకపోతే రైతులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కల్పించిన వారు అవుతారు, రైతులకు 13,000 వేలకే అమ్ముకోమని చెప్పటం దారుణం, కనీసానికి కూలీలకు కూలి రేట్లు కూడా రాని విధంగా 13000 రేటు నిర్ణయించడం సిగ్గుచేటు ఈ ప్రభుత్వాలకి రైతులు బుద్ధి చెబుతారు, వెంటనే రైతులకి గిట్టుబాటు రేటు 25000 వేలు ఇవ్వాల్సిందేనని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుంది. రైతులు దగ్గర పంట దళారుల చేతిలోకి పోయిన తర్వాత 25000, 30 వేలకు కూడా రేటు పెంచి దళాలను, బాగు చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మొండి వైఖరి మార్చుకోవాలి ప్రభుత్వాన్ని రైతులు గట్టిగా నిలదీయాల్సింన అవసరం రైతుల పైన ఉందని, అందుకు సిపిఎం పార్టీ రైతులకు అండదండలు ఉంటుందని అన్నారు, ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు పాండవుల రామనాథం, రాయల వెంకటేశ్వర్లు,భయ్యా రాము,కందుకూరి నాగేశ్వరావు, గుంటక కృష్ణ,కత్రి ప్రతాప్, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం




కొండపాక, ఫిబ్రవరి 28,(తెలంగాణ పత్రిక):గజ్వేల్ నియోజకవర్గం కొండపాక మండలం మర్పడగా గ్రామానికి చెందిన గుడికందుల బిక్షపతి అనే వ్యక్తి పిట్స్ వచ్చి మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న డీసీసీబీ జిల్లా అధ్యక్షులు చిట్టి దేవేందర్ రెడ్డి మృతుని కుటుంబాన్ని పరామర్శించి 5000రూపాయల ఆర్థిక సహాయం అందించి, బాధిత కుటుంబానికి భరోసా కల్పించారు.

## ఎమ్మెల్యే మెచ్చా ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్పార్టీలో చేరికలు

**- కాంగ్రెస్, బిజెపి నుంచి బి ఆర్ ఎస్పార్టీలో చేరిన 15కుటుంబాలు**

**- పలు కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే మెచ్చా**





తెలంగాణ పత్రిక అశ్వారావుపేట ఫిబ్రవరి 28:అశ్వారావుపేట నియోజక వర్గ బి ఆర్ ఎస్పార్టీ ఇంచార్జీ మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు నేడు అశ్వారావుపేట మండలంలో పర్యటించి పలు కుటుంబాలను పరామర్శించారు. పేరాయిగూడెం(గ్రామం)లో జుజ్జురపు శ్రీరామ్ మూర్తి కంటి ఆపరేషన్ చేయించుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న వారిని మరియు కలపాల బాబురావు ప్రమాదవశాత్తు గాయపడి చికిత్స తీసుకొని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న వారిని పరామర్శించారు. ఇటీవలే వినాయకపురం(గ్రామం)లో ధైద భార్గవి ఇల్లు షార్ట్ సర్క్యూట్ కారణంగా పూర్తిగా కాళిపోవడంతో ఈరోజు వారి వద్దకు వెళ్లి పరామర్శించి బిర్రం వెంకటేశ్వరరావు ఏర్పాటు చేసిన ఇంటి సామాగ్రిని మెచ్చా చేతులమీదుగా బాధితులకు అందజేశారు. అలాగే ప్రభుత్వం వెంటనే నష్ట పరిహారం అందించాలని ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ప్రాజెక్టులో వేంపాటి సోములు ఇటీవలే మృతి చెందగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబసభ్యులను పరామర్శించారు. (అనంతరం గ్రామస్థులతో కలిసి ఆత్మీయంగా మాట్లాడుతూ సమయం గడిపారు) కొత్తురు గ్రామంలో శెట్టిపల్లి శ్రీనివాస్ రెడ్డి అనారోగ్యంతో బాధపడుతున్న నేపథ్యంలో వారిని పరామర్శించారు అలాగే కొర్రి సింగరాజు ఇటీవలే ప్రమాదవశాత్తు మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. గాండ్లగూడెం గ్రామ కాంగ్రెస్ మరియు బిజెపి పార్టీలకు చెందిన 15కుటుంబాలు నేడు అశ్వారావుపేట నియోజకవర్గ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ఆధ్వర్యంలో బి ఆర్ ఎస్పార్టీలో చేరాయి.. అనంతారంలోని నవీన్ నివాసం వద్ద 15 కుటుం బాలకు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు(చేరిన వారిలో కునుసోతు రాంబాబు,శ్రీరామ్,కునుసోతు రమేష్,పవన్, భుఖ్య ప్రసాద్, మాలోతు చంటి, కృష్ణ వేణి,లావుద్య రమేష్,పాండు, వంకదోత్ ఏసు,వెంకట రెడ్డి, ముడ్ భాస్కర్ రావు,కునుసోతు రంగారావు,మహేందర్, భూక్య మంగారావు, ప్రేమ్ ఉన్నారు).- ఉట్లపల్లి గ్రామంలో ఇటీవలే విద్యుత్ వేర్లు తగిలి కేత లాస్య మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామ్ మూర్తి,మాజీ వైస్ ఎంపిపి ఫణీంద్ర, మోహన్ రెడ్డి, బిర్రం వెంకటేశ్వరరావు,చందా లక్ష్మి నరసయ్య,జక్కుల రాంబాబు, మిండ పెద్ద దుర్గారావు,అశ్వారావుపేట టౌన్ పార్టీ అధ్యక్షులు సత్యవారపు సంపూర్ణ,చిన్నబ్బాయి,నాని బాబు,మనోహర్, బజారయ్య,శ్రీను,రాంబాబు, గంధం ఆనంద్,తగరం హరి,ఉప్పల మురళీ,గాలి రాంబాబు,జక్కుల నాగేశ్వరరావు, పురేటి చిలకారావు,తుంపాటి రమేష్,రొయ్యల సత్యనారాయణ,లోకం అశ్విని కుమార్,బోగి వెంకటేశ్వరరావు,ఉప్పల నాగు, ఉదయ్ కుమార్,సత్యనారాయణ,దుర్గారావు,ఉప్పల ప్రసాద్,ప్రసన్న,ఊకె రామారావు,జెట్టి ప్రసాద్,వనపర్తి మహేశ్వరరావు,పుల్లయ్య,లక్ష్మణ్ రావు, మడకం రామకృష్ణ,అజయ్,నరేష్,కిరణ్,కోడూరి నాగేశ్వరరావు,వెంకటేశ్వ రరావు, ప్రభాకర్,రాంబాబు,లక్ష్మి నారాయణ,తదితరులు ఉన్నారు.

## హై స్కూల్ కు వాటర్ ప్లాంట్ వితరణ.. విద్యార్థులు సైన్స్ కృత్యాల ప్రదర్శన..



(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు ఫిబ్రవరి 28: మండలంలోని మేరాజుపల్లి జిల్లా పరిషత్ హై స్కూల్ కు పక్కనే ఉన్న ప్రాథమిక పాఠశాల రిటైర్డ్ హెచ్ఎం సంపత్ రావు రూ. 32వేలతో విద్యార్థుల కోసం త్రాగునీటి శు ద్ధీకరణ యంత్రం ఏర్పాటు చేశారు. దీనిని ఎంఈఓ రాందాస్ శు క్రవారం ప్రారంభించారు. రాందాస్ తో పాటు ఉపాధ్యాయులు సంపత్ రావు ను అభినందించారు. జడ్పీహెచ్ఎస్ లో విద్యార్థుల సైన్స్ ప్రదర్శన కృత్యాలను ఎంఈఓ హెచ్ఎం మంగతాయి తో కలిసి ఓపెన్ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో టీచర్స్ శశి కుమార్,స్వామి,కరుణాకర్,హరిసింగ్, జనిత,మధుకర్,రాజు, చంద్రయ్య, రజిత, స్వప్న,శ్రావణి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# ఘనంగా సంత్ సేవాలల్ జయంతి వేడుకలు



హుజూర్ నగర్ నియోజక వర్గ ఇన్చార్జి, ఫిబ్రవరి 28, (తెలంగాణ పత్రిక) హుజూర్నగర్ నియోజకవర్గంలో రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న శ్రీశ్రీశ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు అంబరాన్ని అంటాయి .ఇట్టి కార్యక్రమానికి సభా అధ్యక్షత బానోతు తులసి రామ్ నాయక్ వహించారు. సాంప్రదాయ గురువులచే బోగ్



బండారు కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. జయంతి ఉత్సవానికి ముఖ్యఅతిదులుగా సీఐ చరమందా రాజు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భూక్య మంజు నాయక్ లు పాల్గొన్నారు.ఇట్టి కార్యక్రమంలో సీఐ మాట్లాడుతూ ముందుగా రామ్ రామ్ జై సేవాలాల్ అంటూ వారిని ఉత్తేజపరుస్తూ గిరిజన జాతి బిడ్డలు మేము దేనికి తీసుకోము మేము ఎక్కడ తక్కువ కాదు అన్న రీతులు హుజూర్నగర్ నియోజకవర్గ కేంద్రంలో ఇంత భారీ ఎత్తున జయంతిని జరుపుకోవడం సంతోషించదగ్గ విషయం అని మనం ఎక్కడ పుట్టామ, ఎట్లా పుట్టామనేది కాదని ఎలా బ్రతుకుతున్నామా అనేది ముఖ్యమని ఈ నియోజకవర్గంలో ఉన్న గిరిజన పుత్రులు చాలా ముందున్న జాతి బిడ్డలు అని మహబూబ్నగర్ ప్రాంత గిరిజనులకు ఇక్కడే వారికి చాలా వ్యత్యాసం ఉన్నదని ఇక సేవాలాల్ జాతి గురించి మాట్లాడాలంటే ఎక్కడ తగ్గేది లేదని దైవ కార్య గురించి తీసుకున్నట్లయితే మోతీ రామ్ బాబా కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి తో సమానంగా ఆయనతో పాచికలాడి ఆయనకు సీఈఓ గా అప్పట్లోనే పనిచేశారని గిరి పుత్రుడు అయి ఉండి వెంకటేశ్వర స్వామి కి సమానంగా గిరిజన జాతిని ముందుకు తీసుకెళ్లారని ఇక సేవాలాల్ గురించి చెప్పాలంటే బ్రిటిష్ వారు మన దేశం మీద దాడి చేసి గిరిజన జాతిని తక్కువ చేసే క్రమంలో సేవాలాల్ ఒక ఆశ్రమం ఏర్పాటు చేసి జాతికి పునర్జీవం వచ్చేలా చేశారని అందుకోసమే వారికి మనమందరం రుణపడి ఉన్నామని గిరిజనులు అంటే సారా కాచుకొని బ్రతికేవారు అనే పేరు రాకుండా మంచిగా చదివి ఎటుకో ఉద్యోగం సంపాదించే విధంగా యువత అడుగులు ముందుకు వేయాలని ముఖ్యంగా గ్రామాల్లో మద్యపానాన్ని నిషేధించాలని అన్నారు. మంజు నాయక్ జాతిని ఉద్దేశించి మాట్లాడుతూ సేవాలాల్ వారసత్వం పుంజుకొని భవిష్యత్ తరాలకు ఆదర్శంగా ఉండాలని అన్నారు .ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ భూక్య గోపాల్ నాయక్ మాజీ జెడ్పిటిసి మోతిలాల్ నాయక్ జిల్లా గిరిజన నాయకులు ధరావత్ నవీన్ నాయక్ తహసిల్దార్ మగా, లకావత్ సైదులు నాయక్, మాలోతు భీముడు నాయక్, మాజీ ఎంపీపీ



పార్వతి కొండా నాయక్, మాజీ సర్పంచ్ బానోతు వీటీ నాయక్, తేజావత్ రాజా నాయక్, తేజవత్ సైదులు, తేజావత్ రవి నాయక్, మాజీ ఎంపిటిసిలు బాల నాయక్ భరత్ నాయక్ నీమ నాయక్ శౌరినాయక్ మాజీ సర్పంచ్ హుస్సేన్ నాయక్ లక్ష్మీబాయి తన్నీరు మల్లికార్జున కోతి సంపత్ రెడ్డి, సక్రు నాయక్ సిపిఎం పాండు రవి నాయక్ అంబేద్కర్ చరణ్ నాగరాజు భాస్కర్ నాయక్ నాగేశ్వరావు శీను నాయక్ యాంకు ప్రేమ్ మాజీ సర్పంచ్లు రవి నాయక్ రామారావు నాయక్ గోవిందు నాయక్ పిఎసిఎస్ వైస్ ప్రెసిడెంట్ బాబు నాయక్ మధునాయక్ లిఫ్ట్ చైర్మన్ నాగు నాయక్ సిరి హాస్పిటల్ మేనేజ్మెంట్ నాగు నాయక్ మాజీ ఎంపీటీసీ బక్షా నాయక్ మోహన్ భూక్య రవీందర్ నాగు నాయక్ చింటూ హుజూర్నగర్ నియోజకవర్గ గిరిజన నాయకులు తదితరులు అదేవిధంగా హుజూర్నగర్ ఆర్ డి ఓ గారు వంగర శ్రీనివాసులు డిఎస్పి శ్రీధర్ రెడ్డి సీఐ చరమంద రాజు ఏడు మండలాల ఎమ్మార్వోలు ఎంపీడీవోలు ఎలక్ట్రిసిటీ ఏ డి సక్రు నాయక్ అగ్రికల్చర్ ఏడి రవి నాయక్ ఇస్లావత్ బాలాజీ నాయక్ కృష్ణ నాయక్ చంద్రమౌళి కోలాటం మాస్టర్ శివాజీ పూజారులు ప్రేమ్చంద్ నాయక్ సోమల దాదా పెద్ద ఎత్తున గిరిజన సాంప్రదాయ వస్త్రధారులతో హుజూర్నగర్ ఇందిరా సెంటర్ నుండి పాత బస్టాండ్ నుండి భారీ ర్యాలీ గా వెల్లి టౌన్ హాల్ నందు సభ నిర్వహించడం జరిగింది.

## బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎంపీపీ నెమ్మాది బిక్షం



పెన్ పహాడ్ ఫిబ్రవరి 28 తెలంగాణ పత్రిక : మండలంలోని అనంతారం గ్రామానికి చెందిన పల్లె పంగు మదన్ సతీమణి పల్లెపంగు రాణి ఇటీవలమరణించిన వారి కుటుంబాన్ని శుక్రవారం మాజీ మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు నెమ్మాది బిక్షం పరామర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.మనో ధైర్యంగా ఉండాలని వారి కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు. వారి వెంట మాజీ మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు పొదిల నాగార్జున బి ఆర్ ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు దంతాల వెంకన్న, మాజీ గ్రామ ఎంపీటీసీ రేవతి పరంధాములు, గ్రామ శాఖఅధ్యక్షులు కట్ల నాగార్జున, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దంతాల సత్యనారాయణ, పుట్ట సతీష్ శ్రీనివాస్, మామిడి చిన్ని, మామిడి నాగయ్య మామిడి శ్రీకాంత్ మామిడి సతీష్ పాల్గొన్నారు.

## హోరాహోరీగా 2 తెలుగు రాష్ట్రాల మహిళ కబడ్డీ పోటీలు

### - పోటీలను ప్రారంభించిన పోశం నర్సిరెడ్డి



హుజూర్ నగర్ నియోజక వర్గ ఇన్చార్జి,ఫిబ్రవరి 28 తెలంగాణ పత్రిక : హుజూర్ నగర్ నియోజక వర్గం మేళ్లచెరువు మహాశివరాత్రి పండుగ సందర్భంగా రెండు తెలుగు రాష్ట్రాల మహిళ ఇన్విటేషన్ కబడ్డీ టోర్నమెంట్ పోటీలను కృషి ఫౌండేషన్ అధినేత పోశం నర్సిరెడ్డి, మాజీ ఎంపీపీ కొట్టే పద్మ సైదేశ్వర రావు ఇట్టి పోటీలను శుక్రవారం ప్రారంభించా రు. ఇట్టి పోటీల బహుమతుల వివరాలు ప్రథమ బహుమతి 1 లక్ష రూపాయలు ద్వితీయ బహుమతి 70 వేల రూపాయలు తృతీయ బహు మతి 30 వేల రూపాయలు చతుర్ద బహుమతి 20వేల రూపాయలు. ఇట్టి పోటీలకు విజయనగరం, శ్రీకాకుళం, కృష్ణ ,హైదరాబాద్, నల్లగొండ, కరీంనగర్, చిత్తూరు, రంగారెడ్డి జిల్లాల నుండి టీమ్స్ వచ్చాయని తెలిపారు. పోటీలో గెలుపొందిన వారికిబహుమతుల ప్రధానోత్సవం 02-03- 25 ఆదివారం చేయనున్నారని ఆర్గనైజేషన్ కమిటీ సభ్యులు తెలియజేశారు.అదేవిధంగా బండలాగు బల ప్రదర్శన పోటీలు కొనసాగుతున్నాయి.రెండు పోటీలు అట్ట హాసంగా కొనసాగుతున్నాయి. ప్రజలు కుటుంబ సమేతంగా వచ్చి వీక్షిస్తున్నారు.

## ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ హనుమంత రావు

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 28:మార్చి 5వ తేదీ నుండి 25వ తేదీ వరకు నిర్వహిస్తున్న ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరముల పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ హనుమంత రావు అధికారులను ఆదేశించారు.శుక్రవారం రోజు కలెక్టరేట్ సమావేశం మందిరంలో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ పై చీఫ్ సూపర్ డెండెంట్, సిట్టింగ్ స్క్వాడ్, డిపార్ట్మెంటల్ అధికారులకు ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలో ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరముల వార్షిక పరీక్షలు 2025 మార్చి 5వ తేదీ నుండి మార్చి25వ తేదీ వరకు జరుగుతాయని,జిల్లా లో 29 కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.పరీక్షలు రాసేందుకు ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర విద్యార్థులు 6208 మంది ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 6350 మంది మొత్తంగా 12558 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. చీఫ్ సూపర్ డెండెంట్, సిట్టింగ్ స్క్వాడ్, డిపార్ట్మెంటల్ అధికారులు ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా చుడాలన్నారు. ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు నిర్వహించే పరీక్షల నిర్వహణకు ఉదయం 8గంటల వరకే విద్యార్థులు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని అన్నారు.సంబంధిత అధికారులు కేటాయించిన విధులను అత్యంత జాగ్రత్తతో అప్రమత్తంగా నిర్వహించాలన్నారు. ప్రశ్నాపత్రాల తరలింపు లో అత్యంత భద్రత తీసుకోవాలన్నారు.విద్యార్థులు సమయానుకూలంగా పరీక్షా కేంద్రాలకు చేరే విధంగా ఆర్టీసీ బస్సులు నడపాలని, నిరంతరం పరీక్ష కేంద్రాలలో విద్యుత్తు సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని,మున్సిపాలిటీ, గ్రామపంచాయతీ పరిధిలో,ఎండలు ఎక్కువగా ఉన్నందున త్రాగునీరు ఏర్పాటు చేయాలన్నారు.పరీక్ష కేంద్రాల్లో



శానిటేషన్ అన్ని పరీక్ష కేంద్రాలలో ఫస్ట్ ఎయిడ్ కిట్లను,వైద్య సౌకర్యాలు అందుబాటులో ఉంచాలన్నారు.పరీక్షా కేంద్రాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, ప్రశ్నాపత్రాల కవరు శీలు తీయటం, జవాబు పత్రాలను కవరులో ఉంచి శీలు వేయడం సీసీ కెమెరాల పర్యవేక్షణలో జరుగుతుందన్నారు.మొబైల్ ఫోన్లను అనుమతించడం జరగదన్నారు .పరీక్షల నిర్వహణ సమయంలో 144సెక్షన్ అమల్లో ఉంటుందని, పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో జిరాక్స్ సెంటర్లు మూసి వేయించాలన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్,సిట్టింగ్ స్క్వాడ్ పరీక్ష కేంద్రాలలో ఆకస్మికంగా సందర్శిస్తూ పరీక్షల నిర్వహణ సక్రమంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్ష కేంద్రాల్లోకి సంబంధిత అధికారి చే జారీ చేయబడిన ఐడి కార్డులు ఉంటేనే తప్ప ఇతరులను ఎట్టి పరిస్థితుల్లో అనుమతించడం జరగదు అన్నారు. విద్యార్థులు హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకోవాలని అన్నారు.టెలీ మానస్ ద్వారా విద్యార్థులు మానసిక ఒత్తిడి లకు లోను కాకుండా ఉండడానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్,జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రోజా రమణి,జిల్లా ఎగ్జామ్స్ కమిటీ అధికారి మంజుల,ప్రభజస్టిస్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఆలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్...





యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 28ఆలేరు జడ్పీహెచ్ఎస్ స్కూల్ ను యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు ఆకస్మికంగా తనిఖీ చేసినారు.శుక్రవారం రోజు సైన్స్ డే లో భాగంగా స్కూల్లో విద్యార్థులు ఏర్పాటు చేసిన సైన్స్ ఫెయిర్ కార్యక్రమ మును పరిశీలించి విద్యార్థులను అభినందించడం జరిగినది.తదుపరి విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజన పథకం స్కూల్లో మెనూ ప్రకారం ఇస్తున్నారా లేదా అని విద్యార్థులు అడిగి తెలుసుకోవడం జరిగింది . జిల్లా కలెక్టర్ గారు విద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేయడం జరిగింది.స్కూల్ పరిసర ప్రాంతంలో ఉన్న కిచెన్ గార్డెన్ ను పరిశీలించి కిచెన్ గార్డెన్ లో ఉన్న కూరగాయలు, ఆకుకూరలు చూసి మంచిగా ఉన్నదని ఉపాధ్యాయులను అభినందించడం జరిగినది.స్కూల్లో ఉన్న ఎన్సిసి విద్యార్థులు మధ్యాహ్న భోజన సమయంలో వేస్టేజ్ ని కిచెన్ గార్డెన్ లో వేసే విధంగా చూస్తున్నందున వారిని అభినందించడం జరిగినది.

## మేరు సంఘ సమస్యలను అసెంబ్లీలో ప్రశ్నిస్తా - అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి:-28 నిజామాబాద్ జాతీయ టైలర్స్ డే సందర్భంగా ఆదర్శనగర్ మేరు టైలర్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో మేరు సంఘంలో నిర్వహించిన టైలర్స్ డే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నిజామాబాద్అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొనడం జరిగింది.ఎమ్మెల్యే మాట్లాడుతు కేంద్ర ప్రభుత్వం కులవృత్తులను ప్రోత్సాహించే విదంగా విశ్వకర్మ యోజన పథకం తీసుకురావడం జరిగిందన్నారు. ఈ పథకం ధ్వరా కుల వృత్తులు చేసుకునేవారికి చేయూతగా పని నైపుణ్యాన్ని పెంపొందించే శిక్షణ తరగలు మరియు శిక్షణ సమయంలో 500 ఉపకారవేతనం ఇవ్వడం జరుగుతుందన్నారు, పనిముట్లు ఇతర పరికరాలకు ఎటువంటి పూచి కత్తు లేకుండా 2 లక్షల వరకు బ్యాంకులు రుణాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. టైలర్స్ పని చేసుకునే మేరు కులస్థులు ఎన్నో సమస్యలతో సతమతం అవుతున్నారని వాళ్ళ న్యాయపరమైన డిమాండ్లను అసెంబ్లీలో లేవనేత్తుతనని హామీ ఇచ్చారు.

డిమాండ్స్

- మేరు కులావృత్తులు చేసుకునే వారికీ ఉచిత కరెంటు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.
- మేరు కుల కార్పొరేషన్ ఏర్పాటుకు పరిమితం కాకుండా మేరు కుల



సంఘం అభివృద్ధికి తగిన నిధులు కేటాయించాలి.

- మేరు కుల వృత్తులు చేసుకునే వారికీ ప్రభుత్వం చొరవ తీసుకోని 5 లక్షల ఇన్సూరెన్స్ కూడా ఇవ్వాలని డిమాండ్ చేసారు.అలాగే 50 ఏళ్ళు పై బడిన మేరు సోదరులకు పెన్షన్ సదుపాయం కూడా కల్పించాలని అన్నారు.
- బట్టలు కుట్టే దర్జీ సోదరి, సోదరిమనులకు కుట్టు మిషన్లు ఉచితంగా అందించే కార్యక్రమాన్ని ప్రభుత్వాలు చేపట్టి కుల వృత్తులు చేసుకునే వారికీ చేయూతనివ్వాలని అన్నారు.

అంతర్జాతీయ టైలర్స్ డే సందర్భంగా కుల వృత్తి చేసుకునే వారికీ ధన్ పాల్ లక్ష్మి బాయ్ అండ్ విఠల్ గుప్తా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 5 కుట్టు మిషన్లు ఉచితంగా ఇస్తానని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగ కిషన్, జిల్లా అధ్యక్షులు సోమా హనుమంతరావు, నగర అధ్యక్షులు దశరథమ్, స్థానిక మాజీకార్పొరేటర్ గడుగు రోహిత్, మాజీ కార్పొరేటర్ఎర్రం సుదీర్, మేరు సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చొరవతో దిగివచ్చిన ప్రభుత్వం

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి:-28 ఐలపూర్ ఎస్సి బాలుర హాస్టల్ కు ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి ఒత్తిడి తో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం నాడు 2కోట్ల40లక్షలు రూపాయలు మంజూరు చేస్తూ జీవో విడుదల చేసింది ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల వసతి గృహానికి నిధులు మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు అదే విధంగా నియోజకవర్గంలో ఉన్న మిగతా వసతి గృహాలకు కూడా నిధులు మంజూరు చేయాలని కోరారు



## చికుర్తి ఉన్నత పాఠశాలలో ఘనంగా సైన్స్ దినోత్సవం



జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి బాబురావు ఫిబ్రవరి 28 న్యాల్ కల్ మండల పరిధిలోని చీకుర్తి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చీకుర్తి లో జాతీయ సైన్స్ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రేష్మ యాస్మిన్ ప్రారంభించారు. 6 నుండి 10వ తరగతి విద్యార్థులు పాఠ్యాంశాల లోని వివిధ రకాల భావనలకు సంబంధించిన, నమూనాలను, ప్రయోగాలను నిర్వహించారు. శాస్త్రీయ భావనల నిత్యజీవిత వినియోగంలో భాగంగా, వివిధ రకాల ఎగ్జిబిట్లను తయారు చేసి రూపొందించారు. మోడల్ హౌస్, పశువుల కాపరి చెప్పులు, గాలిలో గల వివిధ వాయువులు, షాపింగ్ , చిత్రలేఖనం, క్విజ్ పోటీలు నిర్వహించారు. విజేతలందరికీ బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు స్వరూప రాణి , హంస ,రాజేశ్వరి, నీలకంఠయ్య ,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## దోమకొండ వాసవి పాఠశాలలో సైన్స్ ఫెయిర్



కామారెడ్డి, ఫిబ్రవరి 28,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలోని వాసవి పాఠశాలలో విద్యార్థులు శుక్రవారం మేధాశక్తితో తయారుచేసిన ఐటమ్ లను సైన్స్ ఫెయిర్ లో ప్రదర్శించారు పలువు విద్యార్థులు తయారుచేసిన మిలిటరీకి సంబంధించిన ప్రదర్శనలు విద్యార్థులను ఆకట్టుకున్నాయి వివిధ రకాల ప్రాజెక్టు వర్క్ లను విద్యార్థులు ప్రదర్శించగా విద్యార్థులు తల్లిదండ్రులు విద్యార్థులు తయారుచేసిన విద్యార్థులను ప్రోత్సహించారు పాఠశాల ఉపాధ్యాయులు రామచంద్రం లతోపాటు పిల్లల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ముమ్మరంగా పసుపు సాగు

చాపాడు:వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు భూములు పదును కావడంతో రైతులు పూర్తిగా వ్యవసాయ పనుల్లో నిమగమయ్యారు. పసుపు సాగు ముమ్మరం చేశారు. కుందూ నదీ పరిధిలో రైతులు దుక్కిళ్ళు, వరి నారు సాగుకు ఏర్పాట్లు, కాలువలలో పూడికతీత, నారుమడి కయ్యల ఏర్పాటు వంటి పనులలో పూర్తిగా నిమగమయ్యారు. పంటపొలాలలో రైతులు పసుపు సాగు చేస్తూ కనిపిస్తున్నారు. జిల్లాలో గత వారంలో వర్షాలు పడటం, సాగుకు సమయం ఆసన్నం కావడంతో సాగు చేపడుతున్నారు. కుందూ పరిధిలో వరి పంట సాగు చేసేందుకు రైతులు నిమగమయ్యారు. మండల పరిధిలో గత ఏడాది 250 ఎకరాలలో పసుపు పంట సాగుఅయినది. ఈ ఏడాది సాగు మరింత పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రస్తుతం విత్తనపు ధర అత్యధికంగా పుట్టి (300) కిలోలు రూ.13 వేల వరకు ధర పలుకుతుంది. ఎకరాకు ఐదు పుట్ల వరకు రైతులు సాగుకు ఉపయోగిస్తున్నారు. విత్తనపు పసుపును గత ఏడాది సాగు చేసిన రైతులు నుండి సేకరిస్తున్నారు. మైదుకూరు మండలం కెసి లింగాయపల్లి బండివారిపల్లి, ఉత్సలవరం, గంజికుంట ప్రాంతాల నుండి కొనుగోలు



చేసి తీసుకు వస్తున్నారు .ఎకర సాగుకు కూలీలు, విత్తనం ,కాడెద్దులు తో కలిపి రూ.60 వేల వరకు ఖర్చులు అవుతున్నాయని రైతులు పేర్కొంటున్నారు. వర్షాలు తక్కువగా పడినప్పటికీ పసుపు సాగుకు అదును దాటుతుందని రైతులు ముమ్మరంగా సాగుచేస్తున్నారు

# జలసేద్యం.. ఆరోగ్య భాగ్యం



మిర్యాలగూడ: అతనో సాధారణ రైతు కుటుంబంలో జన్మించాడు. డిగ్రీ వరకు చదివినప్పటికీ వ్యవసాయంపై మక్కువతో తమకున్న భూమిలో పలు రకాల పంటలు సాగిస్తున్నాడు. అందరిలా కాకుండా.. వినూత్నంగా, ఆరోగ్యకరంగా ఆకుకూరలు పండించాలని సంకల్పించి.. ఇది వరకే సాగు చేస్తున్న వారి సలహాలతో జలసేద్యాన్ని ప్రారంభించాడు. ఇటీవలే పంట వినియోగానికి సైతం వచ్చింది. జలసేద్యం కోసం మిర్యాలగూడలోని బైపాస్ రహదారి పక్కన పది గుంటల స్థలంలో సుమారు రూ.50లక్షల వ్యయంతో ప్రత్యేకంగా పాలీ హౌస్ ఏర్పాటు చేశాను. వీటి ప్రత్యేకత ఏంటంటే కాలమేదైనా వాతావరణం మారకుండా చూసుకుంటాయి. దీంట్లో భాగంగా తొలుత ఆకుకూరల విత్తనాలను చిన్న చిన్న ట్రేలలో కోకోపిట్(కొబ్బరి పీచు పొడి)లో 15 రోజుల పాటు ఉంచుతాం. అనంతరం ఆ మొక్కలను పైపు ఛాంబర్లలోకి మార్చుతాం. ఇందులో ఎటువంటి మట్టి, కోకోపిట్ ఉండదు. వీటికి పైపుల ద్వారానే కావాల్సిన పోషకాలు అందిస్తాం. మొత్తం మూసి ఉంచడం వల్ల ఎటువంటి పురుగులు, దోమలు లోపలికి రావు. మరీ అవసరమైతే వేప నూనె మాత్రం కొడతాం. నిరంతరం 30డిగ్రీల సెల్సియస్ లోపు ఉష్ణోగ్రత ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటాం. సాధారణ పద్ధతిలో పండించిన ఆకుకూరల్లో అధిక శాతం వృథాగా పోతుంది. జలసేద్య పద్ధతిలో పండించిన ఆకుకూరల్లో ఎటువంటి వృథా ఉండక పోగా.. కాడలు సైతం తినొచ్చు. ఆరోగ్యంతో పాటు రుచిలో ఎంతో వ్యత్యాసం ఉంటుంది. ప్రస్తుతం పాలకూర, తోటకూర, చుక్కకూర, కొత్తిమీర, పుదీనా, చెర్రీ టమాట వంటి పంటలు సాగు చేస్తున్నాం. నా పేరు పడిగపాటి వెంకట్‌రెడ్డి. మాది దామరచర్ల మండలం బొత్తలపాలెం గ్రామం. నాకు వ్యవసాయం అంటే ఎంతో ఇష్టం.

దీంతో కొన్నేళ్లుగా వ్యవసాయంలో వినూత్న పద్ధతుల్లో పంటలు సాగు చేస్తున్నాను. ప్రజలకు ఆరోగ్యకరమైన ఆకుకూరలు అందించాలనే లక్ష్యంతో అన్వేషిస్తుండగా.. యూట్యూబ్‌లో హన్మకొండకు చెందిన రవికిరణ్‌రెడ్డి వీడియోలు చూసి వారి సలహాలతో జలసేద్య పద్ధతిలో

ఆకుకూరలు సాగు చేయడం ప్రారంభించాను. ప్రస్తుతం మేము ఇటీవలే ప్రారంభించిన హెూటల్ విహార్‌లో ఈ ఆకుకూరలు, కూరగాయలు వినియోగిస్తున్నాం. దీంతో పాటు ఇక్కడికి వచ్చిన వినియోగదారులకు సైతం ఆకుకూరలు విక్రయిస్తున్నాం. ప్రతి 25 రోజులకోసారి పంట వస్తుంది. త్వరలోనే ఆన్‌లైన్‌లో విక్రయాలు ప్రారంభించి.. డోర్ డెలివరీ సైతం చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం.

# కొలువుల గ్రంథాలయం

సూర్యాపేట: సూర్యాపేట జిల్లాకేంద్ర గ్రంథాలయం కొలువులకు నిలయంగా మారింది. వివిధ పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలు అందుబాటులో ఉండటంతో అభ్యర్థుల సన్నద్ధతకు ఉపయోగపడుతోంది. పట్టణ ప్రజలే కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుంచి అభ్యర్థులు వచ్చి చదువుకొని ఉద్యోగాలు సాధిస్తున్నారు. 400 మందికిపై సభ్యత్వాలు పొందగా.. రోజూ 300 పైగా యువకులు, విద్యార్థులు వస్తుంటారు. విశాలమైన గదులతోపాటు, అన్ని రకాల వసతులు, వివిధ దినపత్రికలను అధికారులు సమ కూర్చుతున్నారు. ఈ గ్రంథాలయంలో 28 వేలకుపైగా పోటీ పరీక్షల పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి. ఇక్కడ చదువుకున్న వారిలో చాలామంది పోలీసు, ఉపాధ్యాయ ఉద్యోగాలకు ఎంపికవడం విశేషం. సూర్యాపేట గ్రంథాలయానికి వచ్చి చదువుకున్న వారిలో ఇటీవల వెల్లడైన డీఎస్సీ ఫలితాల్లో 25 మంది ఉద్యోగాలు సాధించారు. కొంతమంది మహి ళలకు వివాహాలు జరిగినా భర్తల ప్రోత్సాహంతో రోజూ వచ్చి చదు వుకొని తమ కొలువు కలను నెరవేర్చుకున్నారు. మాది నిరుపేద కుటుంబం. పెయింటింగ్ పని చేస్తూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్నాను. మా నాన్న మరణంతో మా కుటుంబం దిక్కుతోచని స్థితిలోకి చేరుకుంది. క్రీడలపై మక్కువతో బీపీఈడీ, ఎంపీఈడీ పూర్తి చేసి 2017లో డీఎస్సీ



పరీక్ష రాశాను. కొన్ని మార్కుల తేడాతో ఉద్యోగం కోల్పోయాను. రోజూ పది గంటలు సూర్యాపేట గ్రంథాలయంలో చదువుకొని ఉద్యోగం సాధించాను. సూర్యాపేట మండలం సోలిపేట విధుల్లో చేరాను. మా అక్క ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్నారు. ఆమె స్ఫూర్తితో ఎలాగైనా ఉపాధ్యాయ కొలువు సాధించాలనే పట్టుదలతో సూర్యాపేట గ్రంథాలయానికి వచ్చి చదువుకున్నా. ఇక్కడ మాకు కావాల్సిన పుస్తకాలు ఉన్నాయి. వాటిని రెండు నెలలుగా చదవడంతో ఉద్యోగం వచ్చేందుకు దోహదపడింది. కోదాడ మండలం గణపవరం ఎంపీపీఎస్ పాఠశాలలో విధుల్లో చేరాను.

# కులాంతరాలు లేని సమాజానికై ముందుకు సాగుదాం

నల్గొండ :మనిషిని మనిషి ఇష్టపడి కలిసి జీవిస్తామనే చేసుకున్న ఒప్పందమే పెళ్లి అని మూఢనమ్మకాల నిర్మూలన సంఘం జాతీయ అధ్యక్షులు బైరి నరేష్ అన్నారు. నల్లగొండ పట్టణంలోని స్థానిక అంబేద్కర్ భవన్ లో కులాంతర వివాహితుల సంక్షేమ సంఘం, సామాజిక ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పెదవూర మండలం దళిత సామాజిక వర్గానికి చెందిన హరి ప్రసాద్, నకిరేకల్ నియోజకవర్గం బిసి సామాజిక వర్గానికి చెందిన రాజేశ్వరి ల వివాహం చేయడం జరిగింది. వీరిద్దరు పరస్పరం ఇష్టపడి కులాంతర వివాహితుల సంక్షేమ సంఘాన్ని ఆశ్రయించడంతో ఆదర్శ వివాహం చేయడం జరిగింది. ఈ కులాంతర వివాహానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బైరి నరేష్ మాట్లాడుతూ పెళ్లి అనే బంధం ఈ సమాజాన్ని ముంధుకు తీసుకుపోయే విధంగా ఉండాలని,సమాజానికి ప్రాథమిక మెట్టు కుటుంబం అన్నారు. వివాహ బంధాలను కు..లంతో ముడిపెట్టి మానవ



సంబంధాలలో అంతరాలను సృష్టిస్తున్నారన్నారు. ఇలాంటి కులాంతర వివాహాల ద్వారానే కుల నిర్మూలన జరిగి సమసమానత్వం సాధ్యమైతుందని బాబాసాహెబ్ అంబేద్కర్ అన్న విషయాన్ని గుర్తు చేసారు.భారతదేశం లో కులం అన్ని రంగాలలో పట్టిపీడిస్తుందని వారన్నారు.

# సర్కారు వైద్యం.. అందనంత దూరం?

ఖమ్మం :ఖమ్మం, భద్రాద్రి జిల్లాల్లో 2023లోని పరిస్థితులపై కేంద్ర వైద్యారోగ్య కుటుంబ సంక్షేమశాఖ ఇటీవల వెలువరించిన 'హెల్త్ డైనమిక్స్ ఆఫ్ ఇండియా' నివేదిక ఇదే విషయాన్ని స్పష్టం చేస్తోంది.వేధిస్తున్న సిబ్బంది కొరత భద్రాద్రి జిల్లాలో వైద్యులు, సిబ్బంది కలిపి 490 మంది విధులు నిర్వర్తించాల్సి ఉండగా 316 మంది పనిచేస్తున్నారు. ఆరు సీహెచ్‌సీల్లో స్పెషలిస్ట్ వైద్యుల కొరత వేధిస్తోంది. కొన్నిచోట్ల దంత వైద్యులు, గైనకాలజిస్టులతోనే నెట్టుకొస్తున్నారు. ఖమ్మం జిల్లాలో పీహెచ్‌సీలు-26, పట్టణ ఆరోగ్య కేంద్రాలు-4, ఆరోగ్య ఉపకేంద్రాలు-231 ఉన్నాయి. పీహెచ్‌సీల్లో 76 వైద్యుల పోస్టులకు 27, స్టాఫ్ నర్సులు 70 పోస్టులకు 12, ఎంపీహెచ్ డబ్ల్యూ(ఫిమేల్) 213 పోస్టులకు 45, ఎంపీహెచ్‌డబ్ల్యూ(మేల్) 147 పోస్టులకు 107 పోస్టులు ఖాళీగా దర్శనమిస్తున్నాయి. ఫీల్డ్ వర్కర్స్ 45 పోస్టుల్లో 38 ఖాళీలే. వైద్యారోగ్య కుటుంబ సంక్షేమశాఖలో 662 పోస్టులకు 398 భర్తీకి నోచుకోలేదు. అనేకచోట్ల పీహెచ్‌సీలు, ఆరోగ్య ఉపకేంద్రాలు అద్దె భవనాల్లో అరకొర వసతులు మధ్య కొనసాగుతున్నాయి. గత ప్రభుత్వం ఆరోగ్య ఉపకేంద్రాలను పల్లె, బస్తీ దవాఖానాలుగా మార్చినా ఆశించిన స్థాయిలో వైద్యమందటం లేదు. ఖమ్మం జిల్లాలో సత్తుపల్లి, పెనుబల్లి, మధిర, కల్లూరు, తిరుమలాయపాలెం, వైరా, నేలకొండపల్లిలో సీహెచ్‌సీ



లున్నాయి. సివిల్ సర్జన్లు 51మందికి 33మంది లేరు. డిప్యూటీ సివిల్ సర్జన్ పోస్టుల్లో 52కు 48, సివిల్ అసిస్టెంట్ సర్జన్లలో 154కు 113 పోస్టులు భర్తీచేయలేదు. స్టాఫ్ నర్సుల్లో 147కు 36మంది లేరు. హెడ్‌నర్సు పోస్టుల్లో 31కి 21 ఖాళీలున్నాయి. మిడ్‌వైఫరీ పదకొండు పోస్టులకు పదింటిని భర్తీ చేయాల్సి ఉంది. రేడియోగ్రాఫర్లు, ఫార్మసిస్టులు, ఫిజియో థెరపిస్టులు ఇలా అనేక విభాగాల్లో పోస్టులు ఖాళీగా ఉండటంతో రోగులకు ఆశించిన స్థాయిలో సేవలందటం లేదు.

# రఘు కుటుంబాన్ని పరామర్శించిన ఎంజెఎఫ్ జాతీయ అధ్యక్షుడు దాసు





సూర్యాపేట జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 28 (తెలంగాణ పత్రిక): సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్టు పడిశాల రఘు ఇటీవల మృతి చెందడంతో.. శుక్రవారం రఘు నివాసానికి చేరుకొని రఘు కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా మాదిగ జర్నలిస్టుల జాతీయ అధ్యక్షుడు దాసు మాట్లాడుతూ... కోదాడ నియోజకవర్గ వ్యాప్తంగా జర్నలిస్టుల తరఫున ముందుండి ఎన్నో సామాజిక సేవ కార్యక్రమాలు చేపట్టాడని అలాగే మాదిగ జర్నలిస్టులకు రాష్ట్ర నాయకుడిగా ఎన్నో సేవలందించారంటూ ఈ సందర్భంగా గుర్తు చేశారు. రఘు కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు. పడిశాల రఘు మృతి పట్ల ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ కూడా తీవ్ర విచారం వ్యక్తం చేశారని తెలిపారు. రఘు కుటుంబాన్నిపరామర్శించేందుకు మంద క్రిష్ణ మాదిగ కూడా సిద్ధంగా ఉన్నారని త్వరలోనే రఘు కుటుంబాన్ని పరామర్శిస్తారని ఈ సందర్భంగా తెలిపారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మాదిగ జర్నలిస్టులు మరియు ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాలు నాయకులందరూ రఘు కుటుంబానికి అండగా ఉన్నారని ఈ సందర్భంగా తెలిపారు అనంతరం హుజూర్ నగర్ నియోజకవర్గ లో బైక్ మీద నుండి వెళ్తుండగా ఇటుక రాయి ఎక్కి స్కిడ్ అయి కిందపడి కాలికి బలమైన గాయంతో చికిత్స పొందుతూ తన ఇంట్లో రెస్ట్ తీసుకుంటున్న ఎంజెఎఫ్ సూర్యాపేట సంయుక్త కార్యదర్శి కొమ్ము మహేష్ ను పరామర్శించారు,ఆరోగ్య విషయంలో చాలా జాగ్రత్తలు పాటించాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఎంజెఎఫ్ రాష్ట్ర నాయకులు కోట రాంబాబు, బంక వెంకట్ రత్నం, పిడమర్తి గాంధీ, జిల్లా నాయకులు బొంగారాల మట్టయ్య, తోటపల్లి నాగరాజు, హుజూర్ నగర్ నియోజకవర్గ అధ్యక్షుడు బయ్యారపు రవీంద్ర, నియోజకవర్గ నాయకులు చెరుకుపల్లి శ్రీకాంత్,సత్యరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# ఆచార్య డా.మద్దెల శివ కుమార్ ను పరమార్శించన. మాదిగ జేపీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోదుగు జోగారావు.



కొత్తగూడెం ఆర్ సి ఫిబ్రవరి 28 (తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం( నియోజకవర్గ పరిధిలోని ) విద్యానగర్ కాలనీ ::

ఈ రోజు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని విద్యానగర్ కాలనీలోని బహుముఖ ప్రజ్ఞాశాలి,గాయకులు,తత్వవేత్త,ఉన్నత విద్యావంతుడు,మానవత వాది,డా.బి.ఆర్.అంబేద్కర్ గారిని ఆదర్శంగా తీసుకొని,తన హావభావాలలో ముఖ్యంగా తన డ్రస్సింగ్ లో అంబేద్కర్ గారిని అనుకరిస్తూ..,ఎందరికో ఆదర్శంగా ఉన్న,1989 లోనే ఆదర్శ వివాహం చేసుకున్న,ఆదర్శ మూర్తి అన్న డా.మద్దెల శివ కుమార్ సతీమణి కీ.శే.మద్దెల ఎస్తేర్ రాణి గారు అనారోగ్యంతో మరణించిన విషయాన్నితెలుసుకొని వారి నివాసనికి వెళ్లి కీ.శే.మద్దెల ఎస్తేర్ రాణి గారి ఫోటోకు పూలు వేసి,ఘనమైన నివాళ్లు అర్పించి,వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ...అన్న గారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపిన డా.జి.యస్.ఆర్.చారిటబుల్ ట్రస్ట్ కో ఆర్డినేటర్,కబడ్డీ జిల్లా అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ,మాదిగ జే.ఏ.సి.రాష్ట్ర జనరల్ సెక్రటరీ మోదుగు జోగారావు,బి.సి.బహుజన ఐక్య వేదిక జిల్లా నాయకులు సామంతుల నాగేశ్వరరావు.

# శాస్త్రవేత్తలుగా ఎదగడానికి స్కూల్లో నిర్వహించే సైన్స్ ఎగ్జిబిషన్లు ఎంతో ఉపయోగపడతాయి



నర్సంపేట ఫిబ్రవరి 28 (తెలంగాణ పత్రిక): దుగ్గొండి మండల%శీ% గిర్నిబావి సమీపంలో ఉన్న న్యూ విజన్ స్కూల్లో సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొనీ శుక్రవారం ఘనంగా సైన్స్ ఎగ్జిబిట్లను ప్రదర్శించడం జరిగింది, స్కూల్ కరస్పాండెంట్ పోరెడ్డి నరసింహారెడ్డి మాట్లాడుతూ శాస్త్ర, విజ్ఞాన మెలకువలను బాలబాలిక తెలుసుకోవాల ని, పాఠశాల స్థాయి నుంచే ఆవిష్కరణల దిశగా విద్యార్థులు ముందడుగు వేయాలని భావి శాస్త్రవేత్తలుగా ఎదగడానికి దోహదపడేలా స్కూల్లో నిర్వహించే సైన్స్ ఎగ్జిబిషన్లు ఎంతో ఉపయోగపడతాయి అని అన్నారు, అదేవిధంగా స్కూల్ ప్రిన్సిపాల్ ఎరుకల మైపాల్ రెడ్డి మాట్లాడుతూ సైన్స్ అనేది మన నిత్యజీవితంలో మనకెంతో తోడ్పడుతుందని ఈరోజు సైన్స్ అనేది మనల్ని శాసిస్తుందని తెలపడం జరిగింది, సైన్స్‌కు సంబంధించి వివిధ రకాల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ మోతే రాజు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొనడం జరిగింది

# గ్రామపంచాయతీ కార్యదర్శిపై చేసిన ఫిర్యాదు పూర్తిగా అవాస్తవం లిఖితపూర్వకంగా ఎంపీఓకు అందజేసిన గ్రామస్తులు

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) ఫిబ్రవరి 28 రాజపేట మండలం పుట్టగూడెం గ్రామ పంచాయతీ కార్యదర్శిపై కొందరు వ్యక్తులు కలెక్టర్ కు చేసిన ఫిర్యాదు పూర్తిగా అవాస్తవమని, నిబంధనల ప్రకారం ఉద్యోగం చేస్తున్నందుకే గిట్టని వారు కార్యదర్శి పై ఫిర్యాదు చేశారని ఎంపీఓ ఆవుల కిషన్ కు పుట్టగూడెం గ్రామస్తులు శుక్రవారం లిఖితపూర్వకంగా పత్రం అందజేశారు.జిల్లా కలెక్టర్ కు కొందరు గ్రామస్తులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎంపీ ఓ ఆవుల కిషన్ శుక్రవారం పుట్టగూడెం గ్రామంలో విచారణ జరిపారు.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ కార్యదర్శి పై వచ్చిన అభియోగాలు అవాస్తవమన్నారు.



# సమాజంలో అంధకారం ఆవరించినప్పుడు వెలుగులు నింపుతూ సమాజాన్ని చైతన్యవంతం చేసే ఏకైక సాధనం శాస్త్రీయత: ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



రాజేంద్రనగర్ ప్రతినిధి, ఫిబ్రవరి 28,తెలంగాణ పత్రిక. రాజేంద్రనగర్ నియోజకవర్గం అత్తాపూర్ లోని శ్రీ చైతన్య స్కూల్లో నిర్వహించిన సైన్స్ పెర్క ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ శాస్త్రీయ దృక్పథమే సమాజాన్ని ఉన్నత స్థితికి తీసుకుపోగలదని ఆయన అన్నారు. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడంలో పాఠశాల యాజమాన్యం తీసుకుంటున్న ప్రత్యేక కార్యక్రమాలు అభినందించదగ్గవని, అందుకు తన నుండిహాహాకావలసినంతహాహాసహకారం అందిస్తానన్నారు. విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలని కోవిడ్ వంటి మహమ్మారి కాలంలో సైతం సైన్స్ గణనీయమైన ఉన్నతమైన పాత్రను పోషించిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. మానవాళి అభివృద్ధిలో సైన్స్ పాత్ర ఎనలేనిది అన్నారు...